శనివారం 22-10-2022



సత్యమేవ జయతే

సాక్షి

WWW.SAKSHI.COM

పేజీలు: 14+12 వెల: ₹ 5.50

సంపుటి: 15
సంచిక: 211

SIMULTANEOUSLY PRINTED AT VIJAYAWADA | DELHI | BANGALORE | CHENNAI | HYDERABAD | MUMBAI | ANANTAPUR | GUNTUR | KADAPA | KHAMMAM | KARIMNAGAR | KURNOOL | MAHABOOBNAGAR | MANGALAGIRI | NALGONDA | NELLORE | NIZAMABAD | ONGOLE | RAJAMAHENDRAVARAM | SRIKAKULAM | TADEPALLI GUDEM | TIRUPATHI | VISAKHAPATNAM | WARANGAL


vijay sales
Shop On www.vijaysales.com
55 YEARS OF LEGACY
దీపావళి వేడుకలు
ధన త్రయోదశి శుభాకాంక్షలు
LG
OLED77C2PSC
4K OLED TV
EMI STARTS FROM ₹6,999/-
CASHBACK UP TO ₹20,000/-
ONE EMI OFF
77 (195cm)
5 YEAR ASSURANCE
OLED CIRCLE
SPECIAL PRICE
Up To ₹7,500/- Instant Discount on Banks & Up To ₹22,500/- Cashback on Paper Finance
10% INSTANT DISCOUNT HDFC BANK On HDFC EMI DC/CC Up to ₹5,000/-
Minimum Amount ₹15,000/- | Valid till 25th October
FLAT ₹5,000 INSTANT DISCOUNT ICICI Bank on CC EMI & Non EMI
Minimum Amount ₹1,00,000/- | Valid till 31st October
15% CASHBACK Up to ₹22,500/- IDFC FIRST Bank ON PAPER FINANCE
Minimum Amount ₹25,000/- | Valid till 26th October
CASHBACK Up to ₹7,500/- BAJAJ FINSERV
Plus 1 EMI Free, Min ₹20,000/-
Valid till 31st October
Scan to Shop Online
SAMSUNG Let's Do Neo QLED
Incredible picture and sound. Incredible offers.
SONY
Bravia XR OLED A80K SERIES
Striking OLED contrast and brightness, immersive sound
OFFERS!
3 YEARS WARRANTY
1 EMI FREE
30% OFF
Buy Now at Rs.5,500/-
SANSUI
4K Android TV
MRP ₹94,500/-
EMI ₹4,999 X 8
DP ₹19,997/-
70 (178cm) 4K Android LED TV
VSP ₹59,990
prime video
Also available in:
43 (108cm) 4K Android ₹24,990/-
50 (125cm) 4K Android ₹27,990/-
55 (139cm) 4K Android ₹32,990/-
hp
• On Select Omen/Spectre/Envy Get Up to ₹10,000/- Cashback
• On Select HP 14&15/Pavilion/Victus/Envy Get Up to ₹5,000/- Cashback
Also Avail Upto 12 Months No Cost EMI
*T&C – Offers applicable on Select Banks CC/DC EMI transaction.
Lenovo
LEGION GAMING & YOGA SERIES
10% Cashback on Select Bank Cards (CC / DC)
Avail 3|0,6|0,12|0 EMI on Select Bank Cards (CC / DC)
iPhone14 MRP ₹79,900/- Starting Effective Price ₹48,900*/-
iPhone13 MRP ₹69,900/- Starting Effective Price ₹40,900*/-
iPhone12 MRP ₹59,900/- Starting Effective Price ₹30,900*/-
Macbook
Starting from ₹70,900/-
Up to ₹10,000/- Cashback On HDFC BANK
Exchange Bonus ₹5,000/-
WATCH
Starting from ₹40,900/-
Up to ₹4,000/- Cashback On HDFC BANK
Exchange Bonus ₹2,000/-
(Price inclusive of offer)
VIVO V25 5G 8GB | 128GB 10% Cashback Up To ₹2,500/- Leading Banks VSP ₹27,999/-
OnePlus 10 PRO 5G 8GB | 128GB Cashback Up To ₹6,000/- Axis Bank VSP ₹61,999/-
SAMSUNG GALAXY Fold4 5G 12GB | 256GB Get GALAXY Watch 4 Classic @ ₹2,999/- + ₹8,000/- Cashback* On HDFC Bank EFFECTIVE PRICE ₹1,46,999*/-
realme REALME C35 4GB | 64GB VSP ₹11,999/-
OPPO F21S PRO 8GB | 128GB 10% Cashback Up To ₹2,000/- Leading Banks VSP ₹21,999/-
REDMI K50i 5G 6GB | 128GB Cashback Up To ₹4,000/- ICICI Bank VSP ₹24,999/- EFFECTIVE PRICE ₹20,999*/-
SAMSUNG Galaxy Watch4 Series Starts at just ₹10999*
boAt
boAt Starting from ₹349/-
UP TO 65% OFF
57% Savings Elica Cooktop
37% Savings HUL RO Water Purifier
34% Savings Bajaj Mixer Grinder 1000 W
34% Savings 1.8Ltrs Prestige Rice Cooker
UP TO 50% OFF
Latest Models - Large Capacity with Bubble Storm & Hygiene Steam
Latest Models - Convertible and Inverter Technology
VISE THE SCIENCE OF SIMPLE
CELEBRATE COLOURS with VISE LED TVs
UP TO 40% OFF
Starting from ₹25,990/-
10% CASHBACK
JBL
BAR 9.1 TRUE WIRELESS SURROUND ₹89,999/-
HDFC BANK | SBI card
IFB DEAL-LIGHTFUL OFFERS!
PHILIPS Audio
Groove to the beats with the Philips Home Audio range
విజయవాడ | విశాఖపట్నం | రాజమండ్రి | తిరుపతి | కాకినాడ | హైదరాబాద్ | వరంగల్ | ముంబై | ఢిల్లీ | థానే | నవీ ముంబై | పూనే | సూరత్ | వడోదర | అహ్మదాబాద్ | గురుగ్రామ్ | ఫరీదాబాద్ | నోయిడా | ఇందిరాపురం
మీ దగ్గరలోని ఏదైనా మా 'షోరూమ్'ను నేడే సందర్శించండి:
కాకినాడ: అపోలో హాస్పిటల్ పక్కన, మెయిన్ రోడ్, సూర్యారావుపేట, శివ కుమార్ - 73373 76220
పటమట (విజయవాడ): NTR సర్కిల్ పక్కన, రజనీ కుమార్ – 96665 03755
రాజమండ్రి: సాయి కృష్ణ థియేటర్ ఎదురుగా, ఇన్నీస్ పేట, సతీష్ – 88866 74548
రాజమండ్రి: జే ఎన్ రోడ్: సితార రెస్టారెంట్ ఎదురుగా, గౌతమ్ – 91549 03693
తిరుపతి: లీలా మహల్ సెంటర్- పీఎస్ 4 రెస్టారెంట్ ప్రక్కన, కిరణ్ రాజు– 99482 28111
తిరుపతి: ఎమ్ ఆర్ పల్లి సర్కిల్, వేణు – 99480 30111
విజయవాడ: సూర్య టవర్స్, ఫార్చ్యూన్ మురళి పార్క్ హోటల్ పక్కన, తరుణ్ – 88866 53042
విశాఖపట్నం: 48వ నెంబర్ బస్ స్టాప్ ఎదురుగా, దొండపర్తి, రమేష్ – 99482 41112
*Conditions apply. This offer includes all other discounts also. No other offer can be clubbed with this offer. Images shown are for illustrative purpose only. Offer till stocks last. Finance offer applicable at the sole discretion of Financier. *Processing Fee is applicable as per Financier.
For Paper Finance: Please bring Adhaar Card, Pan Card, Electric Bill & Cancelled Cheque. Offer is based on minimum transactions slabs defined by Finance Com Kindly speak to our store sales staff for the "Terms and Conditions" of all the bank offers, and for the respective Instant Discount/Cashback amounts applicable on each Bank.
HDFC offer valid on EMI DC/CC, Min Transaction of 15,000/-, ICICI Bank offer valid on CC EMI/ NON EMI, Min Transaction of 100,000/-, IDFC FIRST Bank offer valid on min Transaction of 25,000/- | For corporate bookings or bulk orders, please mail us at corporatesales@vijaysales.com

సత్యమేవ జయతే
సాక్షి
WWW.SAKSHI.COM
పేజీలు: 14+12 వెల: ₹ 5.50
సంపుటి: 15
సంచిక: 211
శనివారం 22-10-2022


'నా ప్రస్థానంలో ప్రతి మలుపూ జన జీవితంతో ముడిపడి ఉంది'


మత స్థలాలపై నిర్లక్ష్యం
కాంగ్రెస్ పాలనపై మోదీ ధ్వజం. బద్రీ, కేదార్‌నాథ్ ఆలయాల్లో పూజలు - 6లో


ఉగ్రవాదం ఉల్లంఘనే..
ఇంటర్ పోల్ సమావేశంలో కేంద్ర హోం మంత్రి అమిత్ షా - 6లో

SIMULTANEOUSLY PRINTED AT VIJAYAWADA | DELHI | BANGALORE | CHENNAI | HYDERABAD | MUMBAI | ANANTAPUR | GUNTUR | KADAPA | KHAMMAM | KARIMNAGAR | KURNOOL | MAHABOOBNAGAR | MANGALAGIRI | NALGONDA | NELLORE | NIZAMABAD | ONGOLE | RAJAMAHENDRAVARAM | SRIKAKULAM | TADEPALLIGUDEM | TIRUPATHI | VISAKHAPATNAM | WARANGAL

న్యూస్‌రీల్

ఇమ్రాన్‌పై అనర్హత వేటు



అయిదేళ్లపాటు పార్లమెంట్‌కు పోటీ చేయకుండా తెహ్రీక్–ఇ– ఇన్సాఫ్ చీఫ్, పాకిస్తాన్ మాజీ ప్రధాని ఇమ్రాన్‌ఖాన్ (70)పై పాక్ ఎన్నికల సంఘం నిషేధం విధించింది. ప్రధానిగా అందుకున్న విదేశీ కానుకలను తోషాఖానా నుంచి డిస్కౌంట్‌లో సగం ధరకే కొనుగోలు చేసి చాలా ఎక్కువ మొత్తాలకు అమ్ముకున్నారన్న ఆరోపణలపై విచారణ జరిపి ఈ ఉత్తర్వులిచ్చింది.
వివరాలు 6లో ▸

విద్వేష ప్రసంగాలపై సుప్రీం సీరియస్



మత విద్వేష పూరిత ప్రసంగాలపై సుప్రీంకోర్టు కొరడా ఝుళిపించింది. రాజ్యాంగ ప్రకారం భారత్ లౌకిక దేశమని ఎవరైనా మతపరమైన విద్వేషాలు రెచ్చగొట్టేలా వ్యాఖ్యలు చేస్తే ఫిర్యాదుల కోసం ఎదురు చూడకుండా నేరస్తులపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని ఆదేశించింది. ఇటీవల కాలంలో విద్వేష ప్రసంగాలు ఎక్కువగా వస్తున్న ఢిల్లీ, ఉత్తరప్రదేశ్, ఉత్తరాఖండ్ రాష్ట్ర ప్రభుత్వాలకు ఈ ఆదేశాలిచ్చింది.
వివరాలు 6లో ▸

'బ్రిటన్ ప్రధాని' బరిలో ముగ్గురు నేతలు!



బ్రిటన్ ప్రధాని లిజ్ ట్రస్ రాజీనామాతో ఆమె వారసుడెవరన్న దానిపై అంతటా ఆసక్తి నెలకొంది. భారత సంతతికి చెందిన మాజీ ఆర్థిక మంత్రి రిషి సునాక్, మాజీ ప్రధాని బోరిస్ జాన్సన్ సహా పలువురు రేసులో ఉన్నారు. ఈసారి ఎన్నికల ప్రక్రియలో కన్జర్వేటివ్ పార్టీ సభ్యుల కంటే ఎంపీలే మద్దతే కీలకంగా మారింది. అభ్యర్థిగా బరిలో దిగాలంటే కనీసం 100 మంది ఎంపీల మద్దతు అవసరం. గతంలో 20గా ఉండేది.
వివరాలు 6లో ▸

మన వికేంద్రీకరణ ఆకాంక్ష..

వాళ్లకూ తెలియాలి

ఆ మేరకు కార్యాచరణ రూపొందించాలి.. రౌండ్ టేబుల్ సమావేశంలో పిలుపు

- పాలన వికేంద్రీకరణతోనే భవిష్యత్‌కు బంగారు బాటలు
- విశాఖ పాలన రాజధాని అయితే ఈ ప్రాంతం అభివృద్ధి
- విశాఖ పరిపాలన రాజధానిగా ఎందుకు వద్దో ఉత్తరాంధ్ర టీడీపీ నేతలు చెప్పాలి
- అన్ని ప్రాంతాల అభివృద్ధే సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి విధానం
- అమరావతి పాదయాత్ర చంద్రబాబు ఆడిస్తున్న నాటకం
- రైతులు ఎక్కడైనా తొడలు కొట్టడం, మీసాలు తిప్పడం చేస్తారా?.. వారి వైఖరి పట్ల ఎక్కడికక్కడ శాంతియుతంగా నిరసనలు తెలపాలి
- వికేంద్రీకరణను వ్యతిరేకించే పార్టీలను బంగాళాఖాతంలో కలపాలి



రౌండ్ టేబుల్ సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి గుడివాడ అమర్‌నాథ్

సాక్షి, అనకాపల్లి: పాలనా వికేంద్రీకరణతోనే రాష్ట్ర భవిష్యత్తుకు బంగారు బాటలు పడతాయని ఉత్తరాంధ్ర మేధావులు, విద్యార్థులు, ఉద్యోగులు ముక్త కంఠంతో స్పష్టం చేశారు. ప్రాంతీయ విభేదాలకు సున్నితంగా తెరదించి, మూడు రాజధానులకు మద్దతిస్తూ రాష్ట్రమంతా ఏకమై శాంతియుతంగా ఉద్యమాలు నిర్వహించే సమయం వచ్చిందని అభిప్రాయపడ్డారు. పాదయాత్రగా వచ్చే అమరావతి దండుయాత్ర ఉత్తరాంధ్రకు చేరకుండా, మన ఆకాంక్ష తెలిసేలా రోజుకొక నియోజకవర్గంలో బంద్‌లు నిర్వహించాలని.. రాస్తారోకోలు, ర్యాలీలు శాంతియుతంగా నిర్వహించాలని సూచించారు. విశాఖను పాలనా రాజధానిగా చేయాలంటూ అనకాపల్లి రింగ్ రోడ్డు సమీపంలోని పెంటకోట కన్వెన్షన్ హాలులో శుక్రవారం ఉత్తరాంధ్ర మేధావులు రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఉద్వేగభరిత వాతావరణంలో సాగిన ఈ కార్యక్రమంలో ఉత్తరాంధ్ర జిల్లాలకు చెందిన రాజకీయ, సామాజిక, ఉద్యోగ, విద్యార్థి..
మిగతా 2వ పేజీలో ▶


విజయవాడ ఇందిరాగాంధీ మునిసిపల్ స్టేడియంలో జరిగిన కార్యక్రమంలో పోలీసు అమర వీరుల స్థూపానికి నమస్కరిస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్

మనందరి సైనికుడు పోలీస్

- త్యాగధనులందరికీ సెల్యూట్
- పోలీసు అమరవీరుల సంస్మరణ దినంలో సీఎం వైఎస్ జగన్
- అమరులైన పోలీసు కుటుంబాలకు అండగా ఉంటాం
- ఒత్తిడి తగ్గించేందుకు 6,511 పోలీసు ఉద్యోగాల భర్తీ.. కొత్త పోస్టుల భర్తీలో హోంగార్డులకు ప్రాధాన్యం
- గత ప్రభుత్వంలో కేవలం 2,700 పోస్టులు మాత్రమే భర్తీ
- పోలీసుల పనితీరు మెరుగు..
- దిశ యాప్, దిశ పోలీస్ స్టేషన్లు, దిశ పీపీల నియామకంతో అక్కచెల్లెమ్మలకు రక్షణ
- పోలీసులకు వైఎస్సార్ అచీవ్‌మెంట్ అవార్డు

2లో

స్ఫూర్తిదాయక విజయాలకు

ప్రోత్సాహమిది

- భిన్నరంగాల్లో విజేతలకు సాక్షి ఎక్సలెన్స్ అవార్డులు అభినందనీయం: ఏపీ గవర్నర్ విశ్వభూషణ్ హరిచందన్
- గవర్నర్, వైఎస్ భారతిరెడ్డి చేతుల మీదుగా పురస్కారాల ప్రదానం
- కార్యక్రమంలో స్వాగతోపన్యాసం చేసిన సాక్షి ఈడీ వి.మురళి



సాక్షి ఎక్సలెన్స్ అవార్డుల ప్రదాన కార్యక్రమంలో మాట్లాడుతున్న గవర్నర్ విశ్వభూషణ్

సాక్షి, హైదరాబాద్: విభిన్న రంగాల్లోని వ్యక్తుల విజయాలు స్ఫూర్తిని అందిస్తాయని.. పురస్కారాల ద్వారా ఆ విజయాలకు మరింత విలువ వస్తుందని ఆంధ్రప్రదేశ్ గవర్నర్ విశ్వభూషణ్ హరిచందన్ అన్నారు. హైదరాబాద్‌లోని జూబ్లీహిల్స్‌లో ఉన్న జేఆర్‌సీ కన్వెన్షన్ సెంటర్‌లో శుక్రవారం నిర్వహించిన సాక్షి ఎక్సలెన్స్ పురస్కారాల ప్రదాన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ప్రాణాలు పణంగా పెట్టి దేశరక్షణ కోసం ప్రాణాలొడ్డిన సైనికులు, దేశానికి అన్నం పెట్టే రైతులు, సాంకేతిక విప్లవాలతో అద్భుతాలు సృష్టిస్తున్నవారు, నిస్వార్థంగా సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న వ్యక్తులు ఇలా భిన్న రంగాల్లో దేశానికి సేవ చేస్తున్నవారికి సెల్యూట్ చేస్తున్నానని విశ్వభూషణ్ హరిచందన్ చెప్పారు. అలాంటి వ్యక్తులను, సంస్థలను గుర్తించి పురస్కారాలు అందించడం అభినందనీయమన్నారు. స్వతంత్ర భారత వజ్రోత్సవ వేడుకల నేపథ్యంలో.. వివిధ రంగాల్లో విజయం సాధించిన తెలుగు రాష్ట్రాల వారికి 'సాక్షి' మీడియా గుర్తింపు ఇవ్వడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. పురస్కార గ్రహీతల విజయాలు తననెంతో ఆకట్టుకున్నాయన్నారు. ఈ సందర్భంగా పలువురు స్వాతంత్య్ర సమర యోధుల విజయాలను ఆయన గుర్తు చేశారు. ''ఒక సమయంలో ఒకే పని చెయ్యి. దానిపైనే నీ సర్వశక్తియుక్తులు కేంద్రీకరించు. మిగిలినవన్నీ మినహాయించు'' అంటూ ప్రవచించిన వివేకానందుడి సూక్తి ప్రతీ ఒక్కరికీ
మిగతా 11వ పేజీలో ▶

600 మంది రైతులు..

4 వాహనాలు

పాదయాత్రలో అంతకు మించి ఉండకూడదు

- సమీపంలో పోటీ కార్యక్రమాలను అనుమతించొద్దు
- పోలీసులకు హైకోర్టు కీలక ఆదేశాలు
- అనుమతి రద్దు చేయాలంటూ డీజీపీ పిటిషన్.. అమరావతి పరిరక్షణ సమితికి కోర్టు నోటీసులు
- అనుచిత వ్యాఖ్యల పిటిషన్‌లో ఎమ్మెల్యే ఉమాశంకర్ గణేష్‌కు నోటీసులు
- అన్ని వ్యాజ్యాలపై విచారణ ఈ నెల 27కి వాయిదా

9లో



విశాఖ కోసం రాజీనామా!



- మంత్రి ధర్మానను వారించిన సీఎం జగన్
- ఉత్తరాంధ్ర ఆకాంక్ష కంటే పదవి గొప్పది కాదన్న ధర్మాన
- మూడు ప్రాంతాలకూ సమ న్యాయమే ధ్యేయమని సముదాయించిన సీఎం

- వివరాలు 2లో

ఇండియా సిమెంట్స్‌పై సీబీఐ కేసు కొట్టివేత

- వ్యక్తుల తప్పులకు కంపెనీ బాధ్యత వహించాలనడం తగదు
- చార్జిషీట్ విషయంలో సీబీఐ కోర్టు యాంత్రికంగా వ్యవహరించింది
- ఇప్పటికే ఆ కంపెనీ ఎండీ శ్రీనివాసన్‌పై హైకోర్టు కేసు కొట్టేసింది
- ఇప్పుడు అవే ఆరోపణలతో కంపెనీపై కేసు కొనసాగించడం న్యాయం కాదు: తెలంగాణ హైకోర్టు

9లో



బడికి రప్పించేలా రవాణా చార్జీలు

- ఈ ఏడాది 40 వేల మందికి రూ.24.25 కోట్లు కేటాయింపు
- అనాథలు, పేద పిల్లల కోసం తాత్కాలిక వసతి గృహాలు
- అమ్మ ఒడి, జగనన్న విద్యా కానుక, గోరుముద్దకు తోడు
- సమగ్ర శిక్ష ద్వారా మరిన్ని కార్యక్రమాలు

- వివరాలు 11లో



హైకోర్టును కర్నూలుకు తరలించాలన్నదే బీజేపీ విధానం

- రిటైర్డ్ సీఎస్, బీజేపీ నేత ఐవైఆర్
- ప్రస్తుత రాజధాని వివాదానికి మూలం చంద్రబాబే

- వివరాలు 9లో

ఇదండి...ఆ



..అలా కాల్పించుకుంటేనే ఓటేస్తానన్నాడట మరి!!

జూడాలకు స్టైఫండ్ పెంపు

- ఈ ఏడాది జనవరి నుంచి వర్తింపు
- ఉత్తర్వులు జారీ



సాక్షి, అమరావతి: జూనియర్ డాక్టర్లకు రాష్ట్ర ప్రభుత్వం శుభవార్త చెప్పింది. ప్రభుత్వ వైద్య కళాశాలల్లోని జూనియర్ డాక్టర్లకు ప్రతి నెలా అందిస్తున్న స్టైఫండ్‌ను పెంచుతూ నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు వైద్య, ఆరోగ్య శాఖ ముఖ్య కార్యదర్శి ఎం.టి.కృష్ణబాబు శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు. పెంచిన స్టైఫండ్‌ను ఈ ఏడాది జనవరి నుంచి వర్తింపజేయనున్నట్టు పేర్కొన్నారు. రాష్ట్రంలో 11 ప్రభుత్వ వైద్య, రెండు ప్రభుత్వ దంత వైద్య కాలేజీల్లో హౌస్ సర్జన్, పీజీ డిగ్రీ, డిప్లొమా, డెంటల్, సూపర్ స్పెషాలిటీ విద్యార్థులకు ఈ స్టైఫండ్ పెంపు వర్తిస్తుంది.

సంతోషంగా ఉంది..

మా వినతిని పరిగణనలోకి తీసుకుని ప్రభుత్వం స్టైఫండ్‌ను పెంచడం పట్ల సంతోషంగా ఉంది. దీంతో మేం ఇచ్చిన సమ్మె పిలుపును విరమించాలని నిర్ణయించాం. మేము 42 శాతం పెంపుదల డిమాండ్ చేయగా ప్రభుత్వం 15 శాతం పెంచింది. ఈ విషయంలో కొంత అసంతృప్తి ఉంది. దీన్ని సామరస్యంగానే అధికారులు, సీఎం దృష్టికి తీసుకువెళ్తాం. మా డిమాండ్‌లను ప్రభుత్వం పరిష్కరిస్తుందని ఆశిస్తున్నాం.

– డాక్టర్ జి.బాలాజీ,
ప్రధాన కార్యదర్శి,
ఏపీ జూనియర్ వైద్యుల సంఘం

స్టైఫండ్ పెంపు ఇలా..

హోదా/కోర్సులు	ప్రస్తుత స్టైఫండ్ (రూ.)	పెరిగిన అనంతరం స్టైఫండ్ (రూ.)
హౌస్ సర్జన్లు	19,589	22,527
పీజీ డిగ్రీ, ఎండీఎస్		
మొదటి ఏడాది	44,075	50,686
రెండో ఏడాది	46,524	53,503
మూడో ఏడాది	48,973	56,319
పీజీ డిప్లొమా		
మొదటి ఏడాది	44,075	50,686
రెండో ఏడాది	46,524	53,503
సూపర్ స్పెషాలిటీ		
మొదటి ఏడాది	48,973	56,319
రెండో ఏడాది	51,422	59,135
మూడో ఏడాది	53,869	61,949



నేడు విశాఖలో టిడ్కో ఇళ్ల పంపిణీ

- 2,632 గృహాలను లబ్ధిదారులకు ఇచ్చేందుకు ఏర్పాట్లు
- 13 మురికివాడల్లోని నిరుపేదలకు మేలు
- డిసెంబర్‌లో మరో 8 వేల ఇళ్ల పంపిణీ: టిడ్కో ఎండీ శ్రీధర్

11లో

క్లుప్తంగా

అమరవీరుల త్యాగనిరతి వెలకట్టలేనిది

గవర్నర్ విశ్వభూషణ్ హరిచందన్



సాక్షి, అమరావతి : జాతీయ పోలీసు సంస్మరణ దినోత్సవం సందర్భంగా.. విధి నిర్వహణలో దేశం కోసం ప్రాణాలర్పించిన ధైర్యవంతులకు ఆంధ్రప్రదేశ్ గవర్నర్ విశ్వభూషణ్ హరిచందన్ నివాళి ప్రకటించారు. ఈ మేరకు రాజ్‌భవన్ నుంచి శుక్రవారం ఓ ప్రకటన విడుదల చేశారు. అమరవీరుల త్యాగాలను దేశం ఎప్పటికీ మరువదన్నారు. దేశం కోసం ప్రాణత్యాగం చేసిన వీరుల స్మరణ పౌరులుగా మన కర్తవ్యమని గవర్నర్ పేర్కొన్నారు. వారి అత్యున్నత త్యాగానికి ప్రతి ఒక్కరూ కృతజ్ఞతలు తెలపాలని గవర్నర్ కోరారు.

విధి నిర్వహణలో అమరులైన పోలీసులకు సెల్యూట్

ముఖ్యమంత్రి వైఎస్ జగన్

సాక్షి, అమరావతి: కర్తవ్యాన్ని దైవంగా భావించి, విధి నిర్వహణలో ప్రాణాలు వదిలిన పోలీస్ అమర వీరులకు, త్యాగధనులైన పోలీస్ కుటుంబాలకు ఆంధ్రప్రదేశ్ ప్రజల తరఫున, ప్రభుత్వం తరఫున సెల్యూట్ చేస్తున్నానని సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తెలిపారు. ఈ మేరకు శుక్రవారం ఆయన ట్వీట్ చేశారు.

● తెలంగాణ

ప్రాణం తీసిన బంగారు గొలుసు

రామగుండంలో ఇటుకతో మోది భర్తను చంపిన భార్య

రామగుండం: బంగారు గొలుసు దంపతుల మధ్య చిచ్చుపెట్టింది. మాటామాటా పెరగడంతో ఆ గొడవలో భర్తను భార్య ఇటుకతో తలపై మోది చంపేసింది. పెద్దపల్లి జిల్లా ఎన్టీపీసీ పీటీఎస్‌లో శుక్రవారం తెల్లవారు జామున ఈ ఘటన జరిగింది. పోలీసుల కథనం ప్రకారం.. ఎల్కలపల్లి గేటు ప్రాంతానికి చెందిన చిలుముల సుమన్ (40), పొట్యాల గ్రామానికి చెందిన స్పందన దంపతులు రామగుండం ఎన్టీపీసీ విద్యుత్ పరిశ్రమకు సంబంధించిన సర్వెంట్ క్వార్టర్‌లో నివాసం ఉంటున్నారు. ఇటీవల స్పందన తన బంగారు గొలుసును సోదరుడికి ఇచ్చింది. ఈ విషయంలో దంపతుల మధ్య గొడవ జరగడంతో స్పందన ఇటుకతో సుమన్ తలపై బాదింది. దీంతో సుమన్ రక్తం మడుగులో పడి విగతజీవిగా మారాడు.

మనందరి సైనికుడు పోలీస్

పోలీసు అమరవీరుల సంస్మరణ దినంలో సీఎం వైఎస్ జగన్

సంక్షేమాభివృద్ధితో వామపక్ష తీవ్రవాదం తగ్గుముఖం

వీక్లీ ఆఫ్ పటిష్టంగా అమలు చేస్తాం



మనందరి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమాభివృద్ధి ఫలాలు ఇవాళ గ్రామ గ్రామాన ఇంటింటికీ చేరుతున్నాయి. దీని వల్ల గతంలో మావోయిజం, వామపక్ష తీవ్రవాద ప్రభావం ఉన్న ప్రాంతాల్లో సైతం స్పష్టమైన మార్పు కనిపిస్తోంది. అందరి మనసులు గెల్చుకుని, అండగా నిలబడ్డాం. తద్వారా శాంతిని, భద్రతను పెంచుకోగలిగాం. – సీఎం వైఎస్ జగన్



విజయవాడ ఇందిరాగాంధీ స్టేడియంలో పోలీసు అమరవీరులకు నివాళులర్పిస్తున్న పోలీసు సిబ్బంది

సాక్షి, అమరావతి : 'సమాజంలో దుష్టశక్తులను ఎదురిస్తున్నప్పుడు, శాంతిభద్రతలను కాపాడే విధుల్ని నిర్వహిస్తున్నప్పుడు ప్రాణాలను సైతం లెక్కచేయని మనందరి సైనికుడే పోలీసు సోదరుడు. శాంతిభద్రతలను కాపాడటంలో భాగంగా తనువు చాలించిన ప్రాణ త్యాగధనులకు సెల్యూట్ చేస్తున్నా..' అని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఉద్ఘాటించారు. పోలీసు అమరవీరుల సంస్మరణ దినం సందర్భంగా విజయవాడ ఇందిరా గాంధీ మున్సిపల్ స్టేడియంలో శుక్రవారం ఆయన పోలీసుల గౌరవ వందనాన్ని స్వీకరించి.. పోలీసు అమర వీరులకు శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. రాష్ట్రంలో కానిస్టేబుల్ నుంచి డీజీపీ వరకు ప్రతి ఒక్కరూ పవిత్రమైన సామాజిక బాధ్యతను నిర్వర్తిస్తున్నారని చెప్పారు. విధి నిర్వహణలో పోలీసులు అనుకోని సంఘటనలు ఎన్నింటినో ఎదుర్కొంటున్నారని తెలిపారు. వారికి సమాజం, ప్రభుత్వం తరఫున మనమంతా అండగా ఉండాలని, ఉంటామని స్పష్టం చేశారు. కర్తవ్యాన్ని దైవంగా భావించి 1959 అక్టోబర్ 21న చైనా సైనికులతో సాహసోపేత పోరాటంలో ప్రాణాలర్పించిన కరణ్‌సింగ్ స్ఫూర్తితో పోలీసు అమరవీరుల సంస్మరణ దినానికి 63 ఏళ్ల క్రితం నాంది పలికారన్నారు. అప్పటి నుంచి ప్రతి ఏటా అక్టోబర్ 21న పోలీసు అమర వీరుల్ని స్మరించుకుని, వారికి నివాళులు అర్పిస్తున్నామని చెప్పారు. ఈ సందర్భంగా అమర వీరులకు, త్యాగధనులైన పోలీసు కుటుంబాలకు ఆంధ్రప్రదేశ్ ప్రజానీకం తరఫున, ప్రభుత్వం తరఫున సెల్యూట్ చేస్తున్నానని అన్నారు. సంవత్సర కాలంలో దేశ వ్యాప్తంగా విధి నిర్వహణలో దాదాపు 261 మంది పోలీసులు అమరులయ్యారని, ఇందులో రాష్ట్రానికి చెందిన వారు 11 మంది ఉన్నారని చెప్పారు. వీరిలో ముగ్గురు పోలీసులు కోవిడ్ సమయంలో చనిపోయారని తెలిపారు. వీరందరి కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుందని స్పష్టం చేశారు. సీఎం వైఎస్ జగన్ ఇంకా ఏమన్నారంటే..

6,511 పోలీసు ఉద్యోగాల భర్తీ

- పోలీసులకు సంబంధించి ఇంకా చేయాల్సినవి.. పెండింగ్‌లో ఉన్నాయని తెలుసు. వారికి వీక్లీ ఆఫ్ ఇవ్వాలన్నది నా మనసులో మాట. ఈ మధ్య కాలంలో వీక్లీ ఆఫ్ అమలవుతోందా? అని డీజీపీని అడిగాను. సిబ్బంది కొరత వల్ల అనుకున్న స్థాయిలో దాన్ని అమలు చేయలేక పోతున్నామని చెప్పారు. వెంటనే 6,511 ఉద్యోగాలను భర్తీ చేసే దిశగా అడుగులు వేశాం.
- పోలీసు శాఖ కష్టనష్టాలు తెలిసిన ప్రభుత్వంగా, వారి బాగోగుల మీద శ్రద్ధ పెట్టే ప్రభుత్వంగా శాఖలో సిబ్బంది కొరతను భర్తీ చేయడానికి, పని ఒత్తిడి తగ్గించడానికి భారీ నియామకాలకు అనుమతి ఇస్తూ జీవో జారీ చేశాం. ఈ స్థాయిలో పోలీసు ఉద్యోగాల భర్తీ గత ప్రభుత్వ హయాంలో ఎప్పుడూ జరగలేదు. గత ప్రభుత్వం ఐదేళ్ల కాలంలో కేవలం 2,700 ఉద్యోగాలు మాత్రమే ఇచ్చింది.
- మన ప్రభుత్వం చేపట్టిన కొత్త పోస్టుల భర్తీలో భాగంగా చిత్తూరు, ప్రకాశం, రాజమహేంద్రవరం, శ్రీకాకుళం జిల్లాల్లో ఐఆర్ బెటాలియన్ దళాలు కూడా ఏర్పాటు చేయబోతున్నాం. పోలీసు శాఖకు అనుసంధానంగా ఉన్న హోంగార్డుల గౌరవ వేతనం కూడా మన హయాంలోనే పెంచాం. పోలీసు ఉద్యోగాలలో వీరికి రిజర్వేషన్లు కల్పించే కార్యక్రమానికి శ్రీకారం చుడుతున్నాం.
- రాష్ట్రంలో అక్కచెల్లెమ్మల భద్రతకు అత్యధిక ప్రాధాన్యతనిస్తూ ఇదే పోలీసు శాఖలో 16 వేల మంది చెల్లెమ్మలను మహిళా పోలీసులుగా గ్రామ, వార్డు సచివాలయాల్లో ఇప్పటికే నియమించాం.

పోలీసు వ్యవస్థలో నూతన మార్పులు

- దేశంలో ఎక్కడా లేని విధంగా పోలీసు వ్యవస్థలో నూతన మార్పులు తీసుకొచ్చాం. దిశ యాప్, దిశ పోలీస్ స్టేషన్లు, దిశ పబ్లిక్ ప్రాసిక్యూటర్ల నియామకం ప్రతి జిల్లాలో చేపట్టిన విషయం అందరికీ తెలుసు. రాష్ట్రంలో దాదాపు 1.33 కోట్ల మంది అక్కచెల్లెమ్మల ఫోన్లలో దిశ యాప్ డౌన్లోడ్ అయ్యింది. దాదాపు 1.17 కోట్ల అక్కచెల్లెమ్మల ఫోన్లలో దిశ యాప్ రిజిస్ట్రేషన్ కూడా పూర్తయ్యింది.
- ఆపదలో ఉన్నామని 23,039 మంది అక్కచెల్లెమ్మలు దిశ యాప్ ద్వారా సమాచారమిస్తే పోలీస్ అన్నదమ్ములు వెంటనే వెళ్లి వారికి తోడుగా నిలబడ్డారు. 2,323 కేసులు పెట్టారు. 1,237 రెస్క్యూ ఆపరేషన్లు చేసి ఆపద జరగక ముందే అక్కచెల్లెమ్మలను రక్షించారు. ఇలాంటి పరిస్థితులను రాష్ట్రంలో మొట్టమొదటిసారి చూస్తున్నాం. దిశ యాప్ ద్వారా పోలీసు సోదరుడు తనకు తోడుగా ఉన్నాడన్న భరోసా అక్కచెల్లెమ్మలకు కల్పించగలిగాం.

మహిళలు, పిల్లలు, అణగారిన వర్గాల భద్రతే లక్ష్యం

- శాంతిభద్రతల పరిరక్షణ, మహిళలు, పిల్లలు, అణగారిన సామాజిక వర్గాల భద్రత మనకు అత్యంత ప్రాధాన్యత కలిగిన అంశాలుగా ముందుకు అడుగులు వేస్తున్నాం. ఈ విషయంలో రాజీ పడొద్దని పోలీసు సోదరులందరికీ తెలియజేస్తున్నా.
- ఈ రోజు ఒక దళిత మహిళ వనితమ్మ రాష్ట్ర హోంమంత్రిగా ఉన్నారు. అంతకుముందు ఉన్న సుచరితమ్మ కూడా దళిత మహిళే. రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు, అణగారిన వర్గాలకు ఎంతగా తోడుగా నిలిచిందో.. భవిష్యత్తులోనూ నిలవబోతోందని చెప్పడం కోసమే ఈ విషయం చెబుతున్నా.

మూడేళ్లలో మెరుగుపడిన పోలీసుల పనితీరు

- ఆంధ్రప్రదేశ్‌లో పోలీసుల పనితీరు గత మూడేళ్లలో మెరుగు పడింది. ఇందుకు ఓ చిన్న ఉదాహరణ.. మహిళలపై నేరాలకు సంబంధించి విచారణకు పట్టే సమయాన్ని గత ప్రభుత్వంలో కంటే గణనీయంగా తగ్గించగలిగాం. 2017లో 160 రోజులు పడితే.. 2018లో 164 రోజులు పట్టింది. మన ప్రభుత్వం వచ్చాక 2021లో అది 79 రోజులకు తగ్గింది. ఈ ఏడాదికి 42 రోజులకే తగ్గించగలిగాం.
- తద్వారా దోషులను న్యాయస్థానం ముందు నిలబెట్టే ఒక గొప్ప మార్పు ఇవాళ రాష్ట్రంలో కన్పిస్తోంది. దీంతో పాటు గొప్ప జవాబుదారీతనం కూడా కన్పిస్తోంది. మన పోలీసులు తీసుకొచ్చిన మార్పు ఇది. మనం తీసుకున్న అనేక చర్యలతో ప్రజల్లో చైతన్యం (అవేర్‌నెస్ క్రియేట్) పెంచగలిగాం. టెక్నాలజీలో మార్పులు తీసుకొచ్చి.. నేరానికి సంబంధించి ఫిర్యాదు చేసే వెసులుబాటు కల్పించాం. ఫిర్యాదుదారుడికి తోడుగా నిలుస్తున్నాం కాబట్టే ఫిర్యాదులు పెరిగి.. నేరాలు తగ్గుముఖం పట్టాయి.

పోలీసులకు వైఎస్సార్ అచీవ్‌మెంట్ అవార్డు

ఈ ఏడాది నుంచి పోలీసులకు కూడా రాష్ట్ర ప్రభుత్వ అత్యున్నత పురస్కారమైన వైఎస్సార్ అచీవ్‌మెంట్ అవార్డును అందించనున్నాం. ఆపదలో ఉన్న వారికి, నేరం సంభవించక మునుపే నిమిషాల్లోనే అక్కడికి చేరుకుని రక్షించే కార్యక్రమంలో చురుగ్గా పాల్గొన్న ఐదుగురు పోలీసులను ఎంపిక చేసి ఈ అవార్డు ఇవ్వబోతున్నాం.

కష్ట సమయంలో గుర్తొచ్చే స్నేహితుడు పోలీస్

కష్ట సమయంలో మొదట గుర్తొచ్చే స్నేహితుడు పోలీస్. పోలీస్ సిబ్బంది పగలనక, రాత్రనక విధులు నిర్వర్తిస్తున్నారు. అటువంటి గొప్ప బాధ్యతలను నిర్వర్తిస్తున్న పోలీసుల సంక్షేమానికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అనేక చర్యలు చేపడుతున్నారు. ప్రభుత్వ విప్లవాత్మక కార్యక్రమాలతో రాష్ట్రంలో నక్సల్స్ ప్రభావిత ప్రాంతాల సంఖ్య తగ్గింది. ఆయా ప్రాంతాల్లో యువత ఎక్కువగా జనజీవన స్రవంతిలో కలిసి అభివృద్ధి దిశగా పయనిస్తున్నారంటే.. అందులో పోలీసుల కృషి మరువలేనిది. ఏదైనా ప్రమాదం, ప్రకృతి విపత్తు సంభవించినప్పుడు సహాయక చర్యలను అందించడంలోనూ పోలీసులు అంకిత భావంతో పని చేస్తున్నారు. – తానేటి వనిత, రాష్ట్ర హోం శాఖ మంత్రి

సీఎం వైఎస్ జగన్ ప్రోత్సాహం మరువలేనిది

రాష్ట్రంలో పోలీసులు గురుతర బాధ్యతలను నిర్వర్తించడానికి సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అందిస్తున్న సహాయసహకారాలు, ప్రోత్సాహం మరువలేనివి. మతతత్వం, ఉగ్రవాదం, అసాంఘిక కార్యక్రమాలు, ఛాందసవాదం వంటి అనేక సమస్యలతో పోలీసులు నిరంతరం పోరాటం చేస్తున్నారు. ఈ పరిస్థితుల్లో మరింత సమర్థవంతంగా పనిచేసేలా సీఎం.. టెక్నాలజీని సమకూర్చారు. మన సైబర్ డేటా సెంటర్‌ను దేశంలోని అన్ని రాష్ట్రాలకు అనుసంధానిస్తూ పాస్‌వర్డ్‌ను అన్ని జిల్లాలకు అందజేశాం. తద్వారా ఎక్కడైనా ఆన్‌లైన్ మోసాలు జరిగితే నేరగాళ్లను సులువుగా గుర్తించడానికి వీలుంటుంది. సైబర్ కేసులను డీల్ చేయడానికి అనంతపురం పోలీస్ ట్రెయినింగ్ సెంటర్‌లో శిక్షణ ఇస్తున్నాం. నాటుసారా నుంచి 80% గ్రామాలకు విముక్తి కల్పించాం. విశాఖ–ఒడిశా సరిహద్దుల్లో 7,500 ఎకరాల్లో గంజాయి సాగును ధ్వంసం చేశాం. ప్రభుత్వ సహకారంతో ప్రత్యామ్నాయ పంటల సాగును ప్రోత్సహిస్తున్నాం. – రాజేంద్రనాథ్‌రెడ్డి, డీజీపీ

'అమరులు వారు' పుస్తకం ఆవిష్కరణ

'అమరులు వారు' అనే పుస్తకాన్ని సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆవిష్కరించారు. ఆంధ్రప్రదేశ్‌కు చెందిన 11 మంది అమరులైన పోలీస్ కుటుంబాలకు ఈ సందర్భంగా ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర హోం మంత్రి తానేటి వనిత, ప్రభుత్వ ఇన్‌చార్జి ప్రధాన కార్యదర్శి విజయానంద్, డీజీపీ కేవీ రాజేంద్రనాథ్‌రెడ్డి, శాంతి భద్రతల ఏడీజీ రవిశంకర్ అయ్యన్నార్, సీఐడీ చీఫ్ పీవీ సునీల్‌కుమార్, ఆర్టీసీ వీసీ, ఎండీ సీహెచ్ ద్వారకా తిరుమలరావు, విజయవాడ నగర పోలీస్ కమిషనర్ కాంతిరాణా టాటా, ఇతర పోలీస్ ఉన్నతాధికారులు, అమరులైన పోలీసుల కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

మన వికేంద్రీకరణ ఆకాంక్ష.. వాళ్లకూ తెలియాలి

▶ మొదటి పేజీ తరువాయి


మేధావి వర్గం వారంతా పాల్గొని తమ ఆకాంక్షను చాటారు. ఉత్తరాంధ్ర జిల్లాల అభివృద్ధికి విశాఖను రాజధానిగా చేయడమే మార్గమని నినదించారు. మాజీ వీసీ, ఉత్తరాంధ్ర నాన్‌పొలిటికల్ జేఏసీ చైర్మన్ లజపతిరాయ్ అధ్యక్షతన ఈ కార్యక్రమం కొనసాగింది. ఏయూ ప్రొఫెసర్ షారోన్ రాజ్, రాష్ట్ర బీసీ కమిషన్ సభ్యుడు పక్కి దివాకర్, జేఏసి వైస్ చైర్మన్ దేముడు నాయుడు తదితరులు మాట్లాడారు.

అమరావతి యాత్ర ఆపేయాలి




ఉత్తరాంధ్ర ప్రాంత అభివృద్ధితో పాటు అన్ని ప్రాంతాల అభివృద్ధే ధ్యేయంగా ఉత్తరాంధ్ర జేఏసీ ఉద్యమిస్తోంది. మద్రాస్ నుంచి విడిపోయిన సమయంలో తొలుత విశాఖనే రాజధానిగా ప్రతిపాదించారు. 1956 లోనే విశాఖ రాజధాని కావాలని అప్పటి అసెంబ్లీ తీర్మానం చేసింది. ఇప్పటికైనా మూడు రాజధానులు ఏర్పాటు చేయకుంటే భవిష్యత్తులో రాష్ట్రం మూడు ముక్కలయ్యే ప్రమాదం ఉంటుంది. అమరావతి యాత్ర ఇప్పటికైనా విరమించుకోవాలని జేఏసీ హెచ్చరిస్తోంది. లేదంటే ఉద్యమం మరింత తీవ్రతరం అవుతుంది. – లజపతిరాయ్, ఉత్తరాంధ్ర నాన్ పొలిటికల్ జేఏసీ చైర్మన్

టీడీపీ ఉత్తరాంధ్ర ద్రోహి




వికేంద్రీకరణతోనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుంది. అదే మా నాయకుడు సీఎం వైఎస్ జగన్ లక్ష్యం. అన్ని ప్రాంతాలు బావుండాలి.. అందరూ బావుండాలనేది వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ ధ్యేయం. ఉత్తరాంధ్ర ప్రజలు విశాఖ రాజధాని కోరుకోవడం లేదని కొందరు టీడీపీ ఉత్తరాంధ్ర ద్రోహులు ప్రచారం చేస్తున్నారు. వారందరికీ విశాఖ గర్జన విజయవంతం కావడమే సమాధానం. ఉత్తరాంధ్ర జేఏసీ ఆధ్వర్యంలో చేపట్టే ఉద్యమం ఆగదు. వారు ఏ కార్యక్రమం చేపట్టినా మా పార్టీ మద్దతు ఉంటుంది. విశాఖ రాజధాని అయితే రానున్న తరానికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు పెరుగుతాయి. రాష్ట్రంలోని 26 జిల్లాలు అభివృద్ధి చెందాలంటే, విశాఖ రాజధాని కావాల్సిందే. – బూడి ముత్యాలనాయుడు, డిప్యూటీ సీఎం

పాదయాత్ర సాగే ప్రాంతాల్లో బంద్ చేపట్టాలి



విశాఖ పరిపాలన రాజధాని అన్నది ఈ ప్రాంత ప్రజల ఆకాంక్ష. పరిపాలన వికేంద్రీకరణ మా ప్రభుత్వ విధానం. అమరావతిని పూర్తిస్థాయిలో అభివృద్ధి చేయాలంటే రూ.ఐదారు లక్షలకోట్లు ఖర్చవుతుంది. చంద్రబాబు ఐదేళ్ల కాలంలో అమరావతికి రూ.6 వేలకోట్లు మాత్రమే ఖర్చు చేశారు. అందులోనూ రూ.4,500 కోట్లు అప్పు. మిగతా రూ.1,500 కోట్లలో రూ.వెయ్యికోట్లు కేంద్ర ప్రభుత్వం ఇచ్చింది. ఈ లెక్కన ఆ ఐదేళ్లలో కేవలం రూ.500 కోట్లు మాత్రమే అమరావతికి ఖర్చుచేశారు. అమరావతి రైతులు భూమిని రియల్ ఎస్టేట్ తరహాలో ఇచ్చారు. విశాఖకు పరిపాలన రాజధానిగా అన్ని అర్హతలు ఉన్నాయి. చంద్రబాబు నిస్సిగ్గుగా విశాఖ రాజధానిని వ్యతిరేకిస్తున్నారు. అందుకే రైతుల ముసుగులో పాదయాత్ర చేయిస్తున్నారు. పచ్చ ముసుగు కప్పుకుని చేస్తున్న పాదయాత్ర జరుగుతున్న ప్రాంతంలో బైక్ ర్యాలీలు, నల్ల బ్యాడ్జీలతో నిరసనలు తెలపాలి. షాపులు స్వచ్ఛందంగా మూసి వేసి, బంద్ నిర్వహించడం వంటివి జేఏసీ చేపట్టాలి. – బొత్స సత్యనారాయణ, విద్యా శాఖ మంత్రి

ఉత్తరాంధ్ర ద్రోహులు బుద్ధి మార్చుకోవాలి



అమరావతి రైతులపేరిట నిర్వహించేయాత్ర చంద్రబాబు బినామీల యాత్ర. విశాఖ పరిపాలన రాజధానిగా మారితే ఉత్తరాంధ్రలో వలసలు ఆగిపోతాయి. విశాఖలో అన్ని మౌలిక సదుపాయాలు సమకూరుతాయి. తక్కువ ఖర్చుతోనే అద్భుత రాజధానిగా విశాఖ అభివృద్ధి చెందనుంది. ఇప్పటికైనా ఉత్తరాంధ్ర టీడీపీ ద్రోహులు తమ బుద్ధి మార్చుకోవాలి. – కరణం ధర్మశ్రీ, ప్రభుత్వ విప్

జేఏసీ ఏ నిర్ణయం తీసుకున్నా మద్దతిస్తాం


ఉత్తరాంధ్ర జేఏసీ ఏర్పాటు చేసిన నెల రోజుల్లోనే ఉద్యమం ఉధృతమైంది. ఉత్తరాంధ్ర ప్రజలు పరిపాలన రాజధానిగా విశాఖను కోరుకోవడంలేదని చెప్పే ప్రతీ ఒక్కరికీ విశాఖ గర్జన ఒక సమాధానం. అమరావతి రైతుల పేరిట నిర్వహించే దండయాత్ర కారణంగానే ఈ ఉద్యమం మరింత ఉధృతం అయ్యింది. మీరు మా ప్రాంతానికి వచ్చి, మా ప్రాంతం అభివృద్ధి చెందకూడదని కోరుకుంటామంటే మేము ఎలా ఊరుకుంటాం? చంద్రబాబు, ఆయన పార్టీ నేతలంతా ప్రాంతాల మధ్య విద్వేషాలు రెచ్చగొట్టే విధంగా పాదయాత్ర చేపట్టారు. మా ఉత్తరాంధ్ర ఉద్యమకారులకు చెప్పులు చూపిస్తున్నారు. ఇప్పుడు అమరావతి పేరుతో మరోసారి మోసపోలేం. ఇప్పటికైనా పాదయాత్ర నిలిపివేస్తే మంచిదని కోరుతున్నాం. ఉత్తరాంధ్ర నాన్ పొలిటికల్ జేఏసీ ఏ నిర్ణయం తీసుకున్నా, దానికి మేము కట్టుబడి ఉంటాం. – గుడివాడ అమర్‌నాథ్, ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి

తొడలు కొట్టడం సంస్కారమా?



ఎంతో మంది ముఖ్యమంత్రులుగా పని చేసినా, అందులో కొందరు మాత్రమే ప్రజల గుండెల్లో నిలుస్తారు. వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఈ కోవలోకే వస్తారు. కేంద్రమే స్వయానా రాజధాని అంశం రాష్ట్ర పరిధిలోని అంశమని చెప్పింది. కానీ ఇక్కడ బీజేపీ నాయకులు అమరావతి ఏకీకృత రాజధాని కావాలని అనడం హాస్యాస్పదంగా ఉంది. చంద్రబాబు రైతుల ముసుగులో చేయిస్తున్న పాదయాత్రకు హైకోర్టు పలు ఆంక్షలతో అనుమతి ఇచ్చింది. వాళ్లు వాటిని పట్టించుకోకుండా.. తొడలు కొడుతూ.. మీసాలు దువ్వుతూ.. రెచ్చగొట్టేలా ప్రవర్తిస్తుండటం దారుణం. ఇదేనా మీ సంస్కారం? తక్షణమే న్యాయస్థానం ఈ విషయాలను సుమోటోగా తీసుకుని పాదయాత్రను రద్దు చేస్తూ ఉత్తర్వులు ఇవ్వాలి. – దాడి వీరభద్రరావు, మాజీ మంత్రి

అభివృద్ధిని అడ్డుకుంటే ఊరుకోం



ఇతర ప్రాంతాల నుంచి వచ్చిన వారిని కూడా విశాఖ వాసులు అక్కున చేర్చుకుంటారు. అలాంటి మా ప్రాంత అభివృద్ధికి అడ్డుపడితే ఊరుకునేది లేదు. దానికోసం ఎందాకైనా ముందుకు వెళతాం. మా మౌనాన్ని అమాయకత్వం అనుకుంటే పొరపాటే. సీఎం తీసుకున్న పరిపాలన వికేంద్రీకరణకు అందరూ మద్దతు పలుకుతున్నారు. విశాఖ పాలన రాజధాని అయితే దేశంలోనే ప్రధాన నగరాలకు దీటుగా అభివృద్ధి చెందుతుంది. – భీశెట్టి సత్యవతి, అనకాపల్లి ఎంపీ

ఉద్యమం ద్వారానే సాధించుకుందాం



రాజధాని అవ్వాలంటే రాష్ట్రం మధ్యలోనే ఉండనవసరం లేదు. చరిత్రను పరిశీలిస్తే.. ఉద్యమం ద్వారానే తెలంగాణను సాధించుకున్నారు. ఉత్తరాంధ్ర ప్రజలు కూడా ఉద్యమం ద్వారానే పరిపాలన రాజధాని సాధించుకోవాలి. 29 గ్రామాల కోసం వారు రాజధాని అడిగితే.. రాష్ట్రంలో ఉన్న 26 జిల్లాలు ఏమవ్వాలి? మన డిమాండ్‌కు మద్దతివ్వని పార్టీలను బంగాళాఖాతంలో కలపాలి. – జూపూడి ప్రభాకర్, ప్రభుత్వ సలహాదారు (సామాజిక న్యాయం)

'అసైన్డ్' బదలాయింపులో ప్రజలకు మేలు జరగాలి

- కాలానుగుణంగా చట్టాల్లో మార్పు అవసరం
- రెవెన్యూ మంత్రి ధర్మాన ప్రసాదరావు



సాక్షి, అమరావతి: ప్రజలకు మేలు జరిగి, ప్రభుత్వానికి మంచిపేరు వచ్చేలా అసైన్డ్ భూముల బదలాయింపునకు మెరుగైన సిఫారసులు చేయాలని రెవెన్యూశాఖ మంత్రి ధర్మాన ప్రసాదరావు ఎమ్మెల్యేలను కోరారు. అసైన్డ్ భూములపై ఆయన అధ్యక్షతన ఏర్పాటైన కమిటీ తొలి సమావేశం శుక్రవారం మంగళగిరిలోని చీఫ్ కమిషనర్ ఆఫ్ ల్యాండ్ అడ్మినిస్ట్రేషన్ (సీసీఎల్ఏ) కార్యాలయంలో జరిగింది. ఈ సమావేశంలో మంత్రి మాట్లాడుతూ సమాజ హితం కోసం చట్టాలను ప్రభుత్వం కాలానుగుణంగా సమీక్షించుకుని, అవసరమైన మార్పులు, చేర్పులు చేయాలని చెప్పారు. వైఎస్ రాజశేఖరరెడ్డి హయాంలో ఆరువిడతల భూ పంపిణీకి తాను నేతృత్వం వహించానని గుర్తుచేశారు. తండ్రి అడుగుజాడల్లోనే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పయనిస్తున్నారని కొనియాడారు. ప్రజలకు భూమి మరింత అందుబాటులోకి తీసుకొచ్చి వారి జీవన ప్రమాణాలు పెంచేలా సీఎం అన్నివిధాలా కృషిచేస్తున్నారని తెలిపారు. భూమి వ్యవసాయం, ఇతర రంగాలకు ఉపయోగపడేలా ఉండాలన్నారు. వ్యవసాయ భూమి తమ చేతుల్లో ఉంటే రైతుల్లో ఆత్మవిశ్వాసం ఎక్కువగా ఉంటుందని, అదే ఆత్మవిశ్వాసం అసైన్డ్ భూములున్నవారికి సైతం కలిగించేలా కమిటీ కృషిచేయాలని కోరారు. గతంలో మాదిరిగా గ్రామాల్లో పెత్తందారులు పేదవర్గాల నుంచి భూములు లాక్కునేందుకు వీల్లేదన్నారు. అసైన్‌మెంట్‌దారులైన పేదవారికి బహుళ ప్రయోజనాలు చేకూర్చేలా కమిటీ సూచనలు, సలహాలు ఇవ్వాలని కోరారు. పక్క రాష్ట్రాలతో పోల్చి అసైన్డ్ భూములకు సంబంధించి రైతులు పొందిన ప్రయోజనాలు పరిశీలించాలన్నారు. అవసరమైతే తమిళనాడు, కర్ణాటక, కేరళ రాష్ట్రాల్లో అధ్యయనం చేయాలని సూచించారు. కమిటీ సభ్యురాలైన హోం మంత్రి తానేటి వనిత మాట్లాడుతూ పట్టా భూముల మధ్యలో అసైన్డ్ భూములు ఉన్నాయని, వాటిని గుర్తించి ఇళ్ల పట్టాలు ఇచ్చేందుకు ప్రయత్నిస్తుంటే కొందరు కోర్టులో కేసులు వేస్తున్నారని తెలిపారు. సాంఘిక సంక్షేమశాఖ మంత్రి మేరుగు నాగార్జున మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీలకు మేలు జరిగేలా అసైన్డ్ భూములు అన్యాక్రాంతం కాకుండా చూడడానికి తీసుకోవాల్సిన చర్యలపై కమిటీని నియమించడం గొప్ప పరిణామమన్నారు. ఈ సమావేశంలో తొలుత అసైన్డ్ భూములపై చట్టాలు, సవరణలు, కలెక్టర్ల నివేదికలు, గత కమిటీ సిఫార్సులు తదితర అంశాలకు సంబంధించిన సమగ్ర సమాచారాన్ని సీసీఎల్ఏ, స్పెషల్ సీఎస్ జి.సాయిప్రసాద్ కమిటీకి వివరించారు. అదనపు సీసీఎల్ఏ ఇంతియాజ్, సీసీఎల్ఏ ల్యాండ్స్ జాయింట్ సెక్రటరీ జి.గణేష్ కుమార్, పలువురు ఎమ్మెల్యేలు పాల్గొన్నారు.

విశాఖ కోసం రాజీనామా!

- మంత్రి ధర్మానను వారించిన సీఎం జగన్
- ఉత్తరాంధ్ర ఆకాంక్ష కంటే పదవి గొప్పది కాదన్న ధర్మాన
- మూడు ప్రాంతాలకూ సమ న్యాయమే ధ్యేయమని సముదాయించిన సీఎం

సాక్షి, అమరావతి: విశాఖ కేంద్రంగా కార్యనిర్వాహక రాజధాని సాధన ఉద్యమంలో చురుగ్గా పాల్గొనేందుకు తన రాజీనామాను అంగీకరించాలన్న రెవెన్యూ మంత్రి ధర్మాన ప్రసాదరావు విజ్ఞప్తిని సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సున్నితంగా తిరస్కరించారు. శుక్రవారం తాడేపల్లిలోని క్యాంపు కార్యాలయంలో ముఖ్యమంత్రి జగన్‌ను కలసిన మంత్రి ధర్మాన కొందరు ప్రగతి నిరోధకులు ఉత్తరాంధ్ర అభివృద్ధికి అడ్డుపడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఉత్తరాంధ్ర ప్రజల అభిలాషను నెరవేర్చడం కన్నా మంత్రి పదవి గొప్పది కాదని, తన రాజీనామాను అనుమతించాలని ఈ సందర్భంగా కోరినట్లు తెలిసింది. దీన్ని సున్నితంగా తిరస్కరించిన సీఎం జగన్ వికేంద్రీకరణ ద్వారా మూడు ప్రాంతాలకూ సమన్యాయం చేయడమే ప్రభుత్వ ధ్యేయమని చెప్పారు. తాను సుమారు నాలుగు దశాబ్దాలుగా ప్రజా జీవితంలో ఉన్నానని, సర్పంచ్ నుంచి రెవెన్యూ మంత్రి వరకూ వివిధ బాధ్యతలు సమర్థంగా నిర్వహించినట్లు ధర్మాన ఈ సమావేశంలో పేర్కొన్నారు. దీని వెనుక దివంగత వైఎస్సార్ ఆశీస్సులు, ప్రోత్సాహం మెండుగా ఉన్నాయన్నారు. సీఎం జగన్ అధికారం చేపట్టాక పరిపాలనలో సమూల మార్పులు తెచ్చారని ప్రశంసించారు.

విశ్వసనీయ సమాచారం ప్రకారం సమావేశం వివరాలివీ..

- ఉత్తరాంధ్ర యువత భవిష్యత్తు, సమగ్రాభివృద్ధి, పరిపాలన రాజధానిగా విశాఖను సాధించుకోవడంతో పోలిస్తే ఈ పదవులు, హోదాలు గొప్పవని నేను భావించడం లేదు.
- అనేక అవకతవకలు, ఆశ్రిత పక్షపాతం, ఏకపక్ష ప్రయోజనాలు, కేంద్రీకృతమైన సంపద కోసం సమగ్రాభివృద్ధిని విస్మరిస్తూ గత సర్కారు అమరావతిని రాజధానిగా ఏర్పాటు చేసింది. నాడు శివరామకృష్ణన్ కమిటీ నివేదికను తుంగలో తొక్కగా నేడు ధనబలం, ఓ వర్గం మీడియా సహకారంతో ఉత్తరాంధ్ర అభివృద్ధికి అడ్డుపడుతూ కుటిల యత్నాలు చేస్తున్నారు. రూ.లక్షల కోట్లు వెచ్చించి అమరావతిని మరో హైదరాబాద్‌లా తయారు చేయడం రాష్ట్ర ప్రజల ఆకాంక్షలకు విరుద్ధం.
- రాజ్యాంగ వ్యవస్థలను రాష్ట్రంలోని అన్ని ప్రాంతాల్లో నెలకొల్పాలని మీరు (సీఎం జగన్) తీసుకున్న నిర్ణయం ద్వారా మూడు ప్రాంతాల ప్రగతికి బాటలు వేయడం కాకుండా చారిత్రక శ్రీబాగ్ ఒప్పందాన్ని గౌరవించినట్లయింది. ఉత్తరాంధ్ర ప్రాంతానికి ఇది కొత్త ఆశలు చిగురింపజేసింది. యువత ఆశలు మొగ్గ తొడిగాయి. పొట్టకూటి కోసం వలస వెళ్లిపోతున్న ప్రాంత ప్రజలకు గౌరవంగా బతకొచ్చనే ధైర్యాన్నిచ్చింది. తమ మధ్యే రాష్ట్ర పరిపాలన జరుగుతుందని వ్యాపారవేత్తలు, ఉద్యోగులు, ప్రజాసంఘాలు, గృహిణులు ఉత్తేజితులయ్యారు.
- దేశంలో అత్యంత వెనుకబడిన జిల్లాగా లెక్కలకెక్కిన శ్రీకాకుళం వాసిగా, ఉత్తరాంధ్ర ప్రజాప్రతినిధిగా విశాఖలో పాలనా రాజధాని ఒక్కటే ఈ ప్రాంత అభివృద్ధికి తారక మంత్రమని త్రికరణ శుద్ధిగా నమ్ముతున్నా. వికేంద్రీకరణ సూత్రంతో అన్ని ప్రాంతాల సమగ్రాభివృద్ధి కోసం చేస్తున్న కృషికి అంతా మద్దతివ్వాలి. ఈ దిశగా ఆలోచించినప్పుడు ఉత్తరాంధ్ర ఉజ్వల భవిష్యత్తు కళ్ల ముందు కదులుతోంది. పొట్ట చేత పట్టుకుని పరాయి ప్రాంతాలకు వెళుతున్న వలసలు ఆగిపోతున్న దృశ్యం కళ్ల ముందు కనిపిస్తుంటే మనసంతా సంతోషంతో నిండిపోతుంది.

ఇకపై మరింత వెరీ 'గుడ్డు'

సాక్షి, అమరావతి: 'జగనన్న గోరుముద్ద'లో కీలక పౌష్టికాహారమైన కోడిగుడ్లను మరింత నాణ్యంగా, తాజాగా అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపట్టింది. కోడిగుడ్ల సరఫరాలో, వాటి నిల్వలో ఎదురవుతున్న సమస్యలను అధిగమించడంపై దృష్టి సారించింది. పాఠశాల విద్యా శాఖ, స్త్రీ, శిశు సంక్షేమ శాఖల ఉన్నతాధికారులు ఇటీవల సమావేశమై దీనిపై చర్చించారు. కోడిగుడ్ల నాణ్యతపై ప్రభుత్వం థర్డ్ పార్టీ ద్వారా చేయించిన పరిశీలనల నివేదికపై కూడా సమావేశంలో చర్చించారు. కోళ్ల ఫారాల నుంచి నేరుగా స్కూళ్లకు తాజా, నాణ్యమైన గుడ్లను అందించాలన్నది ప్రభుత్వ లక్ష్యం కావడంతో ఆ దిశగా అధికారులు చర్యలు చేపట్టారు. ఇకనుంచి నెలకు నాలుగుసార్లు సరఫరా చేయాలని విద్యాశాఖ ఆదేశించింది.

ఎవరివల్ల లోకం వ్యథ చెందదో, లోకం వలన ఎవడు వ్యథ చెందడో, సంతోషం, కోపం, భయం, ఉద్వేగాల నుండి ఎవడు ముక్తుడో అతడు నాకు ప్రియమైనవాడు.

– భగవద్గీత

సాక్షి

శనివారం, అక్టోబర్, 22

ఎన్నికలే బ్రిటన్‌కు మందు

మహాసంక్షోభం ముంచుకొస్తున్నదని, నలుదిక్కులా పొంచివున్న సమస్యలు కాలనాగులై కాటేసే ప్రమాదముందని తెలిసినా అలవికాని హామీలిచ్చి బ్రిటన్ ప్రధాని పదవిని చేజిక్కించుకున్న లిజ్ ట్రస్ కేవలం 45 రోజుల వ్యవధిలోనే తత్వం బోధపడి నిష్క్రమించారు. బ్రిటన్ చరిత్రలో అతి స్వల్పకాలం ఏలుబడి సాగించిన నేతగా అపకీర్తి మూటకట్టుకున్నారు. నెలాఖరుకల్లా మరొకరు ఆ పదవిని అధిష్ఠించాల్సి ఉంది. ఎనిమిది వారాల్లో ముచ్చటగా మూడో ప్రధానిని బ్రిటన్ ప్రజానీకం చూడబోతున్నారు. కొత్తగా బాధ్యతలు చేపట్టే నేత ఈ సంక్షోభం నుంచి దేశాన్ని గట్టెక్కించేందుకు ఏం చేస్తారన్నది కొన్నిరోజుల్లో తేలిపోతుంది. పార్లమెంటులో పూర్తి మెజారిటీ ఉన్న కన్సర్వేటివ్ పార్టీ ఎన్నికల ఊసెత్తకుండా కొత్త నేతతో నష్టనివారణకు ప్రయత్నించవచ్చు. కానీ అది అన్ని విధాలా అప్రజాస్వామికమే అవుతుంది.

ప్రస్తుతం బ్రిటన్ చుట్టూ ముసురుకున్న సమస్యలకు లిజ్ ట్రస్ కారకులు కాకపోవచ్చు. 2016లో వెనకాముందూ చూడకుండా బ్రెగ్జిట్‌కు దేశం ఆమోదముద్ర వేయటంలోనే అందుకు బీజాలు పడివుండొచ్చు. ఈయూ నుంచి బయటికొచ్చినప్పటినుంచీ ఆర్థిక అస్థిరత పీడిస్తున్న సంగతి కాదనలేనిది. కరోనా కష్టాలు సరేసరి. ఈలోగా ఉక్రెయిన్‌లో రష్యా దురాక్రమణ యుద్ధం ఇంధన ధరలను ఆకాశాన్నంటేలా చేసింది. కానీ ఈ సమస్యల పరిష్కారానికి ఆమె అనుసరిస్తానన్న విధానాలపై ప్రధాని పదవికి పోటీపడినప్పుడే కన్సర్వేటివ్ పార్టీలో సందేహాలు వ్యక్తమయ్యాయి. ఆమె చూపుతున్న మార్గం ఆత్మహత్యాసదృశమవుతుందని ఆర్థిక నిపుణులు సైతం హెచ్చరించారు. ఆర్థిక వ్యవస్థకు పునరుత్తేజం తెచ్చి వృద్ధికి దోహదపడతానని, అందుకోసం పన్నులపై కోత విధిస్తానని, విద్యుత్ బిల్లులపై ద్రవ్యోల్బణం ప్రభావం పడకుండా అదుపు చేస్తానని ట్రస్ హామీ ఇచ్చినప్పుడు ఆమెతో పోటీపడిన రిషి సునాక్ అది మరింత సంక్షోభాన్ని కొనితెస్తుందన్నారు. పన్ను కోతలవల్ల ఏర్పడే లోటును ఎలా పూరిస్తారో, పెరిగే వ్యయానికి నిధులు ఎక్కణ్ణించి వస్తాయో చూపకుండా నిర్ణయాలు తీసుకుంటే ఆర్థిక వ్యవస్థ అధోగతి పాలవుతుందని హెచ్చరించారు. కానీ సునాక్‌ను ఆమె నిరాశావాదిగా కొట్టిపారేశారు. అయితే గత నెల 23న ఆర్థికమంత్రి క్వాసీ క్వార్‌టెంగ్ మినీ బడ్జెట్‌ను ప్రవేశపెట్టిన తర్వాత జరిగింది అదే. ఒకపక్క ప్రభుత్వ వ్యయం పెంపు, మరో పక్క 4,500 కోట్ల పౌండ్ల పన్ను కోతలు, దాని భర్తీకి బాండ్ల జారీ ప్రతిపాదనలు ప్రభుత్వాన్ని రుణ ఊబిలోకి నెట్టేస్తాయన్న అంచనాలకు దారితీశాయి. వడ్డీరేట్లు పెరిగాయి. ఇంధన ధరలు ఆకాశాన్నంటి, ద్రవ్యోల్బణం పది శాతానికి ఎగబాకి, త్వరలో ఆర్థిక మాంద్యం రాబోతున్న సూచనలు కనిపిస్తున్న తరుణంలో చేసిన ఈ ప్రతిపాదనలు ఫైనాన్షియల్ మార్కెట్లను భయోత్పాతంలోకి నెట్టేశాయి. ఫలితంగా కొత్తగా జారీచేసే బాండ్లు కొనడంమాట అటుంచి, తమదగ్గర ఉన్నవాటిని మదుపుదారులు అమ్ముకోవటం ప్రారంభించారు. ఇది బాండ్ల విలువను మింగి, పౌండ్ పతనానికి దారితీసింది. ఈ సంక్షోభాన్ని అడ్డుకోవటానికి బ్యాంక్ ఆఫ్ ఇంగ్లండ్ చేసిన ప్రయత్నం బెడిసికొట్టింది. ఇక గత్యంతరం లేదని తెలిసి మినీ బడ్జెట్ ప్రతిపాదనలు ఒక్కొక్కటే ఉపసంహరించుకోవటం ప్రారంభించారు. చివరకు ఆర్థికమంత్రిని సాగనంపి ఆ స్థానంలో జెరిమీ హంట్‌ను తీసుకొచ్చారు.

సమస్యలను సక్రమంగా విశ్లేషించి సరైన విధానాలకు రూపకల్పన చేయటం, వాటి అమలులో ఎదురయ్యే జయాపజయాలకు తామే బాధ్యత వహించటం నాయకత్వ స్థానంలో ఉండేవారు చేయాల్సిన పని. కానీ లిజ్ ట్రస్ అలా వ్యవహరించలేకపోయారు. తన అసమర్థతనూ, చేతకానితనాన్నీ చాటుకున్నారు. ప్రధాని పదవికి పోటీపడినప్పుడు చేసిన వాగ్దానాలను అమలుచేయటానికి తనకు సన్నిహితుడైన క్వార్‌టెంగ్‌ను ఆర్థికమంత్రిని చేసింది లిజ్ ట్రస్సే. మినీ బడ్జెట్‌లోని ఆయన ప్రతిపాదనలన్నీ ట్రస్ మానసపుత్రికలే. ఆర్థికమంత్రిగా ఉన్నందుకైనా క్వార్‌టెంగ్ ఆమె ప్రతిపాదనలకు మార్పులు, చేర్పులు చేసిన దాఖలా కనబడదు. తీరా వీటిపై వ్యతిరేకత వెల్లువెత్తేసరికి ఆయన్ను బాధ్యుణ్ణి చేసి గతవారం కేబినెట్ నుంచి తప్పించారు. పైగా ఓపక్క తన నిర్ణయాలను వెనక్కి తీసుకుంటూనే యోధురాలినని, తుదికంటా పోరాడతానని నమ్మబలికారు. ఆ వెంటనే పదవికి రాజీనామా చేశారు. అంతకుముందు రాజీనామా చేసిన హోంమంత్రి బ్రేవర్మన్ ఉన్నమాటన్నారు. ప్రభుత్వానికి సారథ్యంవహించేవారు తప్పులు చేయలేదని బుకాయించటానికి బదులు అవి జరిగాయని నిజాయితీగా అంగీకరించటానికి సిద్ధపడాలని ఒక ఎంపీకి పొరపాటున పంపిన మెయిల్‌లో ఆమె వ్యాఖ్యానించారు. తన సహచరుల్లో తనపై ఎలాంటి అభిప్రాయం ఉన్నదో అర్థమయ్యాక ఇక రాజీనామా చేయటమే ఉత్తమమని ట్రస్ భావించివుండొచ్చు.

పార్లమెంటులో కన్సర్వేటివ్ పార్టీకి తిరుగులేని మెజారిటీ ఉండొచ్చు. అంతమాత్రంచేత జనామోదం ఉందో లేదో తెలియని మరొకరిని పార్టీ సభ్యులు లేదా ఎంపీల అంగీకారంతో ప్రతిష్ఠించి అధికారంలో పూర్తికాలం కొనసాగాలనుకోవటం అప్రజాస్వామికం. ఇది తొలిసారి కూడా కాదు. ఒకప్పుడు 'సహజ పాలక పక్షం'గా నీరాజనాలందుకున్న కన్సర్వేటివ్ పార్టీ ఇప్పుడు ప్రజల ముందు దోషిగా నిలబడింది. ప్రభుత్వ నిర్ణయాలు దేశాన్ని మరింత సంక్షోభంలోకి నెట్టాయని స్పష్టంగా తెలుస్తున్నప్పుడూ, అధికార కన్సర్వేటివ్ పార్టీ ముఠా తగాదాల్లో మునిగి మేధోశూన్యతలోకి జారిపోయిందని అర్థమవుతున్నప్పుడూ అన్ని పక్షాలూ ప్రజాతీర్పు కోరటమే పరిష్కారం.

గ్రహం అనుగ్రహం

శ్రీ శుభకృత్ నామ సంవత్సరం, దక్షిణాయనం, శరదృతువు
ఆశ్వయుజ మాసం, **తిథి:** బ.ద్వాదశి సా.4.11 వరకు
తదుపరి త్రయోదశి, **నక్షత్రం:** పుబ్బ ప.1.07 వరకు
తదుపరి ఉత్తర, **వర్జ్యం:** రా.8.40 నుండి 10.21 వరకు
దుర్ముహూర్తం: ఉ.5.59 నుండి 7.31 వరకు
అమృతఘడియలు: ఉ.6.15 నుండి 7.57 వరకు.

సూర్యోదయం : 5.58
సూర్యాస్తమయం: 5.32
రాహుకాలం : ఉ.9.00 నుంచి 10.30 వరకు
యమగండం : ప.1.30 నుంచి 3.00 వరకు

అంబేడ్కర్ చూపుతోనే సోషలిజం!

అభిప్రాయం



డా॥ కత్తి పద్మారావు

ఇవ్వాళ కమ్యూనిస్టులైనా, సోషలిస్టులైనా, మత తత్త్వ వాదులైనా అంబేడ్కర్‌ను స్మరించడం సాధారణ దృశ్యమయ్యింది. సంఘ్ పరివార్ శక్తులతోపాటూ... కాంగ్రెస్‌లో ఉన్న హిందూ తత్త్వం ఒంటబట్టించుకున్న అనేక మంది నాయకులూ అంబేడ్కర్ బతికున్న కాలంలోనూ అనేక సందర్భాల్లో ఆయన్ని వ్యతిరేకించినవారే. భారత్‌లో వర్గం అంటే కులమేననీ... కుల వ్యవస్థ నశిస్తే కానీ వర్గ వ్యవస్థ కనుమరుగు కాదనీ, అప్పుడుకానీ సామ్యవాద సమాజ స్థాపన సాధ్యంకాదనీ అంబేడ్కర్ అన్న మాటలను కమ్యూనిస్టులూ, సోషలిస్టులూ పట్టించుకోలేదు. ప్రముఖ సోషలిస్ట్ నాయకుడూ, బీసీ నేత ములాయం సింగ్ యాదవ్ తుది శ్వాస విడిచిన ఈ తరుణంలో మరొకసారి ఈ దిశలో చర్చ జరగవలసిన అవసరం ఉంది.

భారతదేశ రాజకీయాల్లో రామ్ మనోహర్ లోహియా ప్రతినిధిగా రాజకీయాల్లో జీవించిన ప్రముఖ నాయకుడు ములాయం సింగ్ యాదవ్. అక్టోబర్ 11న ఆయనకు తుది వీడ్కోలు పలకడం భారతదేశానికి ఒక విషాద ఘట్టమే. మహాత్మాగాంధీ, జవహర్ లాల్ నెహ్రూ, ఇందిరాగాంధీ, రాజీవ్ గాంధీ చనిపోయినప్పుడు ఇచ్చిన ప్రాధాన్యత ఒక సోషలిస్ట్ బీసీ రాజకీయ నాయకుడు చనిపోయినప్పుడు ఇవ్వకపోవడం బ్రాహ్మణవాద భావజాలమే ఇంకా నడుస్తుందనడానికి ఒక నిదర్శనం. ఇది చాలా బాధాకరమైన విషయం.

భారతీయ సోషలిస్ట్ విధానాన్ని రూపొందించిన రామ్ మనోహర్ లోహియా ఒక మార్వాడీ కులం నుండి వచ్చారు. కానీ ఆయన బీసీలకు రాజకీయ అధికారం కావాలని నినదించారు. ఆ స్ఫూర్తి నుండి వచ్చిన వారే లాలూ ప్రసాద్ యాదవ్, శరద్ యాదవ్, రాంవిలాస్ పాశ్వాన్, ములాయం సింగ్ యాదవ్ వంటివారు. ఇంకా ఎందరో రాజకీయ నాయకులు లోహియా ప్రభావంతో రాజకీయాల్లో బ్రాహ్మణవాద రాజకీయాలకు ఎదురు నిలబడ్డారు. ఈరోజు బీజేపీ అనే ఒక పార్టీ ఏర్పడిందంటే ఆరోజు వాళ్ల కాంగ్రెస్‌కు వ్యతిరేక పోరాటాలే అనేది మరువరాదు. మండల్ కమిషన్ నివేదిక అమలు జరపాలని లోహియా స్ఫూర్తితో వీపీ సింగ్ ముందుకు వచ్చేటప్పటికి జనతా పార్టీ చీలిపోయి మతోన్మాద బీజేపీ ఏర్పడింది.

కమ్యూనిస్టులు, కార్ల్ మార్క్స్ వర్గ సిద్ధాంతాన్ని భారతదేశానికి అన్వయం చేయలేకపోయారు. అలా అన్వయం చేసి వుంటే భారతదేశంలో నిజమైన వైరుధ్యం కులం అని గుర్తించేవారు. అమానవీయ అస్పృశ్యతా నిర్మూలన ద్వారానే కుల నిర్మూలనా సాధ్యమనే లోహియా వాదులూ దీనిని విస్మరించారు. మొదటి నుండి లోహియా వర్గంలో సోషలిస్టులు అగ్ర వర్ణాలకు సంబంధించినవారే ఎక్కువ. లోహియాకి గాంధీ మీద అపారమైన గౌరవం వుంది. కానీ ఇద్దరి అభిప్రాయాలూ చాలా భిన్నమైనవి. లోహియాకు దేవుడిపై విశ్వాసం లేదు. ఆయన నాస్తికుడు. గాంధీజీ దేవుడు, సత్యం, అంతర్వాణి వంటి విషయాలకు ప్రాధాన్యం ఇచ్చారు. అయినా గాంధీజీతో లోహియా చాలా సన్నిహితంగా మెలుగుతూ వచ్చాడు. 1948 జనవరి 28న గాంధీజీ లోహియాతో 'నీతో చాలా విషయాలు వివరంగా మాట్లాడాలని వుంది. కానీ నాకు సమయం దొరకటం లేదు. నా గదిలోనే నీవు కూడా పడుకో. మనం రాత్రికి మాట్లాడు కుందాం' అన్నాడు. లోహియా గాంధీతో పాటు ఆయన గదిలోనే పడుకున్నప్పటికీ గాంధీజీ లోహియా నిద్రకు భంగం కలిగించలేక పోయాడు. మరుసటి రోజు లోహియాతో గాంధీజీ, 'నేను చాలా ముఖ్యమైన విషయం మాట్లాడాలని, సోషలిస్టు పార్టీ గురించీ, కాంగ్రెస్ గురించీ ఏదో ఒకటి నిర్ణయించాలని అందువల్ల మరుసటి రోజు (జనవరి 30) సాయంత్రం తప్పకరావాలని' అన్నాడు. కానీ ఆ రోజే ఆయన మతోన్మాది చేతుల్లో హత్యకు గురైన సంగతి తెలిసిందే. లోహియా



అనుచరులంతా ఆయన భావజాలాన్ని తీసుకోలేదు. గాంధీ భావాలే లాలూప్రసాద్ యాదవ్, ములాయం సింగ్ యాదవ్, ఇతర సోషలిస్టుల్లోనూ ఎక్కువగా వున్నాయి. అందుకే వీరు బీజేపీని ఎదిరించలేకపోతున్నారు.

ఇకపోతే అస్పృశ్యుల జీవితాలు చూసి అంబేడ్కర్ తన జీవితంలో ఎన్నోసార్లు కంటతడి పెట్టాడు. ఈ సమాజంలో తన ప్రజలు ఎందుకు అస్పృశ్యులుగా జీవిస్తున్నారు. ఈ హిందువులు కుక్కలకు సబ్బుపెట్టి స్నానం చేయిస్తూ, వాటికి పసుపు రాస్తూ వాటిని గౌరవిస్తూ... సాటి మనిషిని నువ్వు అంటరాని వాడివి అంటూ ఎందుకు హింస చేస్తున్నారు? అని ఎంతో మథనపడ్డాడు. ఆ మథనం నుండే ఆయన వ్యక్తిత్వం రూపొందింది. కొలంబియా యూనివర్సిటీలో పీహెచ్‌డీ తీసుకున్న మేధావికి బరోడాలో ఒక మామూలు బంట్రోతు మంచి నీళ్ళు ఇవ్వకుండా నిరాకరించినందుకు ఆయన తపన చెందాడు. ఆ తపన నుండే ఆయన ఉద్యమాన్ని సృష్టించాడు. తన లక్ష్య సాధన కోసం, అస్పృశ్యుల సమస్యలను ప్రభుత్వం ముందు వుంచడం కోసం, వారి కష్టాలను తొలగించడం కోసం ఒక కేంద్ర వ్యవస్థ ఏర్పాటుపై అభిప్రాయాలను తెలుసుకోవడం కోసం 1924 మార్చి 9వ తేదీన బొంబాయిలోని దామోదర్ హాల్‌లో ఒక సమావేశం ఏర్పాటు చేశారు. తీవ్రమైన చర్చోపచర్చల తర్వాత ఒక వ్యవస్థ ఏర్పాటు చేయాలని తీర్మానించారు. తదనుగుణంగా జూలై 20వ తేదీన 'బహిష్కృతకారిణి సభ'ను 1860 చట్టం కింద నమోదు చేశారు.

దళితుల చరిత్రను రూపొందించడంలో అంబేడ్కర్ త్యాగపూరితమైన కృషిని నిర్వహించారు. భారత సామాజిక వ్యవస్థలో కులం, అస్పృశ్యత ఎలా ఏర్పడ్డాయో తెలియకుండా భారతదేశంలో నూతన వ్యక్తిత్వ నిర్మాణం జరగడం సాధ్యం కాదు. ఇప్పుడు మనకు కులంలేని మనుషులు కావాలి. కుల జీవితం భారతదేశంలో ఒక నిబద్ధతగా మారిపోయింది. అందుకే అంబేడ్కర్ కులం గురించి తన కుల నిర్మూలనా గ్రంథంలో 'హిందూ సమాజం ఒక కులాల సమ్మేళనం. ప్రతి కులమూ అదొక పరిమిత సంస్థ కాగా అందులోకి క్రొత్తవాడికి ప్రవేశం లేదు. ఇతర మతాల వాళ్ళను, జాతులను తమ మతంలో కలుపుకొని తద్వారా తమ మతాన్నీ, తమ సమాజాన్నీ విస్తరింపజేసుకొనే అవకాశం హిందువులకు లేకుండా పోవడానికి కారణం కేవలం కులవ్యవస్థే' అని పేర్కొన్నాడు.

అంబేడ్కర్‌ను పూర్తిగా వ్యతిరేకించాలనే బీజేపీ వ్యూహం సామాజిక న్యాయం వైపుకు నడవడంలేదు. దళితులపై ద్వేషాన్ని ప్రకటిస్తుంది. ఆవు పేరు చెప్పి ఎంతోమంది దళితులను వేటాడారు. ముస్లిమ్‌లపై ద్వేషాన్ని కుమ్మరించారు. తేజస్వినీ యాదవ్, శరద్ యాదవ్, మమతా బెనర్జీ వంటివారంతా దళితులపై అణచివేతను నివారించడానికి గొప్ప ఉద్యమం నడపలేకపోయారు. మధ్యతరగతి రైతులు, మధ్య తరగతి భూస్వాములుగా వ్యవహరించారు. వీళ్ళకు అంబేడ్కర్ భావజాలం ఒంటబట్టే వరకూ బీజేపీకి ప్రత్యామ్నాయం కాలేరు. ఆ పార్టీకీ వీళ్ళకు సన్నని గీత మాత్రమే తేడా వుంది. అంబేడ్కర్ భావజాల స్ఫూర్తిలో బౌద్ధం దాగి వుంది. ముఖ్యంగా స్త్రీ విముక్తి పోరాటంలో కూడా వీరు అంబేడ్కర్ ఆలోచనలను తీసుకోలేదు. కనీసం మహాత్మాఫూలే, సావిత్రీబాయి ఫూలే స్ఫూర్తి కూడా వీరి దగ్గర లేదు. అంబేడ్కర్ భార్య చనిపోయిన తరువాత కూడా కామతృష్ణకు గురికాకుండా జీవించాడు. గాంధీ, నెహ్రూల స్త్రీలకు సంబంధించిన కథనాలు లాంటివి అంబేడ్కర్‌కు లేవు. ఆయన మరో బుద్ధుడిలా జీవించాడు. స్త్రీ వ్యామోహం అనేక మంది నాయకుల్ని పతనావస్థకు తీసుకెళ్ళింది. వ్యక్తిత్వం అనేది వ్యామోహ రహితమైనదైతే కానీ విశ్వవ్యాపితమైన ప్రేమను అందించ లేరు. అంబేడ్కర్ స్త్రీల పట్ల గౌరవంగా వుండడమే గాక 'హిందూ కోడ్ బిల్' ద్వారా వారి హక్కులను సాధించిన మహోన్నత వ్యక్తి.

ఏ నాయకుడైతే స్త్రీల చేత గౌరవించబడతారో ఆ నాయకుడే ప్రపంచ వ్యాపిత కీర్తిని ఆర్జిస్తాడు. స్త్రీలు నిశ్శబ్ద ప్రచారకులు. వారొక వ్యక్తిత్వాన్ని గౌరవిస్తే దాన్ని మౌఖికంగా ప్రచారం చేస్తారు. అంబేడ్కర్‌కి విపరీతమైన స్త్రీల ఫాలోయింగ్ వుండేది. బ్రాహ్మణ స్త్రీల దగ్గర నుండి దళిత స్త్రీల వరకు వారి విముక్తి కోసం ఆయన తన మంత్రి పదవికే రాజీనామా ఇచ్చాడు. స్త్రీలలో ప్రేమనూ, దుఃఖాన్నీ, వ్యధనీ చూశాడు. స్త్రీల అభ్యున్నతి కోసం మథన పడ్డాడు.

లోహియా భావాలు కూడా సామ్యవాద భావాలే. అయితే ఇప్పుడున్న సోషలిస్టులు సామాజిక న్యాయ సాధనలో అస్పృశ్యతా నివారణ, కుల నిర్మూలన కోసం సామాజిక సాంస్కృతిక విప్లవ భావాలతో ముందుకు రావాల్సివుంది. బహుజన, దళిత, మైనార్టీల విముక్తి కోసం కొత్త రాజకీయ ఎజెండాతో ముందుకు నడవవలసిన బాధ్యత అందరి మీదా ఉంది. ములాయం సింగ్ స్మృతిలో లోహియా భావాల పునరుజ్జీవనమే గాక... అంబేడ్కర్ ఆలోచనలతో వాటిని సమన్వయం చేసుకోవడం అవసరం. ఈనాటి రాజకీయాలకు ఈ సమన్వయం అవసరం. అప్పుడే భారత్‌లో సామ్యవాద, సాంఘికవాద రాజకీయ పునరుజ్జీవనం జరుగుతుంది. ఆ దిశగా నడుద్దాం.

వ్యాసకర్త దళితోద్యమ నాయకుడు । 98497 41695

సోషల్ నెట్ వర్కింగ్ వెబ్‌సైట్లు ఫేస్‌బుక్, ట్విట్టర్‌లలో సెలబ్రిటీల 'మనసులోని మాట'లు తాజాగా ఇలా...!



సోషల్ మీడియా

ఏంటి ప్రత్యేకం?



ఒక వీఐపీ పేషెంటుకు కూడా వైద్యులు ఇతరులకు చేసినట్టుగానే చికిత్స చేయాలి. కానీ అలా మనం చేస్తామా? అలా చేయగలమా?

– ఎస్పీ కాలంత్రి, ఫిజీషియన్

పడదుగాక పడదు



ఉత్తరప్రదేశ్‌ను విభజిస్తే బాగుపడుతుందని కొంతమంది అంటున్నారు. అది ఎలా సాయపడుతుందో అర్థం చేసుకోవడంలో నాకు కొంచెం సాయపడండి. పది నీచాలను పది నియోజకవర్గాలుగా చేస్తే, అప్పుడు కూడా పది నీచాలే ఉంటాయికదా.

– అమిత్ పాండీలియా, కాలమిస్ట్

బాహుమౌళి



జపాన్‌లో 1998లో 'ముత్తు' విడుదలయ్యాక భారతీయ సినిమాలు చూడటం మొదలు పెట్టాను (దాని సౌండ్‌ట్రాక్ కూడా కొన్నాను). ఆ టైములో రజినీకాంత్ అంటే ఆసక్తి కలిగింది. అలాగే 'రోబో'. దాని తర్వాత '3 ఇడియట్స్' అమీర్ ఖాన్ మీద ఆసక్తి పెంచింది. 'దంగల్', 'పీకే'. తర్వాత నాకు 'బాహుబలి' గురించి తెలిసింది. రాజమౌళి దేవుడి లాంటి సృజనకారుడు.

– హిడియో కొజిమా, వీడియోగేమ్ క్రియేటర్

చక్కెర చేదే!



టపాకాయల మీద కాదు, మిఠాయిల మీద ఖర్చు చేయమని సుప్రీంకోర్టు చెప్పింది. ఊమ్, అత్యున్నత న్యాయస్థానం నుంచి వచ్చిన ఉత్తమ సలహా కాదది. భారతీయులు అత్యంత ఎక్కువగా చక్కెర తింటారు. దేశం మీద మధుమేహ భారం ఉంది. ఈ దీపావళి రోజు మీరు ఎంత చక్కెర తింటున్నారో గమనించండి. అలాగే మధుమేహం గురించి కొంతైనా తెలుసుకోండి.

– చంద్రకాంత్ లహరియా, ఫిజీషియన్

పురుషులు ఎటువైపు?



'యాత్ర'లో పాలుపంచుకొమ్మని ఒప్పించేందుకు సినిమా పరిశ్రమలోని జనాలతో మాట్లాడుతున్నాను. చాలామంది మేము వెళ్తామని చెప్పారు. అలా అన్నవాళ్లందరూ స్త్రీలే. నేను అడిగిన పురుషుల్లో ఏ ఒక్కరు కూడా ఇంతవరకు అవునని చెప్పలేదు.

– ఎ. దుష్యంత్, న్యాయవాది

బండి నడవాలిగా!



రష్యా చమురు మంచిది కాదని వాళ్లంటారు. దాన్ని కొనడం ఆపమని నాకు చెబుతారు. కానీ దానికి ప్రత్యామ్నాయం ఏమిటో ఎవరూ చెప్పరు. ఐదేళ్ల తర్వాత కాదు, రేపు చెప్పాలి. మేము మా ఆర్థిక వ్యవస్థను నడపాలి. మాక్కావాల్సింది ఇంతే!

– ఆబన్ విక్తర్, హంగరీ ప్రధాని

పోలీసులకు సెల్యూట్



కర్తవ్యాన్ని దైవంగా భావించి, విధి నిర్వహణలో ప్రాణాలు వదిలిన పోలీస్ అమర వీరులకు, త్యాగధనులైన పోలీస్ కుటుంబాలకు ఆంధ్రప్రదేశ్ ప్రజల తరఫున, ప్రభుత్వం తరఫున సెల్యూట్ చేస్తున్నాను.

– వై.ఎస్.జగన్‌మోహన్ రెడ్డి, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి

స్వార్థంపై నిస్వార్థానిదే పైచేయి

అభిప్రాయం



గాజులపల్లి రామచంద్రారెడ్డి

సర్వజనులకు నిస్వార్థంగా సేవ చేయాలనేవారు మొదటిరకం పాలకులు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి ఈ కోవకు చెందినవారు. ఇక రెండో రకం వారు పుట్టుకతోనే స్వార్థం, పదవీ పిచ్చి, ధనార్జన, తన వర్గానికి మాత్రమే లాభం చేకూరాలనుకునేవారు. పరిపాలకులు ప్రజా సంక్షేమాభివృద్ధికి కృషి చేయాలి. అంతే గానీ పరిపాలనను వ్యాపారీకరించకూడదు. చంద్రబాబు నాయుడు ఈ పనిచేసినందు వల్లనే సమస్యలు పుట్టుకొచ్చాయి. రాజధాని ఇక్కడ, అక్కడ అని చెప్పి తనవారికి మాత్రం అమరాతే రాజధాని అని ముందుగానే చెప్పి 'ఇన్‌సైడ్ ట్రేడింగ్'కు పాల్పడ్డారు. అమాయక రైతులను సామ దాన భేద దండోపాయాలతో, మాయమాటలతో నమ్మించి... పూర్వం హిరణ్యాక్షుడు భూమినంతా తనది చేసికున్నట్లు చేసుకున్నారు. నిజం నిలకడగా తెలుస్తోంది గదా!

జగన్ మోహన్ రెడ్డి 2019లో అఖండ మెజారిటీతో గెలిచి ముఖ్యమంత్రి అయిన పిదప చంద్రబాబు చేసిన దుర్మార్గాన్ని బయట ప్రపంచానికి తెలియజేశారు. అదీగాక అమరాతీ ప్రాంతం రాజధానికి తగినది కాదనే విషయం ప్రజలకు తెలిసింది. శివరామకృష్ణన్ కమిటీతోపాటూ మరి కొన్ని కమిటీల నివేదికలూ అమరావతి రాజధానిగా ఎందుకు పనికిరాదో పేర్కొన్నాయి. ముక్కారు పంటలు పండే ప్రాంతాన్ని కాంక్రీట్ జంగిల్ చేయకూడదనీ, కొండవీడు వాగు ఉధృతంగా వస్తే ఆ ప్రాంతం నీట మునిగిపోతుందనీ, ఆ ప్రాంతం ఉంబలి ప్రాంతం కాబట్టి భవనాల పునాదులు నిలబడలేవనీ ఈ కమిటీలు పేర్కొన్నాయి. ప్రపంచ బ్యాంకు, ఏషియన్ బ్యాంకు వారు కూడ అమరావతి ప్రాంతం రాజధానిగా పనికి రాదన్నారు.

పరిపాలన కేంద్రీకరణ వల్ల అభివృద్ధి కూడా ఒకే ప్రాంతంలో కేంద్రీకృత మవుతుంది. అందువల్ల భవిష్యత్తులో మరోసారి వేర్పాటు ఉద్యమాలు తలెత్తవచ్చు. అందుచేత అన్ని ప్రాంతాలూ సమానంగా అభివృద్ధి చెందడానికి పరిపాలనా వికేంద్రీకరణే మార్గమని సీఎం జగన్ భావించారు. అందుకే మూడు రాజధానులను ప్రతిపాదించారు. ఈ నిర్ణయాన్ని ప్రజలంతా స్వాగతించారు కాబట్టే పంచాయితీ, ఇతర లోకల్ బాడీల ఎన్నికలలో వైసీపీకి ఘన విజయాన్ని చేకూర్చారు. సర్వజనుల సంక్షేమం నచ్చని చంద్రబాబు ఆదిగా గల దుష్ట చతుష్టయం తాము, తమ బినామీదారులు అమరావతిలో కొన్న భూములకు విలువను పెంచి లాభాలు గడించాలని భావించారు. జగన్ మూడు రాజధానుల ప్రకటనతో కృత్రిమంగా బాబు పెంచిన రియల్ బూమ్ బద్దలయ్యింది. దీంతో రియల్ ఎస్టేట్‌దారులు, పెట్టుబడిదారులకు రైతుల ముసుగుల వేసి పాదయాత్రను ప్రారంభించారు. అది అట్టర్ ఫ్లాప్ అయింది.

వ్యాసకర్త విశ్రాంత ఆచార్యులు, విజయవాడ । 77026 57529

పేదల చెంతకు ఉన్నత విద్య

విశ్లేషణ



డాక్టర్ ఎస్. రాజశేఖర్ రెడ్డి

విద్య, వైద్యం అనేవి ఏ ప్రభుత్వానికైనా రెండు కళ్ళు. వాటిని ప్రజల చెంతకు చేర్చడం ప్రభుత్వం నిర్వహించవలసిన ప్రధాన బాధ్యత కూడా. 2019 మే 30న వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత తీసుకున్న ప్రధాన నిర్ణయాల్లో విద్యా రంగాన్ని ప్రాధాన్యతా రంగంగా ఎంపిక చేసుకోవడం. అందులో భాగంగా ప్రభుత్వం 'ఉన్నత విద్యా నియంత్రణ, పర్యవేక్షణ కమిషన్' ఏర్పాటు చేసింది.

ఉన్నత విద్యాసంస్థల్లో ఫీజులను నియంత్రించడం; విద్యార్థులు, అధ్యాపకులు, ఇతర పౌరుల హక్కులను పరిరక్షించడం; నాణ్యత గల విద్యను అందించడం అనే లక్ష్యాలతో ఉన్నత విద్యా కమిషన్ ఏర్పడింది. 2019-20, 2021-23 సంవత్సరాలకు సుమారు 3,000 ప్రైవేట్ ఉన్నత విద్యా సంస్థలలోని వివిధ కోర్సులకు ఫీజులను శాస్త్రీయంగా, పారదర్శకంగా నిర్ధారించి, నియంత్రించి అమలు చేయడం జరిగింది. ఫలితంగా మెరిట్ ఉన్న పేద విద్యార్థులు మంచి విద్యాసంస్థల్లో, ప్రైవేటు యూనివర్సిటీల్లో చదువుకునే అవకాశం ఈ ప్రభుత్వం కల్పించింది. 'పేదరికం చదువుకోడానికి అడ్డుకాకూడదు. విద్య అనేది సమాజంలోని అంతరాలను తొలగిస్తుంది. నాణ్యమైన విద్యను అందించడం ద్వారా మన విద్యార్థులు అంతర్జాతీయ స్థాయిలో పోటీపడాలి' అనే ముఖ్యమంత్రి ఆలోచనలకు, ఆశయాలకు అనుగుణంగా ఉన్నత విద్యా కమిషన్ గత మూడు సంవత్సరాల నుండి పనిచేస్తోంది.

రాష్ట్రంలోని ప్రైవేట్ యూనివర్సిటీలలో మెడికల్, డెంటల్ కోర్సులలో వరుసగా 50 శాతం, 35 శాతం ప్రభుత్వ సీట్లుగా తీసుకొని, కన్వీనర్ కోటా ద్వారా భర్తీ చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. ప్రతిభ గల పేద విద్యార్థులకు ఈ యూనివర్సిటీల్లో చేరే అవకాశం ఏర్పడి సుమారు 2,118 మంది విద్యార్థులు 2021- 22 సంవత్సరంలో అడ్మిషన్ పొందగలిగారు. ఈ విద్యార్థుల్లో 48 శాతం బీసీ, 31 శాతం ఓసీ, 16 శాతం ఎస్సీ, 5 శాతం ఎస్టీ వర్గాలకు చెందిన విద్యార్థులు ఉన్నారు.

వీరిలో అర్హులైన విద్యార్థులకు 'జగనన్న విద్యా దీవెన' పథకం కింద ఫీజు పూర్తి రీయింబర్స్‌మెంట్ సౌకర్యాన్ని ప్రభుత్వం కల్పించింది.

ప్రభుత్వ ఆలోచనలకు అనుగుణంగా రాష్ట్ర ఉన్నత విద్యా నియంత్రణ, పర్యవేక్షణ కమిషన్ సాధించిన ఫలితాల్లో రాష్ట్రంలో డిగ్రీ కోర్సులకు ఒకే ఫీజు విధానం తీసుకురావడం ముఖ్యమైనది. అంతే కాకుండా నాణ్యతా ప్రమాణాలను నిర్దేశించి వాటి ఆధారంగా డిగ్రీ కళాశాలలను వర్గీకరించి ఫీజులను నిర్ధారించడం ద్వారా 'జగనన్న విద్యా దీవెన' పథకం కింద నిధులు దుర్వినియోగం కాకుండా ఉన్నత విద్యా కమిషన్ చేయగలిగింది.

2017-19 సంవత్సరాల మధ్య కాలంలో అప్పటి ప్రభుత్వం



మెడికల్ పీజీ కోర్సులకు రూ. 6 లక్షలుగా ఉన్న ఫీజులను ఒకేసారి రూ. 24 లక్షలకు పెంచింది. ఈ నిర్ణయంపై పీజీ విద్యార్థులు హైకోర్టును ఆశ్రయించడంతో, కోర్టు అప్పటి ప్రభుత్వ నిర్ణయాన్ని తప్పుపట్టి, తిరిగి ఫీజులను నిర్ణయించి విద్యార్థులకు న్యాయం చేయవలసిందిగా ఉన్నత విద్యా కమిషన్‌ను ఆదేశించింది. అందుకు అనుగుణంగా కమిషన్ ఫీజులను నిర్ణయించడంతో మెడికల్ విద్యార్థులకు ఆర్థికంగా ఎంతో లాభం చేకూరింది. ఉన్నత విద్యా కమిషన్ లక్ష్యాలలో ఒకటైన కళాశాలల పర్యవేక్షణలో భాగంగా... రాష్ట్రంలోని దాదాపు 258 ఇంజనీరింగ్ కళాశాలలు, 35 ఫార్మసీ కళాశాలలు, 165 ఎంబీఏ, 53 ఎంసీఏ కళాశాలలు, 6 అగ్రికల్చర్, 4 హార్టికల్చర్ కళాశాలలకు ఇన్స్పెక్షన్ కమిటీల నియామకం జరిగింది.

ఈ కమిటీలు ఇచ్చిన నివేదిక, ఇతర అంశాల ఆధారంగా 93 ఇంజినీరింగ్ కళాశాలలను సరియైన మౌలిక సదుపాయాలు లేని కళాశాలలుగా గుర్తించి సంబంధిత యూనివర్సిటీలకు సమాచారం పంపడం జరిగింది. యూనివర్సిటీలు కమిషన్ ఇచ్చిన వివరాల ఆధారంగా, ఆయా కళాశాలలను తిరిగి తనిఖీ చేసి 36 కళాశాలలను 2020-21, 2021- 22 విద్యా సంవత్సరాలలో జీరో అడ్మిషన్ కేటగిరీ కింద ప్రకటించాయి. ఈ ప్రక్రియ కమిషన్ పర్యవేక్షణలో భాగంగా జరిగింది. అదేవిధంగా ప్రైవేట్ అగ్రికల్చర్, హార్టికల్చర్ కోర్సులకు కూడా ఉన్నత విద్యా కమిషన్ మొట్ట మొదటిసారిగా 2020-23 సంవత్సరాలకు ఫీజులను శాస్త్రీయంగా నిర్ణయించి, నిర్ధారించటం ద్వారా విద్యార్థుల పైన ఎంతో భారాన్ని తగ్గించగలిగింది.

రాష్ట్ర ఉన్నత విద్యా కమిషన్ చట్టం ప్రకారం, కమిషన్‌లో ఏర్పాటు చేసిన ప్రత్యేక ఫిర్యాదుల విభాగం (గ్రీవెన్స్ సెల్) తన కందిన ఫిర్యాదుల్లో 95 శాతాన్ని పరిష్కరించగలిగింది. విద్యార్థుల ఒరిజినల్ సర్టిఫికెట్స్ తిరిగి ఇవ్వకపోవడం, అధిక ఫీజులు వసూలు చేయడం, అధ్యాపకులకు సకాలంలో జీతాలు చెల్లించకపోవడం, కళాశాలలో తగిన వసతులు లేకపోవడం, మెడికల్ – డెంటల్ విద్యార్థులకు నెలవారీ స్టైఫండ్ చెల్లించకపోవడం కమిషన్‌కు అందిన ఫిర్యాదుల్లో ముఖ్యమైనవి.

'మంచి విద్యను అందించడం ద్వారానే సమాజంలో మార్పును తీసుకురాగలం. అంతరాలను తొలగించగలం. ఉద్యోగ, ఉపాధి సౌకర్యాలను మెరుగుపరచగలం' అనే సీఎం జగన్ ఆలోచనలను అమలు పరచడానికి, వారి కలలను సాకారం చేయడానికి అధికారులు, తల్లిదండ్రులు, విద్యార్థులు, పౌర సంఘాలు తమ వంతు సహకారాన్ని అందించవలసి ఉంది. రాబోయే పదేళ్లలో ఆంధ్రప్రదేశ్‌లో విద్యారంగంలో చేపట్టిన సంస్కరణలు, వినూత్న మార్పుల ఫలితాలను మనం చూడబోతున్నాం. ఒక అద్భుతమైన నూతన సమాజ నిర్మాణానికి ఈ సంస్కరణలు దోహదపడతాయని చెప్పడంలో అతిశయోక్తి లేదు.

వ్యాసకర్త మెంబర్ సెక్రటరీ, సీఈవో;
ఏపీ ఉన్నత విద్యా నియంత్రణ, పర్యవేక్షణ కమిషన్


SMART BAZAAR
SMART SUPERSTORE
ఇండియా యొక్క అతి పెద్ద దీపావళి సేల్
JioMart
బెస్టివల్ సేల్
14th - 24th OCT
త్వరపడండి! చివరి 3 రోజులు
SMART BAZAAR
గుంటూరు : శివ సిటీ సెంటర్, 7 వ లేన్, రింగ్ రోడ్, చంద్రమౌళి నగర్, ● కర్నూలు: రిలయన్స్ పెట్రోల్ స్టేషన్ పక్కన, నంద్యాల రోడ్, ● నెల్లూరు: MGB ఫెలిసిటీ మాల్, GNT రోడ్, ● రాజమండ్రి: శ్యామలాంబ ఆలయ వీధి, ● తిరుపతి: BNR SV మాల్, STV నగర్, ఎయిర్ బై-పాస్ రోడ్.
ఇక్కడ షాపింగ్ చేయండి
JioMart.com
Now Order from JioMart on WhatsApp
Get ₹50* off on orders above ₹100 via WhatsApp Pay
*T&C
Send 'Hi' to 79770 79770 On WhatsApp Or Scan QR Code to start Shopping
స్వీట్స్
BUY ANY1 GET ANY1 FREE
గులాబ్ జామున్/రసగుల్లా 1 kg (సెలెక్ట్ వేరియంట్స్) (బికాజీ/స్నాక్‌టాక్/ దేశీ ఫుడీస్) ఎమ్ఆర్‌పి ₹289 మొదలుకుని
సోన్‌పాప్‌డీ / బేసన్ లడ్డు 300 g మొదలుకుని (సెలెక్ట్ వేరియంట్స్) (బికాజీ/స్నాక్‌టాక్/కరాచీ) ఎమ్ఆర్‌పి ₹135 మొదలుకుని
మైసూర్ పాక్ / కాజు కత్లి 200 g (కరాచీ) ఎమ్ఆర్‌పి ₹150 మొదలుకుని
డ్రై ఫ్రూట్స్ & చాక్లెట్స్
BUY1 GET1 FREE
దివాలి డ్రై ఫ్రూట్ గిఫ్ట్ ప్యాక్ 225 g మొదలుకుని (సెలెక్ట్ వేరియంట్స్) (గుడ్ లైఫ్/నట్రాక్/వండర్‌ల్యాండ్) ఎమ్ఆర్‌పి ₹499 మొదలుకుని
BUY2 GET1 FREE
క్యాడ్బరీ సెలబ్రేషన్స్ 130.9 g మొదలుకుని/లాటె/ఓరియన్ చాకో పై 336 g (సెలెక్ట్ వేరియంట్స్) ప్రతి దానికి ఎమ్ఆర్‌పి ₹135 మొదలుకుని
గిఫ్టింగ్ రేంజ్
BUY1 GET2 FREE
హ్యాపీ లివింగ్ / డ్రీమ్‌లైన్ / రేమండ్స్ / హోమ్ వన్ / బయంకా బెడ్ షీట్ (ఎంపిక శ్రేణి) ఎమ్ఆర్‌పి ₹499 మొదలుకుని
₹699 ఓపల్‌వేర్ డిన్నర్ 12 పీస్ సెట్ ఎమ్ఆర్‌పి ₹1445 ఆదాచేసుకోండి ₹746
₹399 ఓపల్‌వేర్ కప్ అండ్ సాసర్ సెట్ ఎమ్ఆర్‌పి ₹575 మొదలుకుని ఆదాచేసుకోండి ₹176 మొదలుకుని
కోకో కోలా / స్ప్రైట్ / థమ్స్అప్ / మాజా 1.2 ℓ మొదలుకుని (సెలెక్ట్ వేరియంట్స్)
30% తగ్గింపు
ఎమ్ఆర్‌పి ₹70 మొదలుకుని ఆదాచేసుకోండి ₹49 మొదలుకుని
టాటా సంపన్న్ పల్సెస్ / పోహ పూర్తి శ్రేణి
BUY ANY2 GET ANY1 FREE
ప్రతి దానికి ఎమ్ఆర్‌పి ₹46 మొదలుకుని
ఫార్చ్యూన్ ఎవ్రీడే బాస్మతి రైస్ 5 kg + ఫార్చ్యూన్ రిఫైన్డ్ రైస్ బ్రాన్ హెల్త్ ఆయిల్ 5 ℓ + ప్యారీస్ వైట్ లేబల్ షుగర్ 5 kg
మా ధర ₹1299
కంబైన్డ్ ఎమ్ఆర్‌పి ₹2060 ఆదాచేసుకోండి ₹761
గుడ్ లైఫ్ బాదం / జీడిపప్పు (W320) 500 g
మా ధర ₹339/ ₹379
ఎమ్ఆర్‌పి ₹549 / ₹499 ఆదాచేసుకోండి ₹210 / ₹120
డైలీ రైస్ 25 kg
Daily Rice
మా ధర ₹1059 (₹42.36 /kg)
ఎమ్ఆర్‌పి ₹1200 ఆదాచేసుకోండి ₹141
ఉమెన్స్ వేర్ ₹199 మొదలుకుని
హలో లైఫ్ రిఫైన్డ్ సన్ ఫ్లవర్ ఆయిల్ 1 ℓ
మా ధర ₹147
ఎమ్ఆర్‌పి ₹198 ఆదాచేసుకోండి ₹51
మైదా / శనగపిండి / బొంబాయి రవ్వ / దలియా 500 g / 1 kg
BUY1 GET1 FREE
ఎమ్ఆర్‌పి ₹45 మొదలుకుని
హెరిటేజ్ అగ్‌మార్క్ ఘీ గ్రేడ్ స్పెషల్ 1 ℓ
మా ధర ₹525
ఎమ్ఆర్‌పి ₹630 ఆదాచేసుకోండి ₹105
అమూల్ అవసర్ కాజు కత్లి 200 g / 500 g
మా ధర ₹175/ ₹399
ఎమ్ఆర్‌పి ₹190 / ₹435 ఆదాచేసుకోండి ₹15 / ₹36
పూజ సామాగ్రి (అగర్బత్తి / కర్పూరం)
BUY ANY1 GET ANY1 FREE
ఎమ్ఆర్‌పి ₹65 మొదలుకుని
మెన్స్ వేర్ ₹199 మొదలుకుని
తాజ్ మహల్ లీఫ్ టీ 500 g
ఆదాచేసుకోండి ₹75
ఎమ్ఆర్‌పి ₹410 మొదలుకుని మా ధర ₹335 మొదలుకుని
బిస్కెట్స్ పెద్ద ప్యాక్ 300 g మొదలుకుని (సెలెక్ట్ వేరియంట్స్)
50% వరకు తగ్గింపు
ఎమ్ఆర్‌పి ₹130 మొదలుకుని
డవ్/ పేర్స్/ఫియామా 125 g x 4 + 1/ లక్స్/రెక్సోనా 150 g x 3/ గోద్రెజ్ నం.1 150 g x 4 / సింథోల్ 150 g x 5 సోప్ (సెలెక్ట్ వేరియంట్స్)
BUY ANY2 GET ANY1 FREE
ప్రతి దానికి ఎమ్ఆర్‌పి ₹189 మొదలుకుని
మెన్స్ / వుమెన్స్ డియో 135 ml మొదలుకుని (సెలెక్ట్ వేరియంట్స్)
BUY ANY1 GET ANY1 FREE
ఎమ్ఆర్‌పి ₹225 మొదలుకుని
సర్ఫ్ ఎక్సెల్ ఈజీ వాష్ 5 kg / టైడ్ 6 kg పౌడర్ (సెలెక్ట్ వేరియంట్స్)
ఆదాచేసుకోండి ₹150
ఎమ్ఆర్‌పి ₹685 మొదలుకుని మా ధర ₹535 మొదలుకుని
కిడ్స్ వేర్ ₹129 మొదలుకుని
పెద్ద కూడా లభ్యం
SMART POINT
Paytm CASHBACK UP TO ₹300
Min. payment of ₹1000
Get ₹50 Assured Cashback. Offer Valid Once per user from 14th to 27th Oct 2022 T&C apply.
Paytm Postpaid
Paytm Wallet
UPI UNIFIED PAYMENTS INTERFACE
*T & C Apply
Get 5X Loyalty Points On each UPI Transaction
Valid from 12th Oct to 25th Oct 2022

క్లుప్తంగా...

ఆర్మీ హెలికాప్టర్ కూలి.. నలుగురు మృతి

ఇటానగర్: అరుణాచల్ ప్రదేశ్‌లోని అప్పర్ సియాంగ్ జిల్లాలో సైనిక హెలికాప్టర్ కూలిన ఘటనలో నలుగురు చనిపోయారు. తేలికపాటి హెచ్‌ఏఎల్ రుద్ర రకం హెలికాప్టర్ శుక్రవారం ఉదయం 10.40 గంటల సమయంలో లికబాలి నుంచి ఇద్దరు పైలట్లు సహా ఐదుగురు ఆర్మీ సిబ్బందితో బయలుదేరింది. కొద్ది సేపటికే పర్వత ప్రాంతంలో కూలిపోయింది. ఘటనలో హెలికాప్టర్‌లోని నలుగురు చనిపోయారు. మరో వ్యక్తి ఆచూకీ కోసం గాలింపు కొనసాగుతోందని ఆర్మీ ప్రతినిధి చెప్పారు. ప్రమాదానికి కారణాలు తెలియాల్సి ఉందన్నారు. ఈ నెల 5న తవాంగ్ జిల్లాలో ఆర్మీ హెలికాప్టర్ కూలి పైలట్ చనిపోగా జమ్మూకశ్మీర్‌లో మార్చిలో మరో ఆర్మీ హెలికాప్టర్ కూలి పైలట్ మృత్యువాతపడ్డారు.

ప్రశాంత్ కిశోర్ మాట్లాడేదంతా చెత్త: నితీశ్

పట్నా: బీజేపీతో టచ్‌లో ఉన్నట్లు రాజకీయ వ్యూహకర్త ప్రశాంత్ కిశోర్ తనపై చేసిన వ్యాఖ్యలపై స్పందించేందుకు బిహార్ సీఎం నితీశ్ కుమార్ నిరాకరించారు. ప్రశాంత్ కిశోర్ ఇప్పటికీ చెత్తమాటలే మాట్లాడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రచారం కోసమే ఇలాంటి వ్యాఖ్యలు చేస్తుంటారన్నారు. ఆయన ఏ పార్టీ కోసం పనిచేస్తున్నదీ ప్రతి ఒక్కరికీ తెలుసునని పేర్కొన్నారు. అతడు ఏం మాట్లాడినా తాము పట్టించుకోబోమని చెప్పారు. నితీశ్ కుమార్ అవసరమైతే మహాఘట్‌బంధన్‌ను వదిలేసి, బీజేపీతో జట్టుకడతారంటూ గురువారం ప్రశాంత్ కిశోర్ వ్యాఖ్యానించిన విషయం తెలిసిందే.

ముఖ్తార్ అన్సారీ ఆస్తులు అటాచ్

న్యూఢిల్లీ: ఉత్తరప్రదేశ్‌కు చెందిన గ్యాంగ్‌స్టర్, రాజకీయ నాయకుడు ముఖ్తార్ అన్సారీ(59)కి చెందిన ఏడు స్థిరాస్తులను అటాచ్ చేసినట్లు శుక్రవారం ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్(ఈడీ) తెలిపింది. అన్సారీ, ఆయన కుటుంబసభ్యులపై ఉన్న మనీలాండరింగ్ కేసు దర్యాప్తులో భాగంగా రూ.3.42 కోట్ల ఈ ఆస్తులను జప్తు చేస్తున్నట్లు పేర్కొంది. అయిదు పర్యాయాలు ఎమ్మెల్యేగా ఎన్నికైన అన్సారీ ప్రస్తుతం యూపీలోని భండా జైలులో ఉన్నారు.

ముందు అక్క, తర్వాత చెల్లి.. యూపీలో ఇంటర్ టాపర్లుగా కవలలు

ఫతేపూర్: యూపీ ఇంటర్ బోర్డు 12వ తరగతి పరీక్ష ఫలితాల్లో గమ్మత్తు జరిగింది. తొలుత దివ్యాన్షీ అనే అమ్మాయి రాష్ట్ర టాపర్‌గా నిలిచింది. కానీ దివ్య అనే మరో అమ్మాయికి హిందీ పేపర్ రీ వాల్యుయేషన్‌లో ఎక్కువ మార్కులు రావడంతో దివ్యాన్షిని తోసిరాజని ఆమె నయా టాపర్‌గా అవతరించింది. ఇందులో ట్విస్ట్ ఏమిటంటే వారిద్దరూ కవలలు! వారిద్దరూ చదివింది ఒకే స్కూల్లో. మొత్తం 500 మార్కులకు దివ్యాన్షి 477 మార్కులతో తొలుత టాపర్‌గా నిలిచింది. కానీ హిందీ తప్ప అన్ని సబ్జెక్టుల్లోనూ ఆమె కంటే దివ్యకే ఎక్కువ మార్కులొచ్చాయి. హిందీలో మరీ 56 మార్కులే రావడంతో ఆమె రీ వాల్యుయేషన్‌కు వెళ్లింది. దాంతో ఏకంగా 38 మార్కులు కలిసి రావడంతో మొత్తం 479 మార్కులతో తన సోదరిని దాటేసింది. అలా మొత్తానికి టాప్ రెండు ర్యాంకులు చేజిక్కించుకున్న కవలలపై ప్రశంసలు కురుస్తున్నాయి.

మతం మారితే రిజర్వేషన్లు వద్దు: వీహెచ్‌పీ

లక్నో: మతం మార్చుకున్న ఎస్సీలు, ఎస్టీలకు రిజర్వేషన్ ప్రయోజనాలు అందరాదని విశ్వ హిందూ పరిషత్ (వీహెచ్‌పీ) పేర్కొంది. మతం మారిన వారు కుల ఆధారిత రిజర్వేషన్ తోపాటు మైనారిటీ హోదాలోనూ ప్రయోజనం పొందుతున్నారని వీహెచ్‌పీ జాతీయ ప్రతినిధి విజయ్ శంకర్ తివారీ అన్నారు. రెండు ప్రయోజనాలు పొందటాన్ని అడ్డుకుంటామని చెప్పారు. ఈ ప్రయోజనాలను ఆశించే చాలా మంది మతం మారుతున్నారన్నారు. క్రైస్తవ మత వ్యాప్తి దేశ వ్యతిరేక వాతావరణాన్ని సృష్టిస్తోందని ఆరోపించారు.

బీజేపీ హింసను ప్రేరేపిస్తోంది: రాహుల్

రాయిచూర్: బీజేపీ, ఆర్‌ఎస్‌ఎస్‌లు దేశంలో విద్వేషాన్ని, హింసను ప్రేరేపిస్తున్నాయని కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ ఆరోపించారు. దేశంలో హింస, విద్వేషాలకు తావు లేదన్నారు. వీటి వల్ల బీజేపీ, ఆర్‌ఎస్‌ఎస్‌లకు ఎలాంటి లాభం లేదని పేర్కొన్నారు. శుక్రవారం ఉదయం ఆంధ్రప్రదేశ్‌లోని కర్నూలు జిల్లాలో మొదలైన భారత్ జోడో యాత్ర రాయిచూర్ జిల్లా గిల్లెసుగురు వద్ద మళ్లీ కర్ణాటకలో ప్రవేశించింది. యెరగెర వద్ద జరిగిన సభలో రాహుల్ మాట్లాడారు. 'యాత్రలో భాగంగా చాలా దూరం నడిచాను. ఇది ఆషామాషీ కాదు. కానీ, ప్రజల ప్రేమ, అభిమానం ప్రోత్సాహాన్ని ముందుకు నడిపాయి. యాత్రను సులభం చేశాయి' అని రాహుల్ అన్నారు.

యూరప్ అంతరిక్ష ప్రయోగాలకు స్పేస్ ఎక్స్ దన్ను

లండన్: రష్యాతో బంధాలు తెంచుకున్న నేపథ్యంలో యూరప్ దేశాలు అంతరిక్ష ప్రయోగాల కోసం ప్రపంచ కుబేరుడు ఎలాన్ మస్క్‌కు చెందిన స్పేస్ ఎక్స్‌పై ఆధారపడుతున్నాయి. ఇందుకోసం స్పేస్ ఎక్స్‌తో యూరోపియన్ స్పేస్ ఏజెన్సీ ఇప్పటికే పలు ఒప్పందాలు కుదుర్చుకుంది. రష్యా నుంచి చేపట్టాల్సిన పలు ప్రయోగాలకు స్పేస్ ఎక్స్‌ను వేదికగా మార్చుకుంటూ వస్తోంది. అవసరమైతే అంతరిక్ష సేవల కోసం భారత్‌పై కూడా ఆధారపడతామని సంకేతాలిచ్చింది. నాసా ప్రతిష్టాత్మక డార్ట్ స్పేస్‌క్రాఫ్ట్‌కు కొనసాగింపుగా ప్రయోగిస్తున్న హేరా ప్రోబ్‌తో పాటు యూక్లిడ్ స్పేస్ టెలిస్కోప్‌లను స్పేస్ ఎక్స్ అభివృద్ధి చేసిన ఫాల్కన్-9ల ద్వారా ప్రయోగించనున్నారు.

ఎంపీలే కీలకం

'బ్రిటన్ ప్రధాని' బరిలో ముగ్గురు నేతలు! రేసులో రిషి సునాక్, బోరిస్, మోర్డంట్







బ్రిటన్ ప్రధాని లిజ్ ట్రస్ రాజీనామాతో ఆమె వారసుడెవరన్న దానిపై అంతటా ఆసక్తి నెలకొంది. భారత సంతతికి చెందిన మాజీ ఆర్థిక మంత్రి రిషి సునాక్, మాజీ ప్రధాని బోరిస్ జాన్సన్ సహా పలువురు రేసులో ఉన్నారు. ఈసారి ఎన్నికల ప్రక్రియలో కన్జర్వేటివ్ పార్టీ సభ్యుల కంటే ఎంపీల మద్దతే కీలకంగా మారింది. అభ్యర్థిగా బరిలో దిగాలంటే కనీసం 100 మంది ఎంపీల మద్దతు అవసరం. గతంలో 20గా ఉండేది.

ఎన్నిక ప్రక్రియ ఇలా...

ఈసారి ఎన్నిక ప్రక్రియ కూడా గతంలో కంటే భిన్నంగా ఉంటుంది. 1922 కమిటీ నిబంధనల మేరకు 100 మంది ఎంపీల మద్దతున్నవారికే పోటీకి చాన్సుంటుంది. పార్లమెంటులో 357 మంది ఎంపీలున్నందున అత్యధికంగా ముగ్గురు బరిలో దిగొచ్చు.

- నామినేషన్‌కు ఈ నెల 24తో గడువు ముగుస్తుంది. అప్పటికల్లా ఇద్దరి కంటే ఎక్కువ మంది 100 ఎంపీల మద్దతు సాధిస్తే వారి నుంచి ఇద్దరిని ఎంపీలే అప్పటికప్పుడు ఎన్నుకుంటారు. అంటే అత్యధిక ఓట్లు పొందిన ఇద్దరు బరిలో మిగులుతారు.
- ఆ ఇద్దరిలో ఒకరిని టోరీ సభ్యులు ఆన్‌లైన్‌లో తమ నాయకుడిగా ఎన్నుకుంటారు. అక్టోబర్ 28న ఫలితాలు ప్రకటిస్తారు. ఆ తర్వాత కింగ్ చార్లెస్ –3 లాంఛనంగా కొత్త ప్రధానిని నియమిస్తారు.
- ఒకవేళ గడువులోగా 100 మంది ఎంపీల మద్దతు ఒక్కరికే లభిస్తే తదుపరి ప్రక్రియతో పని లేకుండా వారే నేరుగా ప్రధాని అవుతారు.
- ఒక ప్రధాని రాజీనామా చేసి మరొకరు పదవి చేపట్టే సమయంలో ఎన్నిక ప్రక్రియ సర్వసాధారణంగా టోరీ సభ్యుల వరకు వెళ్లదు. ఇద్దరు సభ్యులు చివర్లో మిగిలితే తక్కువ మంది ఎంపీల మద్దతున్న వారు తప్పుకుంటారు. 2016లో థెరిసా మే ప్రధాని అయినప్పుడు ప్రత్యర్థి ఆండ్రూ లీడ్సమ్ ఇలాగే బరి నుంచి తప్పుకున్నారు.
- అందుకే ఈ సారి ఎన్నికలో టోరీ సభ్యులు కంటే ఎంపీలే కీలకంగా ఉన్నారు.

రేసులో వీరే...

రిషి సునాక్: భారత సంతతికి చెందిన రిషి ఇన్ఫోసిస్ వ్యవస్థాపకుడు నారాయణమూర్తి అల్లుడు. గత ఎన్నికలో ట్రస్‌కు గట్టి పోటీ ఇచ్చారు. అత్యధిక ఎంపీల మద్దతు ఆయనకే ఉన్నా ఆర్థిక వ్యవస్థను గాడిలో పెట్టగలనని సభ్యుల్లో విశ్వాసం కలిగించలేక 21 వేల ఓట్లతో ఓటమి పాలయ్యారు. ట్రస్ పన్ను రాయితీలు దేశాన్ని ఆర్థిక సంక్షోభంలోకి నెడతాయని మొదట్నుంచి హెచ్చరిస్తూ వచ్చిన సునాక్‌కు ఈసారి ఎంపీల మద్దతు లభించే అవకాశముంది.

బోరిస్ జాన్సన్: తాను ప్రధాని పదవి నుంచి తప్పుకోవాల్సి రావడానికి రిషియే కారణమన్న ఆగ్రహంతో ఉన్న జాన్సన్ మరోసారి పీఠమెక్కేందుకు ప్రయత్నిస్తున్నారు. సొంత పార్టీ ఎంపీలు, మంత్రుల తిరుగుబాటు కారణంగా మరో దారి లేక ప్రధానిగా రాజీనామా చేసినా, జాన్సన్‌కు ఇప్పటికీ పార్టీపై పట్టుంది. ట్రస్ చేతిలో రిషి ఓటమికి జాన్సన్ తెర వెనుక మంత్రాంగమే ప్రధాన కారణమన్న ఆరోపణలున్నాయి. కరోనా సమయంలో పార్టీలు చేసుకున్న వ్యక్తిగా అప్రతిష్ట మూటగట్టుకున్న ఆయనకు ఈసారి కూడా ఎంపీలు మద్దతుగా నిలవకపోయినా సునాక్‌ని ఓడించడానికైతే ప్రయత్నిస్తారన్న వార్తలు విన్పిస్తున్నాయి.

పెన్నీ మోర్డంట్

బ్రిటన్ తొలి మహిళా రక్షణ మంత్రి. గత ఎన్నికల్లో ఎంపీల మద్దతు బాగా సంపాదించినా తుది ఇద్దరు అభ్యర్థుల్లో స్థానం దక్కించుకోలేకపోయారు. మరోసారి అదృష్టాన్ని పరీక్షించుకోనున్నారు. ట్రస్‌కు మద్దతుగా నిలిచి ఆమె ప్రధాని అయ్యాక హౌస్ ఆఫ్ కామన్స్ అండ్ లార్డ్ ప్రెసిడెంట్ ఆఫ్ ది ప్రైవీ కౌన్సిల్‌కి నాయకురాలయ్యారు. ట్రస్‌పై ఎంపీల్లో వ్యతిరేకత ఉండడంతో ఆమె సన్నిహితురాలైన పెన్నీకి ఎంతవరకు మద్దతునిస్తారన్న అనుమానాలున్నాయి. వీరే కాకుండా మంత్రులుగా అనుభవమున్న కెమీ బాడెనోచ్, సుయెల్లా బ్రేవర్మన్ పేర్లు కూడా వినిపిస్తున్నాయి. అయితే ఆర్థిక మంత్రిగా గొప్ప పనితీరుతో ఆకట్టుకున్న రిషి, బోరిస్ మధ్యే ప్రధాన పోటీ ఉండే అవకాశాలు కనిపిస్తున్నాయి.

– సాక్షి, నేషనల్ డెస్క్


శుక్రవారం డౌనింగ్ స్ట్రీట్‌లో లిజ్‌ట్రస్

ట్రస్‌కు ఏటా రూ.కోటి!

లండన్: బ్రిటన్ ప్రధానిగా పని చేసింది కేవలం 45 రోజులే. అయితేనేం... మాజీ ప్రధాని హోదాలో లిజ్ ట్రస్ జీవితాంతం ఏటా ఏకంగా 1.15 లక్షల పౌండ్లు రూ.1,06,36,463) పెన్షన్‌గా అందుకోనున్నారు. ప్రజా జీవితంలో చురుగ్గా ఉండే మాజీ ప్రధానులకు ఆర్థిక సాయం నిమిత్తం ఏర్పాటు చేసిన పబ్లిక్ డ్యూటీ కాస్ట్స్ అలవెన్సుల నుంచి ఈ మొత్తాన్ని చెల్లిస్తారు. 1990లో బ్రిటన్ తొలి మహిళా ప్రధాని మార్గరెట్ థాచర్ రాజీనామా అనంతరం ఈ అలవెన్సును ఏర్పాటు చేశారు. ఇప్పటికే ఏకంగా ఆరుగురు బ్రిటన్ మాజీ ప్రధానులు ఈ అలవెన్సు పొందుతున్నారు! ట్రస్‌తో కలిపి ఏడుగురు మాజీ పీఎంల అలవెన్సుల రూపంలో ఏటా ఖజానాపై పడే భారం 8 లక్షల పౌండ్లు.

చర్యలు తీసుకుంటారా? కోర్టు ధిక్కారాన్ని ఎదుర్కొంటారా?

- మత విద్వేష ప్రసంగాలపై సుప్రీంకోర్టు సీరియస్
- ఢిల్లీ, ఉత్తరప్రదేశ్, ఉత్తరాఖండ్ రాష్ట్రాలకు నోటీసులు

న్యూఢిల్లీ: మత విద్వేష పూరిత ప్రసంగాలపై సుప్రీం కోర్టు కొరడా ఝుళిపించింది. రాజ్యాంగ ప్రకారం భారత్ లౌకిక దేశమని ఎవరైనా మతపరమైన విద్వేషాలు రెచ్చగొట్టేలా వ్యాఖ్యలు చేస్తే ఫిర్యాదుల కోసం ఎదురు చూడకుండా నేరస్తులపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని ఆదేశించింది. ఇటీవల కాలంలో విద్వేష ప్రసంగాలు ఎక్కువగా వస్తున్న ఢిల్లీ, ఉత్తరప్రదేశ్, ఉత్తరాఖండ్ రాష్ట్ర ప్రభుత్వాలకు ఈ ఆదేశాలిచ్చింది. మత విద్వేషాలు వెళ్లగక్కే వారిపై చర్యలు తీసుకోవడానికి పరిపాలనాపరమైన జాప్యం చేస్తే కఠిన చర్యలుంటాయని, అది కోర్టు ధిక్కారం కిందకి వస్తుందని ఆ మూడు రాష్ట్రాలకు గట్టి హెచ్చరికలు పంపింది. విద్వేషపూరిత ప్రసంగాలపై జర్నలిస్టు షాహీన్ అబ్దుల్లా వేసిన పిటిషన్ విచారించిన జస్టిస్ కె.ఎం. జోసెఫ్, జస్టిస్ హృషికేశ్ రాయ్‌లతో కూడిన సుప్రీం బెంచ్ శుక్రవారం ఢిల్లీ, ఉత్తరప్రదేశ్, ఉత్తరాఖండ్ రాష్ట్రాలకు నోటీసులు జారీ చేసింది. ''ఇది 21వ శతాబ్దం. రాజ్యాంగంలోని ఆర్టికల్ 51ఏ (ప్రాథమిక విధులు) శాస్త్రీయ దృక్పథాన్ని అలవరచుకోవాలని మనకి చెబుతోంది. మరి మనం మతం పేరుతో ఎక్కడికి చేరుకుంటున్నాం. మతాన్ని ఎంత వరకు దిగజారుస్తున్నాం. నిజంగా ఇదొక విషాదం'' అని జస్టిస్ జోసెఫ్ ఆవేదన వ్యక్తం చేశారు. ''మతపరంగా తటస్థంగా ఉండే దేశంలో మతవిద్వేషకులు చేసే వ్యాఖ్యలు దిగ్భ్రాంతికి గురి చేస్తున్నాయి'' అని అన్నారు. వారి వారి మతాలతో సంబంధం లేకుండా విద్వేషపూరిత ప్రసంగాలు ఎవరు చేసినా చర్యలు తీసుకొని మన దేశ లౌకిక తత్వాన్ని కాపాడాలని సుప్రీం కోర్టు హితవు పలికింది. ''భారత రాజ్యాంగం మనది లౌకిక దేశమని, పౌరులందరూ సహోదరులని చెప్పింది. వారి వారి మర్యాద, గౌరవాలకు భంగం వాటిల్లదని హామీ ఇచ్చింది. ఐక్యత, సమగ్రత అన్నవే మనల్ని ముందుకు నడిపించేవి. పరమత సహనం పాటించకుండా రెండు వేర్వేరు మతాలకు చెందిన వారి మధ్య సహోదర భావం ఏర్పడలేదు'' అని కోర్టు పేర్కొంది. ఢిల్లీ, ఉత్తరప్రదేశ్, ఉత్తరాఖండ్ రాష్ట్రాలకు చెందిన బీజేపీ నేతలు, ప్రజాప్రతినిధులు ఇటీవల కాలంలో విద్వేషాలు రెచ్చగొట్టేలా ఎలాంటి ప్రసంగాలు చేశారో, వారిపై ప్రభుత్వాలు చర్యలు తీసుకోకుండా ఎలా వదిలేసిందో ఉదాహరణలతో సహా పిటిషనర్ తరఫున వాదించిన సీనియర్ అడ్వొకేట్ కపిల్ సిబల్ కోర్టు దృష్టికి తీసుకువచ్చారు. ఇటీవల జరిగిన హిందూ సభలో బీజేపీ నేతలు ఎంతటి విద్వేషాన్ని వెళ్లగొట్టారో వివరించారు. దీనిపై స్పందించిన అత్యున్నత న్యాయస్థానం పౌరుల ప్రాథమిక హక్కుల్ని కాపాడడం కోసమే ఈ ఆదేశాలు జారీ చేసినట్టు స్పష్టం చేసింది.

మత ప్రాముఖ్య స్థలాలపై నిర్లక్ష్యం


కేదార్‌నాథ్‌లో ఆది శంకరుల సమాధి స్థలి వద్ద నివాళులర్పిస్తున్న మోదీ, (ఇన్‌సెట్లో) కేదార్‌నాథ్, హేమ్‌కుండ్‌సాహిబ్ రోప్‌వే ప్రాజెక్టులకు పునాదిరాయి వేశాక మాట్లాడుతున్న మోదీ

కాంగ్రెస్ పాలనపై మోదీ ధ్వజం

- బద్రీ, కేదార్‌నాథ్ ఆలయాల్లో పూజలు
- కేదార్, హేమ్‌కుండ్ రోప్‌వే ప్రాజెక్టులకు పునాదిరాయి
- బాగా తగ్గిపోనున్న ప్రయాణ సమయం, ప్రయాస

డెహ్రాడూన్: మత ప్రాముఖ్యమున్న దర్శనీయ ప్రాంతాలెన్నింటినో గత ప్రభుత్వాలు దశాబ్దాల పాటు పూర్తిగా నిర్లక్ష్యం చేశాయంటూ కాంగ్రెస్‌పై ప్రధాని నరేంద్ర మోదీ విమర్శలు ఎక్కుపెట్టారు. బానిస మనస్తత్వమే ఇందుకు ఏకైక కారణమంటూ దుయ్యబట్టారు. ఇది కోట్లాది మంది శ్రద్ధాళువుల విశ్వాసాలను గాయపరచడమే తప్ప ఇంకోటి కాదంటూ ఆక్షేపించారు. మహిమాన్విత పూజనీయ స్థానాల గత వైభవాన్ని తాము ఒక్కొక్కటిగా పునరుద్ధరిస్తూ వస్తున్నామని చెప్పారు. కాశీ విశ్వనాథాలయం, అయోధ్య, ఉజ్జయినీ ఆలయాల్లో భారీ ఎత్తున చేపట్టిన పునర్నిర్మాణ పనులే ఇందుకు ఉదాహరణ అన్నారు. ''కానీ ఈ అభివృద్ధి కార్యక్రమాలను కూడా నేరమన్నట్టుగా మాట్లాడేంతగా కొందరిలో బానిస మనస్తత్వం వేళ్లూనుకుపోయింది. ఇతర దేశాల్లో ఉండే ఇలాంటి పూజనీయ స్థానాలను ప్రశంసించేదీ వాళ్లే. మన దేశంలో మాత్రం అలాంటి వాటిని చిన్నచూపు చూసేదీ వాళ్లే. నిజానికి మన ఘన వారసత్వం మనకెంతో గర్వకారణం. వాటి పునరుద్ధరణకు చేసే ప్రయత్నాలు 21వ శతాబ్దపు నయా భారత్‌కు పునాది వంటివి'' అన్నారు. రెండు రోజుల పర్యటన నిమిత్తం శుక్రవారం ఉత్తరాఖండ్ చేరుకున్న ఆయన ప్రఖ్యాత యాత్రా స్థలాలైన కేదార్‌నాథ్, హేమ్‌కుండ్ సాహిబ్‌కు రోప్‌వే ప్రాజెక్టులకు పునాదిరాయి వేశారు. అనంతరం చైనా సరిహద్దుల సమీపంలో మనా గ్రామంలో ప్రజలనుద్దేశించి ప్రసంగించారు. ''మన ఆలయాలు కేవలం భౌతిక నిర్మాణాలు మాత్రమే కాదు. వేలాది ఏళ్లుగా అవిచ్ఛిన్నంగా కొనసాగుతూ వస్తున్న ఘనమైన మన సాంస్కృతిక వారసత్వానికి ప్రతీకలు. అవి మన జీవనాడులు'' అని అభిప్రాయపడ్డారు. కేదార్‌నాథ్‌లో కొన్నేళ్లుగా చేపట్టిన పునర్నిర్మాణ పనుల వల్ల ఎన్నడూ లేనంత ఎక్కువ సంఖ్యలో భక్తులు దర్శించుకోవడానికి వీలవుతోందని చెప్పారు. ''కేదార్‌నాథ్‌కు గతంలో ఏటా మహా అయితే నాలుగైదు లక్షల మంది మాత్రం వచ్చేవాళ్లు. ఈ ఏడాది గత రికార్డులన్నింటినీ తుడిచిపెడుతూ ఇప్పటికే ఏకంగా 45 లక్షల మంది దర్శించుకున్నారు'' అని అన్నారు.

ఉపాధికీ మార్గాలు

హిమాలయాల్లోని ఆలయాల అభివృద్ధి పనులు అక్కడికి యాత్రను సరళతరం చేయడమే గాక స్థానికులకు విరివిగా ఉపాధి అవకాశాలు కూడా కల్పిస్తున్నాయని మోదీ చెప్పారు. స్థానికంగా వర్తక, వాణిజ్యాలకు కూడా ఎంతగానో ఊతమిస్తున్నాయన్నారు. ఈ సరిహద్దు ప్రాంతాల ఆలయాల సందర్శనకు వచ్చే పౌరులంతా తమ బడ్జెట్లో కనీసం 5 శాతం స్థానిక ఉత్పత్తులు కొనేందుకు వెచ్చించాలని కోరారు. ఈ చిన్న చర్య ఎంతోమంది స్థానికుల జీవితాల్లో వెలుగులు నింపుతుందని ఆశాభావం వెలిబుచ్చారు. ''దట్టమైన మంచులో నెలకొన్న ప్రఖ్యాత హేమ్‌కుండ్ సాహిబ్‌కు రోప్‌వే నిర్మాణం దేశంలోనే గాక ప్రపంచవ్యాప్తంగా ఉన్న లక్షలాది మంది సిక్కు సోదరుల వరప్రసాదం కానుంది. ఉత్తరాన మన దేశంలో చిట్టచివరి గ్రామం 'మన'. కానీ నా వరకూ దేశంలో ప్రతి గ్రామమూ ప్రగతికి బాటలు పరిచే తొట్టతొలి గ్రామమే. పాతికేళ్ల క్రితం ఉత్తరాఖండ్ బీజేపీ వర్కింగ్ కమిటీ భేటీని కూడా నేను మన గ్రామంలోనే జరిపాను. కొండ సానువుల్లో కష్టతరమైన ప్రయాణం చేసి భేటీకి వచ్చేందుకు అప్పట్లో మావాళ్లు గొణుక్కున్నారు కూడా. కానీ పర్వత ప్రాంతీయులు కష్టజీవులు. నచ్చితే గుండెల్లో పెట్టుకుంటారు. అభివృద్ధి వారికి అందని ద్రాక్ష కాకూడదు. మిగతా దేశవాసులకందే అన్ని సౌకర్యాలూ అందుకునే హక్కు వారికి ఉంది'' అన్నారు. అంతకుముందు ప్రఖ్యాత కేదార్‌నాథ్, బద్రీనాథ్ ఆలయాల్లో మోదీ పూజలు జరిపారు. కేదార్‌నాథ్‌లో ఆది శంకరుల సమాధి స్థలిని దర్శించుకున్నారు. శుక్రవారం రాత్రి బద్రీనాథ్‌లో గడిపారు. ప్రధాని హోదాలో మోదీ కేదార్‌నాథ్‌ను దర్శించడం ఇది ఆరోసారి. కాగా బద్రీనాథ్‌కు రావడం రెండోసారి.

రోప్‌వే ప్రాజెక్టుల విశేషాలు...

కేదార్‌నాథ్ రోప్‌వే: రుద్రప్రయాగ్ జిల్లాలో గౌరీకుండ్ నుంచి కేదార్‌నాథ్ ఆలయం దాకా 9.7 కిలోమీటర్ల పొడవున ఈ ప్రాజెక్టు నిర్మాణం జరగనుంది. ప్రాజెక్టు పూర్తయ్యాక గౌరీకుండ్ నుంచి ఆలయానికి కేవలం అరగంటలో చేరుకోవచ్చు. ఎత్తైన హిమ సానువుల్లో అత్యంత కష్టతరంగా భావించే ఈ ప్రయాణానికి కనీసం 6 నుంచి 7 గంటలు పడుతోంది.

హేమ్‌కుండ్ సాహిబ్ రోప్‌వే: గోవింద్ ఘాట్ నుంచి ఏడాది పొడవునా మంచుతో కూరుకుపోయి ఉండే హేమ్‌కుండ్ సాహిబ్ వెళ్లే దారి అత్యంత క్లిష్టమైనది. అందుకు కనీసం ఒక రోజుకు పైగా పడుతుంది. ఇప్పుడు వాటి మధ్య 12.4 కిలోమీటర్ల పొడవైన రోప్‌వే నిర్మిస్తున్నారు. ఇది అందుబాటులోకి వస్తే ప్రయాణం కేవలం 45 నిమిషాల్లో ముగుస్తుంది. అంతేగాక ప్రపంచ ప్రఖ్యాత వ్యాలీ ఆఫ్ ఫ్లవర్స్‌కు ముఖద్వారంగా చెప్పే ఘంగారియాను కూడా రోప్‌వే అనుసంధానించనుంది.

ఇమ్రాన్‌పై అనర్హత వేటు

పాక్ ఎన్నికల సంఘం షాక్



ఇస్లామాబాద్: తెహ్రీక్-ఇ- ఇన్సాఫ్ చీఫ్, పాకిస్తాన్ మాజీ ప్రధానమంత్రి ఇమ్రాన్‌ఖాన్(70)కు గట్టి ఎదురుదెబ్బ తగిలింది. అయిదేళ్లపాటు పార్లమెంట్‌కు పోటీ చేయకుండా పాక్ ఎన్నికల సంఘం (ఈసీపీ) ఇమ్రాన్‌పై శుక్రవారం నిషేధం విధించింది. ప్రధానిగా అందుకున్న విదేశీ కానుకలను తోషాఖానా నుంచి డిస్కౌంట్‌లో సగం ధరకే కొనుగోలు చేసి చాలా ఎక్కువ మొత్తాలకు అమ్ముకున్నారన్న ఆరోపణలపై విచారణ జరిపి ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేసింది. ఈ వ్యవహారంపై అధికార సంకీర్ణ కూటమి నేతలు ఈసీపీకి ఆగస్టులో ఫిర్యాదు చేశారు. ఈ మేరకు ప్రధాన ఎన్నికల కమిషనర్ సికందర్ సుల్తాన్ రజా నేతృత్వంలోని ఐదుగురు సభ్యుల ఎన్నికల కమిషన్ సెప్టెంబర్ 19వ తేదీతో విచారణను ముగించి తీర్పు రిజర్వులో ఉంచింది. తోషాఖానాలోని బహుమతుల విక్రయంలో ఇమ్రాన్ అవకతవకలకు పాల్పడ్డట్టు తేల్చింది. అవినీతి నిరోధక చట్టం కింద కూడా ఇమ్రాన్‌పై చర్యలుంటాయని స్పష్టం చేసింది. దీన్ని హైకోర్టులో సవాల్ చేస్తామని ఇమ్రాన్ పార్టీ పాకిస్తాన్ తెహ్రీక్-ఇ- ఇన్సాఫ్ ప్రకటించింది. తీర్పును నిరసిస్తూ పీటీఐ శ్రేణులు ఆందోళనలకు దిగాయి. ఇటీవల జరిగిన ఉప ఎన్నికల్లో నేషనల్ అసెంబ్లీలోని 8 సీట్లకు ఆరింటిని, ప్రావిన్షియల్ అసెంబ్లీలోని మూడు స్థానాలకు రెండింటిని పీటీఐ దక్కించుకున్న నేపథ్యంలో తాజా పరిణామం సంభవించడం గమనార్హం.

ఉగ్రవాదమే అతిపెద్ద హక్కుల ఉల్లంఘన

ఇంటర్‌పోల్ సమావేశంలో అమిత్ షా



న్యూఢిల్లీ: ఉగ్రవాదమే అతిపెద్ద మానవ హక్కుల ఉల్లంఘన అని కేంద్ర హోం మంత్రి అమిత్ షా నొక్కి చెప్పారు. విదేశీ గడ్డ నుంచి ఆన్‌లైన్ ద్వారా జరిగే ఉగ్ర భావజాల ప్రచారాన్ని రాజకీయ సమస్యగా గుర్తించలేమని ఆయన పేర్కొన్నారు. శుక్రవారం అమిత్ షా 90వ ఇంటర్‌పోల్ జనరల్ అసెంబ్లీ ముగింపు సమావేశంలో ప్రసంగించారు. 'ఉగ్రవాదం, ఉగ్రవాదులకు సంబంధించిన స్పష్టమైన ఉమ్మడి నిర్వచనం ఇచ్చేందుకు అన్ని దేశాలు కలిసి రావాలి. అలా జరిగినప్పుడే ఉగ్రవాదులపైనా, ఉగ్రవాదంపైన అంతర్జాతీయంగా కలిసికట్టుగా పోరాడగలం. ఉగ్రవాదంపై చిత్తశుద్ధితో పోరాటం సాగించడం, మంచి, చెడు ఉగ్రవాదాల మధ్య తేడాను గుర్తించడం, ఉగ్ర దాడులను చిన్నవి, పెద్దవి అంటూ వర్గీకరించడం ముందుగా జరగాలి' అని పేర్కొన్నారు. ఆన్‌లైన్ ద్వారా సాగే ఉగ్రవాద సిద్ధాంతాల ప్రచారాన్ని రాజకీయ సమస్యగా భావించలేమంటూ ఆయన...ఉగ్రవాదంపై దీర్ఘకాలంలో నిబద్ధత, సమగ్రతతో కూడిన పోరాటం సాగించేందుకు కట్టుబడి ఉండాలన్నారు. 'చాలా దేశాల్లో ఇంటర్‌పోల్ ఏజెన్సీ, ఉగ్రవాద వ్యతిరేక సంస్థలు వేర్వేరుగా ఉంటున్నాయి. ఈ పరిస్థితుల్లో ఉగ్రవాదంపై పోరాటం కొనసాగాలంటే ప్రపంచ వ్యాప్తంగా ఉన్న ఉగ్రవాద వ్యతిరేక సంస్థలన్నీ ఏకతాటిపైకి రావాలి'అని అమిత్ షా అభిప్రాయ పడ్డారు. దీని కోసం ఇంటర్‌పోల్ శాశ్వత కమ్యూనికేషన్ వ్యవస్థ ద్వారా నిఘా సమాచారాన్ని సభ్య దేశాలతో పంచుకుంటూ ఉండాలన్నారు. అంతర్జాతీయ ఉగ్రవాదం ఏ రూపంలో ఉన్నా భారత్ అవసరమైన సాంకేతిక, మానవ వనరులను ఇంటర్‌పోల్‌తో పంచుకుంటుందని హామీ ఇచ్చారు. కాగా, ఉగ్రవాదాన్ని ఎదుర్కొనేందుకు ప్రపంచ దేశాల మధ్య ఉమ్మడి, పరస్పర సహకారం అవసరమని సీబీఐ డైరెక్టర్ సుబోధ్ జైశ్వాల్ అన్నారు.

జాతి వ్యతిరేక కార్యకలాపాలు తగ్గుముఖం

దేశంలో జాతి వ్యతిరేక కార్యకలాపాలకు హాట్‌స్పాట్లుగా పేరున్న చాలా ప్రాంతాల్లో ప్రస్తుతం పరిస్థితులు మెరుగుపడ్డాయని కేంద్ర హోం మంత్రి అమిత్ షా పేర్కొన్నారు. అశాంతికి నెలవైన ఈశాన్య రాష్ట్రాల్లో హింసాత్మక ఘటనలు నేడు 70% వరకు తగ్గుముఖం పట్టాయన్నారు. నక్సల్ ప్రభావిత ప్రాంతాలతోపాటు జమ్మూకశ్మీర్‌లోనూ భద్రతాపరంగా ఇదే రకమైన పురోగతి కనిపిస్తోందని పేర్కొన్నారు. పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు.

తర్వాతి వైరస్ మహమ్మారి రాక... హిమానీ నదాల నుంచే!



లండన్: వాతావరణ మార్పులు ప్రపంచమంతటా కనీవినీ ఎరగని ఉత్పాతాలకు దారి తీస్తున్న వైనం కళ్లముందే కన్పిస్తోంది. కొన్ని దేశాల్లో కరువు, మరి కొన్ని దేశాల్లో ఎన్నడూ చూడనంతటి వరద విలయం సృష్టిస్తున్నాయి. ఇవి చాలవన్నట్టు, వాతావరణ మార్పుల దుష్ప్రభావం మరో తీవ్ర ప్రమాదానికి కూడా దారితీసే ఆస్కారం ఎక్కువగా ఉందని శాస్త్రవేత్తలు చెబుతున్నారు. భూమి సగటు ఉష్ణోగ్రత స్థాయి శరవేగంగా పెరుగుతుండటంతో హిమాలయాలతో పాటు ప్రపంచవ్యాప్తంగా ఉన్న హిమానీ నదాలన్నీ అంతే వేగంగా కరిగిపోతుండటం తెలిసిందే. ''ఈ హిమానీ నదాల గర్భంలో బహుశా మనకిప్పటివరకూ తెలియని వైరస్‌లెన్నో దాగున్నాయి. హిమానీ నదాల కరుగుదల వేగం ఇలాగే కొనసాగితే భూమిపై విరుచుకుపడబోయే తర్వాతి వైరస్ మహమ్మారి వచ్చేది గబ్బిలాల నుంచో, పక్షుల నుంచో కాక.. నదాల గర్భం నుంచే అది పుట్టుకురావచ్చు'' అని శాస్త్రవేత్తలు హెచ్చరిస్తున్నారు. అలా వచ్చే వైరస్‌లు వన్యప్రాణులకు, అక్కణ్నుంచి మనుషుల్లో ప్రబలుతాయని అంచనా వేస్తున్నారు. దీన్ని వైరస్ స్పిలోవర్‌గా పిలుస్తున్నారు. ఇందుకోసం ఆర్కిటిక్‌లోని మంచినీటి సరస్సు లేక్ హాజెన్ తాలూకు మన్ను, మడ్డి తదితరాలను శాస్త్రవేత్తల బృందం విశ్లేషించింది. అవశేషాల తాలూకు ఆర్‌ఎన్‌ఏ, డీఎన్‌ఏ నమూనాలను వైరస్‌లతో జతపరిచి చూశారు. హిమానీ నదీ గర్భాలు బయటికి తేలే పక్షంలో, అక్కడి కళేబరాల నుంచి తెలియని తరహా వైరస్‌లు వచ్చి పడే ప్రమాదముందని తేల్చారు. అధ్యయన ఫలితాలను రాయల్ సొసైటీ జర్నల్లో ప్రచురించారు.

బిల్కిస్ బానో హంతకుల విడుదలపై విచారణకు సుప్రీం ఓకే

న్యూఢిల్లీ: గుజరాత్ మారణకాండ సమయంలో జరిగిన బిల్కిస్ బానో గ్యాంగ్ రేప్ ఘటనలో దోషుల్ని శిక్షా కాలం ముగియక ముందే రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేయడాన్ని సవాల్ చేస్తూ దాఖలైన తాజా పిటిషన్‌ను విచారించడానికి సుప్రీంకోర్టు అంగీకరించింది. బిల్కిస్ బానో కుటుంబసభ్యులు ఏడుగురి హత్యపై కూడా విచారించాలని ఆ పిటిషన్ పేర్కొంది. ఇప్పటికే నేషనల్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ వుమెన్ దాఖలు చేసిన పిటిషన్‌ను విచారిస్తున్న జస్టిస్ అజయ్ రస్తోగి, జస్టిస్ సి.టి. రవికుమార్‌లు ఆ ప్రధాన పిటిషన్‌కు దీనిని కూడా జత చేశారు. నేరస్తుల విడుదలపై దాఖలైన ఎన్నో పిటిషన్లకు గుజరాత్ ప్రభుత్వం సరైన సమాధానం ఇవ్వలేదు. దీనిపై సుప్రీం కోర్టు ప్రభుత్వానికి మరింత సమయం ఇచ్చింది. గుజరాత్ ప్రభుత్వం అఫిడవిట్ దాఖలు చేస్తే నవంబర్ 29వ తేదీన దీనిపై న్యాయస్థానం విచారణ కొనసాగించనుంది.

చైనా లోన్ యాప్‌ల కుంభకోణం

రూ.78 కోట్ల డిపాజిట్లు సీజ్

న్యూఢిల్లీ: చైనీయుల నియంత్రణలోని కొన్ని లోన్ యాప్‌ల అక్రమ కార్యకలాపాలపై మనీలాండరింగ్ కేసు దర్యాప్తులో భాగంగా శుక్రవారం ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) రూ.78 కోట్ల డిపాజిట్లను సీజ్ చేసింది. ఆన్‌లైన్ పేమెంట్ కంపెనీ రేజర్ పేతో పాటు కొన్ని బ్యాంకులపై బెంగళూరు తదితర అయిదు చోట్ల ఈ నెల 19న సోదాలు జరిపినట్లు ఈడీ తెలిపింది.

ఫ్రాన్స్ టు కోల్‌కతా సైకిల్ యాత్ర



ఫ్రాన్స్ దేశానికి చెందిన మేరీ వయస్సు 50 ఏళ్లు, ఇరిక్ వయస్సు 60 ఏళ్లు. వీరిద్దరూ కోల్‌కతాకు సైకిల్‌పై వెళ్లాలని నిర్ణయించుకున్నారు. 16 వేల కిలోమీటర్ల ప్రయాణాన్ని ఎలక్ట్రిక్ సైకిల్‌పై ప్రారంభించారు. ఫ్రాన్స్ నుంచి ముంబై మీదుగా కోల్‌కతాకు జీపీఎస్ ఆధారంగా వెళుతూ వాకాడులో శుక్రవారం మీడియాతో మాట్లాడారు. ఏడు నెలల సమయం పట్టే ఈ ప్రయాణం సంతోషంగా సాగుతుందని పేర్కొన్నారు. - వాకాడు

రాజధాని వారిది మాత్రమేనట

- ఇతరులెవరికీ అక్కడ స్థలాలు ఇవ్వకూడదట
- అమరావతి రైతులు ఇదే మాట చెబుతున్నారు
- రాజధాని అంటే అందరిదీ.. అలా కానప్పుడు అది రాజధానే కాదు
- స్థలాలు ఇచ్చేందుకు చట్ట సవరణ చేశాం
- హైకోర్టుకు నివేదించిన అదనపు అడ్వొకేట్ జనరల్ పొన్నవోలు
- చట్ట సవరణ ప్రతిని కోర్టు ముందుంచాలన్న ధర్మాసనం
- తదుపరి విచారణ నవంబర్ 9కి వాయిదా



సాక్షి, అమరావతి: ఎక్కడైనా రాజధాని ప్రాంతం ప్రజలందరిదీ అవుతుందని, అయితే రాజధాని ప్రాంతంలో ఉండే రైతులు అమరావతి తమది మాత్రమేనంటున్నారని రాష్ట్ర ప్రభుత్వం శుక్రవారం హైకోర్టుకు నివేదించింది. రాజధానిలో తాము మాత్రమే ఉండాలని, బయట వ్యక్తులెవరూ రాజధానిలో ఉండకూడదన్నట్లు మాట్లాడుతున్నారని రాష్ట్ర ప్రభుత్వం తరపున అదనపు అడ్వొకేట్ జనరల్ (ఏఏజీ) పొన్నవోలు సుధాకర్‌రెడ్డి కోర్టుకు తెలిపారు. రాజధాని ప్రాంతంలో ఇతరులెవరికీ ఇళ్ల స్థలాలు ఇవ్వకూడదంటూ పిటిషన్లు దాఖలు చేయడం ద్వారానే వారి వైఖరి ఏమిటో చెప్పకనే చెప్పారన్నారు. అందరిదీ కానప్పుడు అసలు అది రాజధాని ఎలా అవుతుందన్నారు. రాజధానిలో ఇతర ప్రాంతాలకు చెందిన వారికి సైతం ఇళ్ల స్థలాలు ఇచ్చేందుకు వీలుగా సీఆర్‌డీఏ చట్టానికి సవరణలు చేశామని, దీనికి గవర్నర్ సైతం ఆమోదం తెలిపారన్నారు. ఈ నేపథ్యంలో రాజధాని ప్రాంతంలో ఇళ్ల స్థలాల కేటాయింపును సవాలు చేస్తూ దాఖలైన వ్యాజ్యాలన్నీ నిరర్థకం అవుతాయని కోర్టు దృష్టికి తెచ్చారు. ఈ వాదనలు విన్న న్యాయస్థానం చట్ట సవరణకు సంబంధించి ప్రతిని మెమో రూపంలో తమ ముందుంచాలని అదనపు ఏజీని ఆదేశించింది. మానవ ధర్మాన్ని అనుసరించి తమకు న్యాయం చేయాలని రైతుల తరఫు న్యాయవాదులు కోరగా, న్యాయబద్ధత ఆధారంగానే కోర్టు వ్యవహరిస్తుందని పొన్నవోలు సుధాకర్‌రెడ్డి గట్టిగా బదులిచ్చారు. దీనిపై హైకోర్టు స్పందిస్తూ తాము రాజ్యాంగ ధర్మం ప్రకారమే నడుచుకుంటామని పేర్కొంటూ తదుపరి విచారణను నవంబర్ 9కి వాయిదా వేసింది. ఈ మేరకు ప్రధాన న్యాయమూర్తి (సీజే) జస్టిస్ ప్రశాంత్ కుమార్ మిశ్రా, న్యాయమూర్తులు జస్టిస్ డీవీఎస్ఎస్ సోమయాజులు, జస్టిస్ చీకటి మానవేంద్రనాథ్ రాయ్‌లతో కూడిన త్రిసభ్య ధర్మాసనం శుక్రవారం ఉత్తర్వులు జారీ చేసింది.

రాజధాని ప్రాంతంలో పేదలందరికీ ఇళ్లు పథకం కింద ఇళ్ల స్థలాల కేటాయింపు నిమిత్తం రాష్ట్ర ప్రభుత్వం 2020లో జారీ చేసిన జీవో 107ను సవాలు చేస్తూ అమరావతి రైతులు హైకోర్టులో పిటిషన్లు దాఖలు చేశారు. ఈ వ్యాజ్యాలపై విచారణ జరిపిన అప్పటి సీజే నేతృత్వంలోని త్రిసభ్య ధర్మాసనం జీవో 107 అమలును నిలిపేస్తూ మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసిన విషయం తెలిసిందే. ఇటీవల ఈ వ్యాజ్యాలపై అత్యవసర విచారణ జరపాలని ధర్మాసనాన్ని రాష్ట్ర ప్రభుత్వం కోరింది. ఈ నేపథ్యంలో ఈ వ్యాజ్యాలపై సీజే ధర్మాసనం శుక్రవారం విచారణ జరిపింది. పిటిషనర్ల తరఫు న్యాయవాదులు ఉన్నం మురళీధరరావు, ఎస్.ప్రణతి, కారుమంచి ఇంద్రనీల్‌బాబు వాదనలు వినిపిస్తూ రాజధాని కోసం ఇచ్చిన భూములను ఇతరులకు ఇళ్ల స్థలాల కోసం కేటాయించడం చట్ట విరుద్ధమన్నారు. హైకోర్టు స్టే ఉత్తర్వులు అమల్లో ఉండగానే ఇళ్ల స్థలాల మంజూరు చేసే దిశగా చట్ట సవరణ చేయడం సరికాదన్నారు. ప్రభుత్వ చర్యలు కోర్టు ధిక్కారం కిందకు వస్తాయన్నారు. ప్రభుత్వం తరఫున అదనపు ఏజీ పొన్నవోలు సుధాకర్‌రెడ్డి వాదనలు వినిపిస్తూ రాజధాని ప్రాంతంలో ఇతరులకు సైతం ఇళ్ల స్థలాలు కేటాయించేందుకు వీలుగా చట్ట సవరణ చేశామన్నారు. చట్ట సవరణ ప్రతిని కోర్టు ముందుంచేందుకు గడువు కోరగా ధర్మాసనం అందుకు అంగీకరిస్తూ విచారణను వాయిదా వేసింది.

పవన్ ప్రపంచంలోనే పెద్ద అరాచకవాది

- స్త్రీలను స్టెపినీలు అంటారా?
- ఇలాంటి వారు రాజకీయానికి, ప్రజా జీవితానికి అనర్హులు
- మూడు పెళ్లిళ్లు చేసుకోమని యువతకు సందేశం ఇస్తున్నారా?
- మహిళల మానాలతో ఆడుకోవాలని చెబుతున్నారా?
- పవన్, చంద్రబాబు, లోకేశ్‌కు స్త్రీలపై గౌరవం శూన్యం
- పవన్, లోకేశ్ వ్యాఖ్యలపై ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి
- మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి ఉషశ్రీ చరణ్ డిమాండ్



సాక్షి, కళ్యాణదుర్గం: 'పవన్ కళ్యాణ్ ప్రపంచంలోనే పెద్ద అరాచకవాది. ఇలాంటి అరాచకవాది మరొకరుండరు. ఆయన దుర్మార్గ పనులను సమర్థించుకునేందుకు మిగతా మగవారిని కూడా అలాగే నడవమంటున్నాడు. స్త్రీలను స్టెపినీలు అంటూ అసభ్యంగా సంబోధించిన వ్యక్తి రాజకీయాల్లో, ప్రజా జీవితంలో ఉండటానికి అనర్హుడు. మరోసారి స్త్రీల పట్ల నీచంగా మాట్లాడితే రాక్షసులను సంహరించిన దుర్గాదేవిలా మహిళలే బుద్ధి చెబుతారు' అని మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి కేవీ ఉషశ్రీ చరణ్ అన్నారు. శుక్రవారం కళ్యాణదుర్గంలో మీడియాతో మాట్లాడుతూ.. పవన్ సభ్య సమాజం తలదించుకునే పదజాలంతో ప్రజా ప్రతినిధులపై చేసిన వ్యాఖ్యలను ఖండించారు. ఇలాంటి విలువలు లేని నాయకుడిని సమర్థిస్తూ టీడీపీ నాయకులు ప్రెస్‌మీట్లు పెట్టడం, సాక్షాత్తు చంద్రబాబు నాయుడు, లోకేశ్ వంతపాడటం దుర్మార్గ రాజకీయానికి అద్దం పడుతోందన్నారు. పవన్, లోకేశ్ వ్యాఖ్యలపై ప్రభుత్వం చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని ఓ మహిళగా డిమాండ్ చేస్తున్నానన్నారు. విలేకరుల సమావేశంలో మంత్రి ఇంకా ఏమన్నారంటే..

మహిళల మానంతో ఆడుకోవాలా?

'మీరూ మూడు పెళ్లిళ్లూ చేసుకోండి' అంటూ పవన్ మాట్లాడుతున్నారు. యువతకు మీరిచ్చే సందేశం ఇదేనా? మహిళల మానంతో ఆడుకోవాలని చెబుతున్నారా? మహిళల పట్ల మీకున్న గౌరవం ఇదేనా? వారు చేసిందే గొప్ప అని పవన్, చంద్రబాబు ఒక లైన్ తీసుకున్నారు. పవన్‌తో టీడీపీ వారే బూతులు తిట్టించారు. అందుకే దత్త పుత్రుడికి చంద్రబాబు కొడుకు లోకేశ్ మద్దతు పలుకుతూ అవే పదాలు ఉపయోగించారు. 'నా కొడుకులు' అని పవన్, లోకేశ్, అయ్యన్నపాత్రుడు.. ఇలా వారంతా మాట్లాడుతున్నారు. వారందరికీ వారి బిడ్డల మీద కోపం ఉన్నట్టుంది. పవన్ వ్యాఖ్యలను గొప్పగా చిత్రీకరిస్తూ ఎల్లో మీడియాలో డిబేట్లు నడిపారు. టీడీపీ పత్రికల్లో జనసేన అధినేత అసభ్య పదజాలాన్ని హైలెత్తుతూ కథనాలు రాశారు. ఇదేమి పద్ధతి?

ఏమిటా వెకిలినవ్వు బాబూ?

చంద్రబాబు, ఆయన కొడుకు సమాజానికి ఏం చెప్పదలచుకున్నారు? ఆడపిల్ల నచ్చితే ముద్దు పెట్టాలి, లేదంటే కడుపు చేయాలన్న బాలకృష్ణకు ఉన్న విలువలు ఏమిటి? మొత్తంగా టీడీపీ టాప్ లీడర్లు అందరూ మహిళలను గౌరవించడంలో దిగజారి ప్రవర్తిస్తున్నారు. స్విమ్మింగ్ పూల్‌లో ఆడపిల్లలతో మందు, విందు చేసుకోవటంలో తప్పేమిటి అని నారా లోకేశ్ 'ఆహా' షోలో అంటాడు. ఆ ఫొటోలను నిస్సిగ్గుగా సమర్థిస్తూ మామకు (బాలకృష్ణకు) లేని అభ్యంతరం తనకు ఎందుకని చంద్రబాబు వెకిలినవ్వు నవ్వుతాడు. అమ్మాయిల వ్యవహారాలు 'మీరు సినిమాల్లో చేసిన దానికంటే.. నేను నిజ జీవితంలో ఎక్కువ చేశాను' అని వయసు కూడా మర్చిపోయి చంద్రబాబు చెప్పడం చూసి ప్రజలందరూ అసహ్యించుకుంటున్నారు.

ఎక్కడైనా పోలిక ఉందా?

కోడలు కొడుకును కంటానంటే అత్త వద్దంటుందా? ఎస్సీల్లో ఎవరైనా పుట్టాలి అనుకుంటారా? బీసీల తోకలు కత్తిరిస్తా అన్న చంద్రబాబు అహం ఎక్కడ? అదే మహిళలకు అన్నింటా 50 శాతం ప్రాతినిధ్యం కల్పించిన సీఎం జగన్ మనసు ఎక్కడ? సీఎం జగన్ ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనారిటీలకు అన్నింటా అత్యధిక ప్రాధాన్యం కల్పిస్తున్నారు. అభినవ అంబేడ్కర్‌గా, పూలె అడుగుజాడల్లో నడుస్తున్న సీఎం జగన్ వెంటే మహిళలంతా ఉన్నారు. జగన్‌కు ఉన్న ఇంతటి ప్రజాదరణను చూసి ఓర్వలేక ఎల్లో మీడియాలో దుష్ప్రచారం చేస్తున్నారు. అయినా సరే వచ్చే ఎన్నికల్లో ప్రజలు మళ్లీ వైఎస్సార్‌సీపీకే పట్టం కడతారు. ప్రభుత్వం చేసే మంచి పనుల నుంచి ప్రజల దృష్టిని మరల్చడమే పవన్, చంద్రబాబు, దుష్టచతుష్టయం పని. మొన్న విశాఖ గర్జన సందర్భంగా పవన్ ఆడిన డ్రామానే ఇందుకు నిదర్శనం. కర్నూలులో న్యాయ రాజధాని ఏర్పాటును అడ్డుకుంటున్నారు. అసలు వాళ్లు రాయలసీమకు అనుకూలమో, వ్యతిరేకమో స్పష్టం చేయాలి.

చేతులు కట్టుకుని పరువు తీస్తావా?

- పవన్‌పై కాపు కార్పొరేషన్ చైర్మన్ అడపా శేషు మండిపాటు
- బాబు కోసం కులాన్ని వాడుకుంటావా?



సాక్షి, అమరావతి: సొంత సామాజిక వర్గాన్ని తొక్కేస్తూ తాను మాత్రమే ఎదగాలని కోరుకుంటున్న జనసేన అధ్యక్షుడు పవన్ కళ్యాణ్‌ను కాపులు క్షమించరని కాపు కార్పొరేషన్ చైర్మన్ అడపా శేషు ధ్వజమెత్తారు. వైఎస్సార్‌సీపీలో ఉన్న కాపు నాకొడకల్లారా.. అంటూ పవన్ చేసిన అనుచిత వ్యాఖ్యలపై తీవ్రంగా మండిపడ్డారు. చంద్రబాబు కోసం కాపు కులాన్ని వాడుకుంటావా? అని ఆయన నిలదీశారు. తాడేపల్లిలోని వైఎస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయంలో శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. 'వంగవీటి రంగా హత్యకు కారకుడైన చంద్రబాబు పక్కన చేతులు కట్టుకుని నిలబడి పవన్ కళ్యాణ్ కాపుల పరువు తీశారు. గతంలో జనవాణి కార్యక్రమానికి వచ్చి రంగా విగ్రహానికి కనీసం దండ వేయని పవన్ కళ్యాణ్‌కు కాపుల పట్ల ఏం ప్రేమ ఉంది? పవన్ కళ్యాణ్ సీఎం కావాలని జనసైనికులు ఆయన చుట్టూ తిరుగుతుంటే ఆయన మాత్రం చంద్రబాబును ఆ కుర్చీలో కూర్చోబెట్టాలనే విధంగా వ్యవహరించడాన్ని కాపు యువత గుర్తించాలి. పవన్ కళ్యాణ్ ఒక పార్టీకి అధ్యక్షుడిలా వ్యవహరించటం లేదు. మూడు పెళ్లిళ్ల నినాదం ఇస్తే యువత పరిస్థితి ఏమిటి? చంద్రబాబు ఇచ్చిన స్క్రిప్టు చదివి వెళ్లిపోతే అంతిమంగా కాపు కులమే అవహేళనకు గురవుతుందని గుర్తించాలి. చంద్రబాబు-పవన్ డైరెక్షన్‌లోనే కాపులపై కుట్ర జరుగుతోం ది. వైఎస్సార్‌సీపీలో ఉన్న కాపు నేతలు కాపులు కాదా? విశాఖలో మంత్రులపై దాడుల వెనుక చంద్రబాబు కుట్ర ఉంది. 2014లో జనసేన వల్ల అధికారంలోకి వచ్చిన చంద్రబాబు అనేక దుర్మార్గాలకు పాల్పడి జన్మభూమి కమిటీలతో వేధిస్తే పవన్ ఏం చేశారు? కాపు కార్పొరేషన్‌కు ఏటా రూ.1,000 కోట్లు ఇస్తామన్న చంద్రబాబు 2014 - 17 చివరి వరకు ఒక్క రూపాయి కూడా ఇవ్వకపోతే ఎందుకు ప్రశ్నించలేదు? కాపు నేతలు, యువకులపై టీడీపీ హయాంలో తప్పుడు కేసులు బనాయించిన దుష్ట శక్తులెవరో పవన్‌కు తెలియదా? ముద్రగడ కుటుంబాన్ని రోడ్డుకీడ్చి దూషించి మహిళలను జుత్తు పట్టుకుని కొడితే పవన్‌కు కాపులు గుర్తు రాలేదా? కొత్త జిల్లాల ఏర్పాటు అనంతరం కోనసీమలో అల్లర్లకు ప్రేరేపించి రాజకీయ లబ్ధి కోసం పాకులాడింది ఎవరో పవన్‌కు తెలియదా?' అని అడపా శేషు అన్నారు.

ఏఎన్‌యూకి ఇంటర్నేషనల్ గ్రీన్ యూనివర్సిటీ అవార్డు



అవార్డు పత్రంతో నాగకిషోర్, వీసీ ఆచార్య రాజశేఖర్ తదితరులు

ఏఎన్‌యూ: ఆచార్య నాగార్జున యూనివర్సిటీ అంతర్జాతీయ ఖ్యాతి గడిస్తున్నదని వీసీ ఆచార్య పి. రాజశేఖర్ అన్నారు. గ్రీన్ మెంటార్ సంస్థ ఇటీవల అమెరికాలో నిర్వహించిన 6వ న్యూయార్క్ గ్రీన్ స్కూల్ కాన్ఫరెన్స్-2022లో ఏఎన్‌యూకు ఇంటర్నేషనల్ గ్రీన్ యూనివర్సిటీ అవార్డును ప్రకటించింది. అవార్డు పత్రాలు శుక్రవారం ఏఎన్‌యూకి చేరాయి. ఈ సందర్భంగా యూనివర్సిటీలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో అవార్డు పత్రాలను యూనివర్సిటీ ర్యాంకుల కో-ఆర్డినేటర్ డాక్టర్ భవనం నాగకిషోర్‌కు వీసీ అందజేశారు. యూనివర్సిటీలోని వసతులు, పచ్చదనం ఫొటోలతో డాక్టర్ నాగకిషోర్ తయారు చేసిన పుస్తకాన్ని వీసీ ఆవిష్కరించారు. రిజిస్ట్రార్ ఆచార్య బి.కరుణ, సీడీసీ డీన్ ఆచార్య కె.మధుబాబు, ఐక్యూఏసీ కో-ఆర్డినేటర్ ఆచార్య సరస్వతిరాజు అయ్యర్ పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరి ఆకాంక్ష.. మూడు రాజధానులే..

754వ రోజు రిలే దీక్షలో బహుజన నాయకులు

తాడికొండ: మూడు రాజధానుల ద్వారానే అన్ని ప్రాంతాల అభివృద్ధి సాధ్యమనే ఆకాంక్ష రాష్ట్రంలోని ప్రజలందరి మనసుల్లో బలంగా నాటుకుపోయిందని బహుజన పరిరక్షణ సమితి నాయకులు అన్నారు. గుంటూరు జిల్లా తుళ్ళూరు మండలం తాళ్ళాయపాలెం సీడ్ యాక్సిస్ రోడ్డు జంక్షన్‌లో మూడు రాజధానులకు మద్దతుగా బహుజన పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో 754వ రోజు కొనసాగుతున్న రిలే నిరాహార దీక్షలో శుక్రవారం పలువురు మాట్లాడారు. దొంగ ఉద్యమం చేస్తూ ప్రజలను రెచ్చగొట్టాలనే ఏకైక నిర్ణయంతో కులవాదులు చేస్తున్న బినామీ యాత్రలకు కాలం చెల్లే రోజులు దగ్గర్లోనే ఉన్నాయన్నారు. వీరు చేస్తున్నది రైతుల కోసమా లేక రైతుల ముసుగులో బాబు కోసం చేస్తున్న రాజకీయ ఉద్యమమా అని ప్రశ్నించారు. బహుజనులకు మద్దతుగా సుపరిపాలన అందిస్తున్న సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పేదలకు ఇళ్ల పట్టాలిచ్చేందుకు సీఆర్‌డీఏ చట్టసవరణ చేయడం హర్షణీయమన్నారు. మాదిగాని గురునాథం, నూతక్కి జోషి, ఈపూరి ఆదాం, పులిదాసు, కారుమూరి పుష్పరాజ్ తదితరులు పాల్గొన్నారు.

అగ్ని ప్రమాదంలో ఆర్టీసీ బస్సు దగ్ధం

50 మంది ప్రయాణికులు సురక్షితం

వెంట్రప్రగడ(పెదపారుపూడి): ఇంజన్‌లో మంటలు చెలరేగి ఆర్టీసీ బస్సు దగ్ధమైన ఘటన కృష్ణాజిల్లా పెదపారుపూడి మండలం వెంట్రప్రగడ శివారు పూలవర్తిగూడెం వద్ద శుక్రవారం చోటు చేసుకుంది. గుడివాడ డిపోకు చెందిన ఏపీ16జడ్ 0121 నంబర్ గల ఆర్‌టీసీ బస్సు బస్టాండ్ నుంచి శుక్రవారం ఉదయం సుమారు 50 మంది ప్రయాణికులతో బయలుదేరింది. వెంట్రప్రగడ పూలవర్తిగూడెం వద్ద ఉన్న చిన్న వంతెన వద్దకు రాగానే బస్సులో సాంకేతిక కారణాలతో ఇంజన్‌లో మంటలు చెలరేగాయి. అప్రమత్తమైన డ్రైవర్ బస్సు నిలిపివేయడంతో భయాందోళనకు లోనైన బస్సులోని విద్యార్థులు, ఇతర ప్రయాణికులు ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని కిందకు దిగేశారు. సమాచారం అందుకున్న పామర్రు సీఐ వెంకటనారాయణ, ఎస్‌ఐ తాతాచార్యులు ఘటన స్థలానికి చేరుకుని ఫైర్ ఇంజన్‌ను రప్పించి మంటలు అదుపు చేశారు. ఘటనలో ప్రయాణికులకు ఎటు వంటి ప్రమాదం జరగలేదని ఎస్‌ఐ పేర్కొన్నారు.



దగ్ధమవుతున్న బస్సు

డ్రగ్స్ ముఠా గుట్టురట్టు

- తీగలాగిన విశాఖ పోలీసులు.. డ్రగ్ డాన్‌ను అరెస్టుచేసిన ఎన్‌సీబీ
- జూన్‌లో గాజువాకలో మాదకద్రవ్యాలతో పట్టుబడిన వ్యక్తి
- ప్రత్యేక బృందంతో దర్యాప్తు చేపట్టిన పోలీసులు
- ఇన్‌స్ట్రాగామ్‌లో పార్టీ అండ్ ప్యాక్ ప్రొఫైల్ ద్వారా డ్రగ్స్ సరఫరా అవుతున్నట్లు గుర్తింపు
- ఎన్‌సీబీకి విశాఖ పోలీసుల దర్యాప్తు వివరాలు
- ప్రధాన నిందితుడు అలెక్స్ అరెస్టు

దొండపర్తి (విశాఖ దక్షిణ): విశాఖ పోలీసులు పాన్ ఇండియా ఆన్‌లైన్ డ్రగ్స్ ట్రాఫికింగ్ ముఠా గుట్టురట్టు చేశారు. నగర పోలీసులు చేపట్టిన దర్యాప్తు ఆధారంగానే ముఠాలో ప్రధాన నిందితుడు అలెక్స్ వాన్ బ్రెజిల్‌ను నార్కోటిక్ కంట్రోల్ బ్యూరో (ఎన్‌సీబీ) అరెస్టుచేసింది. విశాఖ టాస్క్‌ఫోర్స్ పోలీసులు గాజువాకలో డ్రగ్స్ కలిగిన వ్యక్తిని పట్టుకుని, అతని ద్వారా చేపట్టిన ఆపరేషన్.. చివరకు పాన్ ఇండియా డ్రగ్స్ డీలర్లను పట్టించేలా చేసింది. వివరాల్లోకి వెళ్తే..

ఈ ఏడాది జూన్ 11న విశాఖ పోలీసులు నిర్వహించిన ప్రత్యేక ఆపరేషన్‌లో గాజువాకకు చెందిన ఒక వ్యక్తి వద్ద 61 ఎల్‌ఎస్‌డీ బ్లాట్స్‌ను గుర్తించి అరెస్టుచేశారు. ఆ డ్రగ్స్‌ను ఎవరు విక్రయించారు? ఇక్కడకు ఎలా వచ్చాయన్న విషయంపై పూర్తిస్థాయిలో దర్యాప్తు చేపట్టాలని నగర పోలీస్ కమిషనర్ సీహెచ్ శ్రీకాంత్ ఆదేశించారు. ఇందుకోసం ప్రత్యేక బృందాన్ని ఏర్పాటుచేశారు.

ఇన్‌స్ట్రాగామ్‌లో ఆర్డర్లు.. యూపీఐ ద్వారా చెల్లింపులు

ఈ బృందం విచారణలో అనేక విస్తుపోయే వాస్తవాలు వెలుగులోకి వచ్చాయి. సోషల్ నెట్‌వర్క్ ప్లాట్‌ఫాం ద్వారా ఆర్డర్లు.. యూపీఐ ద్వారా పేమెంట్లు చేస్తూ పెద్దఎత్తున డ్రగ్స్ సరఫరా చేస్తున్నట్లు గుర్తించారు. గాజువాకలో అరెస్టుచేసిన వ్యక్తి ఆన్‌లైన్‌లో యూపీఐ ద్వారా డ్రగ్స్‌కు డబ్బులు చెల్లించినట్లు తెలుసుకున్నారు. అతడి ఫోన్, యూపీఐ వివరాల ద్వారా సాంకేతిక బృందం సహకారంతో పోలీసులు మరో ఇద్దరిని అరెస్టుచేశారు. వీరి ఫోన్ అనాలసిస్ ద్వారా పార్టీ అండ్ ప్యాక్ అనే ఇన్‌స్టాగామ్ ప్రొఫైల్ ద్వారా డ్రగ్స్ సరఫరా జరుగుతోందని గుర్తించారు. దీంతో ఇన్‌స్టాగామ్ నుంచి ఆ ప్రొఫైల్ సమాచారంతో పాటు ఫోన్ నంబర్, ఐపీ అడ్రస్, మెయిల్ ఐడీ వంటి కీలక సమాచారాన్ని సేకరించారు. ఈ సమాచారంలో విశాఖ పోలీసులు రెండు బృందాలుగా విడిపోయి మహారాష్ట్ర, ఉత్తరప్రదేశ్‌లలో వారం రోజులపాటు రెక్కీ నిర్వహించాయి. ఈ క్రమంలో పార్టీ అండ్ ప్యాక్ పాన్ ఇండియా నెట్‌వర్క్‌గా తెలుసుకున్నారు.

విశాఖ పోలీసులు ఇచ్చిన సమాచారంతో..

ఈ కేసుపై ఎన్‌సీబీతో సమావేశం నిర్వహించి, వారితో కలిసి సంయుక్తంగా దర్యాప్తు చేపట్టాలని జూలై 20న నిర్ణయించుకున్నారు. దీంతో రాష్ట్ర డీజీపీ రాజేంద్రనాథ్‌రెడ్డి ఉత్తర్వుల మేరకు కేసు సమాచారాన్ని, పురోగతిని ఎన్‌సీబీ అధికారులతో పంచుకున్నారు. విశాఖ పోలీసులిచ్చిన దర్యాప్తు నివేదిక ఆధారంగా పార్టీ అండ్ ప్యాక్ ప్రొఫైల్ పాన్ ఇండియా డ్రగ్స్ ముఠాలో కీలక నిందితుడు అలెక్స్ వాన్ బ్రెజిల్‌ను ఈ నెల 14న ఎన్‌సీబీ అధికారులు అరెస్టుచేశారు. పాన్ ఇండియా డ్రగ్స్ డీలర్స్ ప్రధాన నిందితుడిని పట్టుకోవడంలో విశాఖ పోలీసులు కీలకంగా వ్యవహరించడంతో డీజీపీ రాజేంద్రనాథ్‌రెడ్డితో పాటు నార్కోటిక్స్ కంట్రోల్ బ్యూరో ఆఫ్ ఇండియా ఉన్నతాధికారులు అభినందించారు. దీనిపై నగర పోలీస్ కమిషనర్ సీహెచ్ శ్రీకాంత్ మాట్లాడుతూ.. నగరంలో గంజాయి, డ్రగ్స్ తదితరాలు వినియోగించినా, సరఫరా చేసినా ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. ఇప్పటికే డ్రగ్స్‌పై ప్రత్యేక బృందం ఏర్పాటు చేశామని వెల్లడించారు.

శ్రీశైలానికి 3,26,196 క్యూసెక్కుల వరద

- 5 గేట్ల ద్వారా సాగర్‌కు నీటి విడుదల
- నాగార్జునసాగర్ 10 గేట్ల నుంచి దిగువకు నీరు



శ్రీశైలంలో గేట్ల ద్వారా విడుదలవుతున్న నీరు

శ్రీశైలంప్రాజెక్ట్/విజయపురిసౌత్: శ్రీశైలం జలాశయానికి వరద ప్రవాహం కొనసాగు తూనే ఉంది. శుక్రవారం సాయంత్రానికి జూరాల, సుంకేసుల నుంచి 3,26,196 క్యూసెక్కుల వరద నీరు శ్రీశైలానికి వచ్చి చేరుతోంది. దీంతో ఐదుగేట్లను పదడుగులు ఎత్తి 1,40,375 క్యూసెక్కులను నాగార్జునసాగర్‌కు విడుదల చేస్తున్నారు. కుడి, ఎడమ గట్టు కేంద్రాల్లో విద్యుదుత్పత్తి అనంతరం 78,182 క్యూసెక్కుల నీటిని దిగువకు వదిలారు. బ్యాక్ వాటర్ నుంచి పోతిరెడ్డిపాడు హెడ్‌రెగ్యులేటర్ ద్వారా 7,500 క్యూసెక్కులు విడుదల చేశారు. ప్రస్తుతం జలాశయంలో గరిష్ఠ స్థాయి 885 అడుగుల మట్టంలో 215.8070 టీఎంసీల నీరు ఉంది. నాగార్జునసాగర్ జలాశయానికి 1,97,266 క్యూసెక్కుల వరద నీరు వచ్చి చేరుతోంది. దీంతో పదిగేట్లు ఎత్తి, విద్యుదుత్పాదన అనంతరం మొత్తం 1,82,819 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. కుడి, ఎడమ కాల్వలు, ఎస్‌ఎల్‌బీసీ, వరద కాల్వలకు మొత్తం 14,447 క్యూసెక్కులు వదులుతున్నారు.

600 మంది రైతులు.. 4 వాహనాలు

పాదయాత్రలో అంతకు మించి ఉండకూడదు



సాక్షి, అమరావతి: అమరావతి పాదయాత్ర విషయంలో హైకోర్టు శుక్రవారం కీలక ఆదేశాలు జారీ చేసింది. పాదయాత్రలో కేవలం 600 మంది మాత్రమే ఉండాలని, డీజీపీకి అందచేసిన జాబితాలో ఉన్న వ్యక్తులే పాల్గొనాలని స్పష్టం చేసింది. పాదయాత్రకు సంఘీభావం తెలపాలనుకునే వ్యక్తులు ఇరువైపులా ఉండి మద్దతు తెలపవచ్చని, అయితే వారు ఎట్టి పరిస్థితుల్లోనూ యాత్రలో పాల్గొనడానికి వీల్లేదని ఆదేశించింది. ఈమేరకు తగిన చర్యలు తీసుకోవాలని పోలీసులను ఆదేశించింది. దీనివల్ల అసాంఘిక శక్తులతో శాంతి భద్రతల సమస్య సృష్టిస్తున్నారంటూ పిటిషనర్లు వ్యక్తం చేస్తున్న ఆందోళన తొలగిపోతుందని పేర్కొంది. పాదయాత్ర మార్గంలో ఇతరులు పోటీ కార్యక్రమాలు చేపట్టేందుకు అనుమతులు ఇవ్వొద్దని, అయితే సమీప దూరం ఎంత ఉండాలన్నది పోలీసులే నిర్ణయిస్తారని హైకోర్టు స్పష్టం చేసింది. పాదయాత్ర చేస్తున్నవారు, వ్యతిరేకిస్తున్నవారు పరస్పరం తారసపడకుండా చర్యలు తీసుకోవాలని పోలీసులను ఆదేశించింది. పాదయాత్రలో హైకోర్టు గతంలో అనుమతించిన నాలుగు వాహనాలు మినహా ఎలాంటివి ఉండటానికి వీల్లేదని స్పష్టం చేస్తూ న్యాయమూర్తి జస్టిస్ రావు రఘునందన్‌రావు తదుపరి విచారణను ఈ నెల 27కి వాయిదా వేశారు. దీనికి సంబంధించి అమరావతి పరిరక్షణ సమితి కార్యదర్శి గద్దె తిరుపతిరావు, మరో ఇద్దరు దాఖలు చేసిన పిటిషన్లను హైకోర్టు విచారించింది.

వారి హక్కులను మేమెలా కాలరాస్తాం?

మంత్రులు, ఎమ్మెల్యేల ప్రోద్బలంతో పాదయాత్రను అడ్డుకునేందుకు నిరసన కార్యక్రమాలు చేపడుతున్నారని, వాటిని నిరోధించేలా ఆదేశాలు ఇవ్వాలని పిటిషనర్ల తరఫు న్యాయవాది ఉన్నం మురళీధరరావు కోరారు. దీనిపై న్యాయమూర్తి స్పందిస్తూ ప్రతి ఒక్కరికీ నిరసన తెలియచేసే హక్కు ఉంటుందని, అందులో భాగంగానే మీరు (అమరావతి రైతులు) పాదయాత్ర చేస్తున్నారని, అదే రీతిలో ఇతరులు నిరసన తెలుపుతుంటే వారి హక్కులను తామెలా కాలరాయగలమని ప్రశ్నించారు. 600 మందితోనే యాత్ర చేపట్టేందుకు హైకోర్టు అనుమతి పొందారని గుర్తు చేశారు. సంఘీభావం పేరుతో యాత్రలో ఇతరులెవరూ పాల్గొనడానికి వీల్లేదని పునరుద్ఘాటించారు. ఈ సమయంలో అసలు సంఘీభావం నిర్వచనం ఏమిటన్న అంశంపై కొద్దిసేపు వాదనలు జరిగాయి. న్యాయమూర్తి స్పందిస్తూ పాదయాత్రకు షరతులతో కోర్టు నుంచి అనుమతి తీసుకుని, ఇప్పుడు వాటిని అమలు చేయకుంటే ఎలా అని ప్రశ్నించారు. షరతులను అమలు చేయడం ఇష్టం లేకుంటే ఆదేశాలను పునః సమీక్షించాలంటూ పిటిషన్ దాఖలు చేసుకోవాలన్నారు. యాత్రలోకి అసాంఘిక శక్తులు వచ్చి గొడవలు సృష్టిస్తున్నాయని ఒకవైపు ఆరోపిస్తూ మరోపక్క సంఘీభావం పేరుతో ఇతరులను యాత్రలోకి అనుమతించాలని కోరడం ఏమిటని న్యాయమూర్తి ప్రశ్నించారు. దీనికి మురళీధరరావు స్పందిస్తూ సంఘీభావం కోరకుండా అలా నడుచుకుంటూ వెళ్లిపోతే తమ యాత్ర ఉద్దేశం నెరవేరదన్నారు. ప్రజల మద్దతు కూడగట్టడమే తమ యాత్ర ప్రధాన ఉద్దేశమన్నారు. 'అంటే మీకు ఎవరూ అడ్డు రాకూడదంటారు. పోలీసులు మాత్రం ప్రతి ఒక్కరినీ ప్రశ్నిస్తూ సంఘీభావం తెలిపే వారిని మాత్రమే యాత్రలోకి అనుమతించాలి. సంఘీభావం తెలపని వారిని పక్కకు నెట్టేయాలంటున్నారా?' అని న్యాయమూర్తి ప్రశ్నించారు.

అనుమతి రద్దు చేయాలంటూ డీజీపీ పిటిషన్...

పాదయాత్రకు ఇచ్చిన అనుమతిని రద్దు చేయాలని కోరుతూ డీజీపీ రాజేంద్రనాథ్‌రెడ్డి దాఖలు చేసిన అనుబంధ పిటిషన్‌పై హైకోర్టు స్పందించింది. దీన్ని పరిగణలోకి తీసుకుంటూ పూర్తి వివరాలతో కౌంటర్ దాఖలు చేయాలని అమరావతి పరిరక్షణ సమితిని ఆదేశిస్తూ నోటీసులు జారీ చేసింది. తదుపరి విచారణను ఈ నెల 27కి వాయిదా వేసింది. పాదయాత్ర సందర్భంగా కోర్టు ఆదేశాలను ఎలా ఉల్లంఘించారో అనుబంధ పిటిషన్‌లో సవివరంగా తెలియచేశామని డీజీపీ తరఫు న్యాయవాది వేలూరు మహేశ్వరరెడ్డి నివేదించారు. పాదయాత్రను రాజకీయ యాత్రగా మార్చారని, ఇది కోర్టు ఆదేశాలను ఉల్లంఘించడమేనన్నారు.

అలాంటి వ్యాఖ్యలు చేశారో లేదో తేల్చండి

పాదయాత్రకు మద్దతు తెలిపినా, పాల్గొన్నా తీవ్ర పరిణామాలుంటాయంటూ ఎమ్మెల్యే పి.ఉమాశంకర్ గణేష్, అనుచరులు బెదిరిస్తున్నా పోలీసులు పట్టించుకోవడం లేదంటూ విశాఖ, అనకాపల్లి జిల్లాలకు చెందిన 9 మంది రైతులు లంచ్‌మోషన్ రూపంలో ఓ పిటిషన్ దాఖలు చేశారు. పత్రికల్లో వచ్చిన కథనాలను దీనికి జత చేశారు. ఈ వ్యాజ్యంపై విచారణ జరిపిన న్యాయమూర్తి జస్టిస్ రఘునందన్‌రావు పత్రికా కథనాలను పరిగణలోకి తీసుకోలేమన్నారు. ప్రజా ప్రతినిధులుగా ఉంటూ అలా వ్యాఖ్యలు చేయడం ఏమిటన్నారు. ఎమ్మెల్యే ఉమాశంకర్ గణేష్, నర్సీపట్నం మునిసిపల్ చైర్‌పర్సన్ జి.ఆదిలక్ష్మి తదితరులు అలాంటి వ్యాఖ్యలు చేశారో లేదో విచారణ జరపాలని పోలీసులను ఆదేశించారు.

వారింటికి వెళ్లి వారినే తిడుతున్నారు...!

హోంశాఖ తరఫున ఏజీ శ్రీరామ్ వాదనలు వినిపిస్తూ.. గతంలో పాదయాత్ర చేసినప్పుడు కూడా నిర్వాహకులు కోర్టు ఆదేశాలను ఉల్లంఘించారని, అందుకు తగిన ఆధారాలున్నాయని నివేదించారు. అసలు యాత్రలో పాల్గొంటున్న వ్యక్తులెవరో కూడా తెలియని పరిస్థితి నెలకొందన్నారు. యాత్రకు ముందు, వెనుక భారీ వాహనాలతో కాన్వాయ్‌లు నడుపుతున్నారని తెలిపారు. 4 వాహనాలకే హైకోర్టు అనుమతినిచ్చిందని గుర్తు చేశారు. నిర్వాహకుల చర్యలను కోర్టు ధిక్కారంగా పరిగణించాలన్నారు. పాదయాత్ర పేరుతో 3 రాజధానులను సమర్థిస్తున్న ప్రాంతాలకు వెళ్లి అక్కడి ప్రజల మనోభావాలకు విరుద్ధంగా వ్యాఖ్యలు చేస్తుంటే ఎవరు సహిస్తారని ప్రశ్నించారు. ఒక్క మాటలో చెప్పాలంటే 3 రాజధానులను సమర్థిస్తున్న వాళ్ల ఇళ్లకు వెళ్లి వాళ్లను తిట్టి వస్తున్నారన్నారు. యాత్ర సందర్భంగా మీటింగ్‌లు పెట్టి మాట్లాడటం కోర్టు ఆదేశాలను ఉల్లంఘించడమేనన్నారు. పాదయాత్రను వ్యతిరేకించే వారికి కూడా ప్రాథమిక హక్కులున్నాయన్నారు.

హైకోర్టును కర్నూలుకు తరలించాలన్నదే బీజేపీ విధానం

- రిటైర్డ్ సీఎస్, బీజేపీ నేత ఐవైఆర్
- ప్రస్తుత రాజధాని వివాదానికి మూలం చంద్రబాబే

సాక్షి, అమరావతి : హైకోర్టును కర్నూలుకు తరలించాలన్నది ఇప్పటికీ బీజేపీ విధానమని ఆ పార్టీ నేత, ప్రభుత్వ మాజీ సీఎస్ ఐవైఆర్ కృష్ణారావు చెప్పారు. ప్రస్తుతం రాష్ట్రంలో నెలకొన్న రాజధాని వివాదానికి ఆది పురుషుడు చంద్రబాబేనని.. 2014లో రాష్ట్ర విభజన ప్రక్రియను చంద్రబాబు పూర్తి స్థాయిలో అమలుచేయలేదన్నారు. విజయవాడలోని బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడారు. చారిత్రక నేపథ్యం ఉన్న మూడు ప్రాంతాలను కలుపుకొని వెళ్లడంలో చంద్రబాబు విఫలమయ్యారని విమర్శించారు. రాజధాని పేరుతో రైతుల భవిష్యత్తును పణంగా పెట్టారని, ఒకేసారి పెద్ద రాజధాని నిర్మాణం సాధ్యం కాదని తెలిసినా.. పనులు చేపట్టారని ఆరోపించారు. '1953 నుంచి ఏపీ రాజధాని అంశం వివాదంగానే ఉంది. రాజాజీ, ప్రకాశం పంతులు వంటి నేతలు ఆనాడు నిర్ణయించలేకపోయారు. ఆనాడు గౌతు లచ్చన్న వంటి పెద్దలు గుంటూరులో రాజధాని పెట్టాలని, హైకోర్టును కర్నూలులో ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. ఆ తర్వాత అనుకోని పరిణామాలతో దానిని పూర్తిస్థాయిలో అమలు చేయలేదు. 1953లో రియల్ ఎస్టేట్ లేదు.. 2014లో రియల్ ఎస్టేట్ ఎంటరైందని' అంటూ ఐవైఆర్ చెప్పారు.

కొబ్బరి తోటల విస్తరణకు చేయూత

సాక్షి, అమరావతి: రాష్ట్రంలో కొబ్బరి సాగు విస్తీర్ణం పెంచేందుకు రాష్ట్ర ఉద్యాన శాఖతో కలిసి కోకోనట్ డెవలప్‌మెంట్ బోర్డు కార్యాచరణ సిద్ధం చేసింది. రాష్ట్రంలో 1.08 లక్షల హెక్టార్లలో కొబ్బరి తోటలు ఉండగా.. ఏటా 1,567.60 మిలియన్ కొబ్బరికాయల దిగుబడి వస్తుంది. అత్యధికంగా ఉమ్మడి ఉభయ గోదావరి, శ్రీకాకుళం జిల్లాల్లో 94,696 హెక్టార్లలో కొబ్బరి విస్తీర్ణం ఉంది. కొబ్బరి విస్తరణ ప్రాజెక్టు కింద 2020–21లో 3,500 ఎకరాలు, 2021–22లో 3,067 ఎకరాల్లో తోటలను విస్తరించగా.. ఈ ఏడాది 5,250 ఎకరాల్లో విస్తరించాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. గడచిన రెండేళ్లలో రూ.1.42 కోట్ల ఆర్థిక చేయూతనివ్వగా.. ఈ ఏడాది రూ.1.01 కోట్ల ఖర్చుతో యాక్షన్ ప్లాన్ రూపొందించారు. కొత్త ప్రాంతంలో కొబ్బరి మొక్కలు నాటేందుకు ప్రాంతాలను బట్టి హెక్టారుకు రూ.6,500 నుంచి రూ.15 వేల వరకు ఆర్థిక సాయం అందించనున్నారు. పొడుగు రకం కొబ్బరి మొక్కల సాగు కోసం సాధారణ ప్రాంతాల్లో హెక్టారుకు రూ.6500, కొండ, గిరిజన ప్రాంతాల్లో రూ.13,750 చొప్పున ఇస్తారు. పొట్టి రకం మొక్కల సాగు కోసం సాధారణ ప్రాంతాల్లో హెక్టారుకు రూ.6,750, కొండ, గిరిజన ప్రాంతాల్లో రూ.13,750 చొప్పున, హైబ్రీడ్ రకం మొక్కల సాగు కోసం హెక్టారుకు సాధారణ ప్రాంతాల్లో రూ.7,500, కొండ, గిరిజన ప్రాంతాల్లో రూ.15 వేల చొప్పున రెండు వాయిదాల్లో ఆర్థిక సాయం చేస్తారు. కనీసం 25 సెంట్ల నుంచి గరిష్టంగా 10 ఎకరాల వరకు కలిగిన రైతులు మాత్రమే ఈ పథకం కింద సబ్సిడీ పొందేందుకు అర్హులు. అర్హత గల రైతులు తమ సమీప వ్యవసాయ, ఉద్యాన శాఖాధికారి ధ్రువీకరణతో దరఖాస్తు చేయాలి. దరఖాస్తులను స్థానిక ఉద్యాన శాఖ కార్యాలయం లేదా విజయవాడ రామవరప్పాడులోని కొబ్బరి బోర్డు ప్రాంతీయ కార్యాలయంలో గానీ నేరుగా అందించాలి.

శరవేగంగా ప్రాధాన్యత పనులు

- పంచాయతీరాజ్ కమిషనర్ కోన శశిధర్ క్షేత్రస్థాయి పర్యటన



సాక్షి, అమరావతి: పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ పరిధిలో ప్రాధాన్యతగా గుర్తించిన పనుల పురోగతిని ప్రత్యక్షంగా పరిశీలించి తగిన చర్యలు చేపట్టేందుకు కమిషనర్ కోన శశిధర్ జిల్లా పర్యటనలకు శ్రీకారం చుట్టారు. అధికారులతో కలిసి శుక్రవారం ఆయన పల్నాడు జిల్లాలోని పలు గ్రామాల్లో పర్యటించారు. చిలకలూరిపేట మండలం కావూరులో గ్రామ సచివాలయాన్ని సందర్శించి సిబ్బంది ప్రతి ఒక్కరితో మాట్లాడారు. పనితీరు, రిజిస్టర్ నిర్వహణను పరిశీలించారు. నాడు–నేడు కింద రూపురేఖలు మారిన పాఠశాలను సందర్శించి విద్యార్థులతో మాట్లాడారు. మొబైల్‌లో బైజూస్ యాప్‌ను ప్రారంభించారు. కొండ కావూరు గ్రామపంచాయతీలో వైఎస్సార్ జలకళ పథకం ద్వారా లబ్ధి పొందిన రైతులతో మాట్లాడారు. ఉప్పలపాడు పంచాయతీలో ఉపాధి హామీ ద్వారా 70 ఎకరాలలో మామిడి తోటలు సాగు చేస్తున్న రైతులను కలుసుకున్నారు. ఆధునిక పద్ధతులతో ఆర్బీకేల ద్వారా లభించే సేవలను సద్వినియోగం చేసుకుని ఆదాయాలను పెంచుకోవాలని సూచించారు. గ్రామపంచాయతీ సిబ్బందితో మాట్లాడి పన్నుల వసూలు వివరాలను అడిగి తెలుసుకున్నారు.

సమస్యలు గుర్తించి ఎప్పటికప్పుడు పరిష్కారం

కమిషనర్ కార్యాలయంలో పనిచేసే వివిధ స్థాయి అధికారులతో కూడిన ఏడు బృందాలు పల్నాడు జిల్లాలోని పలు గ్రామాల్లో పర్యటించి పనుల పురోగతిపై క్షేత్రస్థాయిలో సమీక్షించాయి. అనంతరం నరసరావుపేటలో పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ అధికారులు, వివిధ అంశాలపై సమీక్షించారు. ప్రభుత్వ ప్రాధాన్యతలకు అనుగుణంగా పనులు జరుగుతున్నాయా? ఎక్కడైనా సమస్యలున్నాయా? లాంటి అంశాలను గుర్తించి పరిష్కరించేందుకు క్షేత్ర పర్యటన చేపట్టామని, జిల్లాలవారీగా ప్రతి మూడు నెలలకొకసారి పర్యటనలు ఉంటాయని తెలిపారు. జాయింట్ కమిషనర్లు ఎం.శివప్రసాద్, విజయ లాజరస్, పంచాయతీరాజ్ డిప్యూటీ కమిషనర్ నాగార్జునసాగర్ తదితరులు ఈ పర్యటనలో పాల్గొన్నారు.

ఇండియా సిమెంట్స్‌పై సీబీఐ కేసు కొట్టివేత

వ్యక్తుల తప్పులకు కంపెనీ బాధ్యత వహించాలనడం తగదు: తెలంగాణ హైకోర్టు

సాక్షి, అమరావతి : ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి కంపెనీల్లో పెట్టుబడుల వ్యవహారానికి సంబంధించి సీబీఐ నమోదు చేసిన కేసుల నుంచి తెలంగాణ హైకోర్టు శుక్రవారం మరొకరికి విముక్తి కలిగించింది. ఇండియా సిమెంట్స్‌కు భారీ ఎత్తున లబ్ధి చేకూర్చినందుకు ప్రతిగా జగన్ కంపెనీల్లో ఆ సంస్థ పెట్టుబడులు పెట్టిందని ఆరోపిస్తూ సీబీఐ నమోదు చేసిన కేసును హైకోర్టు కొట్టేసింది. ఇండియా సిమెంట్స్‌పై సీబీఐ నమోదు చేసిన అభియోగ పత్రాన్ని (చార్జిషీట్) విచారణ నిమిత్తం పరిగణనలోకి (కాగ్నిజెన్స్) తీసుకొనేటప్పుడు సీబీఐ ప్రత్యేక న్యాయస్థానం యాంత్రికంగా వ్యవహరించిందని హైకోర్టు తేల్చి చెప్పింది. ఈ మేరకు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఉజ్జల్ భుయాన్ శుక్రవారం తీర్పు వెలువరించారు. ఇండియా సిమెంట్స్ వైస్ ప్రెసిడెంట్, ఎండీ ఎన్ శ్రీనివాసన్‌పై ఇదే ఆరోపణలతో సీబీఐ నమోదు చేసిన కేసును హైకోర్టు ఇప్పటికే కొట్టేసిందని ప్రధాన న్యాయమూర్తి తన తీర్పులో గుర్తు చేశారు. ఇలాంటి పరిస్థితుల్లో ఇండియా సిమెంట్స్‌పై కేసు కొనసాగించడం న్యాయం కాదని స్పష్టం చేశారు. సీబీఐ చేసిన ఆరోపణలకు సంబంధించి ప్రాథమిక ఆధారాలున్నాయని సంతృప్తి చెందేందుకు సీబీఐ కోర్టు ఎలాంటి కారణాలను రికార్డ్ చేయలేదని సీజే జస్టిస్ భుయాన్ ఆక్షేపించారు. అందువల్ల ఇలాంటి ఉత్తర్వులు న్యాయ సమీక్షకు నిలబడవని తేల్చి చెప్పారు. గతంలో శ్రీనివాసన్‌పై కేసును కొట్టేసిన న్యాయమూర్తి కూడా ఇదే అభిప్రాయాన్ని వ్యక్తం చేశారని తీర్పులో పేర్కొన్నారు. కార్పొరేట్ కంపెనీ ఓ కృత్రిమ వ్యక్తి అని, కంపెనీ వ్యవహారాలను చూసుకొనే వ్యక్తులు చేసే తప్పులకు కార్పొరేట్ కంపెనీ బాధ్యత వహించాలనడానికి వీల్లేదన్నారు. ఇదే విషయాన్ని సుప్రీంకోర్టు కూడా స్పష్టంగా చెప్పిందని తెలిపారు. చట్టం స్పష్టంగా నిర్దేశిస్తే తప్ప వ్యక్తులు చేసే తప్పులకు కంపెనీ బాధ్యత వహించాలనడానికి వీల్లేదన్నారు.

క్విడ్ ప్రో కో ఆరోపణలతో సీబీఐ కేసు

దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి ప్రభుత్వం ఇండియా సిమెంట్స్‌కు కృష్ణా జలాలను అదనంగా కేటాయించడంతోపాటు కడపలో ఆ సంస్థ ఫ్యాక్టరీకి ఉన్న 2.5 ఎకరాల స్థలం లీజును పొడిగించినందుకు ప్రతిఫలంగా ఆయన కుమారుడు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి చెందిన కంపెనీల్లో ఇండియా సిమెంట్స్ పెట్టుబడి పెట్టిందని ఆరోపిస్తూ ఆ కంపెనీపై సీబీఐ కేసు నమోదు చేసింది. దర్యాప్తు అనంతరం చార్జిషీట్ కూడా దాఖలు చేసింది. ఈ చార్జిషీట్‌ను విచారణకు స్వీకరిస్తూ సీబీఐ కోర్టు ఉత్తర్వులు జారీ చేసింది. దీనిని సవాలు చేస్తూ ఇండియా సిమెంట్స్ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేసింది. ఈ వ్యాజ్యంపై ఇటీవల ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఉజ్జల్ భుయాన్ విచారణ జరిపారు. కంపెనీ తరఫున సీనియర్ న్యాయవాది టి.నిరంజన్‌రెడ్డి, న్యాయవాది చల్లా గుణరంజన్ వాదనలు వినిపించారు. సుదీర్ఘ వాదనలు విన్న తర్వాత తీర్పును రిజర్వ్ చేసిన జస్టిస్ భుయాన్... శుక్రవారం ఆ వివరాలను వెలువరించారు.



తూర్పుగోదావరి జిల్లా పెదపూడి మండలం పుట్టకొండలో ప్రభుత్వ పథకాల గురించి వివరిస్తున్న సత్తి సూర్యనారాయణరెడ్డి

ఊరూరా అదే జోరు

సాక్షి, నెట్‌వర్క్: గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం రాష్ట్ర వ్యాప్తంగా ఉత్సాహంగా సాగుతోంది. గ్రామాల్లో పర్యటిస్తున్న ప్రజాప్రతినిధులకు ప్రతి ఇంటి వద్ద ప్రజల నుంచి అపూర్వ ఆదరణ లభిస్తోంది. అన్ని జిల్లాల్లో శుక్రవారం ఈ కార్యక్రమం వేడుకగా సాగింది. వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యేలు, ఎంపీలు, అధికారులు ప్రతి ఇంటికి వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరించారు. ఏమైనా సమస్యలు తమ దృష్టికి వస్తే అక్కడికక్కడే పరిష్కరించారు. తమ సంక్షేమం కోసం పాటుపడుతున్న సీఎం వైఎస్ జగన్‌కు తమ ఆశీస్సులు ఎప్పుడూ ఉంటాయని ప్రజాప్రతినిధులను ప్రజలు దీవిస్తున్నారు. మేనిఫెస్టోలో పేర్కొన్న అన్ని హామీలను నెరువేరుస్తున్నామని ప్రజాప్రతినిధులు ప్రజలకు వివరించారు.



ప్రకాశం జిల్లా దర్శిలో స్థానికులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే మద్దిశెట్టి వేణుగోపాల్



శ్రీకాకుళం జిల్లా పెంట గ్రామంలో వృద్ధురాలికి పథకాల గురించి వివరిస్తున్న ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్



తిరుపతి జిల్లా కరకంబాడి పంచాయతీ, శ్రీనివాస నగర్‌లో ప్రజల సమస్యలు తెలుసుకుంటున్న ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్‌రెడ్డి, కలెక్టర్ వెంకటరమణారెడ్డి

క్లుప్తంగా

మంత్రి 'అంబటి'కి సీఎం జగన్ అభినందన



సాక్షి, అమరావతి : దేశంలో నాలుగు సాగునీటి కట్టడాలను ప్రపంచ వారసత్వ కట్టడాలుగా ఐసీఐడీ (ఇంటర్నేషనల్ కమిషన్ ఆన్ ఇరిగేషన్ అండ్ డ్రైనేజ్) గుర్తిస్తే.. అందులో ధవళేశ్వరం బ్యారేజీ ఉండడంపై ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జలవనరుల శాఖ మంత్రి అంబటి రాంబాబుని అభినందించారు. తాడేపల్లిలోని క్యాంపు కార్యాలయంలో శుక్రవారం సాగునీటి ప్రాజెక్టుల పురోగతిపై సీఎం వైఎస్ జగన్ నిర్వహించిన సమీక్ష సమావేశంలో.. ఐసీఐడీ కాంగ్రెస్ విశేషాలను మంత్రి అంబటి వివరించి ఐసీడీసీ ప్రదానం చేసిన పత్రాన్ని సీఎంకు చూపించారు. వచ్చే ఏడాది విశాఖలో ఐసీఐడీ 25వ కాంగ్రెస్‌ను ఘనంగా నిర్వహించడానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి జగన్ ఆదేశించారు.

వైద్యరంగానికి బాబు చేసింది శూన్యం

- వైద్య ఆరోగ్యశాఖ మంత్రి రజిని



మహారాణిపేట (విశాఖ దక్షిణ): వైద్య ఆరోగ్య రంగానికి సీఎం జగన్ తీసుకొస్తున్న సంస్కరణలు ఓ చరిత్ర అని, పేదలకు ఆరోగ్యం చేరువ చేయడంలో ప్రభుత్వం ఎనలేని కృషి చేస్తోందని వైద్య ఆరోగ్య శాఖ మంత్రి విడదల రజిని చెప్పారు. చంద్రబాబు వైద్యరంగాన్ని నిర్వీర్యం చేస్తే సీఎం జగన్ ప్రజలకు చేరువ చేశారని తెలిపారు. ఆమె శుక్రవారం విశాఖలో పలు పట్టణ ఆరోగ్య కేంద్రాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా దొండపర్తిలో ఆమె మీడియాతో మాట్లాడారు. చంద్రబాబు పాలన మొత్తం మాటలకే పరిమితమైందన్నారు. ఆయన హయాంలో ఆరోగ్యశ్రీని నిర్వీర్యం చేశారని విమర్శించారు. 108, 104 వాహనాలు కొత్తగా కొనుగోలు చేయలేకపోయారని ఎద్దేవా చేశారు. రాష్ట్రంలో ఇప్పుడు ఉన్న వాహనాలు మొత్తం వైఎస్సార్, వైఎస్ జగన్ కొనుగోలు చేసినవేనని చెప్పారు. చంద్రబాబు తాను అధికారంలో ఉన్న ఐదేళ్లలో ఐదు పీహెచ్‌సీలను మాత్రమే కట్టారని తెలిపారు. ఇప్పుడు జగనన్న ఏకంగా కొత్తగా 148 పీహెచ్‌సీలను నిర్మిస్తున్నారని, రాష్ట్రంలోని 977 పీహెచ్‌సీలను ఆధునికీకరిస్తున్నారని చెప్పారు. విశాఖకు రాజధాని రాకుండా టీడీపీ అడ్డుపడుతోందని, అడుగడుగున అవాంతరాలు సృష్టిస్తోందని విమర్శించారు.


సీఎం జాయింట్ సెక్రటరీగా భరత్‌గుప్త



సాక్షి, అమరావతి: సీఎం వైఎస్ జగన్ జాయింట్ సెక్రటరీగా గృహ నిర్మాణ సంస్థ ఎండీ డాక్టర్ నారాయణ భరత్‌గుప్త నియమితులయ్యారు. ఏపీ ఎకనమిక్ డెవలప్‌మెంట్ బోర్డ్ సీఈవో బాధ్యతల నుంచి భరత్ గుప్తను తప్పించారు. ఈ మేరకు పలువురు ఐఏఎస్‌లను బదిలీ చేస్తూ ప్రధాన కార్యదర్శి(ఎఫ్ఏసీ) విజయానంద్ శుక్రవారం ఉత్తర్వులిచ్చారు. ఏపీయూఎఫ్ఐడీసీ ఎండీ, ఎంఐజీ ప్రత్యేకాధికారి డాక్టర్ జి.లక్ష్మీషాను గృహ నిర్మాణ సంస్థ ఎండీగా నియమించారు. ఏపీయూఎఫ్ఐడీసీ ఎండీ, ఎంఐజీ ప్రత్యేక అధికారిగా వేరొకరిని నియమించుకోవాలని మునిసిపల్, పట్టణాభివృద్ధి ప్రత్యేక ప్రధాన కార్యదర్శిని ఆదేశించారు. పరిశ్రమల డైరెక్టర్ జి.సృజనకు ఏపీఐఐసీ ఎండీ, వైస్ చైర్మన్‌గా, ఏపీ ఎకనమిక్ డెవలప్‌మెంట్ బోర్డ్ సీఈవోగా అదనపు బాధ్యతలు అప్పగించారు. హ్యాండ్‌లూమ్స్ కమిషనర్ ఎంఎం నాయక్‌కు లేబర్ కమిషనర్, భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డ్ సీఈవో, సెక్రటరీగా పూర్తి అదనపు బాధ్యతలను అప్పగించారు.

'అమరావతి'పై నవంబర్ 1న విచారణ

సాక్షి, న్యూఢిల్లీ: అమరావతి రాజధానిపై హైకోర్టు తీర్పును సవాల్ చేస్తూ ఏపీ ప్రభుత్వం దాఖలు చేసిన పిటిషన్‌ను సుప్రీంకోర్టు నవంబర్ 1న విచారించనుంది. నిర్ణీత గడువులోగా అమరావతిని ఏకైక రాజధానిగా అభివృద్ధి చేయాలంటూ ఏపీ హైకోర్టు ఇచ్చిన తీర్పుపై స్టే ఇవ్వాలని కోరుతూ రాష్ట్ర ప్రభుత్వం ఈ పిటిషన్ దాఖలు చేసింది.



ధూమపానం వల్ల గుండెపై తీవ్ర ప్రభావం

- 60 శాతం వరకు కేసులు ధూమపానం వల్లే..
- 36 శాతం కేసులకు మద్యపానమే కారణం
- కర్నూలు జీజీహెచ్ వైద్యుల పరిశీలనలో వెల్లడి

సాక్షి, అమరావతి: గుప్పెడంత గుండె శరీరం మొత్తానికి నిరంతరాయంగా రక్తం సరఫరా చేస్తుంటుంది. అంతటి కీలకమైన గుండెకు ధూమపానం, మద్యపానం లాంటి వ్యసనాలు, మధుమేహం, రక్తపోటు వంటి జీవనశైలి జబ్బులు ప్రమాదాన్ని తెచ్చిపెడుతున్నాయి. మరీ ముఖ్యంగా ధూమపానం గుండె ఆరోగ్యంపై అత్యధిక ప్రభావం చూపుతోందని కర్నూలు జీజీహెచ్ వైద్యుల పరిశీలనలో వెల్లడైంది. గుండె, ఊపిరితిత్తుల శస్త్ర చికిత్స నిపుణుడు డాక్టర్ ప్రభాకర్‌రెడ్డి, కార్డియాలజీ వైద్యనిపుణుడు వినోద్ బైపాస్ సర్జరీ కేసులపై పరిశీలన జరిపారు. 2016 ఆగస్టు నుంచి 2021 డిసెంబర్ మధ్య కర్నూలు జీజీహెచ్‌లో నిర్వహించిన 108 బైపాస్ సర్జరీ కేసులను అనలైజ్ చేశారు. ఈ కేసుల్లో గుండె జబ్బు బాధితుల కనిష్ట వయసు 35, గరిష్ట వయసు 85 సంవత్సరాలు కాగా.. మొత్తం కేసుల్లో పురుషులు 90 మంది.. మహిళలు 18 మందిఉన్నారు.

రక్తనాళాలకు హాని

ధూమపానం గుండె జబ్బులకు ప్రధాన ప్రమాద కారకం. ధూమపానం చేసినప్పుడు పీల్చే రసాయనాలు గుండె, రక్త నాళాలకు హాని కలిగిస్తాయి. దీంతో అథెరోస్క్లెరోసిస్ లేదా ధమనులలో ఫలకం ఏర్పడే అవకాశం ఎక్కువగా ఉంటుంది. ధూమపానం కొంతమందికి, ముఖ్యంగా గర్భనిరోధక మాత్రలు ఉపయోగించే స్త్రీలకు, మధుమేహం ఉన్నవారికి మరింత ఎక్కువ ప్రమాదాన్ని కలిగిస్తుంది. చెడు కొలెస్ట్రాల్ స్థాయిలు, అధిక రక్తపోటు, అధిక బరువు, ఊబకాయం వంటి సమస్యలకు దారితీసి గుండె జబ్బుల ప్రమాదాన్ని మరింత పెంచుతుంది. ఈ క్రమంలో ధూమపానం, మద్యపానం వంటి వ్యసనాలకు దూరంగా ఉండాలి. రక్తపోటు, మధుమేహం వంటి జీవన శైలి జబ్బుల బారినపడకుండా జాగ్రత్తలు పాటించాలి.

అధిక కేసులకు ధూమపానమే కారణం

మెడికల్ అనలైజేషన్ ప్రొటోకాల్ ప్రకారం వివిధ కోణాల్లో పరిశీలన జరపగా.. 108 బైపాస్ సర్జరీ కేసుల్లో 60 మందిలో ధూమపానమే ప్రధాన కారణంగా నిర్ధారించారు. ధూమపానం అనంతరం రెండో స్థానంలో మద్యపానం ఉంది. 36 మందిలో మద్యపానం గుండె జబ్బుకు కారణంగా తేలింది. 28 మందిలో రక్తపోటు, 19 మందిలో మధుమేహం చరిత్రను గుర్తించారు. ధూమపానం ప్రధాన రిస్క్ ఫ్యాక్టర్‌గా ఉన్న వ్యక్తులు యుక్త వయసు నుంచే ఆ వ్యసనానికి అలవాటుపడి ఉన్నట్టుగా నిర్ధారించారు. సుదీర్ఘకాలం పొగతాగడం వల్ల రక్తనాళాలపై తీవ్ర ప్రభావం పడి బైపాస్ సర్జరీలకు దారి తీసింది.

నేడు జీఎస్ఎల్‌వీ మార్క్3 ఎం-2 రాకెట్‌కు కౌంట్‌డౌన్

రేపు అర్ధరాత్రి ప్రయోగం



ప్రయోగ వేదికపై సిద్ధంగా ఉన్న జీఎస్ఎల్‌వీ మార్క్3 ఎం-2 రాకెట్

సూళ్లూరుపేట: భారత అంతరిక్ష పరిశోధన సంస్థ (ఇస్రో) ఈ నెల 23న ఆదివారం అర్ధరాత్రి 12 గంటల 7 సెకండ్లకు జీఎస్ఎల్‌వీ మార్క్3 ఎం-2 రాకెట్‌ను ప్రయోగించనుంది. ఈ నేపథ్యంలో 22న శనివారం అర్ధరాత్రి 12 గంటల7 సెకండ్లకు కౌంట్‌డౌన్‌ను ప్రారంభించేందుకు శాస్త్రవేత్తలు సన్నాహాలు చేస్తున్నారు. ఈ ప్రయోగానికి సంబంధించి శుక్రవారం షార్‌లో ఎంఆర్ఆర్ కమిటీ చైర్మన్ బీఎస్ సురేష్ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. మూడు దశల రాకెట్‌ను అనుసంధానం చేసి.. ప్రయోగవేదిక అమర్చాక.. అన్ని రకాల పరీక్షలు నిర్వహించారు. తర్వాత ప్రయోగ పనులను ల్యాబ్ ఆథరైజేషన్ బోర్డుకు అప్పగించారు. బోర్డు చైర్మన్ రాజరాజన్ ఆధ్వర్యంలో ల్యాబ్ మీటింగ్ నిర్వహించారు. రాకెట్‌కు మరోమారు తుది విడత తనిఖీలు నిర్వహించి లాంచ్ రిహార్సల్స్ కార్యక్రమాన్ని చేపట్టారు. కాగా ఈ ప్రయోగం ద్వారా యునైటెడ్ కింగ్‌డమ్‌కు చెందిన 5,200 కిలోల బరువు కలిగిన 36 ఉపగ్రహాలను నింగిలోకి పంపనున్నారు. ఇప్పటిదాకా పీఎస్ఎల్‌వీ రాకెట్‌లను మాత్రమే వాణిజ్యపరమైన ప్రయోగాలకు ఉపయోగించేవారు. ఇప్పుడు తొలిసారిగా జీఎస్ఎల్‌వీ మార్క్3 రాకెట్‌ను వాణిజ్యపరమైన ప్రయోగాలకు వినియోగిస్తుండటం గమనార్హం.

జగన్ రాజకీయ పులి

- లోకేశ్ వ్యాఖ్యలపై మండిపడ్డ ఎమ్మెల్యే కొడాలి నాని
- జగన్ పులి అన్న విషయాన్ని మంగళగిరిలో రుజువు చేశారు
- సీఎం జగన్ సెల్‌ఫోన్లో మాట్లాడే ఫొటో చూపించగలరా?
- సీఎం జగన్‌కు వచ్చిన ఆట రాజకీయ ఫుట్‌బాల్ ఒక్కటే
- గత ఎన్నికల్లో ఒక్క కాలితో అన్ని బంతులను మట్టికరిపించారు
- బాబు ప్రభుత్వం రైతుల భూములను 22ఏ-1లో పెట్టి పెద్ద కుట్ర పన్నింది
- సీఎం జగన్ దానిని పరిష్కరించి రైతులను సంతోష పరిచారు



గుడివాడ టౌన్: రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహనరెడ్డి పిల్లి కాదని, రాజకీయ పులి అని గుడివాడ ఎమ్మెల్యే కొడాలి శ్రీవెంకటేశ్వరరావు (నాని) చెప్పారు. ఈ విషయాన్ని ఆయన మంగళగిరిలో పప్పునాయుడును మింగేసి రుజువు చేశారాన్నరు. నాని శుక్రవారం ఇక్కడ విలేకరులతో మాట్లాడుతూ.. సీఎం జగన్‌పై విమర్శలు చేసిన లోకేశ్‌పై మండిపడ్డారు. సీఎం జగన్ సెల్‌ఫోన్‌లో మాట్లాడే ఫొటోలను ఉమ్మడి ఏపీలో ఏ ఒక్కరైనా చూపించగలరా అని ప్రశ్నించారు. జగన్‌కు ఇతర ఆటలు రావని, రాజకీయ ఫుట్‌బాల్ ఒక్కటే వచ్చన్నారు. ఫుట్‌బాల్ ఒక్క బంతితోనే ఆడితే.. జగన్ టీడీపీ, జనసేన, లోక్‌సత్తా, కాంగ్రెస్, చెత్తా చెదారం వంటి పది బాల్స్‌తో ఒక్కడే ఫుట్‌బాల్ ఆడారన్నారు. గత ఎన్నికల్లో అన్ని బంతులను ఒక్క కాలితో తన్ని మట్టికరిపించారని చెప్పారు.

35 వేల ఎకరాల సమస్యను జగన్ పరిష్కరించారు

కృష్ణా జిల్లా అవనిగడ్డలో రైతులకు చెందిన 35 వేల ఎకరాల భూమి సమస్యను సీఎం జగన్ పరిష్కరించారని చెప్పారు. గత ప్రభుత్వం రైతుల ఆధీనంలోని పొలాలపై వారికి హక్కులేదంటూ కండిషనల్ పట్టాలుగా గుర్తించి, 22ఏ-1 ప్రకారం ప్రభుత్వ భూములుగా చట్టం తెచ్చిందన్నారు. దీని వెనుక అమరావతి భూముల తరహాలోనే చంద్రబాబు ల్యాండ్ మాఫియా కుట్ర ఉందని అన్నారు. దీనిని గమనించిన రైతులు వారికి జరిగిన అన్యాయాన్ని, చంద్రబాబు అండ్ కో కుట్రను జగన్‌మోహన్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లగా, ఆయన రైతు సంక్షేమాన్ని కాంక్షించి 22ఏ-1 నుంచి వాటిని తొలగించి రైతులకు పూర్తి హక్కులు ఇస్తూ సంతోషాన్ని కలిగించారని చెప్పారు. ఈ కార్యక్రమం అనంతరం 420 చంద్రబాబు, ఆయన కుమారుడు 210 పప్పు నాయుడు ముఖ్యమంత్రిని పిల్లి నాకొడుకు అని అనడం సమాజాన్ని తప్పుదారి పట్టించడానికేనన్నారు. జగన్ చేపట్టిన అనేక సంక్షేమ కార్యక్రమాలను, రైతులకు జరిగిన నష్టాన్ని పరిష్కరించిన అంశంపై ప్రజల్లో చర్చ జరగకుండా ఈ అంశాలను పక్కదారి పట్టించి చెత్త వాగుడుపై పచ్చ మీడియాలో చర్చ పెట్టేందుకే ఈ విధంగా వాగారన్నారు. విశాఖలో జేఏసీ ఆధ్వర్యంలో గర్జన జరిగినప్పుడు కూడా, దత్తపుత్రుడు పవన్ కళ్యాణ్‌తో వెకిలి చేష్టలు చేయించి ఆ అంశాన్ని పక్కదారి పట్టించారన్నారు. చంద్రబాబు చేసే ఇలాంటి తప్పుడు, నీచ కార్యక్రమాలను ప్రజలు ఎప్పుడో గమనించారని, వారే బుద్ధి చెబుతారని కొడాలి నాని అన్నారు.

స్థిరంగా అల్పపీడనం

- రాష్ట్రంపై స్వల్ప ప్రభావం!
- అయినా ముందస్తు సహాయక చర్యలు.. బుధవారం వరకు మత్స్యకారులు వేటకు వెళ్లొద్దు



సాక్షి, అమరావతి/విశాఖపట్నం: అండమాన్, ఆగ్నేయ బంగాళాఖాతం పరిసర ప్రాంతాల్లో ఏర్పడిన అల్పపీడనం స్థిరంగా కొనసాగుతోంది. ఇది పశ్చిమ-వాయువ్య దిశగా కదులుతూ శనివారానికి వాయుగుండంగా, ఆదివారానికి తీవ్ర వాయుగుండంగా మారే అవకాశముందని విపత్తుల నిర్వహణ సంస్థ ఎండీ డాక్టర్ బీఆర్ అంబేద్కర్ తెలిపారు. ఆ తర్వాత సోమవారం నాటికి ఉత్తరం వైపునకు దిశ మార్చుకుని తూర్పు మధ్య బంగాళాఖాతంలో తుపానుగా మారే అవకాశం ఉందన్నారు. అనంతరం క్రమంగా ఈశాన్య దిశగా కదులుతూ మంగళవారం ఒడిశా తీరాన్ని దాటి పశ్చిమ బెంగాల్-బంగ్లాదేశ్ తీరాలు-సుందర్‌బన్ ప్రాంతానికి చేరుకునే అవకాశమున్నట్లు వెల్లడించారు. ప్రస్తుతం ఉన్న అంచనా ప్రకారం ఈ తుపాను రాష్ట్రంపై స్వల్ప ప్రభావం చూపనుందని తెలిపారు. అయినా ముందస్తు చర్యలు కోస్తా జిల్లాల యంత్రాంగాన్ని, ప్రభావితమయ్యే అవకాశమున్న 105 మండలాల అధికారులను సంసిద్ధం చేసినట్లు అంబేద్కర్ వివరించారు. మత్స్యకారులు బుధవారం వరకు వేటకు వెళ్లకూడదని హెచ్చరించారు. అత్యవసర సహాయం, తుపాను సమాచారం కోసం 24 గంటలు అందుబాటులో ఉండే స్టేట్ కంట్రోల్ రూమ్ నెంబర్లు 1070, 18004250101, 08632377118లను సంప్రదించాలన్నారు.

'నైరుతి' ఉపసంహరణ

మరోవైపు.. నైరుతి రుతుపవనాలు రాష్ట్రం నుంచి శుక్రవారం కాకినాడ మీదుగా ఉపసంహరించుకున్నాయి. ఆదివారం నాటికి రాష్ట్రంలోని ఇతర ప్రాంతాలతో పాటు దేశంలోని మిగిలిన ప్రాంతాల నుంచి పూర్తిగా నిష్క్రమించనున్నాయి. ఇక రాబోయే మూడ్రోజులు రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో తేలికపాటి నుండి ఓ మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉంది.

26న ఎంఎల్‌హెచ్‌పీ నియామక పరీక్ష



సాక్షి, అమరావతి: న్యాయపరమైన ఇబ్బందులు తొలగిపోవడంతో ఈ నెల 26న మిడ్ లెవల్ హెల్త్ ప్రొవైడర్ (ఎంఎల్‌హెచ్‌పీ) నియామక పరీక్షను నిర్వహించనున్నారు. ఈ మేరకు ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్ జె.నివాస్ శుక్రవారం ఒక ప్రకటన జారీ చేశారు. https://aphmfwmlhp.aptonline.inలో హాల్‌టికెట్‌లను అందుబాటులో ఉంచామన్నారు. కాగా గ్రామీణ ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించడానికి రాష్ట్రవ్యాప్తంగా 10,032 వైఎస్సార్ విలేజ్ క్లినిక్స్‌ను ప్రభుత్వం ఏర్పాటు చేస్తోంది. వీటిలో బీఎస్సీ నర్సింగ్ ఉత్తీర్ణులను ఎంఎల్‌హెచ్‌పీలుగా నియమించనుంది. ఇప్పటికే 8,351 పోస్టులను భర్తీ చేసింది. ఇవికాకుండా మరో 1,681 ఎంఎల్‌హెచ్‌పీ పోస్టుల భర్తీకి ఆగస్టులో నోటిఫికేషన్ విడుదల చేసింది. ఈ పోస్టులకు రాష్ట్రవ్యాప్తంగా 11,992 మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకున్నారు. నియామక పరీక్షను 200 మార్కులకు నిర్వహించనున్నారు. బీఎస్సీ నర్సింగ్ సిలబస్ నుంచి 200 ప్రశ్నలకు మల్టిపుల్ చాయిస్ విధానంలో ప్రశ్నలు అడుగుతారు. ఆన్‌లైన్ విధానంలో పరీక్ష నిర్వహిస్తారు. ఇందుకు మూడు గంటల వ్యవధి ఉంటుంది.

జోన్‌ల వారీగా ఖాళీలు ఇలా..

జోన్-1 (ఉమ్మడి శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం): 233
జోన్-2 (ఉమ్మడి ఉభయ గోదావరి, కృష్ణా): 658
జోన్-3 (ఉమ్మడి గుంటూరు, ప్రకాశం, నెల్లూరు): 494
జోన్-4 (ఉమ్మడి చిత్తూరు, వైఎస్సార్, అనంతపురం, కర్నూలు): 296

ఎంఎల్‌హెచ్‌పీ నియామక ప్రక్రియకు హైకోర్టు గ్రీన్‌సిగ్నల్

- నియామకాలు కోర్టు తుది తీర్పునకు లోబడి ఉంటాయి
- ఓ పోస్టును ఖాళీగా ఉంచాలి.. ధర్మాసనం మధ్యంతర ఉత్తర్వులు

సాక్షి, అమరావతి: మిడ్ లెవల్ హెల్త్ ప్రొవైడర్స్ (ఎంఎల్‌హెచ్‌పీ) నియామక ప్రక్రియకు హైకోర్టు శుక్రవారం గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది. షెడ్యూల్ ప్రకారం.. ఈ నెల 26న జరగాల్సిన స్క్రీనింగ్ టెస్ట్‌ను యథాతథంగా నిర్వహించేందుకు అనుమతినిచ్చింది. ఒక పోస్టును ఖాళీగా ఉంచాలని అధికారులను ఆదేశించింది. నియామకాలు కోర్టు ఇచ్చే తుది తీర్పునకు లోబడి ఉంటాయని స్పష్టం చేసింది. ఇదే విషయాన్ని తదుపరి ప్రొసీడింగ్స్‌లో స్పష్టంగా చెప్పాలని అధికారులను ఆదేశించింది. విచారణను ఆరు వారాలకు వాయిదా వేసింది. ఈ మేరకు న్యాయమూర్తులు జస్టిస్ ఆకుల వెంకట శేషసాయి, జస్టిస్ వెంకటరమణ ధర్మాసనం మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. డాక్టర్ వైఎస్సార్ గ్రామీణ ఆరోగ్య క్లినిక్స్‌లో 1,681 మిడ్ లెవల్ హెల్త్ ప్రొవైడర్స్ నియామకం కోసం ఈ ఏడాది ఆగస్టులో ప్రజారోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ నోటిఫికేషన్ జారీ చేసిన సంగతి తెలిసిందే. అయితే అర్హుల జాబితాలో ఆయుర్వేద డాక్టర్లను చేర్చలేదంటూ ఈ నోటిఫికేషన్‌పై ఓ డాక్టర్ హైకోర్టును ఆశ్రయించారు. విచారణ జరిపిన సింగిల్ జడ్జి ఎంఎల్‌హెచ్‌పీ నియామక ప్రక్రియను కొనసాగించుకునేందుకు ప్రభుత్వానికి అనుమతిచ్చారు. ఈ ఉత్తర్వులను సవాల్ చేస్తూ ఆయుర్వేద వైద్యుడు ధర్మాసనం ముందు అప్పీల్ దాఖలు చేశారు. దీనిపై గత వారం విచారణ జరిపిన సీజే ధర్మాసనం ఎంఎల్‌హెచ్‌పీ నియామక ప్రక్రియపై స్టే విధించింది. తాజాగా ఈ అప్పీల్ జస్టిస్ శేషసాయి ధర్మాసనం ముందు విచారణకు వచ్చింది. ఇరుపక్షాల వాదనలు విన్న ధర్మాసనం.. స్టే ఉత్తర్వుల వల్ల మొత్తం నియామక ప్రక్రియ నిలిచిపోయిందని తెలిపింది. పైపెచ్చు కోర్టుకొచ్చింది ఓ డాక్టర్ మాత్రమేనని గుర్తు చేసింది. ఈ పరిస్థితుల్లో స్టే ఉత్తర్వులను సవరిస్తున్నట్లు వెల్లడించింది. ఎంఎల్‌హెచ్‌పీ నియామక ప్రక్రియ కొనసాగించుకునేందుకు అనుమతినిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది.

వికేంద్రీకరణకు మద్దతుగా షాపులు బంద్

రామచంద్రపురం: అమరావతి రాజధానికి మద్దతుగా రైతుల ముసుగులో పాదయాత్ర చేస్తున్న వారికి కోనసీమ జిల్లా రామచంద్రపురంలో వ్యాపారస్తుల నిరసన సెగ తగిలింది. వికేంద్రీకరణకే తాము మద్దతు చెబుతామంటూ స్వచ్ఛందంగా షాపులు మూసివేశారు. అమరావతి పాదయాత్ర శుక్రవారం రామచంద్రపురం చేరుకుంది. మూడు రాజధానులకు మద్దతు పలుకుతూ..చాంబర్ ఆఫ్ కామర్స్ పట్టణంలోని షాపులన్నీ బంద్ చేయాలని పిలుపునిచ్చింది. దీంతో రామచంద్రపురం పట్టణంలోని షాపులన్నీ మూతబడ్డాయి. 'వికేంద్రీకరణకే మా మద్దతు, మూడు రాజధానులతోనే అభివృద్ధి' అంటూ షాపుల వద్ద ఫ్లెక్సీలను ఏర్పాటు చేశారు.

ఎమ్మెల్యే చెవిరెడ్డి దీపావళి కానుక

- 1.60 లక్షల కుటుంబాలకు కానుక అందజేత.. స్వీట్లు, కారాసేవ్, గ్రీటింగ్ కార్డ్ పంపిణీ



పారిశుద్ధ్య కార్మికులకు దీపావళి కానుకను అందజేస్తున్న వైవీ సుబ్బారెడ్డి, చెవిరెడ్డి

చంద్రగిరి: తిరుపతి జిల్లా చంద్రగిరి నియోజకవర్గ ప్రజలకు ఆ జిల్లా వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు, ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి దీపావళి కానుకను అందజేశారు. మొత్తం 1.60 లక్షల కుటుంబాలకు ఆయన ఈ కానుకను టీటీడీ చైర్మన్ వైవీ సుబ్బారెడ్డి చేతుల మీదుగా అందించారు. శుక్రవారం ముక్కోటి సమీపంలోని నారాయణి గార్డెన్స్‌లో ఈ కార్యక్రమం జరిగింది. మొదట పారిశుద్ధ్య కార్మికులకు, వలంటీర్లకు దీపావళి కానుకను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వైవీ సుబ్బారెడ్డి మాట్లాడుతూ.. చంద్రగిరి ప్రజలు రాష్ట్ర ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలతో పాటు మరింత ఆనందకర జీవనాన్ని గడపాలని ఆకాంక్షించారు. దీపావళి పండుగను మరింత సంతోషంగా జరుపుకోవాలన్నారు. 1.60 లక్షల కుటుంబాలకు స్వీట్లు, కారాసేవ్‌తోపాటు దీపావళి శుభాకాంక్షలు తెలియజేస్తూ గ్రీటింగ్ కార్డును అందించేందుకు చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి ముందుకు రావడం అభినందనీయమన్నారు. గత ఎనిమిదేళ్లుగా వినాయక చవితి, దీపావళి, సంక్రాంతికి ఎమ్మెల్యే చెవిరెడ్డి ఏదో ఒక కానుకను అందిస్తున్నారని కొనియాడారు. ప్రజలకు ఇలా చేరువ కావడం ఆయనకే సాధ్యమవుతుందన్నారు. కులమతాలకు అతీతంగా అన్ని వర్గాల ప్రజలు చెవిరెడ్డిని ఆదరిస్తున్నారని గుర్తు చేశారు.

అరటికి అందలం

- ఇయర్ ఆఫ్ బనానాగా ప్రకటన
- అరటి అభివృద్ధికి ఉద్యాన వర్సిటీ కార్యాచరణ

తాడేపల్లిగూడెం: మూడేళ్ల నుంచి ఉద్యాన పంటల అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తూ వినూత్న కార్యక్రమాలకు శ్రీకారం చుడుతోన్న పశ్చిమ గోదావరి జిల్లాలోని వెంకట్రామన్నగూడెం వైఎస్సార్ ఉద్యాన వర్సిటీ ఈ ఏడాదిని (2022-23) అరటి సంవత్సరం (ఇయర్ ఆఫ్ బనానా)గా ప్రకటించింది. ఈ మేరకు కరపత్రాలు, అధికారిక లోగోను వ్యవసాయశాఖ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి ఆవిష్కరించారు. రాష్ట్ర ప్రభుత్వ ఆశయాలకు కార్యరూపం ఇస్తూ విశేష కార్యక్రమాలకు రూపకల్పన చేస్తోన్న ఉద్యాన వర్సిటీ ఇప్పటికే రైతు భరోసా కేంద్రాల బలోపేతంలో క్రియాశీలక భూమిక పోషిస్తుంది. వర్సిటీ వైస్ చాన్సలర్ జానకీరాం వినూత్న ఆలోచనలతో 2020 నుంచి ఒక్కో ఏడాది ఒక్కో పంటను ఎంచుకొని పంటల నామ సంవత్సరాన్ని ప్రకటిస్తున్నారు. 2022-23ని ఇయర్ ఆఫ్ బనానాగా ప్రకటించారు. ఎంపిక చేసిన పంటకు సంబంధించి ఏడాది పొడవునా ప్రత్యేక కార్యక్రమాల రూపకల్పన, రాష్ట్ర ప్రభుత్వ శాఖల, జాతీయ సంస్థల సమన్వయంతో, దేశంలో నిష్ణాతులైన శాస్త్రవేత్తలతో అత్యంత ప్రాధాన్యంతో కార్యాచరణ రూపొందిస్తున్నారు. రైతులు, ఉద్యాన శాఖ, శాస్త్రవేత్తలు, ఔత్సాహిక పారిశ్రామికవేత్తలు, విద్యార్థుల సంయుక్త కృషితో చేసిన కార్యక్రమాలు సామాన్య ప్రజలకు కూడా ఎంతో అవగాహన కలుగుతోంది. 2020-21ని అంబాజీపేట పరిశోధనస్థానం ద్వారా ఇయర్ ఆఫ్ కోకోనట్‌గా ప్రకటించారు. 2021-22ని పెట్లూరు నిమ్మ పరిశోధన స్థానం ద్వారా నిమ్మ, నారింజ, బత్తాయిల కోసం ఇయర్ ఆఫ్ సిట్రస్‌గా ప్రకటించారు. దేశంలో విశ్వవిద్యాలయాలకు ఈ పద్ధతి నమూనాగా మారింది.



పరిశోధనల్లో వర్సిటీ మేటి

మహారాష్ట్ర, గుజరాత్‌లో పండించే గ్రాండ్‌నైస్ (పెద్దపచ్చఅరటి)కు అంతర్జాతీయ మార్కెట్‌లో డిమాండ్ ఉంది. ఇక్కడ పండించే కర్పూర, చక్కెరకేళీ, తెల్ల చక్కెరకేళీ, మార్టమస్, ఎర్ర చక్కెరకేళీ రకాలు దేశవాళీ రకాలుగా ప్రాచుర్యం పొందాయి. తూర్పు గోదావరి జిల్లా కొవ్వూరులోని అరటి పరిశోధన స్థానం విడుదల చేసిన కొవ్వూరు బొంత, గోదావరి బొంత అరటి వంటి కూర రకాలు కూడా ఉన్నాయి. టిష్యూ కల్చర్, బిందుసేద్య పద్ధతుల ద్వారా అనంతపురం, వైఎస్సార్, కర్నూలు జిల్లాల్లో అరటి విస్తీర్ణం, దిగుబడులు పెరిగాయి. మూడు, నాలుగేళ్లుగా అరటి రైతులు ఎగుమతి ప్రమాణాలకు అనుగుణంగా గ్రాండ్‌నైస్ అరటి రకాన్ని సాగు చేస్తున్నారు. ఉద్యాన వర్సిటీ పరిధిలో పనిచేస్తోన్న ఉద్యాన పరిశోధన స్థానం (కొవ్వూరు) కృషి ఫలితంగా తక్కువ ఖర్చుతో అధిక దిగుబడులు సాధించడానికి సాంకేతిక పరిజ్ఞానం అందిస్తున్నారు. విత్తన, పిలక ఎంపిక, టిష్యూకల్చర్ అరటి, సాగు, బిందు సేద్య విధానం, గెలల యాజమాన్యం, ఎరువులు, తెగుళ్ల యాజమాన్యం, కోత ముందు తర్వాత తీసుకోవాల్సిన చర్యల గురించి జాగ్రత్తలు వివరిస్తున్నారు. రాయలసీమ ప్రాంతంలో అరటిసాగు పెరగడం వల్ల కొత్త రకాలు, ఆయా ప్రాంతాలకు అనువైన సేద్య పద్ధతులను అందుబాటులోకి తెస్తున్నారు. 2019లో ప్రభుత్వం వైఎస్సార్ జిల్లా పులివెందులలో కొత్తగా 70 ఎకరాల విస్తీర్ణంలో అరటి పరిశోధనా స్థానాన్ని ఏర్పాటు చేసింది.

బడికి రప్పించేలా రవాణా చార్జీలు


ఈ ఏడాది 40 వేల మందికి రూ.24.25 కోట్లు కేటాయింపు



సాక్షి, అమరావతి: బడి వయసు పిల్లలెవరూ చదువులకు దూరం కాకుండా స్కూళ్లలో చేరేలా అన్ని రకాలుగా ప్రోత్సహిస్తూ పాఠశాల విద్యాశాఖ పలు కార్యక్రమాలను అమలు చేస్తోంది. అమ్మ ఒడి కింద ఏటా రూ.15వేల చొప్పున మూడేళ్లుగా రూ.19,617 కోట్లను నేరుగా తల్లుల బ్యాంకు ఖాతాల్లో జమ చేసిన సంగతి తెలిసిందే. స్కూళ్లకు వచ్చే విద్యార్థులకు జగనన్న గోరుముద్ద ద్వారా నాణ్యమైన, బలవర్థకమైన ఆహారాన్ని అందిస్తున్నారు. దీనికోసం మూడేళ్లలో రూ.3,117 కోట్లను వెచ్చించింది. అంగన్‌వాడీ కేంద్రాలకు వచ్చే పిల్లల కోసం సంపూర్ణ పోషణ కింద రూ.48.92 కోట్లతో పౌష్టికాహారాన్ని అందిస్తున్నారు. జగనన్న విద్యా కానుక ద్వారా రూ.2,324 కోట్లతో కుట్టుకూలీతో 3 జతల యూనిఫారం దుస్తులు, బ్యాగు, బెల్టు, షూ, సాక్సులు, పాఠ్యపుస్తకాలు, నోట్సులు, వర్కుబుక్కులు, డిక్షనరీతో కూడిన స్టూడెంట్ కిట్లు అందిస్తున్నారు. వీటన్నిటితోపాటు స్కూళ్లు అందుబాటులో లేనివారికి, దూర ప్రాంతాల్లో నివసించే పిల్లలు నడవాల్సిన అవసరం లేకుండా రవాణా చార్జీలను సైతం ప్రభుత్వం చెల్లిస్తోంది. ట్రాన్స్‌పోర్ట్ చార్జీల కింద నెలకు రూ.600 చొప్పున 10 నెలల పాటు అందిస్తోంది. 2022–23కిగాను 40 వేల మందికిపైగా రవాణా చార్జీల కింద రూ.24.25 కోట్లు చెల్లించనున్నారు. ఎలిమెంటరీ స్కూలు విద్యార్థులు 32,569 మందికి రూ.19.54 కోట్లు, సెకండరీ స్కూలు విద్యార్థులు 7852 మందికి రూ.4.71 కోట్లు రవాణా చార్జీలుగా అందించనున్నారు. మారుమూల, ఏజెన్సీ ప్రాంతాల్లో బడిబయట ఉన్న పిల్లలకోసం రెసిడెన్షియల్ స్పెషల్ ట్రైనింగ్ సెంటర్లు ఏర్పాటు చేశారు. వలస వెళ్లిన వారి పిల్లలు, ఇతర ప్రాంతాలనుంచి ఉపాధి కోసం వచ్చిన వారి చిన్నారులకు విద్యాబుద్ధులు నేర్పేందుకు సీజనల్ హాస్టళ్లను విద్యాశాఖ నెలకొల్పింది. అనాథలు, ఆర్థిక పరిస్థితి సరిగాలేని పిల్లల కోసం సమగ్ర శిక్ష (ఎస్ఎస్ఏ) ద్వారా సమీప ప్రాంతాల్లో ప్రత్యేక వసతి గృహాలను ఏర్పాటు చేశారు.

నేడు విశాఖలో టిడ్కో ఇళ్ల పంపిణీ

2,632 గృహాలను లబ్ధిదారులకు ఇచ్చేందుకు ఏర్పాట్లు



సాక్షి, అమరావతి : విశాఖపట్నం మురికివాడల్లోని నిరుపేదలకు రాష్ట్ర ప్రభుత్వం అన్ని సౌకర్యాలతో కూడిన పక్కా ఇళ్లు అందిస్తోంది. ఈ మేరకు జీవీఎంసీలోని మొత్తం 13 ప్రాంతాల్లో జీ+3 విధానంలో నిర్మించిన టిడ్కో ఇళ్లను శనివారం లబ్ధిదారులకు అందించనుంది. ఇటీవల మంగళగిరి, తెనాలిలలో నిర్మించిన ఇళ్లను లబ్ధిదారులకు అందించిన టిడ్కో అధికారులు మహా విశాఖ నగరపాలక సంస్థ పరిధిలోనూ నేడు తొలి విడతగా 2,632 యూనిట్లను లబ్ధిదారులకు అందించనున్నారు. విశాఖ మహానగరంలో మొత్తం 20 వేలకు పైగా టిడ్కో ఇళ్లను నిర్మిస్తుండగా, తొలి విడతలో రాజీవ్ కాలనీ, పైడిమాంబ కాలనీ, చిలకపేట, ఆదర్శ గ్రామం, సీహార్స్ కాలనీ, గౌరీనగర్, సుద్దగెడ్డ, ఏఎస్ఆర్ కాలనీ, టీఆర్ ముత్యమాంబ కాలనీ, రాతిచెరువు, అగనంపూడి, పరవాడ, చినముషిడివాడ ప్రాంతాల్లో పూర్తిచేసిన ఇళ్లను లబ్ధిదారులకు అందిస్తున్నారు. ఈ ప్రాంతాల్లో ఒకప్పుడు ప్రజలు జీవించేందుకు అవసరమైన కనీస వసతులు కూడా లేక చాలా ఇబ్బందులు పడేవారు. అలాంటి పరిస్థితుల నుంచి ఈ 13 కాలనీల్లో నేడు పక్కా ఇళ్లతోపాటు రోడ్లు, మురుగునీటి పారుదల వ్యవస్థ, విద్యుత్ వంటి సౌకర్యాలు కల్పించి నిరుపేదలు సగౌరవంగా జీవించే స్థాయిలో ఇళ్లను నిర్మించారు. అన్ని వసతులతో పూర్తిచేసిన ఈ ఇళ్లను లబ్ధిదారులకు అందిస్తున్నామని, అందుకు అవసరమైన ఏర్పాట్లు చేసినట్లు టిడ్కో ఎండీ చిత్తూరి శ్రీధర్ 'సాక్షి'కి తెలిపారు. పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్ చేతుల మీదుగా వీటిని శనివారం లబ్ధిదారులకు అందిస్తామని ఆయన వివరించారు. పంపిణీ ప్రాంగణంలోనే లబ్ధిదారులకు ఇళ్ల తాళాలతో పాటు రిజిస్ట్రేషన్ పత్రాలను కూడా ఇవ్వనున్నారు. ఆయా ప్రాంతాల్లో పంపిణీ ఏర్పాట్లను శుక్రవారం టిడ్కో చైర్మన్ జమ్మాన ప్రసన్నకుమార్, చీఫ్ ఇంజనీర్ గోపాలకృష్ణారెడ్డి ఇతర ఉన్నతాధికారులు పరిశీలించారు.

డిసెంబర్‌లో మరో 8 వేలు



మహా విశాఖ నగర పాలక సంస్థ పరిధిలో వివిధ కేటగిరీల్లో మొత్తం 20 వేలకు పైగా టిడ్కో ఇళ్లను నిర్మిస్తున్నాం. శనివారం మొదటి విడతగా 2,632 యూనిట్లను 13 ప్రాంతాల్లో లబ్ధిదారులకు అందిస్తాం. డిసెంబర్‌లో మరో 8 వేల ఇళ్లను పంపిణీ చేస్తాం. మిగిలిన యూనిట్లను వచ్చే మార్చి నాటికి అందిస్తాం. టిడ్కో ఇళ్లు నిర్మించిన అన్నిచోట్లా సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు అన్ని మౌలిక వసతులు కల్పించాకే ఇళ్లను అప్పగిస్తున్నాం.

– చిత్తూరు శ్రీధర్, టిడ్కో ఎండీ

స్ఫూర్తిదాయక విజయాలకు ప్రోత్సాహమిది

▶ మొదటి పేజీ తరువాయి

అనుసరణీయమన్నారు. అనంతరం పలు రంగాలకు చెందినవారికి గవర్నర్, వైఎస్ భారతిరెడ్డిల చేతుల మీదుగా సాక్షి ఎక్సలెన్స్ పురస్కారాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో సాక్షి ఎడిటోరియల్ డైరెక్టర్ వి.మురళి స్వాగతోపన్యాసం చేయగా.. కార్పొరేట్ కమ్యూనికేషన్స్ డైరెక్టర్ రాణిరెడ్డి వందన సమర్పణ చేశారు. పురస్కారాలకు విజేతలను ఎంపిక చేసిన న్యాయ నిర్ణేతల జ్యూరీకి చైర్‌పర్సన్‌గా రెయిన్‌బో ఆస్పత్రి డైరెక్టర్ ప్రణతిరెడ్డి, సభ్యులుగా పద్మశ్రీ శాంతాసిన్హా, రాజకీయ విశ్లేషకుడు బండారు శ్రీనివాసరావు, క్రెడాయ్ నేషనల్ జనరల్ సెక్రటరీ జి.రామిరెడ్డి, ఎన్డీ టీవీ రెసిడెంట్ ఎడిటర్ ఉమా సుధీర్, తెలంగాణ మాజీ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి వినోద్ కె అగర్వాల్, సెంటర్ ఫర్ హ్యూమన్ సెక్యూరిటీ స్టడీస్ డైరెక్టర్ కన్నెగంటి రమేష్ సభ్యులుగా వ్యవహరించారు.



సాక్షి ఎక్సలెన్స్ అవార్డుల ప్రదానోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర గవర్నర్ విశ్వభూషణ్ హరిచందన్, వైఎస్ భారతిరెడ్డి, సాక్షి డైరెక్టర్లు రాణిరెడ్డి, ఏఎల్ఎన్ రెడ్డి, భారతి సిమెంట్స్ మార్కెటింగ్ డైరెక్టర్ రవీందర్‌రెడ్డి, సాక్షి సీఈవో అనురాగ్ అగర్వాల్, సాక్షి డైరెక్టర్లు కేఆర్‌పీ రెడ్డి, వైఈపీ రెడ్డి, వీఐటీ యూనివర్సిటీ ఏపీ క్యాంపస్ వీసీ ఎస్వీ కోటారెడ్డి

హైకోర్టు రిజిస్ట్రార్ జనరల్‌గా వై.లక్ష్మణరావు

- జ్యుడిషియల్ రిజిస్ట్రార్‌గా శ్రీనివాస శివరాం
- పరిపాలన రిజిస్ట్రార్‌గా ఆలపాటి గిరిధర్
- రిక్రూట్‌మెంట్ రిజిస్ట్రార్‌గా కమలాకర్‌రెడ్డి
- ఐటీ రిజిస్ట్రార్‌గా ఏడుకొండలు నియామకం



సాక్షి, అమరావతి : రాష్ట్ర హైకోర్టు రిజిస్ట్రార్ జనరల్ (ఆర్‌జీ)గా వై.లక్ష్మణరావు నియమితులయ్యారు. ఆయన ఇప్పటివరకు ఇన్‌చార్జి రిజిస్ట్రార్ జనరల్‌తో పాటు రిజిస్ట్రార్ జ్యుడిషియల్‌గా కొనసాగుతున్నారు. ఇప్పుడు ఆయనను పూర్తిస్థాయి రిజిస్ట్రార్ జనరల్‌గా హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ప్రశాంత్ కుమార్ మిశ్రా నియమించారు. జ్యుడిషియల్ రిజిస్ట్రార్‌గా తిరుపతి 10వ అదనపు జిల్లా సెషన్స్ జడ్జి వై. శ్రీనివాస శివరాం నియమితులయ్యారు. పరిపాలన రిజిస్ట్రార్‌గా ఆలపాటి గిరిధర్ నియమితులయ్యారు. ఇప్పటివరకు ఆయన రిక్రూట్‌మెంట్ (నియామకాలు) రిజిస్ట్రార్‌గా పనిచేస్తున్నారు. దానితో పాటు పరిపాలన రిజిస్ట్రార్‌గా అదనపు బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. ఇప్పుడు ఆయన్ని అదనపు బాధ్యతల నుంచి తప్పించి పూర్తిస్థాయి పరిపాలన రిజిస్ట్రార్‌గా నియమించారు. పశ్చిమ గోదావరి జిల్లా ఏలూరు 8వ అదనపు జిల్లా సెషన్స్ జడ్జి ఎస్.కమలాకర్‌రెడ్డి రిక్రూట్‌మెంట్ రిజిస్ట్రార్‌గా నియమితులయ్యారు. ఈ నెలాఖరులోపు ఆయన గిరిధర్ నుంచి బాధ్యతలు స్వీకరించాలి. గుంటూరు రెండో అదనపు జిల్లా సెషన్స్ జడ్జి వై.ఏడుకొండలు ఐటీ–సీపీసీ రిజిస్ట్రార్‌గా నియమితులయ్యారు. ఇప్పటివరకు ఐటీ – సీపీసీ రిజిస్ట్రార్‌గా అదనపు బాధ్యతలు నిర్వర్తిస్తున్న గంధం సునీత నుంచి ఈ నెలాఖరులోపు ఏడుకొండలు బాధ్యతలు చేపట్టాల్సి ఉంటుంది. ఈ మేరకు లక్ష్మణరావు ఉత్తర్వులు జారీ చేశారు.

త్వరలోనే విశాఖ నుంచి పాలన

- వైఎస్సార్‌సీపీ ప్రధాన కార్యదర్శి సజ్జల రామకృష్ణారెడ్డి
- బాబు, పవన్‌ల స్నేహం బట్టబయలైంది..
- గత ఎన్నికల్లో ఓట్లు చీల్చడానికే జనసేన విడిగా పోటీ
- ఇప్పుడు వ్యతిరేక ఓట్లు చీలకూడదని బాబుతో కుమ్మక్కు
- చంద్రబాబుకు ప్రజల్లో ఏమాత్రం బలం లేదు..
- జగన్‌ను ఎదుర్కోవడానికి అదిసరిపోదని అందరినీ కలుపుతున్నారు
- సమగ్రాభివృద్ధి కోసం మూడు రాజధానుల ఏర్పాటు తథ్యం



మాట్లాడుతున్న సజ్జల రామకృష్ణారెడ్డి

గుంటూరు ఈస్ట్ : కోర్టు అభ్యంతరాలు దాటి త్వరలోనే విశాఖపట్నం నుంచి పరిపాలన ప్రారంభించనున్నట్లు ప్రభుత్వ సలహాదారు (ప్రజా వ్యవహారాలు), వైఎస్సార్‌సీపీ ప్రధాన కార్యదర్శి సజ్జల రామకృష్ణారెడ్డి స్పష్టం చేశారు. శుక్రవారం ఆయన గుంటూరులో ఓ కార్యక్రమంలో పాల్గొన్న అనంతరం మీడియాతో మాట్లాడారు. ఎంత త్వరగా సాధ్యమైతే అంత త్వరగా విశాఖపట్నం నుంచి పరిపాలన మొదలవుతుందన్నారు. చంద్రబాబు నాయుడు, పవన్ కళ్యాణ్‌లు ఇంతకాలం రహస్యంగా స్నేహం చేసి, ఇప్పుడు బయటకు వచ్చారని విమర్శించారు. గత ఎన్నికల్లో ప్రభుత్వ వ్యతిరేక ఓటు జగన్ వైపు రాకూడదనే పన్నాగంతో విడివిడిగా పోటీ చేశారన్నారు. ఇప్పుడు వ్యతిరేక ఓటు చీలకూడదంటూ కలిసిపోతున్నారని చెప్పారు. ఉన్న కేడర్‌ను కాపాడుకోవడానికి త్వరలోనే ఎన్నికలు వస్తున్నాయంటూ చంద్రబాబు ప్రచారం చేస్తున్నారని, వాస్తవానికి ఎన్నికలు దగ్గర్లో లేవని స్పష్టం చేశారు.

బాబు కనీసం కరకట్ట రోడ్డు వేయలేకపోయారు..

- ▲ చంద్రబాబుకు జనంలో ఎటువంటి బలం లేదు. ఇంకో నటుడి వల్ల ఓట్లు వస్తాయని భ్రమ పడుతున్నారు. బీజేపీ నుంచి కమ్యూనిస్టుల వరకు అందరినీ కలిపి.. జగన్‌ను అధికారం నుంచి దించాలని చూస్తున్నారు.
- ▲ రియల్ ఎస్టేట్ ద్వారా రూ.వేల కోట్లు సంపాదించాలనుకున్న బాబు, ఆయన బినామీల ఆలోచనలు బెడిసికొట్టాయి. చంద్రబాబు ముఖానికి ఐదేళ్లలో కనీసం కరకట్ట రోడ్డు వేయలేకపోయారు. దీంతో చంద్రబాబు పుట్టి మునిగింది. టీడీపీ నేతలు ఎవరూ ఆయనతో నిలబడడం లేదు. వారిని నిలబెట్టేందుకు పవన్‌ను చూపించి ఇలా ప్రవర్తిస్తున్నాడు.

జన సంచారం లేని చోట జెండా పాతారు

- ▲ ఒక నగరం తయారు కావాలంటే 20 – 30 ఏళ్లు పడుతుంది. ఈరోజు హైదరాబాద్‌లోని హైటెక్ సిటీ చూస్తే నేదురమల్లి జనార్ధన్‌రెడ్డి, చంద్రబాబు లాంటి వారి తర్వాత మూడు దశాబ్దాలు దాటినా ఇప్పటికీ హబ్స్ తయారవుతున్నాయి తప్ప, నగరం తయారు కావడం లేదు.
- ▲ అలాంటిది రియల్ ఎస్టేట్ వెంచర్‌లా 30 వేల ఎకరాలపై కన్నేసి.. రూపొందించిన ప్రాజెక్టులో చంద్రబాబు, ఆయన భాగస్తులు కన్న కలలు భగ్నమయ్యాయి. 20–30 కిలోమీటర్లు ఏవైపు వెళ్లినా జన సంచారం కనబడని చోట రాజధాని అంటూ చంద్రబాబు జెండా పాతారు. అక్కడ అభివృద్ధి చేయకపోతే సీఎం జగన్ చరిత్ర హీనుడవుతారని అంటున్నారు. ఇంతకన్నా హాస్యాస్పదం ఇంకొకటి ఉంటుందా? ప్రజలు అందుకే దాన్ని పట్టించుకోవడం లేదు.
- ▲ చంద్రబాబు ఆర్టిఫిషియల్ ఉద్యోగం చేస్తుండగా, ప్రజలు ముఖ్యమంత్రి వైఎస్ జగన్ సంక్షేమాభివృద్ధి పాలనను కళ్లారా చూస్తున్నారు. వచ్చే ఎన్నికల్లో మళ్లీ పట్టం కడతారు. మూడు రాజధానులను గెలిపించే ఏజెండాగా మేము చూడడం లేదు. రాష్ట్ర సమగ్రాభివృద్ధి కోసం పరిపాలనను వికేంద్రీకరిస్తున్నాం. రాష్ట్ర సమగ్రాభివృద్ధి కోసం మూడు రాజధానులు తప్పక ఏర్పాటు చేస్తాం.

రోడ్‌షోల కోసం ట్రాఫిక్ మళ్లింపు!


వరుస సెలవులతో సొంతూర్లకు వెళ్తున్న ప్రయాణికులు

సాక్షి, హైదరాబాద్/ చిట్యాల: చౌటుప్పల్‌లో రోడ్‌షో కారణంగా పోలీసులు హైదరాబాద్–విజయవాడ రహదారిపై వాహనాలను మళ్లించడంతో ప్రయాణికులు తీవ్రంగా ఇబ్బందిపడ్డారు. దీనికి వర్షం కూడా తోడవడంతో గంటల తరబడి ట్రాఫిక్‌లో చిక్కుకుపోయారు. పోలీసులు అకస్మాత్తుగా ట్రాఫిక్‌ను మళ్లించడం ఏమిటని ప్రయాణికులు ఆగ్రహం వ్యక్తంచేశారు.

వరుస సెలవులతో..

శనివారం నుంచి వరుస సెలవులు, దీపావళి పండుగ సందర్భంగా శుక్రవారం హైదరాబాద్ నుంచి పెద్ద సంఖ్యలో జనం సొంతూళ్లకు బయల్దేరారు. అయితే రాజకీయ పార్టీల రోడ్‌షో కారణంగా.. పోలీసులు విజయవాడ హైవేలోని అందోల్ మైసమ్మ దేవాలయం నుంచి చౌటుప్పల్ పట్టణాల మధ్య సాయంత్రం 4 గంటల నుంచి రాత్రి 10 గంటల వరకు ట్రాఫిక్ ఆంక్షలు విధించారు. వాహనాలను ఇతర దారుల్లో మళ్లించారు. ఇదే సమయంలో వర్షం కూడా పడటంతో వాహనదారులకు చుక్కలు కనిపించాయి. పలుచోట్ల గంటల తరబడి ట్రాఫిక్ ఆగిపోయింది. ఈ మళ్లింపుల ప్రభావం హైదరాబాద్ నగరంతోపాటు నల్లగొండ, చిట్యాల పట్టణాలపైనా కనిపించింది.

Published and Printed by V. Murali on behalf of Jagati Publications Limited, Published at Survey no 481 phase-2, Jawahar Auto Nagar, Vijaywada, District Krishna - 520 007 (AP) and Printed at Jagati Publications Limited, Survey no 481 phase-2, Jawahar Auto Nagar, Vijayawada, District Krishna - 520 007 (AP)., Editor: V. Murali, (Responsible for selection of News under the PRB Act) Phone No. 0863-2512581 Fax: No. 0863-2512584. RNI Reg No. APTEL/2008/23794. Reproduction in whole or in part without written permission of the publisher is prohibited.


'నేను కలలుగన్న మరో ప్రపంచానికి మహిళలే మూలస్తంభాలు'

సత్యమేవ జయతే

సాక్షి

WWW.SAKSHI.COM

పేజీలు: 12+14 వెల: ₹ 5.50

సంపుటి: 15 సంచిక: 211

శనివారం 22-10-2022

SIMULTANEOUSLY PRINTED AT VIJAYAWADA | DELHI | BANGALORE | CHENNAI | HYDERABAD | MUMBAI | ANANTAPUR | GUNTUR | KADAPA | KHAMMAM | KARIMNAGAR | KURNOOL | MAHABOOBNAGAR | MANGALAGIRI | NALGONDA | NELLORE | NIZAMABAD | ONGOLE | RAJAMAHENDRAVARAM | SRIKAKULAM | TADEPALLI GUDEM | TIRUPATHI | VISAKHAPATNAM | WARANGAL



వర్కవుట్స్ మన ఆరోగ్యానికి చాలా అవసరం. ఇవే మనల్ని ఆరోగ్యంగా, ఫిట్ గా ఉంచుతాయి. ఎన్నో రకాల అనారోగ్య సమస్యలను తగ్గించగలవు. అయితే అందరూ వర్కవుట్స్ చేయలేరు. అలాగని వర్కవుట్స్ చేయకుంటే స్థూల కాయంతో సహా రకరకాల సమస్యలు చుట్టుముట్టే ప్రమాదం పొంచి ఉంది. ఈ తలనొప్పంతా మాకెందుకులే అనుకుంటే మాత్రం రోజూ చిన్నవో పెద్దవో వ్యాయామాలు చేయాల్సిందే నంటున్నారు నిపుణులు. అలాంటి వ్యాయామాలలో స్కిప్పింగ్ ఒకటి. దీనినే ఒకప్పుడు తాడాట అనేవాళ్లు. ఇప్పుడు స్కిప్పింగ్ అంటున్నారు. స్కిప్ చేయకుండా స్కిప్పింగ్ చేయడం వల్ల కలిగే ప్రయోజనాలే మీతో తెలుసుకుందాం.

స్కిప్ చేసినా... స్కిప్పింగ్ చేయండి

కొంతమంది జిమ్ములకు వెళ్లి వ్యాయామాలు చేస్తుంటారు. అయితే సమయం లేక కొంతమంది అవి కూడా చేయకుండా స్కిప్ చేస్తుంటారు. అయితే ఇలాంటి వారు ఎంచక్కా స్కిప్పింగ్‌ను చేయొచ్చు. చిన్న తాడుతో చేసే ఈ వ్యాయామం వల్ల మాకేంటి ప్రయోజనాలు అనేవారు... అనుకునేవారు కాస్త ఆగండి.. జిమ్ముల్లో చేసే వర్కవుట్స్‌లో కష్టపడి చెమటలు చిందించే వారు ఎలాంటి ప్రయోజనాలను పొందుతారో.. స్కిప్పింగ్ వల్ల కూడా అన్ని ప్రయోజనాలను పొందుతారని ఫిట్‌నెస్ నిపుణులంటున్నారు.

స్కిప్పింగ్‌ను ఎంచక్కా ఇంట్లో ఉండే చేసుకోవచ్చు. ఇంట్లో చేసే స్కిప్పింగ్ వల్ల ఏం లాభాలుంటాయని తేలిగ్గా తీసిపారేయకండి.. ఇది ఎన్నో రోగాలను ఇట్టే తగ్గించేయగలదు..

సులువుగా బరువు తగ్గచ్చు

స్కిప్పింగ్ బరువు తగ్గాలనుకునే వారికి ఎంతో సహాయపడుతుంది. దీనివల్ల శరీరంలో ఉన్న అదనపు కేలరీలు కరిగిపోతాయి. స్కిప్పింగ్ కూడా ఒక లాంటి వ్యాయామమే. స్కిప్పింగ్ వల్ల నిమిషాలను 15 నుంచి 20 కేలరీలను బర్న్ చేస్తారు. సో వెయిట్ లాస్ అవ్వాలనుకునేవారు స్కిప్పింగ్ ను చేస్తే మంచి ఫలితాలను పొందుతారు.

గుండె బాగుంటుంది

స్కిప్పింగ్ గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది. స్కిప్పింగ్ వల్ల హృదయ స్పందన రేటు పెరుగుతుంది. తద్వారా గుండె ఫిట్ గా, ఆరోగ్యంగా ఉంటుంది. అంతే కాదు ఇది గుండె జబ్బుల ప్రమాదాన్ని తగ్గించడానికి కూడా సహాయపడుతుందని నిపుణులు చెబుతున్నారు.

మెదడు పనితీరు మెరుగు

స్కిప్పింగ్ మెదడుపై అనుకూల ప్రభావాన్ని చూపెడుతుంది. ఎందుకంటే మీరు జాగ్రత్తగా జంప్ చేసేలా మెదడు సంకేతాలను పంపిస్తుంది. ఈ శ్రద్ధ మెదడు పనితీరును మెరుగుపరచడంలో సహాయపడుతుంది.

బద్ధకాన్ని వదిలిస్తుంది

స్కిప్పింగ్ చేసే మొదట్లో బాగా అలసిపోయినట్టుగా అనిపిస్తుంది. కానీ రోజూ స్కిప్పింగ్ చేయడం వల్ల శరీరం హుషారుగా మారుతుంది. ఇది మీ అలసటను పోగొట్టడమే కాదు.. మిమ్మల్ని రీఫ్రెష్ గా ఉంచుతుంది. అందుకు బద్ధకంగా, ఎప్పుడూ విసుగ్గా ఉండేవారు స్కిప్పింగ్ ను రోజూ చేయండి.

స్ట్రెస్‌ను తగ్గిస్తుంది

ఈ రోజుల్లో ఒత్తిడి, ఆందోళన వంటి మానసిక ఆరోగ్య సమస్యలు ఎక్కువ అయ్యాయి. ఈ సమస్యల నుంచి ఉపశమనం కలిగించడంలో స్కిప్పింగ్ ముందుంటుంది. ఎందుకంటే ఇది మానసిక స్థితిని మెరుగుపరిచే ఎండార్ఫిన్ల ఉత్పత్తిని పెంచడానికి సహాయపడుతుంది..

స్కిప్పింగ్ చేసే అలవాటు మీకు లేకపోతే వెంటనే అలవాటు చేసుకోండి. మీ పిల్లలకు కూడా స్కిప్పింగ్ చేయడాన్ని ప్రాక్టీస్ చేయించండి. వారితోపాటు మీరు కూడా పోటీ పడి స్కిప్పింగ్ చేస్తూ ఉత్సాహంగా... ఉల్లాసంగా ఉండండి.

పండక్కి ఫుల్లుగా తినండి కానీ...
కాస్త జాగ్రత్త



పండగనాడు బోలెడన్ని పిండి వంటలు, స్వీట్లు వంటి వాటితో హైక్యాలరీ ఫుడ్ తినేసే అవకాశాలుంటాయి. కాబట్టి మన ఆరోగ్యాన్ని అనుసరించి ఏ మేరకు, ఎంత పరిమితిలో స్వీట్లు తినాలన్న విషయంపై జాగ్రత్తగా ఉండాలి. అంతేకాదు...ఒకోసారి పండగ సమయాల్లో వేడుకల్లో పడిపోయి సరైన వేళల్లో ఆహారం తీసుకోకపోవడం కూడా ఉంటుంది. ఈ అంశం డయాబెటిస్, హైబీపీ ఉన్న రోగులపై దుష్ప్రభావం చూసే అవకాశాలెక్కువ. అందుకే ఆహారం విషయంలో జాగ్రత్త ఎంతో అవసరం.

- దీపావళి పండగకు స్వీట్స్ వినియోగం ఎక్కువ కాబట్టి... ఈ పండగ సమయంలో క్యాలరీలను తగ్గించే వ్యాయామాలను క్రమం తప్పనివ్వకూడదు.
- స్వీట్స్ పంచుకునే పండగ దీపావళి. కాబట్టి డయాబెటిస్ రోగులు తమ చక్కెర పాళ్లను నియంత్రణలో ఉంచుకోవడం విషయంలో మరింత జాగ్రత్తగా ఉండాలి.

మీ డాక్టర్ ఇచ్చిన చక్కెర నియంత్రణ ట్యాబ్లెట్లను ఎప్పుడూ అందుబాటులో ఉంచుకోండి. అలాగే స్వీట్లు తిన్న తర్వాత కూడా భోజనం ఫుల్లుగా లాగించేయవద్దు. స్వీట్లు తింటే గనక ఆ మేరకు అన్నం కాస్త తగ్గించి తినడం మంచిది.

మరో విషయం... బాణాసంచా కాల్చడం వల్ల వాతావరణంలోకి సల్ఫర్, పొటాషియం వంటి రసాయనాలు వెలువడి అలర్జీలు కలిగే అవకాశాలు ఎక్కువ. అందుకే ఆస్తమా రోగులు తమ ఇన్‌హేలర్స్‌ను ఒకసారి చెక్ చేసుకోవాలి. ఒకటి అదనంగా కొని స్పేర్‌లో పెట్టుకోవడమూ మంచిదే.

మీకు తెలుసా?



మరీ అంత తేలిగ్గా తీసుకోవద్దు

చాలామంది రాత్రిపూట ఒకసారి రెండుసార్లు కాదు ఏకంగా నాలుగైదు సార్లు మూత్రవిసర్జన చేస్తూనే ఉంటారు. దీనివల్ల వారికి తెల్లవార్లూ నిద్ర ఉండదు. అయితే ఇలా మూత్రం రావడం వెనుక బలమైన కారణమే ఉందంటున్నారు నిపుణులు. వృద్ధుల్లో ఈ సమస్య ఎక్కువగా కనిపిస్తుంది

రాత్రిపూట తరచుగా మూత్రవిసర్జన చేయడాన్ని నోక్టురియా అంటారు. అధిక రక్తపోటును ఎదుర్కొంటున్న వ్యక్తులకు ఇచ్చే మూత్రవిసర్జన మాత్ర కూడా నోక్టోరియా సమస్యకు దారితీస్తుంది. దీంతోపాటుగా రాత్రిపూట తరచుగా మూత్రవిసర్జన చేయడానికి మన జీవనశైలి కూడా మరొక కారణం. ఇది ద్రవాలను ఎక్కువగా తీసుకోవడం వల్ల వస్తుంది. కెఫిన్, ఆల్కహాల్, శీతల పానీయాలు ఈ సమస్యను మరింత ఎక్కువ చేస్తాయి. ఆల్కహాల్‌ను ఎక్కువగా తాగినా.. కెఫీన్‌ను ఎక్కువగా తీసుకున్నా.. రాత్రిపూట మూత్రవిసర్జన ఎక్కువగా చేస్తారు. ఇవి శరీరంలో ఎక్కువ మూత్ర ఉత్పత్తికి దారితీస్తాయి. అందువల్ల తరచు మూత్ర విసర్జన చేయవలసి వస్తుంటే నిర్లక్ష్యం చేయకుండా ఒకసారి వైద్యునికి చూపించుకుని వారి సలహా మేరకు తగిన పరీక్షలు చేయించుకుని ఏమీ లేదని నిర్ధారించుకుని నిశ్చింతగా ఉండవచ్చు.

నీరసం.. నిస్సత్తువా?

డెంగ్యూ, టైఫాయిడ్, ఇతర వైరల్ ఫీవర్‌ల బారిన పడిన వారు నీరసం తగ్గి త్వరగా కోలుకునేందుకు పోషకాహార నిపుణులు సూచిస్తోన్న ఆహార చిట్కాలు.

రాగుల్లో క్యాల్షియం, పీచు పదార్థం అధికంగా ఉంటుంది. అందు వల్ల రాగులతో చేసిన వంటకాలను అల్పాహారంగా తీసుకోవాలి. రాగులతో చేసిన దోశ తినడం వల్ల జీర్ణవ్యవస్థ మెరుగు పడడంతో పాటు, రాగుల్లో ఉన్న పాలీఫీనాల్స్ డయాబెటిక్ రోగుల్లో గ్లైసెమిక్ స్పందనలను తగ్గిస్తాయి. రాగుల్లో ఉన్న క్యాల్షియం, ఫాస్పరస్‌లు ఎముకల ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తాయి. రాగుల్లో అధికంగా ఉండే ఐరన్ జీవక్రియలను మెరుగు పరిచి ఎర్ర రక్తకణాలకు పోషకాలను అందిస్తుంది. అందువల్ల రాగి జావ, రాగి రొట్టెలు చాలా మంచిది.



బాదం పప్పులు, కిస్‌మిస్‌లను రాత్రి నానపెట్టుకుని ఉదయాన్నే పరగడుపున తినాలి. నానపెట్టిన కిస్‌మిస్‌లు శరీరంలో లైపేజ్ ఎంజైమ్‌ను విడుదల చేసి ఆహారం త్వరగా జీర్ణమయ్యేందుకు తోడ్పడతాయి.

రాత్రి డిన్నర్‌లో కిచిడి తినాలి. దీనిలో పదిరకాల ఎమినో యాసిడ్స్ ప్రొటీన్లు, పీచుపదార్థం, యాంటీ ఆక్సిడెంట్లు సమృద్ధిగా ఉంటాయి. దీనిలో కాస్త నెయ్యి వేసుకుని తింటే మరింత మంచిది.





బెల్లంలో ఐరన్, మెగ్నీషియం, పొటాషియం, విటమిన్ బి, సి అధికంగా ఉంటాయి. నెయ్యిలో ఫ్యాటీ యాసిడ్స్, విటమిన్ ఏ, ఈ, డీ, కే, క్యాల్షియం అధికంగా ఉంటాయి. ఈ రెండింటిని కలిపి భోజనం తరువాత తీసుకోవడం వల్ల జీర్ణశక్తి మెరుగు పడడమేగాక, ఎముకలు దృఢంగా తయారవుతాయి.

సినిమా



- ప్రభాస్

షూటింగ్‌కి రెడీ!

ప్రభాస్ హీరోగా మారుతి దర్శకత్వంలో ఓ సినిమా తెరకెక్కనున్న సంగతి తెలిసిందే. ఈ సినిమాలో మాళవికా మోహనన్, నిధీ అగర్వాల్ హీరోయిన్స్‌గా నటించనున్నారనే ప్రచారం జరుగుతోంది. పీపుల్ మీడియా ఫ్యాక్టరీపై టీజీ విశ్వప్రసాద్ ఈ చిత్రం నిర్మించనున్నారు. ఈ మూవీకి సంబంధించి రీసెంట్‌గా లుక్ టెస్ట్ నిర్వహించారట మారుతి. వీలైనంత త్వరగా ఈ సినిమా రెగ్యులర్ షూటింగ్‌ను కూడా స్టార్ట్ చేయాలని చిత్రయూనిట్ భావిస్తోంది. అయితే ఈ వారంలోనే రెగ్యులర్ షూట్ జరిపేందుకు అంతా సిద్ధం చేశారట మారుతి. ఫస్ట్ షెడ్యూల్‌లో వారం రోజులు మాత్రమే ప్రభాస్ పాల్గొంటారట. హారర్ బ్యాక్‌డ్రాప్‌లో ఉండే తాత-మనవడి కథగా రూపొందుతున్న ఈ సినిమాకు 'రాజా డీలక్స్' అనే టైటిల్ అనుకుంటున్నారని టాక్. ఇందులో ప్రభాస్ ద్విపాత్రాభినయం చేయనున్నారనే ప్రచారం ఫిల్మ్‌నగర్‌లో వినిపిస్తోంది. అయితే ఈ విషయాలపై అధికారిక ప్రకటన రావాల్సి ఉంది.

మొదట ఆందోళన పడ్డా.. ఆ తర్వాత హ్యాపీ - అల్లు అరవింద్

''ఊర్వశివో రాక్షసివో' చిత్ర కథని తమ్మారెడ్డి భరద్వాజగారు అందించారు. ఈ సినిమా ప్రివ్యూ చూసిన తర్వాత ఆయన్నుంచి నాకు వరుసగా కాల్స్ వచ్చాయి. తన కథను మేము సరిగ్గా తీయలేకపోయారని అంటారేమో అనుకుని మొదట టెన్షన్ పడ్డా.. కానీ, సినిమా చాలా బాగా తీశారని ఆయన చెప్పడంతో సంతోషపడ్డాం'' అని నిర్మాత అల్లు అరవింద్ అన్నారు. అల్లు శిరీష్, అనూ ఇమ్మాన్యుయేల్ జంటగా రాకేష్ శశి దర్శకత్వంలో తెరకెక్కిన చిత్రం 'ఊర్వశివో రాక్షసివో'. అల్లు అరవింద్ సమర్పణలో జీఏ 2 పిక్చర్స్‌పై ధీరజ్ మొగిలినేని నిర్మించిన ఈ సినిమా నవంబర్ 4న విడుదలకానుంది. ఈ సందర్భంగా అల్లు అరవింద్ మాట్లాడుతూ – ''ఈ చిత్రంలో మధ్య తరగతి అబ్బాయిగా శిరీష్ బాగా నటించాడు. మా సినిమా చూసి ప్రేక్షకులు ఎంజాయ్ చేస్తారు'' అన్నారు.



- అనూప్ రూబెన్స్, అల్లు అరవింద్, శిరీష్, అనూ ఇమ్మాన్యుయేల్, రాజేశ్ శశి, తమ్మారెడ్డి

''దాసరి నారాయణ రావు, బాలచందర్‌గార్లు మధ్య తరగతి సమస్యలను అందంగా, సరదాగా చెప్పేవారు. మళ్లీ ఇన్నాళ్లకు 'ఊర్వశివో రాక్షసివో'లో చూపిస్తుండటం హ్యాపీ'' అన్నారు తమ్మారెడ్డి భరద్వాజ. ''యువత ఆలోచనలు ఎలా ఉంటున్నాయి? అనే నేపథ్యంలో ఈ సినిమా తీశాం'' అన్నారు రాకేష్ శశి. ''ఇంటికెళ్లిన తర్వాత కూడా ప్రేక్షకులు మా మూవీ గురించి ఆలోచిస్తారు'' అన్నారు అల్లు శిరీష్. ఈ చిత్రానికి సహ నిర్మాత విజయ్, ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్: బాబు, కెమెరా: తన్వీర్.




- శ్రుతీహాసన్

చాలా ఎగ్జైటింగ్‌గా ఉంది!

హీరోయిన్ శ్రుతీహాసన్ కొన్ని రోజులుగా గ్రీస్‌లోనే ఉంటున్నారు. ఏదైనా వెకేషన్‌కి వెళ్లారేమో? అనుకుంటే పొరపాటే. ఎందుకంటే ఆమె అక్కడికి వెళ్లింది ఓ హాలీవుడ్ ప్రాజెక్ట్ కోసం. డాఫ్నే ష్మోన్ దర్శకత్వంలో 'ది ఐ' అనే సైకలాజికల్ థ్రిల్లర్ మూవీ తెరకెక్కనుంది. ఈ ఇంగ్లీష్ ఫిల్మ్‌లో మార్క్ రౌలీ, శ్రుతీహాసన్ లీడ్ యాక్టర్స్‌గా నటించనున్నారు. ప్రస్తుతం ఈ సినిమా ప్రీ ప్రొడక్షన్ వర్క్స్ గ్రీస్‌లో జరుగుతున్నాయి. ఈ వర్క్‌షాప్స్‌లో శ్రుతీహాసన్ పాల్గొంటున్నారు. ''ఈ సినిమాలో భాగం కావడం నాకు స్పెషల్. చాలా ఎగ్జైటింగ్‌గా ఉంది'' అని ట్వీట్ చేశారు శ్రుతీహాసన్. 1980 బ్యాక్‌డ్రాప్‌లో సాగే ఈ సినిమాకు ఎమిలీ కార్లటన్ స్క్రీన్‌ప్లే అందిస్తున్నారు. ఐస్లాండ్‌లో చనిపోయిన భర్త అస్తికల కోసం అక్కడికి వెళ్తుంది ఓ యువతి. భర్త మరణం గురించి కొన్ని ఊహించని అంశాలు తెలుసుకున్న ఆ యువతి అక్కడ ఏం చేసింది? అనే నేపథ్యంలో ఈ కథనం సాగుతుందట. కాగా చిరంజీవితో 'వాల్తేరు వీరయ్య', బాలకృష్ణతో ఓ సినిమాతో పాటు ప్రభాస్ 'సలార్'లతో బిజీగా ఉన్నారు శ్రుతీహాసన్.

ఇటు నుంచి దీపావళే



- రవితేజ

రవితేజ హీరోగా నక్కిన త్రినాధరావు దర్శకత్వంలో 'ధమాకా' అనే చిత్రం రూపుదిద్దుకుంటున్న సంగతి తెలిసిందే. 'డబుల్ ఇంపాక్ట్' అనేది ట్యాగ్‌లైన్. ఈ చిత్రంలో శ్రీలీల హీరోయిన్‌గా నటిస్తున్నారు. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ, అభిషేక్ అగర్వాల్ ఆర్ట్స్ పతాకాలపై టీజీ విశ్వప్రసాద్ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. దీపావళి పండగ సందర్భంగా 'ధమాకా' మాస్ క్రాకర్ అంటూ శుక్రవారం ఓ వీడియోను రిలీజ్ చేయడంతో పాటుగా, డిసెంబరు 23న సినిమాని రిలీజ్ చేస్తున్నట్లు ప్రకటించింది చిత్రయూనిట్. 'ఒకవేళ నేను నీలో విలన్‌ని చూస్తే... నువ్వు నాలో ఉన్న హీరోని చూస్తావ్!', 'అట్నుంచి ఒక్క బుల్లెట్ వస్తే ఇటు నుంచి దీపావళే' వంటి డైలాగ్స్ 'ధమాకా' మాస్ క్రాకర్ వీడియోలో ఉన్నాయి.

ఈ సినిమాకు సంగీతం: భీమ్స్ సిసిరోలియో, సహ-నిర్మాత: వివేక్ కూచిభొట్ల.



- నాగ చైతన్య

బై బై మైసూర్

మైసూర్‌కు నాగచైతన్య బై బై చెప్పారు. దర్శకుడు వెంకట్ ప్రభు, హీరో నాగచైతన్య కాంబినేషన్‌లో తెలుగు, తమిళ భాషల్లో ఓ సినిమా తెరకెక్కుతోన్న సంగతి తెలిసిందే. ఇందులో కృతీశెట్టి హీరోయిన్‌గా నటిస్తున్నారు. శ్రీనివాసా సిల్వర్ స్క్రీన్ పతాకంపై పవన్‌కుమార్ సమర్పణలో శ్రీనివాసా చిట్టూరి నిర్మిస్తున్నారు. దాదాపు 25రోజుల క్రితం మైసూర్‌లో ప్రారంభమైన ఈ సినిమా షెడ్యూల్ ముగిసినట్లు చిత్రయూనిట్ పేర్కొంది. ఈ షెడ్యూల్‌లో నాగచైతన్యతో పాటు ప్రధాన తారాగణంపై కీలక సన్నివేశాలు చిత్రీకరించారు. ఈ సినిమా తర్వాతి షెడ్యూల్ చిత్రీకరణపై త్వరలో ఓ ప్రకటన రానుంది. అరవింద్ స్వామి, ప్రియమణి, శరత్‌కుమార్, ప్రేమ్ జీ అమరెన్, ప్రేమి విశ్వనాథ్, సంపత్ రాజ్, 'వెన్నెల' కిశోర్ కీలక పాత్రలు పోషిస్తున్న ఈ సినిమాకు తండ్రీ కొడుకులైన ఇళయ రాజా, యువన్ శంకర్ రాజా సంగీతం అందిస్తున్నారు.

యూత్‌ఫుల్ ఎంటర్‌టైనర్

జై జాస్తి, అవంతిక జంటగా నాని బండ్రెడ్డి దర్శకత్వంలో తెరకెక్కుతోన్న చిత్రం 'రాజమండ్రి రోజ్‌మిల్క్'. సురేష్ ప్రొడక్షన్స్, ఇంట్రూప్ పతాకంపై డి. సురేష్ బాబు, ప్రదీప్ ఉప్పలపాటి నిర్మిస్తున్నారు. ఈ చిత్రం టీజర్‌ను శుక్రవారం విడుదల చేసింది చిత్రబృందం. ఈ సందర్భంగా నాని బండ్రెడ్డి మాట్లాడుతూ–''ఫ్రెష్ కంటెంట్‌తో వస్తున్న యూత్‌ఫుల్ ఎంటర్‌టైనర్ చిత్రమిది. కాలేజీ రోజుల్లోని మరపురాని సంఘటనలు, మధురమైన అనుభూతులను ఈ చిత్రం గుర్తు చేస్తుంది. సినిమా చూసిన ప్రతి ఒక్కరికీ ఓ మంచి మూవీ చూశామనే అనుభూతి కలుగుతుంది'' అన్నారు. 'వెన్నెల' కిశోర్, ప్రవీణ్ తదితరులు నటిస్తున్న ఈ చిత్రానికి సంగీతం: గోవింద్ వసంత్, అజయ్ అరసాడ, యశ్వంత్ నాగ్, భరత్–సౌరభ్, కెమెరా: శక్తి అరవింద్.



- జై జాస్తి, అవంతిక

పోలీసుల సంఘర్షణ

విధి నిర్వహణలో భాగంగా పోలీసులు ఎదుర్కొనే సవాళ్లు, సంఘర్షణల ఆధారంగా రూపొందుతోన్న చిత్రం 'సంఘర్షణ'. ఈ సినిమాతో విజయ్ కుమార్, రమ్య, మధు, రవి నటీనటులుగా పరిచయమవుతున్నారు. స్వయంగా పోలీసు అధికారి అయిన వి.సిద్ధార్థ్ ఈ సినిమాకి దర్శకత్వం వహిస్తున్నారు. ఎస్‌కే ఖాజా పాషా సమర్పణలో ఫరెవర్ ఫెంటాస్టిక్ ఫిలిం బ్యానర్‌పై ఈదులకంటి చిరంజీవి గౌడ్ నిర్మిస్తున్నారు. శుక్రవారం (అక్టోబరు 21) పోలీసు అమరవీరుల దినోత్సవాన్ని పురస్కరించుకొని 'సంఘర్షణ'లోని టైటిల్ సాంగ్‌ను దర్శక–నిర్మాత సానా యాదిరెడ్డి విడుదల చేసి, మాట్లాడుతూ– ''ఈ సినిమా ద్వారా ప్రజలకు పోలీసులు మరింత దగ్గరవుతారు'' అన్నారు. '' ఈ పాటకి మంచి స్పందన వస్తోంది'' అన్నారు వి.సిద్ధార్థ్. ఈ చిత్రానికి సంగీతం: వరికుప్పల యాదగిరి, కెమెరా: గోపి, ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్స్: హరి రామకృష్ణ, ప్రవీణ్.



- యాదగిరి, సానా యాదిరెడ్డి, సిద్ధార్థ్

కళాశాల నేపథ్యంలో...

కాయగూరల సాయిచరణ్ హీరోగా, పల్లవి, ట్రాన్స్ హీరోయిన్లుగా నటించిన చిత్రం 'ఐక్యూ'. జీఎల్‌బీ శ్రీనివాస్ దర్శకత్వంలో కాయగూరల లక్ష్మీపతి నిర్మించారు. కాయగూరల లక్ష్మీపతి, పల్లె రఘునాథ్ రెడ్డి ప్రత్యేక పాత్రలు పోషించారు. పోలూరు ఘటికాచలం సంగీతం అందించిన ఈ చిత్రం ఆడియోని ఏపీ మాజీమంత్రి గంటా శ్రీనివాస రావు విడుదల చేసి, మాట్లాడుతూ– ''స్టార్స్ ఉన్నా కంటెంట్ లేకపోతే సినిమాలు ఆడవు. 'ఐక్యూ' మంచి కంటెంట్ ఉన్న సినిమాలా అనిపిస్తోంది'' అన్నారు. ''నవంబరు చివరి వారంలో మా మూవీ రిలీజ్ చేస్తాం'' అన్నారు జీఎల్‌బీ శ్రీనివాస్. ''కాలేజ్ స్టూడెంట్స్ నేపథ్యంలో వచ్చిన 'ఐక్యూ' హిట్ అవుతుంది'' అన్నారు నటుడు సుమన్. ''ఈ చిత్రాన్ని రాజీపడకుండా నిర్మించాం'' అన్నారు లక్ష్మీపతి. మ్యూజిక్ డైరెక్టర్ ఘటికాచలం, తెలుగు ఫిలిం చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు బసిరెడ్డి, దర్శకుడు సముద్ర పాల్గొన్నారు.



- పల్లవి, సాయిచరణ్, ట్రాన్స్

వారిద్దరికీ రుణపడి ఉంటాను - విశ్వ



''దర్శకునిగా నా తొలి చిత్రం 'గీత'. మొదటి అవకాశం ఇచ్చిన నిర్మాత ఆర్.రాచయ్యకు, నా గురువు వీవీ వినాయక్‌గారికి జీవితాంతం రుణపడి ఉంటాను'' అని డైరెక్టర్ విశ్వ అన్నారు. హెబ్బాపటేల్ టైటిల్ రోల్‌లో నటించిన చిత్రం 'గీత'. 'మ్యూట్ విట్‌నెస్' అన్నది ఉపశీర్షిక. తనికెళ్ల భరణి, సునీల్, సాయి కిరణ్, రామ్ కార్తీక్, సప్తగిరి ఇతర పాత్రల్లో నటించారు. విశ్వ దర్శకత్వంలో గ్రాండ్ మూవీస్ పతాకంపై ఆర్.రాచయ్య నిర్మించిన ఈ సినిమా ఈ నెల 14న విడుదలైంది. కాగా తెలుగు దర్శకుల సంఘం సభ్యుల కోసం 'గీత' చిత్రాన్ని ప్రత్యేకంగా ప్రదర్శించారు. 'గీత' వంటి మంచి సినిమాని తీసిన ఆర్.రాచయ్య, విశ్వలపై పలువురు దర్శకులు ప్రశంసలు కురిపించారు. ఈ సందర్భంగా విశ్వ మాట్లాడుతూ–''దర్శకత్వ శాఖలో తలలు పండిన మేధావులు 'గీత' చిత్రాన్ని మెచ్చుకోవడం మర్చిపోలేను. నా తొలి ప్రయత్నంలో దొర్లిన తప్పులు రెండో చిత్రంలో జరగకుండా జాగ్రత్తలు తీసుకుంటాను'' అన్నారు.

సత్యమేవ జయతే
సాక్షి
WWW.SAKSHI.COM
పేజీలు: 12+14 వెల: ₹ 5.50
సంపుటి: 15
సంచిక: 211
శనివారం 22-10-2022
SIMULTANEOUSLY PRINTED AT VIJAYAWADA | DELHI | BANGALORE | CHENNAI | HYDERABAD | MUMBAI | ANANTAPUR | GUNTUR | KADAPA | KHAMMAM | KARIMNAGAR | KURNOOL | MAHABOOBNAGAR | MANGALAGIRI | NALGONDA | NELLORE | NIZAMABAD | ONGOLE | RAJAMAHENDRAVARAM | SRIKAKULAM | TADEPALLIGUDEM | TIRUPATHI | VISAKHAPATNAM | WARANGAL



'ప్రతి రైతూ వాణిజ్యవేత్తగా మారాలి'



శ్రీవారి దర్శనానికి 16 గంటలు

తిరుమలలో భక్తుల రద్దీ అధికంగా ఉంది. క్యూ కంపార్ట్‌మెంట్లు 31 నిండాయి. గురువారం అర్ధరాత్రి వరకు 62,725 మంది స్వామిని దర్శించుకున్నారు. హుండీలో రూ.5.85 కోట్లు వేశారు. సర్వ దర్శనానికి 16 గంటలు ప్రత్యేక ప్రవేశ దర్శనానికి 3 గంటలు పడుతోంది.

– తిరుమల



ఆర్‌ఐఎల్ లాభం 13,656 కోట్లు

ఆర్‌ఐఎల్ ఆర్థిక ప్రస్తుత ఆర్థిక సంవత్సరం రెండో త్రైమాసికంలో రూ.13,656 కోట్ల నికర లాభం ఆర్జించింది.


వివరాలు 9లో



స్మార్ట్ సక్సెస్

కాలంతో పాటు ఎన్నో మారుతున్నా.. మార నిది జిమ్ మాత్రమే అంటూ ఫ్లెక్స్ నెస్ట్ అనే స్టార్టప్‌కు ఈ దంపతులు శ్రీకారం చుట్టారు.

వివరాలు 4లో



ధర్మ రథాల స్థానంలో ఈ-బస్సులు

తిరుమలలో భక్తుల కోసం నడుపుతున్న ధర్మ రథాల స్థానంలో విద్యుత్ బస్సులు నడిపేందుకు టీటీడీ ఏర్పాట్లు చేసింది.

వివరాలు 2లో



'ఫ్యామిలీ డాక్టర్' ట్రయల్ రన్

ప్రజలకు ఆరోగ్య సంరక్షణ కల్పించాలన్న సంకల్పంతో సీఎం జగన్ ప్రవేశపెట్టిన 'ఫ్యామిలీ డాక్టర్' ట్రయల్ రన్ మొదలైంది.

వివరాలు 3లో

జూన్‌లో కుప్పానికి హంద్రీ-నీవా జలాలు

ఆలోగా కుప్పం బ్రాంచ్ కెనాల్ పనులు పూర్తి కావాలి

జలవనరుల శాఖ అధికారులకు సీఎం వైఎస్ జగన్ దిశానిర్దేశం

వెలిగొండ రెండో టన్నెల్‌లో మిగిలిన 3.4 కి.మీ. పనులు వేగవంతం..

- ప్రకాశం బ్యారేజీకి దిగువన కృష్ణాపై మరో బ్యారేజీ
- ప్రాజెక్టుల నిర్వహణపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆదేశం
- వరద తగ్గాక పోలవరం ఈసీఆర్‌ఎఫ్‌లో అగాధాల పూడ్చివేత, డయాఫ్రమ్ వాల్ పటిష్టతను తేల్చే పరీక్షలు
- డిసెంబర్ ఆఖరుకు ఫలితాల ఆధారంగా డిజైన్లు ఖరారు చేయనున్న సీడబ్ల్యూసీ
- ఆ డిజైన్ల ప్రకారం ఈసీఆర్‌ఎఫ్ పనులు చేపట్టేలా చర్యలు
- ఆలోగా 41.15 మీటర్ల కాంటూర్ నిర్వాసితులకు పునరావాసం కల్పన
- అత్యంత ప్రాధాన్యతగా పోలవరం పూర్తి చేసేందుకు సన్నద్ధం
- ప్రాధాన్యతగా ఉత్తరాంధ్ర సుజల స్రవంతి
- ధవళేశ్వరం చరిత్రలో ఈ ఏడాది గోదావరికి రెండో అతి పెద్ద ప్రవాహం



సమీక్షలో మాట్లాడుతున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి. చిత్రంలో మంత్రి అంబటి తదితరులు

సాక్షి, అమరావతి: హంద్రీ-నీవా సుజల స్రవంతి పథకం ద్వారా కుప్పం నియోజకవర్గానికి వచ్చే ఏడాది జూన్ నాటికి నీళ్లందించేలా పనులు పూర్తి చేయాలని జలవనరుల శాఖకు సీఎం వైఎస్ జగన్ దిశానిర్దేశం చేశారు. పథకంలో అంతర్భాగమైన కుప్పం బ్రాంచ్ కెనాల్ పనులను జూన్‌లోగా పూర్తి చేయాలని ఆదేశించారు. శుక్రవారం తాడేపల్లిలోని క్యాంపు కార్యాలయంలో సాగునీటి ప్రాజెక్టుల పనుల పురోగతిని సమీక్షించి గడువులోగా పూర్తయ్యేలా తీసుకోవాల్సిన చర్యలను సూచించారు. వంశధార ప్రాజెక్టు ఫేజ్-2, స్టేజ్-2 పూర్తి స్థాయి ఫలాలను ముందస్తుగా అందించడానికి గొట్టా బ్యారేజీ నుంచి హిరమండలం రిజర్వాయర్‌కు నీటి ఎత్తిపోత పనుల టెండర్ల ప్రక్రియను ప్రారంభించామని అధికారులు తెలిపారు. ఈ ఎత్తిపోతలకు డిసెంబర్‌లో శంకుస్థాపన నిర్వహించేలా ఏర్పాట్లు చేస్తున్నట్లు చెప్పారు. విజయనగరం జిల్లా తారకరామ తీర్థ సాగరంలో మిగిలిన పనులకు టెండర్లు పిలిచామని, నవంబర్‌లో పనులు ప్రారంభిస్తామని వివరించారు. మహేంద్ర తనయ ప్రాజెక్టు పూర్తి చేయడానికి అన్ని చర్యలు చేపట్టి రూ.852 కోట్లతో అంచనాలను సవరించామని, మిగిలిన పనుల పూర్తికి చర్యలు చేపట్టామని తెలిపారు. గాలేరు-నగరిలో అంతర్భాగమైన అవుకు రెండో టన్నెల్ పనులు కూడా పూర్తి కావస్తున్నాయని వెల్లడించారు. వెలిగొండ ప్రాజెక్టు రెండో టన్నెల్‌లో 3.4 కి.మీ. మేర పనులు మిగిలాయని అధికారులు పేర్కొనగా సాధ్యమైనంత త్వరగా పూర్తి చేయాలని సీఎం జగన్ ఆదేశించారు. ప్రకాశం బ్యారేజీకి దిగువన కృష్ణా నదిపై కొత్త బ్యారేజీ నిర్మాణాన్ని ప్రాధాన్యతగా తీసుకోవాలని సూచించారు. ఉత్తరాంధ్ర సుజల స్రవంతి పథకం పనులు చేపట్టడానికి అవసరమైన భూ సేకరణకు నిధులు మంజూరు చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రాధాన్యతగా పనులు చేపట్టాలని సూచించారు. కొత్తవి పూర్తి చేయటంతోపాటు సాగునీటి ప్రాజెక్టుల నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించి అవసరమైన సిబ్బందిని నియమించుకోవాలన్నారు. ప్రాజెక్టుల నిర్వహణకు సంబంధించి ఒక కార్యాచరణ రూపొందించి క్రమం తప్పకుండా తనిఖీలతో అవసరమైన పనులు చేపట్టాలని నిర్దేశించారు.

అత్యంత ప్రాధాన్యతగా పోలవరం..

పోలవరంను అత్యంత ప్రాధాన్యతగా పరిగణిస్తూ పనుల పురోగతిపై సీఎం జగన్ సమీక్షించారు. ఈసీఆర్‌ఎఫ్ (ఎర్త్ కమ్ రాక్ ఫిల్) డ్యాం

మిగతా 2వ పేజీలో ▶



ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌కు ఐఎన్‌ఎస్ విక్రాంత్ మోడల్‌ను బహూకరిస్తున్న తూర్పు నావికా దళం ఫ్లాగ్ ఆఫీసర్ కమాండింగ్ ఇన్ చీఫ్, వైస్ అడ్మిరల్ బిశ్వజిత్ దాస్ గుప్తా

నేవీ డే వేడుకలకు సీఎంకు ఆహ్వానం

ఐఎన్‌ఎస్ విక్రాంత్ మోడల్‌ను బహూకరించిన బిశ్వజిత్ దాస్‌గుప్తా

సాక్షి, అమరావతి: తూర్పు నావికా దళం ఫ్లాగ్ ఆఫీసర్ కమాండింగ్ ఇన్ చీఫ్, వైస్ అడ్మిరల్ బిశ్వజిత్ దాస్ గుప్తా (ఏవీఎస్‌ఎమ్, వైఎస్‌ఎమ్, వీఎస్‌ఎమ్) ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని తాడేపల్లిలోని సీఎం క్యాంపు కార్యాలయంలో శుక్రవారం మర్యాద పూర్వకంగా కలిశారు. తూర్పు సముద్ర తీరంలో సముద్ర భద్రతకు సంబంధించి తలెత్తుతున్న సవాళ్లను అధిగమించేందుకు భారత నావికాదళం చేపట్టిన వివిధ కార్యక్రమాలను ఆయన సీఎం వైఎస్ జగన్‌కు వివరించారు. డిసెంబర్ 4వ తేదీన ఇండియన్ నేవీ డే సందర్భంగా విశాఖలో జరిగే వేడుకలకు విచ్చేయాలని ఆయన సీఎంను ఆహ్వానిస్తూ.. ఐఎన్‌ఎస్ విక్రాంత్ మోడల్‌ను బహూకరించారు. ఈ సందర్భంగా సీఎం.. ఆయన్ను సన్మానించి, శ్రీ వేంకటేశ్వర స్వామి ప్రతిమను అందజేశారు. ఈ కార్యక్రమంలో నేవీ ఉన్నతాధికారులు కెప్టెన్ వీఎస్‌సీ రావు (సివిల్ మిలటరీ లైజన్ – అడ్వైజరీ), కెప్టెన్ అభిషేక్ కుమార్, లెఫ్టినెంట్ పీఎస్ చౌహాన్ తదితరులు పాల్గొన్నారు.

ఆటకు ఆహ్వానం

SAAP

- రాష్ట్రంలో మెగా క్రీడాటోర్నీకి శాప్ శ్రీకారం
- జగనన్న క్రీడాసంబరాల పేరుతో పోటీలు
- రూ.50.24 లక్షల విలువైన నగదు బహుమతులు
- తొలిసారిగా ఓడినవారికీ నగదు ప్రోత్సాహకాలు

– వివరాలు 2లో



నేటి నుంచే ఏపీపీజీసెట్ కౌన్సెలింగ్

■ ఏపీపీజీసెట్ అడ్మిషన్ల కౌన్సెలింగ్ నేటి నుంచి ప్రారంభం కానుంది. ఈ నెల 30వ తేదీ నుంచి వెబ్‌ఆప్షన్లు నమోదు చేసుకోవాలి. నవంబర్ 5న సీట్లను కేటాయిస్తారు.

2లో

ఆలయాల ఆర్థిక అధికారాల వికేంద్రీకరణ



■ దేవాలయాల్లో రూ.10 వేల నుంచి రూ.2 లక్షల వరకు ఈవో స్థాయిలో ఖర్చులకు అనుమతిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.

2లో



ఏపీలో ముగిసిన రాహుల్ పాదయాత్ర

■ ఆంధ్రప్రదేశ్‌లో నాలుగు రోజులుగా సాగిన రాహుల్‌గాంధీ భారత్‌జోడో యాత్ర ముగిసింది. కర్నూలు జిల్లా మంత్రాలయం మండలం మాధవరం సరిహద్దు మీదుగా పాదయాత్ర కర్ణాటకలోకి ప్రవేశించింది.

2లో

ఏపీ పంటల బీమా దేశానికే ఆదర్శం

నోటిఫైడ్ పంటలకు పూర్తి స్థాయి రక్షణ

- జాతీయ కాన్ఫరెన్స్‌లో కేంద్ర వ్యవసాయ కార్యదర్శి మనోజ్ అహూజా
- రైతులందరికీ వర్తించేలా ఫసల్ బీమాలో మార్పులు
- ఏపీ తరహాలోనే సీజన్ ముగియకుండానే పరిహారం ఇచ్చేలా కృషి



పంటల బీమా పథకాలపై కొచ్చిలో జరిగిన నేషనల్ కాన్ఫరెన్స్ లో మాట్లాడుతున్న వ్యవసాయ శాఖ స్పెషల్ కమిషనర్ చేవూరు హరి కిరణ్

సాక్షి, అమరావతి: ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అమలు చేస్తున్న వైఎస్సార్ ఉచిత పంటల బీమా పథకం స్ఫూర్తితో ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన అమలులో పలు సంస్కరణలు తీసుకొచ్చామని కేంద్ర వ్యవసాయశాఖ కార్యదర్శి మనోజ్ అహూజా చెప్పారు. పంటల బీమా అమలులో ఏపీ దేశానికే ఆదర్శంగా నిలిచిందన్నారు. ఫసల్ బీమాతో పాటు దేశవ్యాప్తంగా అమలవుతున్న పంటల బీమా పథకాలను సమీక్షించేందుకు కేరళలోని కొచ్చిలో బుధ, గురువారాల్లో జాతీయ కాన్ఫరెన్స్ జరిగింది. ఈ కాన్ఫరెన్స్‌లో ఆయన ప్రసంగిస్తూ రైతులపై పైసా భారం పడకుండా మొత్తం రాష్ట్ర ప్రభుత్వమే భరించడం నిజంగా గొప్ప ఆలోచనని పేర్కొన్నారు. వ్యవసాయ రంగానికి ఊతమిచ్చేలా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం గడిచిన మూడేళ్లుగా ఈపథకాన్ని విజయవంతంగా అమలు చేసిందన్నారు. ఏపీని స్ఫూర్తిగా తీసుకుని ఫసల్ బీమాలో పలుమార్పులు తీసుకొచ్చామన్నారు. నోటిఫైడ్ పంటలకు పూర్తిస్థాయి రక్షణ కల్పించేలా రైతులందరికీ వర్తించేలా (యూనివర్సల్ కవరేజ్) ఫసల్ బీమాలో మార్పులు చేశామన్నారు. ఏపీ తరహాలోనే సీజన్ ముగియకుండానే బీమా పరిహారాన్ని కూడా అర్హులైన రైతులందరి ఖాతాల్లో నేరుగా జమచేసేందుకు కసరత్తు చేస్తున్నామన్నారు. ఉచితపంటల బీమా పథకాన్ని వినూత్నంగా రూపొందించి విజయవంతంగా అమలుచేస్తున్న మొదటి రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ నిలిచిందని కొనియాడారు. ఇతర రాష్ట్రాలు కూడా ఏపీని మోడల్‌గా తీసుకుని పంటల బీమా అమలులో యూనివర్సల్ కవరేజ్ సాధించడం ద్వారా రైతులందరికీ పూర్తిస్థాయి బీమా రక్షణ కల్పించేదిశగా చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు. ఏపీ వ్యవసాయశాఖ స్పెషల్ కమిషనర్ చేవూరు హరికిరణ్ మాట్లాడుతూ ఈ-పంట ఆధారంగా రాష్ట్రంలో సాగవుతున్న ప్రతి ఎకరా పంటను నమోదు చేయడమే కాకుండా రైతులందరికీ పూర్తిస్థాయిలో రక్షణ కల్పించేలా ఉచిత పంటల బీమా పథకాన్ని మూడేళ్లుగా అమలు చేసినట్లు చెప్పారు. ఈ ఏడాది నుంచి వైఎస్సార్ ఉచిత పంటల బీమా-పీఎంఎఫ్‌బీవై పథకానికి అనుసంధానంచేసి అమలు చేస్తున్నామన్నారు. ఈ ఏడాది నుంచి తమ ప్రభుత్వంతో కలిసి పనిచేసేందుకు కేంద్రం ముందుకొచ్చినందున రైతులపై పైసా భారం పడకుండా వారివాటాతో పాటు రాష్ట్ర ప్రభుత్వ వాటాను కూడా తమ ప్రభుత్వమే చెల్లిస్తుందన్నారు. అత్యంత పారదర్శకంగా నోటిఫై చేసిన పంటలను సాగుచేసి రైతులపై ఎలాంటి ఆర్థికభారం లేకుండా బీమా రక్షణ కల్పించేందుకు ప్రభుత్వం కృషిచేస్తుందని చెప్పారు. ఉచిత పంటల బీమా అమలుపై వివిధ రాష్ట్రాల వ్యవసాయశాఖ ఉన్నతాధికారులు అడిగిన ప్రశ్నలకు హరికిరణ్ బదులిచ్చారు. తమ రాష్ట్రాల్లో కూడా రైతులందరికీ వర్తించేలా పంటల బీమా అమలు చేసేందుకు కృషిచేస్తామని పలు రాష్ట్రాల అధికారులు పేర్కొన్నారు. సమావేశంలో వివిధ రాష్ట్రాల ఉన్నతాధికారులు, బ్యాంకులు, బీమా కంపెనీ ప్రతినిధులు పాల్గొన్నారు.



'అగ్ని ప్రైమ్' క్షిపణి పరీక్ష విజయవంతం

బాలాసోర్: దేశీయంగా అభివృద్ధి చేసిన కొత్త తరం మధ్య శ్రేణి బాలిస్టిక్ మిస్సైల్ 'అగ్ని ప్రైమ్' ప్రయోగ పరీక్ష విజయవంతమైంది. ఒడిశా తీరం అబ్దుల్ కలాం దీవిలోని మొబైల్ లాంచర్ నుంచి శుక్రవారం ఉదయం 9.45 గంటలకు ఈ పరీక్ష చేపట్టినట్లు రక్షణ పరిశోధన, అభివృద్ధి సంస్థ (డీఆర్‌డీవో) వెల్లడించింది. 1,000 కిలోమీటర్ల నుంచి 2,000 కిలోమీటర్ల దూరం వెళ్లగలిగే ఘన ఇంధనం కలిగిన ఈ మిస్సైల్ తాజా ప్రయోగంలో అన్ని రకాల పరామితులను చేరుకున్నట్లు ప్రకటించింది. వివిధ ప్రాంతాల్లో అమర్చిన రాడార్లు, టెలిమెట్రీ వ్యవస్థలు మిస్సైల్ నావిగేషన్‌ను ట్రాక్ చేసి, పర్యవేక్షించాయని వివరించింది. గత ఏడాది డిసెంబర్ 18వ తేదీన ఇక్కడే చేపట్టిన 'అగ్ని ప్రైమ్' ప్రయోగ పరీక్ష కూడా విజయవంతమైనట్లు డీఆర్‌డీవో పేర్కొంది.

తెలంగాణ

రామోజీపై భూకబ్జా కేసు నమోదు చేయాలి: సీపీఎం




రామోజీ ఫిలింసిటీలో పేదలకు ఇచ్చిన ఇళ్ల స్థలాలను పరిశీలిస్తున్న సీపీఎం నాయకులు

ఇబ్రహీంపట్నం రూరల్: నిరుపేదలకు ప్రభుత్వం ఇచ్చిన ఇళ్ల స్థలాలను కాజేసి, అడ్డగోలుగా అక్రమ నిర్మాణాలు చేపడుతున్న రామోజీ ఫిల్మ్ సిటీ యజమాని రామోజీరావుపై భూ కబ్జా కేసు నమోదు చేయాలని సీపీఎం డిమాండ్ చేసింది. రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం మండలంలో పరిధిలోని నాగన్‌పల్లి సర్వే నంబరు 189లో 2007లో దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి ప్రభుత్వం.. పేదలకు ఇళ్ల స్థలాలను పంపిణీ చేసింది. ఆ ఇళ్ల స్థలాలను, హద్దు రాళ్లను సీపీఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జాన్‌వెస్లీ నేతృత్వంలోని ప్రతినిధి బృందం శుక్రవారం పరిశీలించింది. అనంతరం జాన్‌వెస్లీ విలేకరులతో మాట్లాడుతూ.. పోరాటాల ద్వారా సాధించుకున్న ఇళ్ల స్థలాలను కబ్జా చేయడం సిగ్గుచేటన్నారు. ఫిలింసిటీలోని ప్రభుత్వ భూముల్లో 650 మందికి పైగా ఇళ్ల స్థలాలు ఇచ్చిందని, అక్కడ ఇళ్లను నిర్మించకుండా రామోజీరావు అడ్డుకుంటున్నారని జాన్‌వెస్లీ మండిపడ్డారు. రోడ్డుతో పాటు 70 ఎకరాల ప్రభుత్వ భూములను కబ్జా చేశాడన్నారు. ప్రభుత్వం, స్థానిక ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి రామోజీకి ఊడిగం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం, జిల్లా కలెక్టర్ స్పందించి అక్రమ నిర్మాణాలను నిలిపివేయాలని కోరారు. 60 గజాల్లో గుడిసెలు వేసుకుంటే పేదలపై కేసులు పెట్టే ప్రభుత్వాలు రామోజీని ఎందుకు అరెస్టు చేయడం లేదని ప్రశ్నించారు. ప్రజల ఇళ్ల స్థలాల్లో ఏర్పాటు చేసిన అక్రమ నిర్మాణాలను తొలగించాలని సీపీఎం జిల్లా కార్యదర్శి భాస్కర్ డిమాండ్ చేశారు. ప్రభుత్వం స్పందించకుంటే భూములను ఆక్రమించి, పొజిషన్ తీసుకుంటామని హెచ్చరించారు.

ప్లాస్టిక్ ఫ్లెక్సీల నిషేధం పటిష్టంగా అమలు

- వచ్చే నెల 1 నుంచి ఎక్కడా ప్లాస్టిక్ ఫ్లెక్సీలు లేకుండా గట్టి చర్యలు
- పట్టణాల్లో మున్సిపల్ కమిషనర్లు, గ్రామీణ ప్రాంతాల్లో జిల్లా కలెక్టర్లది బాధ్యత
- క్లాత్ బ్యానర్ల మెటీరియల్‌ను పరిశ్రమల శాఖ సమకూర్చాలి
- క్లాత్ ఫ్లెక్సీల తయారీకి ప్రింటింగ్ ప్రెస్‌లకు అవగాహన కల్పించాలి
- జిల్లా కలెక్టర్లకు, అధికార యంత్రాంగానికి సీఎస్ ఆదేశాలు

తయారీ, వినియోగం, దిగుమతి, రవాణాపై నిషేధం



సాక్షి, అమరావతి: రాష్ట్రంలో ప్లాస్టిక్ ఫ్లెక్సీల తయారీ, వినియోగం, దిగుమతిపై నిషేధాన్ని పటిష్టంగా అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి (సీఎస్) డాక్టర్ సమీర్ శర్మ జిల్లా కలెక్టర్లు, అధికార యంత్రాంగానికి స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ఇటీవల నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో వీటి నిషేధం అమలుకు తీసుకోవాల్సిన చర్యలపై జిల్లా కలెక్టర్లు, మున్సిపల్ కమిషనర్లకు కార్యాచరణ ప్రణాళికను వివరించారు. వచ్చే నెల 1 నుంచి ఎక్కడా ప్లాస్టిక్ ఫ్లెక్సీల వినియోగం ఉండకూడదని, అందుకోసం ఇప్పటి నుంచే కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని చెప్పారు. వీటి నిషేధాన్ని అమలు చేయాల్సిన బాధ్యత పట్టణ ప్రాంతాల్లో మున్సిపల్ కమిషనర్లదని, గ్రామీణ ప్రాంతాల్లో జిల్లా కలెక్టర్లదని

మిగతా 2వ పేజీలో ▶

క్లుప్తంగా

వైద్య శాఖలో ముగిసిన ఇంటర్వ్యూలు

సాక్షి, అమరావతి: వైద్య శాఖలోని డీఎంఈ, ఏపీవీవీపీల్లో అసిస్టెంట్ ప్రొఫెసర్, సివిల్ అసిస్టెంట్ సర్జన్ స్పెషలిస్ట్ (సీఏఎస్ఎస్) పోస్టుల భర్తీకి చేపట్టిన వాక్-ఇన్ ఇంటర్వ్యూలు శుక్రవారం ముగిశాయి. ఈ రెండు విభాగాల్లో 400కు పైగా స్పెషాలిటీ, సూపర్ స్పెషాలిటీ పోస్టుల భర్తీకి వైద్య శాఖ మూడు రోజుల పాటు నిర్వహించిన ఇంటర్వ్యూలకు మంచి స్పందన లభించింది. చివరి రోజైన శుక్రవారం డీఎంఈలో 66, ఏపీవీవీపీలో 90 పోస్టులు నోటిఫై చేశారు. డీఎంఈలో 227 మంది, ఏపీవీవీపీలో 181 మంది ఇంటర్వ్యూకు హాజరయ్యారు. వీరి దరఖాస్తులు పరిశీలించిన అనంతరం మెరిట్ జాబితా ఆధారంగా అభ్యర్థుల ఎంపిక చేపట్టి పోస్టింగ్‌లు ఇచ్చారు.

తొలి రెండు రోజుల్లో 276 పోస్టులు భర్తీ

తొలి రెండు రోజులు బుధ, గురువారాల్లో మొత్తం 276 పోస్టులు భర్తీ అయ్యాయి. డీఎంఈలో 22 స్పెషాలిటీ, 157 సూపర్ స్పెషాలిటీ పోస్టులు నోటిఫై చేయగా 69 భర్తీ అయ్యాయి. మరోవైపు ఏపీవీవీపీలో 10 స్పెషాలిటీల్లో 310 పోస్టులు నోటిఫై చేగా 207 పోస్టులు భర్తీ అయ్యాయి. అభ్యర్థులందరికీ పోస్టింగ్ ఉత్తర్వులు జారీ చేశారు.

న్యాయ సమీక్షకు 'స్మార్ట్ మీటర్లు'

- జ్యుడిషియల్ కమిషన్ వెబ్‌సైట్‌లో డాక్యుమెంట్లు
- ప్రజలు సూచనలు, అభ్యంతరాలు తెలపవచ్చు
- నవంబర్ 1వ తేదీ వరకు గడువు

సాక్షి, అమరావతి: ఆంధ్రప్రదేశ్‌లో స్మార్ట్ మీటర్ల టెండర్ల డాక్యుమెంట్లను శుక్రవారం న్యాయ సమీక్షకు పంపినట్లు ఏపీఈపీడీసీఎల్, ఎస్పీడీసీఎల్ సీఎండీ కె.సంతోషరావు, ఏపీసీపీడీసీఎల్ సీఎండీ జె.పద్మాజనార్దనరెడ్డి తెలిపారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన విద్యుత్ పంపిణీ పునర్వ్యవస్థీకరణ పథకం (ఆర్డీఎస్ఎస్)లో భాగంగా అడ్వాన్స్‌డ్ మీటరింగ్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ సర్వీస్ ప్రొవైడర్ (ఏఎంఐఎస్‌పీ) ద్వారా స్మార్ట్ మీటర్లు ఏర్పాటు చేస్తున్నట్లు వారు వెల్లడించారు. డిస్కంల పరిధిలో ఉన్న 33 కేవీ, 11 కేవీ ఫీడర్లు, డిస్ట్రిబ్యూషన్ ట్రాన్స్‌ఫార్మర్లు, అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లోని పాత మీటర్ల స్థానంలో స్మార్ట్ మీటర్ల ఏర్పాటు ప్రక్రియ కొనసాగుతోందని వివరించారు. వీటిని నిర్మాణం, నిర్వహణ పద్ధతిలో ఏర్పాటు చేయనున్నట్లు పేర్కొన్నారు. స్మార్ట్ మీటర్ల పనుల్లో పారదర్శకత కోసం ఈ డాక్యుమెంట్లను న్యాయ సమీక్షకు పంపినట్లు తెలిపారు. డాక్యుమెంట్లను జ్యుడిషియల్ కమిషన్ అధికారిక వెబ్‌సైట్ www.judicialpreview.ap.gov.in లో పొందుపరిచారని, ప్రజలు, వినియోగదారులు వారి సూచనలు, అభ్యంతరాలను నవంబరు 1వ తేదీ సాయంత్రం 5 గంటల లోగా ఆ వెబ్‌సైట్‌లో పొందుపరచాలని సీఎండీలు కోరారు.

ఆర్టీఐ రాష్ట్ర చీఫ్ కమిషనర్‌గా ఆర్ఎం బాషా

సాక్షి, అమరావతి: సమాచార హక్కు చట్టం రాష్ట్ర చీఫ్ కమిషనర్‌గా ఆర్. మహబూబ్ బాషా, స్టేట్ ఇన్ఫర్మేషన్ కమిషనర్‌గా శామ్యూల్ జోనాథన్‌ని నియమిస్తూ రాష్ట్ర ఇన్‌చార్జ్ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు. మూడేళ్లు లేదా వారికి 65 ఏళ్లు నిండే వరకు ఈ రెండింటిలో ఏది ముందు అయితే అంతవరకు పదవిలో కొనసాగుతారు. ప్రస్తుతం ఆర్టీఐ రాష్ట్ర ఇన్‌చార్జ్ చీఫ్ కమిషనర్‌గా ఉన్న రేపాల శ్రీనివాస రావును బాధ్యతలను బాషాకు అప్పగించాల్సిందిగా ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

చిట్‌ఫండ్ కంపెనీల్లో రిజిస్ట్రేషన్ల శాఖ తనిఖీలు

సాక్షి, అమరావతి: చిట్ ఫండ్ కంపెనీల నిర్వహణ, వ్యవహారాలపై ప్రజల నుంచి వస్తున్న ఫిర్యాదుల నేపథ్యంలో రాష్ట్రంలోని 12 ప్రాంతాల్లోని చిట్ ఫండ్ కంపెనీల్లో శుక్రవారం స్టాంపులు, రిజిస్ట్రేషన్ల శాఖ ఒకేసారి తనిఖీలు నిర్వహించింది. కర్నూలు, నంద్యాల, విశాఖ, భీమవరం, ఏలూరు, రాజమండ్రి, కాకినాడ, గుంటూరు, విజయవాడ, నెల్లూరు, తిరుపతి, శ్రీకాకుళం నగరాల్లోని చిట్‌ఫండ్ కంపెనీల్లో మొత్తం రికార్డులను అధికారుల బృందం క్షుణ్ణంగా పరిశీలించింది. ఈ సందర్భంగా స్టాంపులు, రిజిస్ట్రేషన్ల శాఖ కమిషనర్ అండ్ ఐజీ వి.రామకృష్ణ మాట్లాడుతూ రికార్డుల్లో ఏమైనా తేడాలు ఉన్నట్లు తేలితే సంబంధిత కంపెనీలపై కఠిన చర్యలు తీసుకుంటామని చెప్పారు. తనిఖీ బృందాల్లో రిజిస్ట్రేషన్ల శాఖతోపాటు ఇతర శాఖల ఉద్యోగులను కూడా ఏర్పాటు చేసినట్లు వివరించారు.

మెడికల్ కోర్సులకు 10,993 మంది దరఖాస్తు

సాక్షి, అమరావతి: ఎంబీబీఎస్, బీడీఎస్, ఆయుష్ యూజీ కోర్సుల్లో 2022–23 విద్యా సంవత్సరానికి కన్వీనర్ కోటా ప్రవేశాల కోసం 10,993 మంది విద్యార్థులు దరఖాస్తు చేసుకున్నారు. గురువారంతో దరఖాస్తుల తుది గడువు ముగిసింది. ఈ క్రమంలో దరఖాస్తు చేసుకున్న విద్యార్థుల వివరాలను శుక్రవారం ఎన్టీఆర్ ఆరోగ్య విశ్వవిద్యాలయం ప్రకటించింది. దరఖాస్తుల పరిశీలిన అనంతరం మెరిట్ జాబితాలను విడుదల చేయనున్నారు. గతేడాది ప్రవేశాల కోసం 14వేల మంది వరకూ విద్యార్థులు దరఖాస్తు చేసుకున్నారు. గతేడాదితో పోలిస్తే ఈ ఏడాది దరఖాస్తు చేసుకున్న విద్యార్థుల సంఖ్య తగ్గింది.

ఆటకు ఆహ్వానం

రాష్ట్రంలో మెగా క్రీడాటోర్నీకి శాప్ శ్రీకారం

- జగనన్న క్రీడాసంబరాల పేరుతో నాలుగు క్రీడాంశాల్లో పోటీలు
- రూ.50.24 లక్షల విలువైన నగదు బహుమతులు
- తొలిసారిగా ఓడినవారికీ నగదు ప్రోత్సాహకాలు
- కబడ్డీ, వాలీబాల్, క్రికెట్, బ్యాడ్మింటన్ పోటీలకు ఎంట్రీల ఆహ్వానం
- తమ నియోజకవర్గాల జట్ల ఎంపికపై ఎమ్మెల్యేల ఆసక్తి
- జగనన్న స్పోర్ట్స్ క్లబ్‌లలో నమోదైనవారే అర్హులు
- సీఎం జగన్ పుట్టినరోజు డిసెంబర్ 21న అట్టహాసంగా ఫైనల్స్



సాక్షి, అమరావతి: రాష్ట్రవ్యాప్తంగా మెగా స్పోర్ట్స్ టోర్నీకి ఆంధ్రప్రదేశ్ క్రీడా ప్రాధికార సంస్థ (శాప్) శ్రీకారం చుట్టింది. నియోజకవర్గస్థాయి నుంచి 'జగనన్న క్రీడా సంబరాలు–2022' పేరుతో పోటీలు నిర్వహించనుంది. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పుట్టినరోజును పురస్కరించుకుని నాలుగు క్రీడాంశాల్లో రూ.50.24 లక్షల నగదు బహుమతులతో పోటీల నిర్వహణకు ఏర్పాట్లు చేస్తోంది. కబడ్డీ, వాలీబాల్, బ్యాడ్మింటన్ (సింగిల్స్, డబుల్స్)లో పురుషులు, మహిళలు, మెన్స్ క్రికెట్ పోటీలకు ఎంట్రీలను ఆహ్వానిస్తోంది. ఈ టోర్నీలో 15వేల మందికిపైగా క్రీడాకారులు పోటీపడనున్నట్టు అంచనా వేస్తోంది. గ్రామస్థాయి నుంచి క్రీడలను ప్రోత్సహించే ఉద్దేశంతో శాప్ జగనన్న స్పోర్ట్స్ క్లబ్‌లను ఏర్పాటు చేసింది. వాటిలో నమోదైన క్రీడాకారులకు మాత్రమే ఈ మెగా టోర్నీలో పాల్గొనే అవకాశం కల్పిస్తోంది.

నాలుగు జోన్లు..

టోర్నీలో భాగంగా 26 జిల్లాలను నాలుగు జోన్లుగా విభజించింది. తొలుత 175 నియోజకవర్గాల స్థాయిలో జట్లను ఎంపిక చేసి జిల్లాస్థాయి పోటీలు నిర్వహిస్తుంది. అనంతరం జోనల్‌స్థాయి పోటీల్లో ప్రథమ, ద్వితీయ స్థానాల్లో నిలిచిన నియోజకవర్గ జట్లను రాష్ట్ర పోటీలకు పంపనుంది. నవంబర్ 10వ తేదీలోగా స్పోర్ట్స్ క్లబ్ యాప్‌లో నియోజకవర్గ జట్లు వివరాలను నమోదు చేసుకోవాలి. నవంబర్ 30లోగా జిల్లా, డిసెంబర్ 10లోగా జోనల్‌స్థాయి పోటీలు ముగించేలా ప్రణాళిక సిద్ధం చేసింది. విజయవాడలో డిసెంబర్ 21న ఫైనల్స్‌ను అట్టహాసంగా నిర్వహించనుంది. బ్యాడ్మింటన్‌ను జోనల్‌స్థాయిలో ఓపెన్ టోర్నీగా చేపట్టనుంది. ఇందులో సింగిల్స్‌లో రూ.200, డబుల్స్‌లో రూ.300 ఎంట్రీ ఫీజుతో నవంబర్ 20 వరకు పేర్లు నమోదు చేసుకోవాలని సూచించింది. మిగిలిన క్రీడలకు ఉచిత ఎంట్రీలు కల్పిస్తూ క్రీడాకారులకు వయసు 17 ఏళ్లకు పైగా ఉండాలని నిర్దేశించింది.

నియోజకవర్గాల మధ్య హోరాహోరీ పోరు

శాప్ మెగా స్పోర్ట్స్ టోర్నీ 175 నియోజకవర్గాల మధ్య హోరాహోరీ పోరుకు వేదికకానుంది. తొలిసారిగా నియోజకవర్గాల పేరుతోనే రాష్ట్రస్థాయి పోటీలు జరపనుండటం విశేషం. ఈ క్రమంలోనే ఎమ్మెల్యేలు తమ నియోజకవర్గ జట్లను గెలిపించుకునేందుకు ప్రతిభగల క్రీడాకారులను ఎంపిక చేయడంపై దృష్టి సారిస్తున్నారు. ఇందులో భాగంగానే తమ పరిధిలోని క్రీడాకారులతో స్పోర్ట్స్ క్లబ్స్ ఏర్పాటు చేయిస్తున్నారు.

రాష్ట్ర స్థాయి పోటీల్లో నగదు ప్రోత్సాహకాలు ఇలా..

- కబడ్డీ పురుష, మహిళా జట్ల విజేతలకు రూ.5 లక్షల చొప్పున, ద్వితీయ బహుమతిగా రూ.3 లక్షల చొప్పున, సెమీ ఫైనల్స్‌లో ఓడిన (మెన్ 2, ఉమెన్ 2) జట్లకు రూ.లక్ష చొప్పున, క్వార్టర్ ఫైనల్స్‌లో ఓడిన జట్ల (పురుషులు 4, మహిళలు 4)కు రూ.5 వేల చొప్పున మొత్తం రూ.20.40 లక్షలు బహుమతిగా ఇస్తారు.
- వాలీబాల్ పురుష, మహిళా జట్ల విజేతలకు రూ.3 లక్షల చొప్పున, ద్వితీయ బహుమతిగా రూ.1.50 లక్షల చొప్పున, సెమీ ఫైనల్స్‌లో ఓడిన (మెన్ 2, ఉమెన్ 2) జట్లకు రూ.50 వేల చొప్పున, క్వార్టర్ ఫైనల్స్‌లో ఓడిన జట్ల (పురుషులు 4, మహిళలు 4)కు రూ.5 వేల చొప్పున మొత్తం రూ.11.40 లక్షలు ఇస్తారు.
- బ్యాడ్మింటన్ సింగిల్స్, డబుల్స్‌లో పురుషులు, మహిళల విజేతలకు రూ.లక్ష చొప్పున, ద్వితీయ స్థానాలకు రూ.50 వేలు చొప్పున, సెమీ ఫైనల్స్‌లో ఓడిన (మెన్ 2, ఉమెన్ 2) వారికి రూ.25 వేల చొప్పున, సింగిల్స్ క్వార్టర్ ఫైనల్స్‌లో ఓడిన (పురుషులు 4, మహిళలు 4) వారికి రూ.వెయ్యి చొప్పున, డబుల్స్ క్వార్టర్ ఫైనల్స్‌లో ఓడిన వారికి రూ.2 వేల చొప్పున మొత్తం రూ.8.24 లక్షలు ఇస్తారు.
- క్రికెట్ విజేత జట్టుకు రూ.5 లక్షలు, ద్వితీయ బహుమతిగా రూ.3 లక్షలు, సెమీ ఫైనల్స్‌లో ఓడిన రెండు జట్లకు రూ.లక్ష చొప్పున, క్వార్టర్ ఫైనల్స్‌లో ఓడిన నాలుగు జట్లకు రూ.5 వేల చొప్పున మొత్తం రూ.10.20 లక్షలు ఇస్తారు.

ఓడిన వారికీ నగదు బహుమతులు

రాష్ట్రంలో స్పోర్ట్స్ క్లబ్‌లను ప్రోత్సహించే దిశగా మెగా టోర్నీ ఏర్పాటు చేశాం. సీఎం జగన్ పుట్టినరోజు సందర్భంగా నాలుగు క్రీడాంశాల్లో పోటీలు పెడుతున్నాం. తొలిసారిగా నియోజకవర్గాల వారీగా రాష్ట్రస్థాయి టోర్నీ జరగనుంది. స్పోర్ట్స్ క్లబ్ యాప్ ద్వారానే ఎంట్రీలను నమోదు చేస్తున్నాం. ఎన్నడూ లేని విధంగా క్వార్టర్ ఫైనల్స్ వరకు వచ్చి నిష్క్రమించిన వారికి కూడా నగదు బహుమతులు అందజేస్తున్నాం. మరోవైపు జట్టు ఎంపికల కోసం శాప్ ప్రతి నియోజకవర్గానికి స్పోర్ట్స్ కన్వీనర్‌ను నియమిస్తుంది.

– ఎస్.ప్రభాకర్‌రెడ్డి, శాప్ ఎండీ

జూన్‌లో కుప్పానికి హంద్రీ-నీవా జలాలు

▶ మొదటి పేజీ తరువాయి

నిర్మాణ ప్రాంతంలో కోతకు గురైన ప్రాంతం(అగాధాలు), డయాఫ్రమ్‌వాల్ పటిష్టతను తేల్చడం, ఆ తర్వాత ఈసీఆర్ఎఫ్ పనులు చేపట్టే ప్రణాళికపై అధికారులతో చర్చించారు. ఇప్పటికీ గోదావరిలో వరద కొనసాగుతోందని అధికారులు తెలిపారు. ఈ రోజు కూడా గోదావరిలో 2.50 లక్షల క్యూసెక్కుల ప్రవాహం వస్తోందన్నారు. ఈసీఆర్ఎఫ్ డ్యాంలో ఎలాంటి పనులు చేపట్టాలన్నా తొలుత కోతకు గురైన ప్రాంతాన్ని పూడ్చేందుకు పరీక్షలు, వాటిలో వెల్లడైన అంశాల ఆధారంగా సీడబ్ల్యూసీ డిజైన్లు ఖరారు చేస్తేగానీ చేపట్టమలేమన్నారు. కోతకు గురైన ప్రాంతాన్ని పూడ్చటానికి, డయాఫ్రం వాల్ పటిష్టతపై నిర్ధారణల కోసం సీడబ్ల్యూసీ సూచించిన మేరకు పరీక్షలను నవంబర్ మధ్యలో ప్రారంభిస్తామన్నారు. వాటి తుది ఫలితాలు డిసెంబరు ఆఖరుకు వచ్చే అవకాశం ఉందన్నారు. ఆ ఫలితాల ఆధారంగా కోతకు గురైన ప్రాంతం పూడ్చివేత విధానం, డిజైన్లను సీడబ్ల్యూసీ ఖరారు చేస్తుందన్నారు. పరీక్షల్లో వెల్లడయ్యే ఫలితాల ఆధారంగా డయాఫ్రమ్ వాల్‌పై సీడబ్ల్యూసీ ఒక నిర్ణయం తీసుకుంటుందన్నారు. ఈ పరీక్షలు చేస్తున్న సమయంలోనే దిగువ కాఫర్ డ్యామ్‌ను పూర్తి చేస్తామని అధికారులు వివరించారు. దిగువ కాఫర్ డ్యాం పూర్తి కాగానే.. ఎగువ, దిగువ కాఫర్ డ్యామ్‌ల మధ్య నిల్వ ఉన్న నీటిని తోడివేసి సీడబ్ల్యూసీ ఖరారు చేసిన డిజైన్ల మేరకు ఈసీఆర్ఎఫ్ పనులు ప్రారంభిస్తామన్నారు. ఆలోగా 41.15 మీటర్ల కాంటూర్ పరిధిలోని నిర్వాసితులకు పునరావాసం కల్పించడంపై దృష్టి పెట్టాలని సీఎం జగన్ ఆదేశించారు.

గోదావరికి రెండో అతి పెద్ద వరద ప్రవాహం

గోదావరిలో వరద ప్రవాహం నిరంతరం కొనసాగుతోందని అధికారులు తెలిపారు. 1990 తర్వాత అత్యధికంగా ఈ ఏడాది గోదావరికి అతి పెద్ద వరద ప్రవాహం వచ్చిందన్నారు. ఈ ఏడాది జూలై 18న అత్యధికంగా 25.92 లక్షల క్యూసెక్కుల వరద వచ్చిందన్నారు. ఇప్పటికీ రెండున్నర లక్షల క్యూసెక్కులకు పైగా వరద కొనసాగుతోందన్నారు. ధవళేశ్వరం బ్యారేజీకి 1990లో 355 రోజుల పాటు ప్రవాహం రాగా 7,092 టీఎంసీల గోదావరి జలాలు సముద్రంలో కలిశాయన్నారు. ఈ ఏడాది ధవళేశ్వరం బ్యారేజీకి 136 రోజుల పాటు వరద ప్రవాహంతో 6,010 టీఎంసీలు సముద్రంలో కలిశాయన్నారు. ప్రకాశం బ్యారేజ్ నుంచి 1,164.10 టీఎంసీలు, గొట్టా బ్యారేజ్ నుంచి 119.2 టీఎంసీలు, నారాయణపురం ఆనకట్ట నుంచి 34.8 టీఎంసీలు, నెల్లూరు బ్యారేజ్ నుంచి 92.41 టీఎంసీలు ఇప్పటిదాకా కడలిలో కలిశాయని అధికారులు వెల్లడించారు. నదుల్లో వరద ప్రవాహం కొనసాగుతోందని, రిజర్వాయర్లలో 90 శాతాన్ని నీటిని నిల్వ చేసి ఆయకట్టుకు నీళ్లందిస్తున్నామన్నారు. వరదను సమర్థంగా నియంత్రిస్తూ ఆయకట్టుకు నీటిని అందించి రైతులకు ప్రాజెక్టుల ఫలాలు అందించాలని సీఎం జగన్ సూచించారు.

ఎత్తిపోతల నిర్వహణపై ప్రత్యేక దృష్టి

ఆంధ్రప్రదేశ్ నీటిపారుదల అభివృద్ధి సంస్థ (ఏపీఎస్ఐడీసీ) పరిధిలోని ఎత్తిపోతల పథకాలు ఏళ్ల తరబడి నిర్వహణ సరిగ్గా లేక మూలనపడుతున్నాయని అధికారులు పేర్కొనగా నిర్వహణపై ఎస్‌వోపీ (నిర్దిష్ట నిర్వహణ ప్రణాళిక)లు రూపొందించాలని సీఎం జగన్ ఆదేశించారు. సంబంధిత ఎత్తిపోతల పథకాల పరిధిలో రైతులతో కమిటీలు ఏర్పాటు చేసి వారి పర్యవేక్షణలో నిర్వహించడంపై కసరత్తు చేయాలని సూచించారు. కర్ణాటక, మహారాష్ట్రతోపాటు వివిధ రాష్ట్రాల్లో ఎత్తిపోతల నిర్వహణకు అమలు చేస్తున్న విధానాలపై అధ్యయనం చేసి మెరుగైన పద్ధతి రూపొందించాలన్నారు. ఈ పథకాల నిర్వహణకు ప్రభుత్వం నుంచి కార్పస్ ఫండ్ ఏర్పాటు చేయాలన్నారు. కరెంట్ బిల్లులను ప్రభుత్వమే చెల్లిస్తున్నందున రైతుల పర్యవేక్షణలో ఎత్తిపోతలను సమర్థంగా నిర్వహించేలా అవగాహన కల్పించి శిక్షణకు తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. జలవనరులశాఖ మంత్రి అంబటి రాంబాబు, ముఖ్య కార్యదర్శి శశిభూషణ్ కుమార్, ఈఎన్‌సీ సి.నారాయణరెడ్డి, వివిధ ప్రాజెక్టుల సీఈలు ఈ సమీక్షకు హాజరయ్యారు.

సాంకేతిక విద్యలో ఏపీ స్ఫూర్తిదాయకం

తమిళనాడు అధికారుల బృందం ప్రశంసలు

సాక్షి, అమరావతి: సాంకేతిక విద్యలో ఆంధ్రప్రదేశ్ స్ఫూర్తిదాయకమని తమిళనాడు అధికారుల బృందం ప్రశంసించింది. ఈ మేరకు ఆ రాష్ట్ర సాంకేతిక విద్యా శాఖ అదనపు సంచాలకులు తిరు కె.ప్రభాకరన్ నేతృత్వంలో 9 మంది అధికారుల బృందం గురు, శుక్రవారాల్లో రాష్ట్రంలో వివిధ ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలను సందర్శించింది. వర్చువల్ తరగతి గదులు, పరిశ్రమలతో అనుసంధానమైన సమీకృత బోధన పద్ధతుల అమలు తీరును పరిశీలించిన బృందం సంతోషం వ్యక్తం చేసింది. విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలను నిరంతరం పరిశీలించేందుకు అమలు చేస్తున్న వ్యక్తిగత పర్యవేక్షణ గురించి రాష్ట్ర సాంకేతిక విద్యాశాఖ సంచాలకురాలు చదలవాడ నాగరాణి బృందానికి వివరించారు. అలాగే ముఖ గుర్తింపు హాజరు విధానం అమలు చేయడం వల్ల విద్యార్థుల్లో, అధ్యాపకుల్లో జవాబుదారీతనం పెరిగిందన్నారు. తద్వారా వారికి ఉత్తమమైన విద్యను అందిచడం సాధ్యపడుతుందని తెలిపారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మార్గనిర్దేశకత్వంలో సాంకేతిక విద్యలో తమ ప్రభుత్వం నూతన విధానాలను అనుసరిస్తోందని బృందానికి వివరించారు. ఈ స్ఫూర్తిదాయక విధానాలు అనుసరణీయమన్న తమిళనాడు అధికారుల బృందం తమ రాష్ట్రంలో కూడా వీటి అమలుకు చర్యలు చేపడతామన్నారు. ఈ మేరకు సాంకేతిక విద్యా శాఖ కార్యాలయంలో చదలవాడ నాగరాణి, కార్యదర్శి కె.విజయభాస్కర్‌తో ప్రత్యేకంగా తమిళనాడు అధికారులు సమావేశమయ్యారు. ఏపీలో అమలు చేస్తున్న నూతన విధానాలతోపాటు అత్యాధునిక పద్ధతులతో, పారదర్శకంగా సాగుతున్న మూల్యాంకన విధానాలను తెలుసుకున్నారు.

ఆలయ ఆర్థిక అధికారాల వికేంద్రీకరణ

స్థాయిని బట్టి రూ.10 వేల నుంచి రూ.2 లక్షల వరకు ఈవో స్థాయిలోనే ఖర్చులకు అనుమతి

- ఇప్పటి వరకు ప్రతి రూపాయికీ కమిషనర్ అనుమతి పొందాల్సిందే
- కొన్ని అధికారాలను బదలాయిస్తూ దేవదాయ శాఖ కమిషనర్ ఉత్తర్వులు జారీ

సాక్షి, అమరావతి: ఆలయాల స్థాయిని బట్టి రూ.10 వేల నుంచి రూ.2 లక్షల వరకు పెట్టే ఖర్చులపై పూర్తి అధికారాలను ఆయా ఆలయాల ఈఓలకే అప్పగించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు దేవదాయ శాఖ కమిషనర్ హరి జవహర్‌లాల్ శుక్రవారం ఉత్తర్వులు జారీచేశారు. ఇప్పటివరకు ఏడాదికి రూ.కోటికి పైగా ఆదాయం ఉండే ఆలయాల్లో ప్రతీ ఖర్చునీ ఆయా ఆలయాల ఈఓలు ముందుగా దేవదాయశాఖ కమిషనర్‌కు తెలియజేసి, అక్కడ నుంచి అనుమతి తీసుకున్న తర్వాత వాటిని చేపట్టాల్సి ఉంటుంది. రూ.25 లక్షలు– రూ.కోటి మధ్య ఆదాయం ఉండే ఆలయాలైతే ప్రాంతీయ జాయింట్ కమిషనర్లు (ఆర్‌జేసీ).. రూ. 2 లక్షలు నుంచి రూ.25 లక్షల మధ్య వార్షికాదాయం ఉండే 6 (బీ) కేటగిరి ఆలయాలైతే స్థానిక డిప్యూటీ కమిషనర్లు.. రూ. 2 లక్షలలోపు ఆదాయం ఉండే ఆలయాలైతే ఆయా జిల్లాల దేవదాయ శాఖ అధికారుల నుంచి అనుమతులు పొందాల్సి ఉండేది. అయితే.. ఇప్పుడు ఆర్‌జేసీ స్థాయి అధికారి ఈఓగా పనిచేసే ఎనిమిది పెద్ద ఆలయాలలో రూ. 2 లక్షల వరకు చిల్లర మల్లర ఖర్చులకు ఆ ఆలయ ఈఓకే పూర్తి అధికారాలు కల్పించారు. కనీసం ఏడాదికి ఒకమారు మాత్రమే అనుమతులు పొందాల్సిన (నాన్-రికరింగ్ ఎక్స్‌పెండించర్) టెండర్ల ప్రక్రియలో సరుకుల కొనుగోళ్లకు సంబంధించిన వాటి విషయంలో గరిష్ఠంగా రూ. 20 లక్షల వరకు అనుమతి అధికారాలు ఆ ఆలయ ఈఓలకే అప్పగించారు. అలాగే..

- డిప్యూటీ కమిషనర్ స్థాయి అధికారి ఈఓగా పనిచేసే ఆలయాలలో రూ.లక్ష వరకు.. కనీసం ఏడాదికి ఒకమారు మాత్రమే పెట్టే ఖర్చులకు సంబంధించి రూ.10 లక్షల వరకు ఆయా ఆలయ ఈఓలకే అనుమతి అధికారం కల్పించారు.
- అసిస్టెంట్ కమిషనర్ స్థాయి అధికారి ఈఓగా పనిచేసే ఆలయాల్లో రూ.50 వేల వరకు, కనీసం ఏడాదికి ఒకమారు వచ్చే ఖర్చులైతే రూ.5 లక్షల వరకు ఆ ఆలయాల ఈఓలకే అధికారమిచ్చారు.
- ఇతర గ్రేడ్–1, 2, 3 ఈఓ స్థాయి అధికారులు పనిచేసే ఆలయాల్లో రూ.10 వేల వరకు చిల్లర ఖర్చులు, కనీసం ఏడాదికి ఒకమారు వచ్చే ఖర్చులైతే రూ. లక్ష వరకు ఈఓ స్థాయిలోనే అనుమతి అధికారాలు కల్పించారు.
- ఇక అన్ని రకాల ఆలయాల్లో.. ఈఓకి కల్పించిన అధికారానికి మించి (రూ.2 లక్షల వరకు) నిర్వహించే ఖర్చులకు దేవదాయ శాఖ కమిషనర్ కార్యాలయంలో పనిచేసే అడిషనల్ కమిషనర్ (ఏడీసీ) అనుమతించాల్సి ఉంటుంది. కనీసం ఏడాదికి ఒకమారు మాత్రమే తలెత్తే ఖర్చులైతే రూ.25 లక్షల వరకు ఏడీసీనే అనుమతి తెలిపితే సరిపోతుంది.
- అన్ని రకాల ఆలయాల్లో రూ.2 లక్షలు మించిన ఖర్చులు, కనీసం ఏడాదికి ఒక మారు నిర్ణయం తీసుకునే టెండర్ల ద్వారా కొనుగోళ్లకు సంబంధించి రూ. 25 లక్షలకు మించిన ఖర్చులకు ఇప్పుడు కూడా దేవదాయ శాఖ కమిషనర్ అనుమతి పొందాల్సి ఉంటుంది.
- టెండరు లేదా బహిరంగ వేలం విధానంలో నిర్వహించే ఖర్చులకు సంబంధించిన వాటికి మాత్రమే ఈ అధికారాలు కల్పిస్తున్నట్లు దేవదాయ శాఖ కమిషనర్ హరిజవహర్‌లాల్ పేర్కొన్నారు.
- ఇతర ఖర్చుల వ్యవహారంలో అయితే పాత పద్ధతి మాదిరిగానే సంబంధిత ఉన్నతాధికారుల నుంచి ముందస్తు అనుమతులు పొందాల్సి ఉంటుంది.

ధర్మరథాల స్థానంలో విద్యుత్ బస్సులు

- తిరుమలలో పర్యావరణ పరిరక్షణలో మరో ముందడుగు



ఎలక్ట్రిక్ బస్సు వద్ద టీటీడీ చైర్మన్ వైవీ సుబ్బారెడ్డి, అధికారులు

తిరుమల/తిరుపతి తుడా: తిరుమల పవిత్రత, పర్యావరణ పరిరక్షణలో టీటీడీ మరో ముందడుగు వేసింది. తిరుమలలో భక్తుల కోసం నడుపుతున్న ధర్మ రథాల (ఉచిత బస్సుల) స్థానంలో విద్యుత్ బస్సులు నడిపేందుకు ఏర్పాట్లు చేసింది. టీటీడీ చైర్మన్ వైవీ సుబ్బారెడ్డి తిరుమల అన్నమయ్య భవనంలో శుక్రవారం ఒలెక్ట్రా కంపెనీ ప్రతినిధులు, ఆర్టీసీ, టీటీడీ అధికారులతో సమావేశం నిర్వహించారు. అనంతరం వైవీ సుబ్బారెడ్డి మీడియాతో మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు తిరుమలను కాలుష్య రహిత పుణ్యక్షేత్రంగా తీర్చిదిద్దడానికి చర్యలు తీసుకున్నట్లు చెప్పారు. ధర్మరథాల స్థానంలో విద్యుత్ బస్సులు నడిపేందుకు 10 బస్సులు విరాళంగా ఇవ్వాలని ఒలెక్ట్రా కంపెనీ అధినేత కృష్ణారెడ్డిని కోరానని, సుమారు రూ.15 కోట్ల విలువ చేసే బస్సులను విరాళంగా ఇచ్చేందుకు ముందుకు రావడం సంతోషకరమన్నారు. అలాగే తిరుమలలో తిరిగే ట్యాక్సీలు, ఇతర అద్దె వాహనాల స్థానంలో టీటీడీ సహకారంతో బ్యాంకు రుణాలు ఇప్పించి విద్యుత్ వాహనాలు ఏర్పాటు చేస్తామన్నారు. ఒలెక్ట్రా కంపెనీ సీఎండీ ప్రదీప్, ఆర్టీసీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ గోపీనాథ్ రెడ్డి, జిల్లా ప్రజా రవాణా అధికారి చెంగల్‌రెడ్డి, టీటీడీ రవాణా విభాగం జీఎం శేషారెడ్డి, తిరుమల డిపో మేనేజర్ విశ్వనాథ్ తదితరులు పాల్గొన్నారు.

స్విమ్స్‌లో గ్యాస్ట్రో ఎంట్రాలజీ ప్రత్యేక విభాగం ప్రారంభం

తిరుపతి స్విమ్స్ ఆస్పత్రిలో రూ.6.41 కోట్లతో ఏర్పాటు చేసిన గ్యాస్ట్రో ఎంట్రాలజీ విభాగాన్ని డిప్యూటీ సీఎం నారాయణస్వామి, ఎమ్మెల్యేలు భూమన కరుణాకర్ రెడ్డి, చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి, తిరుపతి ఎంపీ డాక్టర్ మద్దెల గురుమూర్తి, మేయర్ శిరీషతో కలిసి టీటీడీ చైర్మన్ వైవీ సుబ్బారెడ్డి శుక్రవారం ప్రారంభించారు. ఓపీ, ఓటీ, ఐసీయూ, వార్డులు ఒకే చోట ఉండేలా ఏర్పాట్లుచేశారు. స్విమ్స్‌లో లివర్ ట్రాన్స్ ప్లాంటేషన్ త్వరలో అందుబాటులోకి రానుందని సుబ్బారెడ్డి చెప్పారు. టీటీడీ జేఈవో వీరబ్రహ్మం, స్విమ్స్ డైరెక్టర్ డాక్టర్ వెంగమ్మ, సూపరింటెండెంట్ డాక్టర్ రామ్ పాల్గొన్నారు.

నేటి నుంచి ఏపీపీజీసెట్ అడ్మిషన్ల కౌన్సెలింగ్

సాక్షి, అమరావతి : రాష్ట్రంలోని వివిధ యూనివర్సిటీలు, వాటి పరిధిలోని ప్రభుత్వ, ఎయిడెడ్, ప్రైవేటు, మైనార్టీ పీజీ కాలేజీల్లోని మొదటి సంవత్సరం పోస్టు గ్రాడ్యుయేషన్ కోర్సుల్లో ప్రవేశానికి సంబంధించిన అడ్మిషన్ల కౌన్సెలింగ్ శనివారం నుంచి ప్రారంభం కానుంది. ఈ మేరకు కన్వీనర్, ఉన్నత విద్యా మండలి కార్యదర్శి వై.నజీర్‌అహమ్మద్ ఓ ప్రకటన విడుదల చేశారు. ఏపీ పీజీసెట్‌లో అర్హత సాధించిన వారికి ఎంఏ, ఎంకాం, ఎమ్మెస్సీ, ఎంసీజే, ఎంజేఎంసీ, మాస్టర్ ఇన్ లైబ్రరీసైన్స్, ఎంఈడీ, ఎంపీఈడీ, ఎమ్మెస్సీ టెక్నాలజీ కోర్సుల్లో అడ్మిషన్లు ఇస్తారు.

షెడ్యూల్ ఇలా

వెబ్ కౌన్సెలింగ్ రిజిస్ట్రేషన్లు	అక్టోబర్ 22 నుంచి 29వరకు
ఆన్‌లైన్ సర్టిఫికేషన్ల పరిశీలన	అక్టోబర్ 22 నుంచి 30వరకు
ప్రత్యేక కేటగిరీ అభ్యర్థుల సర్టిఫికేషన్ల పరిశీలన అక్టోబర్ 26 నుంచి 28వరకు (ఈ పరిశీలన నాగార్జున వర్సిటీ హెల్ప్‌లైన్ కేంద్రంలో జరుగుతుంది)	
వెబ్ ఆప్షన్ల నమోదు	అక్టోబర్ 30 నుంచి నవంబర్ 3 వరకు
వెబ్ ఆప్షన్ల సవరణ	నవంబర్ 3
సీట్ల కేటాయింపు	నవంబర్ 5
కాలేజీల్లో చేరికలు	నవంబర్ 7 నుంచి 10 వరకు
తరగతులు ప్రారంభం	నవంబర్ 9 నుంచి

ప్లాస్టిక్ ఫ్లెక్సీల నిషేధం పటిష్టంగా అమలు

▶ మొదటి పేజీ తరువాయి

తెలిపారు. సీఎస్ ఆదేశాలు ఇలా ఉన్నాయి.

- ప్లాస్టిక్‌ఫ్లెక్సీల నిషేధానికి ద్విముఖ వ్యూహాన్ని అమలు చేయాలి. డిమాండ్‌కు తగినంతగా క్లాత్ బ్యానర్లను సరఫరా చేయాలి. ప్లాస్టిక్ ఫ్లెక్సీల మెటీరియల్ సరఫరాను, ప్రింటింగ్‌పై నిషేధాన్ని సమర్థంగా అమలుచేయాలి. ప్రింటర్లతో సహా ప్లాస్టిక్ బ్యానర్ల సరఫరా గొలుసును నిర్ధారించడం ద్వారా నిషేధాన్ని సమర్థంగా అమలు చేయాలి.
- రాష్ట్రస్థాయిలో అన్ని రకాల ప్లాస్టిక్ ఫ్లెక్సీల తయారీ, వాటి మెటీరియల్ దిగుమతిపై నిషేధాన్ని అమలు చేయాల్సిన బాధ్యత రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలిది
- పట్టణ ప్రాంతాల్లో వీటి వినియోగం, ప్రదర్శన, రవాణాపై నిషేధాన్ని మున్సిపల్ కమిషనర్లు పటిష్టంగా అమలు చేయాలి. గ్రామీణ ప్రాంతాల్లో ఈ బాధ్యత జిల్లా కలెక్టర్లు, జిల్లా అధికార యంత్రాంగానిది.
- గ్రామ, వార్డు సచివాలయాల స్థాయిలో నిషేధాన్ని కఠినంగా అమలు చేయడంలో పారిశుధ్య, పర్యావరణ కార్యదర్శి, వార్డు కార్యదర్శి, పంచాయతీ కార్యదర్శి, గ్రామ కార్యదర్శి సేవలను వినియోగించుకోవాలి.
- వీటికి ప్రత్యామ్నాయంగా సరిపడినంత క్లాత్ బ్యానర్ల మెటీరియల్ అందుబాటులో ఉంచే బాధ్యత రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్య శాఖది
- ప్లాస్టిక్ ఫ్లెక్సీ బ్యానర్ల నిషేధానికి సంబంధించి ప్రింటర్లకు నోటీసులు జారీ చేసేలా క్షేత్రస్థాయి సిబ్బందికి కాలుష్య నియంత్రణ మండలి ఆదేశాలు జారీ చేయాలి. అధికార యంత్రాంగంతో కలిసి ప్రింటర్లతో సమావేశాలను ఏర్పాటు చేసి అవగాహన కల్పించాలి.
- రాష్ట్రంలోని 1300 ఫ్లెక్సీ ప్రింటింగ్ ప్రెస్‌ల్లో 30 నుంచి 40 శాతం ప్రింటర్లకు క్లాత్ బ్యానర్ల తయారీకి అనుమతినివ్వాలి. మిగిలిన వారు క్లాత్ బ్యానర్ల ప్రింటింగ్‌కు అనుగుణంగా మార్పులు చేసుకోవాలి. రాష్ట్రంలో దాదాపు 6,500 మంది ఈ ప్రెస్‌లలో పనిచేస్తున్నారు. రోజుకు 100 నుంచి 150 టన్నుల ప్లాస్టిక్ ఫ్లెక్సీలను రూపొందిస్తున్నారు. వీరందరికీ ప్లాస్టిక్ ఫ్లెక్సీలపై నిషేధం, క్లాత్ బ్యానర్ల తయారీపై అవగాహన కల్పించాలి. వారికి అవసరమైన నైపుణ్య కార్యక్రమాలను అందించాలి.

ఆంధ్రాలో ముగిసిన భారత్ జోడో యాత్ర

- 4 రోజులు.. 102 కి.మీ. మేర రాహుల్ పాదయాత్ర
- సరిహద్దు గ్రామం మాధవరం నుంచి మళ్లీ కర్ణాటకలోకి...



మంత్రాలయం నుంచి మొదలైన పాదయాత్రలో రాహుల్‌గాంధీ

మంత్రాలయం/రాయచూరు రూరల్ : కాంగ్రెస్ నేత రాహుల్‌గాంధీ చేపట్టిన భారత్ జోడో యాత్ర ఆంధ్రప్రదేశ్‌లో ముగిసింది. ఈ నెల 18న కర్నూలు జిల్లాలోకి ప్రవేశించిన యాత్ర ఆలూరు, ఆదోని, ఎమ్మిగనూరు, మంత్రాలయం నియోజకవర్గాల మీదుగా దాదాపు 102 కి.మీ. మేర సాగి శుక్రవారం సాయంత్రం మళ్లీ కర్ణాటకలోకి ప్రవేశించింది. ఆలూరు నియోజకవర్గం హోలహర్వి మండలం కర్ణాటక సరిహద్దు గ్రామం చేత్రగుడికి 18న రాహుల్ చేరుకున్నారు. గురువారం రాత్రి మంత్రాలయం అభయాంజనేయ స్వామి ఆలయం ఎదుట బస చేశారు. శుక్రవారం ఉదయం 6 గంటలకు స్థానిక రాఘవేంద్ర సర్కిల్ నుంచి పాదయాత్రగా బయలు దేరి చెట్నిహళ్లి మీదుగా కర్ణాటక సరిహద్దు గ్రామం తుంగభద్ర చేరుకున్నారు. పాదయాత్రలో భాగంగా ఏపీకి ప్రత్యేక హోదా కల్పిస్తామని హామీ ఇచ్చారు. విభజన చట్ట హామీలకు కట్టుబడి పనిచేస్తూ, దేశంలోని మతతత్వ శక్తులపై పోరాటం చేస్తామని చెప్పారు. పాదయాత్రలో పీసీసీ అధ్యక్షుడు శైలజానాథ్, వర్కింగ్ కమిటీ ప్రెసిడెంట్ తులసీరెడ్డి, జాతీయ నేతలు జైరాం రమేష్, జేడీ శీలం, పార్టీ కర్ణాటక అధ్యక్షుడు డీకే శివకుమార్ తదితరులు ఉన్నారు.

క్లుప్తంగా

లొంగిపోయిన మావోయిస్టు దళ సభ్యుడు



మారేడుమిల్లి పోలీసుల ఎదుట లొంగిపోయిన మావోయిస్టు సభ్యుడు మడివి సోంబడ

మారేడుమిల్లి (అల్లూరి సీతారామరాజు జిల్లా): మావోయిస్టు దళ సభ్యుడు మడివి సోంబడ (అలియాస్ శంకర్) స్థానిక పోలీస్ స్టేషన్‌లో సీఐ అద్దంకి రవికుమార్ సమక్షంలో శుక్రవారం లొంగిపోయాడు. సీఐ తెలిపిన వివరాల ప్రకారం... ఛత్తీస్‌గఢ్ సుకుమ జిల్లా కుంట గ్రామానికి చెందిన మడివి సోంబడ 2013లో మావోయిస్టు దళం పీఎల్ 30లో చేరి, కేర్లపలి, జెగురు కొండ, కుంట దళంలో ఎల్‌జీఎస్‌గా పనిచేశాడు. పోలీసులు, మావోయిస్టులకు మధ్య జరిగిన సుమారు 13 ఎన్‌కౌంటర్లలో పాల్గొన్నాడు. పోలీసులు చేపట్టిన సేవా కార్యక్రమాలు, అభివృద్ధికి ఆకర్షితుడై జనజీవనంలో కలిసి బతకాలని లొంగిపోయాడు.

బీసీలకు మేలు చేసిందెవరో చర్చకు సిద్ధమా?

టీడీపీ నేత అచ్చెన్నకు ఏపీ బీసీ సంఘం సవాల్



సాక్షి, అమరావతి: బీసీలకు నిజమైన మేలు చేసిన పార్టీ ఏదో బహిరంగ చర్చకు సిద్ధమా అని ఏపీ బీసీ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ ఎన్.మారేష్ సవాల్ విసిరారు. బీసీలకు వైసీపీ అన్యాయం చేస్తున్నదంటూ పచ్చపత్రికల్లో అచ్చెన్నాయుడు ఇచ్చిన స్టేట్‌మెంట్‌పై తీవ్రంగా స్పందించిన మారేష్ శుక్రవారం ఓ ప్రకటన విడుదల చేశారు. రాష్ట్రంలో ఏకంగా 55శాతం పదవులు బీసీలకే ఇచ్చిన వైఎస్సార్‌సీపీ దేశంలోనే అతి పెద్ద బీసీ పార్టీ అని ఎన్.మారేష్ స్పష్టం చేశారు. బీసీలను చంద్రబాబు ఓటు బ్యాంకుగా వాడుకుంటే, వెన్నెముక వర్గాలుగా సీఎం వైఎస్ జగన్ తీర్చిదిద్దుతున్నారని పేర్కొన్నారు. గత టీడీపీ హయాంలో రాజ్యసభ సీటు రూ.70 కోట్ల నుంచి వంద కోట్లకు అమ్ముకున్నారని, అదే వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అయితే జాతీయ స్థాయిలో బీసీల కోసం పనిచేస్తున్న నాయకుడు ఆర్.కృష్ణయ్యను రాజ్యసభకు పంపిందని తెలిపారు. రాష్ట్రంలో 139 బీసీ కులాలకు 56 కార్పొరేషన్లు, 119పైగా కార్పొరేషన్లలో 55శాతంపైగా పదవులు బీసీలకు కట్టబెట్టారని పేర్కొన్నారు. బీసీల ఆత్మగౌరవాన్ని కాపాడుతున్న గొప్ప నాయకుడిగా సీఎం వైఎస్ జగన్ దేశంలోనే గుర్తింపు పొందారని తెలిపారు. అభూతకల్పనలతో విమర్శలు చేయడం కాకుండా.. అంశాలవారీగా బీసీల అభివృద్ధిపై అచ్చెన్నాయుడు ఎప్పుడైనా, ఎక్కడికైనా చర్చకు వస్తే తాము సిద్ధమని మారేష్ సవాల్ విసిరారు.



జింక..పంటలవైపు రాదింక!

జంతువుల బెడద నివారణకు రైతన్నల సరికొత్త ఆలోచన

ఆరుగాలం కష్టపడి పండించిన పంటను జంతువుల నుంచి కాపాడుకోవడానికి అన్నదాతలు సరికొత్త ఆలోచనలకు తెరతీస్తున్నారు. నల్లమల పరిసరాల్లోని సరిహద్దు గ్రామాల్లో ఎక్కువ విస్తీర్ణంలో పత్తి సాగు చేస్తున్నారు. పైరు మొలక దశలోనే పత్తి పంటకు జింకల బెడద ఎక్కువగా ఉంటుంది. నంద్యాల జిల్లా ఆత్మకూరు, వెలుగోడు, పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గంలోని సమీప ప్రాంతాలు, ప్రకాశం జిల్లాలోని మార్కాపురం సమీప ప్రాంతాలు, యర్రగొండపాలెం, పుల్లల చెరువు ,పెద్దారవీడు మండలంతో పాటు, పెద్దదోర్నాల మండలంలోని జమ్మిదోర్నాల, హసానబాద, చిన్నగుడిపాడు, నల్లగుంట్ల, కొర్రప్రోలు, వై.చర్లోపల్లి, కొత్తూరు, గంటవానిపల్లె, యదవల్లి, పెద్దబొమ్మలాపురంతో పాటు అనేక గ్రామాల్లో జింకల సంచారం అధికంగా ఉంది. - పెద్దదోర్నాల

సరికొత్త ఆలోచనలతో జింకలు పరార్

పత్తి చిగురు దశలో ఉండటంతో జింకలు మేత కోసం పంటల వైపు వస్తున్నాయి. వీటికి హాని తలపెట్టకుండా..మెగా ఫోన్‌లను కొనుగోలు చేసి మెమోరీ కార్డులో కుక్కల అరుపులు, బాణ సంచా పేలుళ్లు, ఆపదలో ఉన్నప్పుడు అడవి పందులు చేసే ఆర్తనాదాలు తదితర విభిన్న కేకలను రికార్డు చేస్తున్నారు. మైకులను పొలాల్లో ఓ కర్రకు కట్టి రాత్రి వేళల్లో మెగా ఫోన్లలో మెమోరీ కార్డు వేసి వాటిని ఆన్ చేస్తున్నారు. దీంతో పాటు మరికొందరు రైతులు సీలింగ్ ఫ్యాన్‌ను రేకు డబ్బాకు అనుసంధానం చేస్తున్నారు. ఫ్యాన్ తిరిగేటప్పుడు రేకు డబ్బాకు ఫ్యాన్ రెక్కలు తగిలి పెద్ద పెద్ద శబ్దాలు వస్తుండటంతో జింకలు, అడవి పందులు పారిపోతున్నాయి. గాలివాటానికి తిరిగే ఫ్యాన్లు, పొలం గట్ల చుట్టూ పాత చీరలతో ఫెన్సింగ్‌ను ఏర్పాటు చేసుకోవటం, శబ్దం వచ్చేలా గాజు సీసాలను ఏర్పాటు చేసుకోవటం లాంటి పద్ధతులను చేపట్టి జింకలను తరుముతున్నారు.

ఇంటి వద్దకే వచ్చారు 'ఫ్యామిలీ డాక్టర్'

రాష్ట్రవ్యాప్తంగా ట్రయల్ రన్ ప్రారంభం

- ప్రజలకు వైద్యాన్ని మరింత చేరువ చేయడానికి సీఎం వైఎస్ జగన్ సంకల్పం
- దేశంలో ఏక్కడా లేని విధంగా ఫ్యామిలీ డాక్టర్ విధానం అమలు
- 104 మెడికల్ యూనిట్లతో కలిసి గ్రామాల్లోకి వెళ్లిన వైద్యులు
- ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు విలేజ్ క్లినిక్‌లు
- 20 వేల మందికి పైగా ప్రజలకు ఓపీ సేవలు
- 1,500 మంది మంచానికే పరిమితమైన వారికి ఇంటి వద్దే సేవలందించిన వైద్యులు



బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా రొల్లపాలెం గ్రామంలో మంచానికి పరిమితమైన వృద్ధుడి ఇంటికి వెళ్లి వైద్య సేవలు అందిస్తున్న వైద్యురాలు, పక్కన సిబ్బంది

సాక్షి, అమరావతి: ప్రజలకు వైద్యాన్ని మరింత చేరువ చేసి, వారికి ఆరోగ్య సంరక్షణ కల్పించాలన్న సంకల్పంతో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన 'ఫ్యామిలీ డాక్టర్' కార్యక్రమం ట్రయల్ రన్ ప్రారంభమైంది. దేశంలో ఎక్కడా లేని విధంగా చేపట్టిన ఈ కార్యక్రమాన్ని సమర్థంగా అమల్లోకి తేవడానికి శుక్రవారం ముందుగా ట్రయల్ రన్ నిర్వహించారు. జిల్లాల్లో పలువురు ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులు, కలెక్టర్లు, వైద్య శాఖ అధికారులు ట్రయల్ రన్‌ను ప్రారంభించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం (పీహెచ్‌సీ) వైద్యులు 104 మొబైల్ మెడికల్ యూనిట్ (ఎంఎంయూ)లతో గ్రామాలకు వెళ్లి వైద్య సేవలు అందించారు. శుక్రవారం ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు క్లినిక్‌లు నిర్వహించి ఓపీ సేవలు అందించారు. మధ్యాహ్నం నుంచి సాయంత్రం వరకు మంచానికి పరిమితం అయిన వృద్ధులు, వికలాంగులు, ఇతర వ్యాధిగ్రస్తులు, ఆరోగ్యశ్రీ కింద చికిత్స పొందిన వారి ఇళ్లకు వెళ్లి వైద్యం చేశారు. పాఠశాలలు, అంగన్‌వాడీ స్కూళ్లను సందర్శించి పిల్లల ఆరోగ్యంపై వాకబు చేశారు.

వైద్య సేవలు పొందిన 20 వేల మందికి పైగా ప్రజలు

ఫ్యామిలీ డాక్టర్ ట్రయల్ రన్‌లో తొలి రోజే వైద్యులు 20 వేల మందికి పైగా ప్రజలకు వైద్య సేవలు అందించారు. వీరు కాకుండా సుమారు 1,500 మంది మంచానికి పరిమితమైన వృద్ధులు, వికలాంగులు, వివిధ జబ్బులతో బాధపడుతున్న వారికి ఇళ్ల వద్దకు వెళ్లి వైద్యం చేశారు. బాపట్ల జిల్లా చెరుకుపల్లి మండలం ఆళ్లవారిపాలెంలో ఆరోగ్య, కుటుంబ సంక్షేమ కమిషనర్ జె. నివాస్ ఆకస్మిక తనిఖీ చేశారు. వైఎస్సార్ విలేజ్ క్లినిక్‌ను సందర్శించి అక్కడ రోగులకు అందుతున్న వైద్య సేవలపై ఆరా తీశారు.

శ్రీవారి అభిషేక సేవలో కేంద్ర ఆర్థిక మంత్రి



శ్రీవారి ఆలయం ఎదుట కేంద్ర ఆర్థికశాఖ మంత్రి నిర్మలా సీతారామన్

తిరుమల/తిరుపతి మంగళం: శ్రీవారి అభిషేక సేవలో కేంద్ర ఆర్థికశాఖ మంత్రి నిర్మలా సీతారామన్ శుక్రవారం పాల్గొన్నారు. తెల్లవారుజామున శ్రీవారి ఆలయానికి కుటుంబ సభ్యులతోపాటు చేరుకున్న కేంద్ర మంత్రికి టీటీడీ ఛైర్మన్ వై.వి.సుబ్బారెడ్డి సంప్రదాయబద్ధంగా స్వాగతం పలికారు. అనంతరం స్వామివారి తీర్థప్రసాదాలను మంత్రి స్వీకరించారు.

ప్లానిటోరియం ఏర్పాటు చేయాలి : ఎంపీ గురుమూర్తి

ఖగోళ గమనం, ఖగోళ అధ్యయనం సంబంధిత ప్రయోజనాలు వాటి శిక్షణ కోసం తిరుపతిలో అధునాతన సాంకేతికతతో అంతరిక్ష అధ్యయనం కోసం ఉద్దేశింపబడిన ప్లానిటోరియం ఏర్పాటు చేయాలని తిరుపతి ఎంపీ మద్దిల గురుమూర్తి కోరారు. తిరుమలకు విచ్చేసిన కేంద్ర ఆర్థికశాఖ మంత్రి నిర్మలా సీతారామన్‌ను శుక్రవారం గురుమూర్తి కలిసి వినతిపత్రం అందజేశారు. తిరుపతిలో ఇది వరకే శ్రీవారి పాదాల చెంత ఉన్న ప్రాంతీయ విజ్ఞాన కేంద్రంలో అందుబాటులో ఉన్న ప్లానిటోరియాన్ని ఇందు కోసం ఆధునిక సాంకేతికతతో ఆధునీకరించవచ్చునని, ప్రాంతీయ విజ్ఞాన కేంద్రంలోనే ఉన్న స్థలంలో కొత్త ప్లానిటోరియం ఏర్పాటు చేయవచ్చని వివరించారు.

ఏపీఐఐసీ ఆదాయం లక్ష్యం రూ.330 కోట్లు

- ఇప్పటికే ఈ ఆర్థిక సంవత్సరం తొలి 6 నెలల్లో రూ.190 కోట్లు రాక
- పారిశ్రామిక పార్కుల్లో మౌలికవసతులకు రూ.450 కోట్ల వ్యయం
- ఒక్క ఓర్వకల్లు పార్కుకే దాదాపు రూ.229.82 కోట్లు
- ప్రస్తుతం రూ.18,717 కోట్లకు సంబంధించిన 144 పనులు

సాక్షి, అమరావతి: రాష్ట్రంలోని పారిశ్రామిక పార్కుల్లో మౌలిక వసతుల కల్పనకు ఏపీ పారిశ్రామిక మౌలిక వసతుల సంస్థ (ఏపీఐఐసీ) పెద్ద పీట వేస్తోంది. ఈ ఆర్థిక సంవత్సరంలో మౌలిక వసతులకు ఆదాయాన్ని మించి ఎక్కువ ఖర్చు చేయనుంది. 2022-23 ఆర్థిక సంవత్సరంలో వివిధ కార్యకలాపాల ద్వారా రూ. 330 కోట్ల ఆదాయం పొందాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు ఏపీఐఐసీ వీసీ, ఎండీ భరత్‌గుప్తా తెలిపారు. 2021-22 ఆర్థిక సంవత్సరంలో వచ్చిన రూ.275 కోట్ల ఆదాయం కంటే 20 శాతం ఎక్కువ వృద్ధి నమోదు చేయాలని లక్ష్యంగా నిర్దేశించుకున్నారు. తొలి ఆరు నెలల్లో రూ.190 కోట్లు ఆదాయం రావడంతో లక్ష్యాన్ని చేరుకోగలమన్న ధీమాను అధికారులు వ్యక్తం చేస్తున్నారు. ఇదే సమయంలో రాష్ట్రంలోని వివిధ పారిశ్రామిక పార్కుల్లో మౌలిక వసతులకు రూ.450 కోట్లు ఖర్చు చేయాలని ఏపీఐఐసీ లక్ష్యంగా పెట్టుకుంది. ఇందులో కొత్తగా అభివృద్ధి చేస్తున్న హైదరాబాద్ - బెంగళూరు పారిశ్రామిక కారిడార్‌లోని ఓర్వకల్లు మెగా ఇండస్ట్రియల్ హబ్‌కు రూ.107 కోట్లు, భూసేకరణకు రూ.122.82 కోట్లు.. మొత్తం దాదాపు రూ. 229.82 కోట్లు ఖర్చు చేయనున్నారు. బద్వేలులో ఏర్పాటవుతున్న సెంచరీ ప్లై పరిశ్రమకు రూ.30 కోట్లతో నీటి సరఫరా చేయనున్నారు. కొప్పర్తి రైల్వే లైన్ భూ సేకరణకు రూ. 23.50 కోట్లు, విశాఖ - చెన్నై పారిశ్రామిక కారిడార్‌లో తిరుపతి సౌత్, నక్కపల్లి, రాంబిల్లి పారిశ్రామిక పార్కుల భూసేకరణకు రూ.150.72 కోట్లు ఖర్చు చేయనున్నారు.

రూ.18,717 కోట్ల విలువైన పనులు

ఏపీఐఐసీ రాష్ట్రంలోని మూడు పారిశ్రామిక కారిడార్లలో 144కు పైగా పనులను చేపడుతోంది. వీటి విలువ రూ.18,717 కోట్లు ఉంటుందని అంచనా. ఇందులో రూ. 2,299 కోట్ల విలువైన పనులు జరుగుతుండగా ఇప్పటి వరకు రూ.947 కోట్లు ఖర్చు చేసినట్లు అధికారులు చెప్పారు. మరో రూ.3,875 కోట్ల విలువైన పనులు టెండర్ దశలో, రూ.12,346 కోట్ల విలువైన పనులు డీపీఆర్ దశలో ఉన్నట్లు తెలిపారు.





ఆదర్శ రాష్ట్రంగా ఏపీ

గృహ నిర్మాణంలో ఇతర రాష్ట్రాలకు రోల్ మోడల్‌గా గుర్తింపు

- కేంద్రమంత్రి నుంచి అవార్డు అందుకున్న రాష్ట్ర గృహనిర్మాణ శాఖ
- జాతీయ గృహ నిర్మాణ సమ్మేళనంలో పాల్గొన్న అజయ్‌జైన్
- అత్యాధునిక టెక్నాలజీతో జగనన్న కాలనీలు నిర్మిస్తున్నట్లు వెల్లడి

సాక్షి, అమరావతి : గృహ నిర్మాణ కార్యకలాపాల్లో అత్యుత్తమ పనితీరు కనబరుస్తూ, ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా నిలుస్తున్న రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్‌ను కేంద్ర ప్రభుత్వం గుర్తించింది. ఇందుకు సంబంధించిన అవార్డును ఏపీ తరఫున కేంద్ర గృహనిర్మాణ శాఖ మంత్రి హర్దీప్‌సింగ్ చేతుల మీదుగా రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అజయ్‌జైన్ అందుకున్నారు. గృహాల నిర్మాణంలో రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న కృషిని కేంద్రమంత్రి అభినందించారు. కేంద్ర గృహ నిర్మాణ, పట్టణాభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో గుజరాత్‌లోని రాజ్‌కోట్‌లో మూడ్రోజుల పాటు జరిగే జాతీయ పట్టణ గృహ నిర్మాణ సమ్మేళనం శుక్రవారం ప్రారంభమైంది. ఏపీలో జగనన్న కాలనీల పేరిట నిర్మిస్తున్న ఇళ్లలో విద్యుత్ ఆదాకు చేపడుతున్న చర్యలను ఈ సమ్మేళనంలో అజయ్‌జైన్ వివరించారు.

అత్యాధునిక సాంకేతికత..

తొలిదశలో 15.6 లక్షల ఇళ్లకు ఏపీ ఇంధన సామర్థ్య అభివృద్ధి సంస్థ (ఏపీసీడ్కో), ఎనర్జీ ఎఫిషియెన్సీ సర్వీసెస్ లిమిటెడ్ (ఈఈఎస్ఎల్) సాయంతో ఒక్కో ఇంటికీ నాలుగు ఎల్ఈడీ బల్బులు, రెండు ఎల్ఈడీ ట్యూబ్‌లైట్లు, రెండు ఫ్యాన్లను అందజేయనున్నట్లు తెలిపారు. వీటి ద్వారా ఒక్కో ఇంటికి ఏడాదికి 734 యూనిట్ల విద్యుత్ చొప్పున మొత్తం 1,145 మిలియన్ యూనిట్ల కరెంటు ఆదా అవుతుందని చెప్పారు. నిర్మాణంలో ఇండో-స్విస్ బిల్డింగ్ టెక్నాలజీతో పాటు రీఇన్ఫోర్స్డ్ కాంక్రీట్ (ఆర్సీసీ) ప్రీకాస్ట్ టెక్నాలజీ, షియర్‌వాల్ టెక్నాలజీ, ఈపీఎస్ టెక్నాలజీ వంటి అత్యాధునిక సాంకేతికతను వినియోగిస్తున్నట్లు తెలిపారు. ఈ టెక్నాలజీవల్ల ఇంటి లోపల కనీసం రెండు డిగ్రీల ఉష్ణోగ్రత తగ్గడంతోపాటు 20 శాతం విద్యుత్ ఆదా అవుతుందని అజయ్‌జైన్ వివరించారు.

కాలనీలు కాదు.. అధునాతన గ్రామాలు

ఇక అల్పాదాయ వర్గాలు, పేద ప్రజల సొంతింటి కలను నిజం చేయడంతో పాటు అత్యాధునిక సౌకర్యాలతో తయారవుతున్న ఇళ్లలో వారు సగౌరవంగా జీవించేలా చూడడమే సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి, ప్రభుత్వ లక్ష్యమని అజయ్‌జైన్ స్పష్టంచేశారు. అందుకు అనుగుణంగానే కాలనీలకు బదులు అధునాతన గ్రామాలను సృష్టిస్తున్నామని, 17,005 లే అవుట్లలో 30 లక్షలకు పైగా ఇళ్ల స్థలాలను ఉచితంగా పంపిణీ చేసిన ఏకైక రాష్ట్రం దేశంలో ఏపీ మాత్రమేనన్నారు. రూ.56 వేల కోట్ల విలువైన 71,811 ఎకరాల స్థలాన్ని పేదలకు పంపిణీ చేసినట్లు వివరించారు. లేఅవుట్ అభివృద్ధికి రూ.3,525 కోట్లు, ఆధునిక మౌలిక సదుపాయాలకు రూ.32,909 కోట్లు వెచ్చించినట్లు ఆయన వివరించారు. రాష్ట్రంలో ఇప్పటికే 6.20 లక్షల ఇళ్ల నిర్మాణం పూర్తిచేశామని, మరో 18.9 లక్షల ఇళ్లు గ్రౌండింగ్ అయ్యాయని తెలిపారు. లబ్ధిదారుల రిజిస్ట్రేషన్, నిర్వహణ అంశాలను మొబైల్ యాప్‌లు, జియో ట్యాగింగ్ ద్వారా పర్యవేక్షిస్తున్నట్లు వివరించారు. హౌసింగ్ జేఎండీ ఎం. శివప్రసాద్, చీఫ్ ఇంజనీర్ జీవీ ప్రసాద్ ఈ సదస్సులో పాల్గొన్నారు.



ఉద్యోగంలో ఉన్నన్నాళ్లూ కష్టపడ్డాం ఇక విశ్రాంత జీవితాన్ని ప్రశాంతంగా గడిపేద్దాం అని చాలామంది అనుకుంటారు. కానీ, లక్నో యూనివర్శిటీకి వైస్ ఛాన్స్‌లర్‌గా పనిచేసి రిటైర్ అయిన రూప్ రేఖా వర్మ మాత్రం మంచి పనికి అసలు రిటైర్మెంట్ లేదనుకుంది. ఎనిమిది పదుల వయసుకు చేరువలో ఉన్న రూప్ రేఖ ఈ సమాజానికి ఉపయోగపడే పని ఏదైనా చేయాలనుకుంది. అన్యాయాలపై పోరాటం చేయడానికి అవగాహనే లక్ష్యంగా సాగాలని వీధి వీధి తిరుగుతోంది.


రూప్ రేఖా వర్మ

అవిశ్రాంత పోరాటం

విశ్రాంత జీవనం అంటేనే ఎన్నో అనుభవాలతో కూడుకున్నది. పోరాటాల జీవనమైతే వాటి ఫలితాల గురించి నలుగురికి తెలియజేసి, సమస్యల పరిష్కార దిశగా సాగమని సూచనలు చేస్తారు. 79 ఏళ్ల రూప్ రేఖా వర్మ జీవనం పోరాటాల ప్రయాణమే. లక్నో వీధుల్లో నిలబడి అన్యాయాలను ప్రతిఘటించమని, న్యాయంగా జీవించమని వీధుల్లో కరపత్రాలను పంపిణీ చేసి మరీ ప్రజల్లో అవగాహన కల్పిస్తోంది. అంతేకాదు.. కేరళ జర్నలిస్ట్ కప్పన్‌కు ఉత్తర్ ప్రదేశ్‌లో బెయిల్ ఇచ్చేందుకు ఈ వయసులోనూ ధైర్యంగా ముందుకొచ్చి వార్తల్లో నిలిచారు.


కరపత్రాలు పంచుతూ...

లేమి నుంచే పోరాటం..

తను చదువుకున్నప్పటి రోజుల గురించి వివరిస్తూ 'యూనివర్శిటీలో ఎం.ఏ. చేస్తున్నప్పుడు టీచర్లతో, సీనియర్లతో మాట్లాడాలన్నా భయమేసేది. కానీ, అక్కడ అమ్మాయిల కోసం ఏమాత్రం సౌకర్యాలు ఉండేవి కావు. ముఖ్యంగా ప్రత్యేక మరుగుదొడ్లు ఉండేవి కావు. చాలా కష్టంగా అనిపించేది. ఇలా భయపడితే లాభం లేదు. ఏదైనా తెగింపుతోనే సాధ్యం అనుకున్నాను. అలాగే, కాలేజీ సమస్యలపై గళమెత్తాను. దీంతో టాయ్‌లెట్స్ మాత్రమే కాదు ఉమెన్ స్టడీస్ ఇన్‌స్టిట్యూట్‌ను ప్రారంభించారు. ఇది అప్పటి రోజుల్లో పెద్ద విజయమే. ఆ తర్వాత అదే యూనివర్శిటీలో లెక్చరర్‌గా చేరాను.

అధ్యాపకురాలిగా...

'ఎక్కువగా సామాజిక సమస్యలపైనే విద్యార్థులకు బోధన ఉండేది' అంటూ 40 ఏళ్ల యూనివర్శిటీ అనుభవాలను మన ముందుంచుతోంది ఈ అధ్యాపకురాలు. మూడేళ్ల పాటు జీతం లేకుండా ప్రత్యేకంగా ఉమెన్ రీసెర్చ్ సెంటర్‌ను సైతం నిర్వహించారు. అదే సమయంలో కౌన్సిల్ ఆఫ్ ఫిలసాఫికల్ రీసెర్చ్ అకడమిక్ కాంప్లెక్స్‌ను అభివృద్ధి చేయడంతో పాటు లైబ్రరీ ఏర్పాటుకు కృషి చేసింది. 'సిలబస్‌కు మించి సమాజంపై అవగాహనకు పుస్తకాలే దోహదం చేశాయి. సాహిత్యంపై ఆసక్తి, తత్త్వశాస్త్ర అధ్యయనం వల్ల అభ్యుదయ భావాలు అభివృద్ధి చెందాయి' అని తనకు కలిగిన ఆలోచనల గురించి నలుగురితో పంచుకుంటోంది. తన హయాంలో అప్లికేషన్ ఫారమ్‌లో అప్పటివరకు తండ్రి పేరు మాత్రమే ఉండేదని, ఆ తర్వాత కాలంలో తల్లిపేరు కూడా చేర్చేలా చేశామని వివరిస్తుంది.


అవగాహన కల్పిస్తూ...

హత్యారోపణలు

'దేశానికి స్వతంత్రం వచ్చేనాటికి నా వయసు నాలుగేళ్లు. మా నాన్న డాక్టర్‌గా సేవలు అందజేసేవాడు. నాటి స్వాతంత్ర్య రోజుల్లో సమస్యలను చూస్తూ, కథలు వింటూ పెరిగాను. ఇంట్లోనూ దేశానికి సంబంధించిన విషయాలు ఎప్పుడూ చర్చల్లో ఉండేవి. కాలేజీలోనూ ఏ కార్యక్రమమైనా చర్చావేదిక ఉంటే అక్కడ తప్పక నేనుండేదాన్ని. మతం పేరుతో, కులం పేరుతో అల్లర్లు సృష్టించేవారుండేవారు. ఏదో విధమైన గొడవలకు విద్యార్థులను ప్రేరేపించేవారు. ఆ అల్లర్లు ఎలా ఉండేవంటే.. నా మీద హత్యారోపణలు కూడా వచ్చాయి. నా పైన తప్పుడు కేసులు పెట్టారు. నాపైన దుష్ప్రచారాలతో కూడిన ఉత్తరాలు ఇంటింటికీ పంపించారు. యూనివర్శిటీలో ఉద్యోగానికి, బోధించడానికి అవన్నీ అడ్డు పడ్డాయి. ఏడాదిన్నరపాటు కోర్టులో పోరాటం చేసి నెగ్గాను. సమాజం, విద్యార్థులు నాకు తోడుగా నిలిచారు. దీంతో నా గురించి చాలా మందికి తెలిసింది..' అంటూ తాను సమస్యలను ఎదుర్కొన్న విధం గురించి వివరిస్తారు.

పెళ్లి వ్యాపారం కాదు..

వివాహ వ్యవస్థ గురించి తెలియజేస్తూ 'మన సమాజంలో అమ్మాయిల పెళ్లికి సంబంధించి ఎప్పుడూ తప్పుడు ఆలోచనలే ఉంటాయి. ఆడపిల్లకు వయసు వస్తే చాలు పెళ్లెప్పుడు అని ప్రశ్నిస్తుంటారు. ఎవరో తెలియని వ్యక్తిని తీసుకొచ్చి పెళ్లి చేసుకో అని చెబుతారు. 'నో' చెబితే ఎందుకు చేసుకోవు.. అని నిలదీస్తారు. పెళ్లి అంటే వ్యాపారం కాదు కదా! నేనెవరినీ ఇష్టపడలేదు. ఇష్టపడితే పెళ్లి చేసుకుంటాను. లేదంటే లేదు' అని ఇంట్లోవారికి గట్టిగానే చెప్పాను. దీంతో ఎవరూ నా ఆలోచనకు విరుద్ధంగా ప్రవర్తించలేకపోయారు' అని తన ఒంటరి జీవితం గురించి వివరించే రూప్ రేఖా వర్మ 1980లో 'సాజీ దునియా' పేరుతో సంస్థను ఏర్పాటు చేశారు. సమస్యలపై ఒంటరిగా పోరాడటం మొదలుపెట్టారు. 'మొదట్లో ఆ సంస్థలో చాలా కొద్ది మంది మాత్రమే చేరారు. ఏం చేసైనా సమతా సమాజాన్ని సృష్టించడమే లక్ష్యంగా కొనసాగుతాను' అని చెబుతారు.

వీధి వీధిలో అవగాహన..

ప్రభుత్వాలు, వారి అణచివేత, సమాజంలో వివక్ష విధానాలపై కాలేజీ రోజుల నుంచి మాట్లాడుతూనే ఉన్న రేఖా వర్మ 'అధ్యాపకురాలిగా ఉన్నప్పటి నుంచే వీధుల్లో కరప్రతాలు పంచుతూనే ఉన్నాను' అని తెలియజేస్తారు. 'లక్నో వీధుల్లో నిలబడి స్వాతంత్ర్యానికి ముందు భారతీయులు సమష్టిగా జరిపిన విప్లవాల గురించి కథనాలున్న కరపత్రాలను పంచుతున్నాను. సంఘటితంగా పోరాటం చేస్తేనే ఏదైనా మనకు చేరువ అవుతుంది అని చెప్పడమే నా లక్ష్యం. కులం, మతం అనే వివక్ష, ద్వేషం వదిలేసి మిగిలిన జీవిత సమస్యలపై దృష్టి పెట్టండి. వాటి పరిష్కారానికి చేయీ చేయీ కలపండి. దేశంలో పేదరికం, ద్రవ్యోల్బణం, నిరుద్యోగ సమస్య నిర్మూలన కోసం ఉద్యమించండి. విభేదాలు విడిచిపెట్టి, ఒక్కతాటి పైకి వస్తేనే దేశం పురోగమిస్తుంది' అని చాటుతోంది ఈ అధ్యాపకురాలు.

రికార్డ్

సిల్వర్ జూబిలీ జాదుపరీ షా

జీవితంలో ఒక్కోమెట్టు ఎక్కుతూ మలివయసులో గొప్పవిజయాలు సాధించాక సిల్వర్ జూబిలీ, గోల్డెన్ జూబిలీ, డైమండ్ జూబిలీ వంటి వేడుకలు జరుపుకోవడం కొంతమంది వ్యక్తులకు, కొన్ని సంస్థలకు అతి సాధారణం. అయితే అతి చిన్నవయసులో కెరీర్‌ను ప్రారంభించిన సుహానీ షా మూడు పదుల వయసులోనే సిల్వర్ జూబిలీ వేడుకలు జరుపుకుంటూ అందరినీ హిప్నోటైజ్ చేస్తోంది. దేశంలోనే తొలి మహిళా మెజీషియన్ అయిన సుహానీ.. హిప్నోథెరపిస్ట్‌గా, ఇల్యూజనిస్ట్‌గా, మోడల్‌గా ప్రముఖులెందరినుంచో ప్రశంసలు అందుకుంటూ ఎంతోమందికి ప్రేరణగా నిలుస్తోంది.

రాజస్థాన్‌లోని ఉదయ్‌పూర్‌లో మధ్యతరగతి కుటుంబంలో పుట్టింది సుహానీ షా. తండ్రి చంద్రకాంత్ షా ఫిట్‌నెస్ కన్సల్టెంట్, ఫిట్‌నెస్ ట్రైనర్ కాగా తల్లి స్నేహలత షా గృహిణి. వీరికి ఇద్దరు సంతానం. సుహానికి అన్నయ్య ఉన్నాడు. చిన్నప్పటి నుంచి మిగతా పిల్లలకంటే భిన్నంగా ఉండే సుహాని టీవీలో ప్రసారమయ్యే మ్యాజిక్ షోలను ఎంతో ఆసక్తిగా వీక్షించేది. దీంతో తాను కూడా ఎలాగైనా మెజీషియన్ కావాలని నిర్ణయించుకుని తండ్రికి చెప్పింది. మొదట్లో ఆయన పెద్దగా పట్టించుకోలేదు కానీ ఆమె పట్టుదలను గమనించి ఆమెకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చాడు.

రెండో తరగతిలో వదిలేసి...

ఇంట్లో వాళ్లు ఒప్పుకోవడంతో రెండో తరగతిలోనే చదువు మానేసి మెజీషియన్ అయ్యేందుకు ప్రయత్నాలు మొదలు పెట్టింది. ఒకపక్క మ్యాజిక్ ట్రిక్కులు నేర్చుకుంటూనే ఇంట్లోనే చదువుకునేది. చిన్నతనంలో అహ్మదాబాద్‌లో పెరిగిన సుహాని కొంతమంది మెజీషియన్ల అసిస్టెంట్లతో పరిచయం ఏర్పడంతో వారి దగ్గర మ్యాజిక్ ట్రిక్స్ నేర్చుకోవడంతోపాటు తొమ్మిది నెలలపాటు మ్యాజిక్‌లో శిక్షణ తీసుకుంది. తరువాత 1997లో సుహాని ఏడో పుట్టినరోజున ఆమె ప్రదర్శించిన తొలి మ్యాజిక్ షో అప్పటి సీఎం శంకర్‌సిన్హ్ వాఘేలా ప్రశంసలు పొందింది. అప్పటినుంచి అనేక నగరాల్లో షోలు నిర్వహిస్తూ బాగా పాపులర్ అయ్యింది. ఏడేళ్ల వయసులో 'ప్రపంచంలోనే అతి చిన్న వయసు మెజీషియన్'గా గిన్నిస్ బుక్‌లో చోటు దక్కించుకుంది. దేశంలోనే తొలి మహిళా మెజీషియన్‌గా నిలిచింది. జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో ఇప్పటిదాకా ఐదున్నరవేలకు పైగా షోలు నిర్వహించి అనేక అవార్డులు గెలుచుకుంది. సుహాని ప్రతిభను గుర్తించిన ఆల్ ఇండియా మ్యాజిక్ అసోసియేషన్ 'జాదు పరీ' టైటిల్‌తో సుహానిని సత్కరించింది. అంతర్జాతీయ షోలు చేసేటప్పుడు ఇంగ్లిష్‌లో మాట్లాడడానికి కష్టంగా అనిపించడంతో సొంతంగానే ఇంగ్లిష్ నేర్చుకుని కెరీర్‌లో నిలదొక్కుకుంది.



సుహానీ షా

ప్రస్తుతం వృత్తిపరంగా హిప్నోథెరపిస్టుగా రాణిస్తూనే రచయితగా ఐదు పుస్తకాలను రాసింది. మంచి వక్తగా, కార్పొరేట్ ట్రైనర్‌గా, ఇల్యూజనిస్టుగా పనిచేయడంతో పాటు... వర్క్‌షాపులు, సెమినార్‌లు నిర్వహిస్తూ ఆల్కహాల్, చెయిన్ స్మోకింగ్, మత్తుపదార్థాల బానిసలను చెడు వ్యసనాల నుంచి బయటకు తీసుకొచ్చేందుకు కృషి చేస్తోంది. ఇవేగాక ఇప్పటి తరానికి తగ్గట్టుగా ఇన్‌స్టాగ్రామ్, ఫేస్‌బుక్, ట్విటర్, యూ ట్యూబ్, స్నాప్‌చాట్‌లలో తన అకౌంట్ ద్వారా వివిధ కార్యక్రమాల వీడియోలు, ఫొటోలు పోస్టు చేస్తూ లక్షలమందిని అలరించడమేగాక, ప్రేరణగా నిలుస్తోంది.

> జీవితంలో కెరీర్, వృత్తిపరమైన విజయాలు ముఖ్యమైనవే. కానీ వీటన్నింటికంటే వ్యక్తిగత ఆనందం చాలా ముఖ్యం. చిన్ననాటి కలలను నిజం చేసుకోవడంలోనే ఆ సంతోషం కనిపిస్తుంది. నేను నా చిన్నతనంలో కన్న కలలను నిజం చేసుకోబట్టే ఈ రోజు ఇంత ఆనందంగా జీవించగలుగుతున్నాను. మీరుకూడా మీ చిన్ననాటి కలలను సాధించేందుకు ప్రయత్నించండి... అప్పుడు ఇన్నేళ్లు కోల్పోయిన సంతోషం తిరిగొస్తుంది.
> – సుహానీ షా

గత పాతికేళ్లుగా లైవ్ వర్క్‌షాపులు, ట్రైనింగ్ సెషన్స్, కాన్ఫరెన్స్ టాక్స్, లైవ్ పెర్ఫార్మెన్స్‌లు, లాక్‌డౌన్ సమయంలో యూ ట్యూబ్ లైవ్ షోల ద్వారా ఎంతోమందిని ప్రభావితం చేసిన సుహాని... కెరీర్‌లో 25 ఏళ్లు పూర్తిచేసుకున్న సందర్భంగా ముంబై, పూనె, ఢిల్లీ, బెంగళూరుతోపాటు ఇతర నగరాల్లో 'కహానీ' పేరుతో రెండుగంటల షోలను నిర్వహిస్తూ సిల్వర్ జూబిలీ వేడుకలు నిర్వహించడం విశేషం.

'కాలంతోపాటు ఎన్నో మారుతున్నాయి. మారనిది మాత్రం జిమ్ మాత్రమే' అంటూ ఫ్లెక్స్‌నెస్ట్ అనే స్టార్టప్‌కు శ్రీకారం చుట్టారు ఈ దంపతులు. 'విజయం సాధిస్తామా?' అనే సందేహం వారిలో ఏ ఒక్కరోజూ రాలేదు. ఎందుకంటే కొత్తదనాన్ని ఎవరూ నిరాకరించరనే విషయం వారికి బాగా తెలుసు. ఎన్నో రకాల ఫిట్‌నెస్ ఎక్విప్‌మెంట్‌లను పరిచయం చేసిన 'ఫ్లెక్స్‌నెస్ట్' అనుకున్నట్లుగానే గెలుపు జెండా ఎగరేసింది. భవిష్యత్ లక్ష్యాలను నిర్దేశించుకుంది...

అంకురం

స్మార్ట్ సక్సెస్


రియా, రోనక్ ఆనంద్

కోవిడ్ భీకరంగా కోరలు సాచిన సమయం అది.

ఢిల్లీకి చెందిన రియా, రోనక్ ఆనంద్ దంపతులకు జిమ్‌కు వెళ్లనిదే రోజు మొదలు కాదు. అలాంటిది కోవిడ్ వల్ల జిమ్‌కు ఒక్క రోజు కూడా వెళ్లలేని పరిస్థితి ఏర్పడింది. ఇక ఇలా అయితే కుదరదు అనుకొని ఇంట్లోనే జిమ్ ఏర్పాటు చేసుకోవాలని నిర్ణయించుకున్నారు.

లాక్‌డౌన్ లేని సమయంలో ఎన్నో షాప్‌లకు వెళ్లారు. ఏ షాప్‌కు వెళ్లినా ఒకే దృశ్యం. అవే పాత ఎక్విప్‌మెంట్స్!

మరికొన్ని షాప్‌లలో విదేశాల్లో నుంచి దిగుమతి చేసుకున్న కొత్త ఎక్విప్‌మెంట్ కనిపించిదిగానీ, ధరలు మాత్రం ఆకాశంలో ఉన్నాయి.

'రెండు దశాబ్దాల క్రితం ఇప్పుడున్న స్మార్ట్‌ఫోన్‌లు లేవు. స్మార్ట్ వాచ్‌లు, స్మార్ట్ టీవీలు లేవు. ఎన్నో రంగాలలో స్మార్ట్ వచ్చేసింది. జిమ్ విషయంలో మాత్రం ఇరవై సంవత్సరాల క్రితం ఎలా ఉందో ఇప్పుడూ అలాగే ఉంది' అంటూ మాట్లాడుకున్నారు రియా, ఆనంద్‌లు.

అలా మాట్లాడుకుంటున్న సమయంలోనే ఈ దంపతులకు 'ఫ్లెక్స్‌నెస్ట్' అనే అంకుర ఆలోచన వచ్చింది.

రియా ఆర్థికశాస్త్రంలో పట్టభద్రురాలు. కొంత కాలం ఒక మీడియా సంస్థలో పనిచేసింది.

ఆనంద్ మెకానికల్ ఇంజనీరింగ్ చేశాడు. ఇద్దరికీ స్టార్టప్‌లో పూర్వ అనుభవం లేదు. అయినా సరే ధైర్యంతో ముందడుగు వేశారు.

నిధుల సమీకరణకు వెంచర్ క్యాపిటల్, ఏంజెల్ ఇన్వెస్టర్‌లపై ఆధారపడలేదు. బ్యాంకులు, ఇతర ఆర్థిక సంస్థల నుంచి నిధుల సమీకరణ చేశారు. అవసరమైతే తప్ప పొదుపు మొత్తాలను ఖర్చు చేయకూడదని నిర్ణయించుకున్నారు.

థర్డ్ పార్టీ రీటెయిలర్స్, హోల్‌సేలర్స్, మిడిల్‌మెన్ ప్రమేయం లేని డి2సి (డైరెక్ట్-టు-కస్టమర్) బిజినెస్ మోడల్‌తో 'ఫ్లెక్స్‌నెస్ట్' పట్టాలెక్కింది. మొదట ప్రయోగాత్మకంగా డంబెల్స్, యోగా మ్యాట్స్... అమ్మకాలు మొదలుపెట్టారు. ఆ తరువాత జర్మనీ, చైనా, తైవాన్‌ల నుంచి స్మార్ట్ ఫిట్‌నెస్ ఎక్విప్‌మెంట్‌లను దిగుమతి చేసుకున్నారు.

స్మార్ట్ ఎక్సర్‌సైజ్ సైకిళ్లు, ఫ్లెక్స్ ట్రైనర్, ఫ్లెక్స్‌ప్యాడ్, ఫ్లెక్స్ బెంచ్, ఫ్లెక్సీ కెటిల్, ఫ్లెక్సీ బెల్‌స్టాండ్, ఫ్లెక్స్ నెస్ట్ యోగా బ్యాక్స్, మసాజ్‌గన్, ఫ్లెక్స్ బ్యాంగిల్....ఇలా ఎన్నో రకాల ఎక్విప్‌మెంట్స్‌తో ఫ్లెక్స్‌నెస్ట్ స్మార్ట్‌గా తయారైంది. మొదలైన కొద్దికాలంలోనే పరుగులు ప్రారంభించింది.

ఫిట్‌నెస్‌కు సంబంధించి ఆన్‌లైన్ క్లాసులు కూడా నిర్వహిస్తున్న 'ఫ్లెక్స్‌నెస్ట్' వర్కవుట్స్, బైక్‌రైడ్స్‌కు సంబంధించి సొంత కంటెంట్ తయారు చేసుకుంది. త్వరలో మరిన్ని వర్కవుట్ ప్లాన్స్ తమ యాప్‌లో లాంచ్ చేయనుంది.

> సర్దుకు పోయి ఉంటే, సమస్య లేదనుకొని ఉంటే 'ఫ్లెక్స్‌నెస్ట్'లాంటి సక్సెస్‌ఫుల్ స్టార్టప్ ఆవిర్భవించేది కాదు. సమస్యతోపాటు పరిష్కారం గురించి ఆలోచించడం కూడా గొప్ప వ్యాపార లక్షణం

'మేము పరిచయం చేసిన ఎక్విప్‌మెంట్ వల్ల బ్యాడ్ క్వాలిటీ, గుడ్ క్వాలిటీ ప్రొడక్ట్స్ మధ్య తేడా ఎంతోమంది తెలుసుకోగలిగారు. హార్డ్‌వేర్, సాఫ్ట్‌వేర్‌లను ఒకే వేదికపై తీసుకురావడం ద్వారా ఫిట్‌నెస్‌ను మరింత సౌకర్యంగా మార్చాం. వినియోగదారుల ఫిట్‌నెస్ జర్నీకి మా వంతుగా సహాయం అందించాలనుకుంటున్నాం. ఇండియన్ ఫిట్‌నెస్ మార్కెట్‌లో విస్తరించడానికి మరిన్ని ప్రణాళికలు రూపొందించుకున్నాం' అంటుంది రియా.

ఆరోజు...

సర్దుకు పోయి ఉంటే, సమస్య లేదనుకొని ఉంటే 'ఫ్లెక్స్‌నెస్ట్'లాంటి సక్సెస్‌ఫుల్ స్టార్టప్ ఆవిర్భవించేది కాదు. సమస్యతో పాటు పరిష్కారం ఆలోచించడం కూడా గొప్ప వ్యాపార లక్షణం కదా!

దీపావళి జ్ఞాపకం

ఇంటింటా దొంగ పోలీస్




'నువ్వు దొంగవి నేను పోలీస్‌ని'
'దొంగలు దాక్కోవాలి పోలీసులు పట్టుకోవాలి'
అందరి చేతుల్లో తళతళలాడే
స్టీలు తుపాకులు.
జేబుల నిండా ఎర్రపట్టీల రీళ్లు.
అదిగో దొంగ... వరండాలో ధాంధాం.
అడిగో పోలీసు... మిద్దె మీద పటాల్ పటేల్.
అమ్మకు అంతరాయం. నాన్నకు ఓర్పు.
కునుకు తీసే బామ్మలు 'ఒరేయ్.. ఒరేయ్'..
అని అదిలింపులు.
దీపావళి అంటే ఆ కాలం పిల్లలకు
అతి పెద్ద ఆటవిడుపు.
ఒళ్లు పట్టని సందడి.
సెల్‌ఫోన్ల బంధనాలు లేని ఖాళీ చేతుల్లో
కాకరపువ్వొత్తుల పకపకలు.
పసిడి రెక్కలు విసిరి కాలం పారిపోయింది.

ఏదో ఒక ఆదివారం మధ్యాహ్నం.... భోజనాలు ముగిసి... వీధిలో అందరూ కునుకు తీద్దామని అనుకుంటూ ఉండగా 'ఢమేల్'మని ఔట్ పేలిన చప్పుడు. అది మొదలు. దీపావళి దగ్గర్లో ఉన్నట్టు. వీధి చివర అవ్వ కొట్లో పిప్పరమెంట్లు, జంతికలతో పాటు ఒక పాలిథిన్ కవర్‌లో టపాసుల బిళ్లలు, పిల్లిపిసర ఔట్లు ప్రత్యక్షమయ్యాయంటే దీపావళి దగ్గర్లో ఉన్నట్టే. బజారులో రద్దీ రోడ్డు పక్కన అప్పటికప్పుడు వెలిసిన పందిరి షాపుల నెత్తిన కాకరపువ్వొత్తులు కాల్చే పసిపాప బొమ్మతో బ్యానర్ వెలిసిందంటే దీపావళి వచ్చేసినట్టే.

చాలా పండుగలు సంస్కృతిని చెప్పడానికో, సంతోషాన్ని పంచడానికో వస్తాయి. కాని దీపావళి అలా కాదు. అది చీకటిని తరమడానికి వస్తుంది. పిల్లల కళ్లల్లో వెలుగులు నింపడానికి వస్తుంది.

ఇప్పుడంటే ప్రతి ఇంట్లో ఒకరో ఇద్దరో పిల్లలు. అందరికీ కొద్దో గొప్పో సంపాదన ఉంది. కాని ముప్పై నలభై ఏళ్ల క్రితం నిరుపేదలే జాస్తి. ఏ ఇంట చూసినా ముగ్గురు నలుగురు పిల్లలు. వారికి దీపావళికి టపాసులు తేవాలి. పండుగ రోజున ఇంటి బయట గర్వంగా కాల్చాలి. కాని అందుకు నాన్న దగ్గర డబ్బు ఎక్కడ?

'అమ్మా... పండక్కి నాన్న టపాకాయలు తెస్తాడా లేడా?'

'చూద్దాం లేరా'

స్కూల్లో పిల్లలు పుస్తకాల సంచుల్లో కొత్త తుపాకులు తెచ్చి ఫ్రెండ్స్‌కు చూపిస్తారు. స్టీల్ తుపాకి– సింగిల్ బేరల్, డబుల్ బేరల్, రేకు తుపాకీ– సింగిల్ బేరల్, డబుల్ బేరల్. కాస్త స్తోమత ఉన్న పిల్లలు రీళ్ల ప్యాకెట్ కొని ఈర్ష్య పడేలా చేస్తారు. లేని పిల్లలు అవ్వ దగ్గర పైది పైసలకు ఒక రీలు చొప్పున లూజుగా కొనుక్కుంటారు.

'టపాకాయలు తర్వాత. ముందు తుపాకీ కొనిపెట్టమను' డిమాండ్.

'ఎలాగోలా చేసి తుపాకీ ఒట తెచ్చి పెట్టండి'... అమ్మ రికమండేషన్.

నాన్న తుపాకీ తెస్తాడు. చేతిలో పడగానే మనమే రజనీ కాంత్. అమితాబ్ బచ్చన్. జేమ్స్ బాండ్ కృష్ణ చూపుడువేలి మీద దానిని గిర్రున తిప్పినట్టు తిప్పడానికి ట్రై చేయడం. టపాసుల బిళ్ల లేకపోయినా గురి పెట్టి పుటుకు పుటుకు పేల్చడం. రీలు లోడ్ చేస్తే 'ఠపేల్... ఢపేల్' అని పొగలు చిమ్ముతూ తుపాకీ పేలుతుంది. దీపావళికి ముందు దీపావళికి తర్వాత పిల్లలు దొంగలుగా పోలీసులుగా మారిపోతారు. ఎక్కడ చూసినా కాల్పుల మోతే. ఎవరైనా నిద్ర పోతూ ఉంటే చెవి దగ్గర తుపాకీ పెట్టి పేల్చడం. రీలు మొత్తం కాల్చేక అన్‌లోడ్ చేసి రీలు బయటకు తీసి ఎక్కడైనా ఒక్క బిళ్ల పేలకపోయి ఉంటే దానిని మళ్లీ పెట్టి పేల్చడం.

లక్ష్మీ ఔట్లు చాలా గట్టిగా పేలతాయి. పిల్లలకి భయం. పెద్దవాళ్లు కూడా ఇవ్వరు. కాని కాకరపువ్వొత్తులు, పెన్సిళ్లు, రిబ్బన్‌లు, భూచక్రాలు, విష్ణు చక్రాలు.... వీటిని కాలుస్తుంటే పిల్లల ముఖాలు వెలుగుతాయి. కాకర పువ్వొత్తులను అప్పుగా ఇస్తారు కొందరు. పోనీలే తీసుకో అని పంచుతారు కొందరు. విష్ణుచక్రం చేతిలో గిర్రున తిరుగుతుంటే భయం... సరదా. భూచక్రం వరండాలో కాలిస్తే అది నానా హడావిడి చేసి గిర్రున తిరుగుతూ కాంపౌండ్ వాల్ దాకా ఎగురుతుంది. ఒక్కోసారి అమ్మ పాదాల దాకా వెళితే అమె అదిరిపడి సోఫా ఎక్కుతుంది. చిచ్చుబుడ్లకు అల్లరి జాస్తి. కొన్ని తుస్సు మంటాయి. కొన్ని బుస్సుమంటాయి. ఆకాశ చువ్వలు ఉత్త పుణ్యానికైనా ఎగరగలిగేంత దూరం ఎగరమంటాయి. ఇక పాముబిళ్ళలను కాల్చి నల్లగా పొంగే పాములను చూసి థ్రిల్లవడంలో ఎంత థ్రిల్లు.

అత్యంత నిరుపేదలైన పిల్లలకు కూడా దీపావళి ఎంతో కొంత వెసులుబాటు ఇచ్చేది. వారి కోసం తాటాకు టపాకులు ఐదు పైసలకు ఒకటి లెక్కన అమ్మేవారు. నేల టపాకాయలు పదిపైసలకు గుప్పెడు దొరికేవి. వాటిని శక్తి కొద్దీ నేలకు బాదితే ఠాప్పున పేలేవి. అందుకూ డబ్బు లేకపోతే రోలూ రోకలి అని... ఒక ఇనుప గుంట పరికరంలో కొంచెం గంధకంపొడి వేసి దానికి గూటం బిగించి గోడకేసి కొడితే ధామ్మని పేలేది.

పిల్లలు ఈ మాత్రం వాటితో పెద్ద పెద్ద ఔట్లు కొనగలిగే పిల్లలతో పోటీ పడేవారు.

పిల్లలకు ఇప్పుడు అన్నీ ఊరికే అందేస్తున్నాయి. ఎదురుచూసి పొందడంలోని ఆనందం తల్లిదండ్రులు వారికి దూరం చేస్తున్నారు. నోరు తెరిచి అడిగే లోపు అన్నీ తెచ్చి పెడుతున్నారు. లోకంలో అన్నీ ఈజీగా వచ్చి చేరుతాయన్నంత అబద్ధంలో ఉంచుతున్నారు. టపాకాయల్లో కూడా కాలుష్యం ఎక్కువ కలిగించనివి ఉన్నాయి. సరదా పుట్టించేవి ఉన్నాయి. వాటిని కాల్చడంలో ఆనందం పిల్లలకు దక్కాలి. 'టపాకాయలు బోర్' అనేంత వరకూ... 'బొమ్మ తుపాకీతో ఆటలా' అని నవ్వేంత వరకూ పిల్లలు వెళ్లారు. వారు రోజూ ఇంత కంటే పెద్ద తుపాకులతో ట్యాంకర్లతో గేమ్స్ ఆడుతుంటే బొమ్మ తుపాకీతో పోలీస్ వేషం కట్టడంలోని ఆనందం ఏం తెలుస్తుంది.

చిన్న చిన్న సంతోషాల్లోనే పిల్లలు నిజంగా సంతోషంగా ఉంటారు.

ఈసారి వారి చేత మీ చిన్నప్పుడు చేసినవన్నీ చేయించండి. దీపావళి సందడిగా గడపండి.

హ్యాపీ దీపావళి.

సాక్షి విజయవాడ సిటీ

ఎన్టీఆర్ జిల్లా

శనివారం । 22 । అక్టోబర్ । 2022



133 మందికి సీట్ల కేటాయింపు

మొగల్రాజపురం: ఐటీఐల్లో చేరేందుకు శుక్రవారం నగరంలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో నిర్వహించిన కౌన్సెలింగ్‌లో 133 మందికి సీట్లు కేటాయించామని ప్రిన్సిపాల్ ఎం.కనకారావు తెలిపారు.



అర్హత కలిగిన ప్రతి ఒక్కరికీ ఉపాధి

విజయవాడ మాచవరం ఎస్ఆర్ఆర్ అండ్ సీవీఆర్ ప్రభుత్వ కళాశాలలో శుక్రవారం రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో మెగా జాబ్ మేళా జరిగింది.

-6లో▸



ఇంద్రకీలాద్రిపై భక్తుల రద్దీ

ఇంద్రకీలాద్రి: దుర్గమ్మను శుక్రవారం పెద్ద ఎత్తున భక్తులు దర్శించుకున్నారు. తెల్లవారు జాము నుంచి ప్రారంభమైన రద్దీ సాయంత్రం నాలుగు గంటల వరకు కొనసాగింది.

న్యూస్‌రీల్

రేపు ఇంద్రకీలాద్రిపై మహాలక్ష్మి యాగం

ఇంద్రకీలాద్రి(విజయవాడ పశ్చిమ): ధన త్రయోదశిని పురస్కరించుకుని 23వ తేదీ ఆదివారం ఇంద్రకీలాద్రిపై అమ్మవారి సన్నిధిలో మహాలక్ష్మి యాగాన్ని నిర్వహించనున్నట్లు ఆలయ వైదిక కమిటీ పేర్కొంది. ఇంద్రకీలాద్రిపై మల్లేశ్వర స్వామి వారి ఆలయం సమీపంలోని దేవస్థాన యాగశాలలో ఉదయం 8 గంటలకు యాగం ప్రారంభం అవుతుందని.. యాగంలో పాల్గొనే భక్తులు రూ. వెయ్యి టికెట్ కొనుగోలు చేయాల్సి ఉంటుందని తెలిపింది. టికెట్లను దేవస్థాన ఆర్జిత సేవా టికెట్ల కౌంటర్‌తో పాటు ఆన్‌లైన్‌లో పొందవచ్చని వివరించింది. ఇక 24వ తేదీ సోమవారం దీపావళిని పురస్కరించుకుని అమ్మవారి ప్రధాన ఆలయంలో ధనలక్ష్మి పూజ జరుగుతుంది. సాయంత్రం అమ్మవారికి పంచ హారతుల సేవ, అమ్మవారి ఆలయం చుట్టూ దీపాలంకరణ, ఆలయ ప్రాంగణంలో దీపావళి వేడుకల అనంతరం ఆలయ ద్వారాలను మూసి వేస్తారు. సాయంత్రం 6.30 గంటల వరకే భక్తులను అమ్మవారి దర్శనానికి అనుమతిస్తామని ఆలయ అధికారులు పేర్కొన్నారు.

ఉత్సాహంగా 'స్వచ్ఛ వర్సిటీ'



మచిలీపట్నం: దేశవ్యాప్తంగా జరుగుతున్న స్వచ్ఛ భారత్ నినాదస్ఫూర్తితో శుక్రవారం స్థానిక కృష్ణా యూనివర్సిటీలో కూడా జాతీయ సేవాపథకం (ఎన్ఎస్ఎస్) వలంటీర్లు వర్సిటీ ప్రాంగణంలో స్వచ్ఛ విశ్వవిద్యాలయం కార్యక్రమాన్ని చేపట్టారు. 200 మందికి పైగా వలంటీర్లు పాల్గొని వర్సిటీ ప్రాంగణంలోని ప్లాస్టిక్ వ్యర్థాలను తొలగించారు. వర్సిటీ ఎన్ఎస్ఎస్ విభాగం చైర్మన్, ఉపకులపతి ఆచార్య కేబీ చంద్రశేఖర్ పాల్గొని, వ్యర్థాలు ఎక్కడపడితే అక్కడ వేయకుండా సరైన పద్ధతిలో వాటిని ఒక ప్రత్యేక స్థలంలో డంపింగ్ చేసే విధానంపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఆయన మాట్లాడుతూ యూనివర్సిటీని అత్యంత సుందరంగా, శోభాయమానంగా తీర్చిదిద్దేందుకు అధ్యాపకులు, విద్యార్థులు కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో వర్సిటీ ఎన్ఎస్ఎస్ సమన్వయకర్త డా.ఎం.బాబురెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రేపు వాలీబాల్ జిల్లా జట్ల ఎంపిక

విజయవాడ స్పోర్ట్స్: రాష్ట్ర స్థాయి జూనియర్ బాలబాలికల వాలీబాల్ పోటీలకు ప్రాతినిధ్యం వహించే ఉమ్మడి కృష్ణాజిల్లా జట్లను ఈ నెల 23వ తేదీన విజయవాడలోని ఇందిరాగాంధీ మునిసిపల్ కార్పొరేషన్ స్టేడియంలో ఎంపిక చేస్తున్నట్లు కృష్ణాజిల్లా వాలీబాల్ అసోసియేషన్ అధ్యక్షులు ఎస్.బ్రహ్మాజీరావు తెలిపారు. 2004 జనవరి ఒకటో తేదీ తరువాత జన్మించిన వారు ఈ ఎంపిక పోటీలకు అర్హులన్నారు. ఆసక్తి ఉన్న క్రీడాకారులు ఒరిజినల్ జనన ధ్రువీకరణ పత్రం, ఆధార్‌తో 23వ తేదీ ఉదయం 8 గంటలకు ఎంపిక ప్రాంగణంలో సంప్రదించాలన్నారు. ఎంపికైన జిల్లా జట్లు నవంబర్ ఒకటి నుంచి నాల్గో తేదీ వరకు విజయనగరం జిల్లా బొబ్బిలిలో జరిగే రాష్ట్ర స్థాయి పోటీలకు ప్రాతినిధ్యం వహిస్తాయన్నారు.

ఎన్టీఆర్ జిల్లాలో 36 మొబైల్ ఆధార్ కేంద్రాలు

గాంధీనగర్(విజయవాడసెంట్రల్): ఎన్టీఆర్ జిల్లా పరిధిలోని అన్ని మండలాలు, మునిసిపాలిటీలు, నగరపాలక సంస్థలో 36 మొబైల్ ఆధార్ కేంద్రాలు నిర్వహిస్తున్నట్లు జిల్లా గ్రామ, వార్డు సచివాలయ అధికారి కొడాలి అనురాధ తెలిపారు. ఈనెల 25వ తేదీ నుంచి నెలాఖరు వరకు ఇవి ప్రజలకు అందుబాటులో ఉంటాయన్నారు. కొత్తగా ఆధార్ నమోదు, ఆధార్ నమోదు చేసుకుని కార్డు రాని వారు, 5, 15 సంవత్సరాల వయసు దాటిన బాల బాలికలు, ఇతర పౌరులు తమ ఇంటి చిరునామా, మొబైల్ నంబర్, ఫొటో మార్చుకోదల్చిన వారు మొబైల్ కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. 2010 నుంచి 2016 మధ్య ఆధార్ నమోదు చేసుకుని, ఇప్పటివరకు ఒక్కసారి కూడా ఆధార్ కేంద్రాలలో అప్‌డేట్ చేయించుకోనివారు విధిగా ఆధార్ కేంద్రాలను సందర్శించి, డాక్యుమెంట్స్ అప్‌డేట్ చేసుకోవాలని కోరారు.

31 నుంచి అర్చకులకు 'స్పందన'

మచిలీపట్నం టౌన్: అర్చకుల సమస్యల పరిష్కారానికి ఈ నెల 31వ తేదీ నుంచి ప్రత్యేక స్పందన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు జిల్లా దేవదాయ ధర్మదాయశాఖ అధికారి డి. సాయిబాబు శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఇకపై ప్రతి సోమవారం మధ్యాహ్నం 3 నుంచి 5 గంటల వరకు మచిలీపట్నంలోని ఆంధ్ర జాతీయ కళాశాలలో ఉన్న డీఈవో కార్యాలయంలో ఈ ప్రత్యేక స్పందన కార్యక్రమాన్ని నిర్వహిస్తామన్నారు. ఈ అవకాశాన్ని జిల్లాలోని అర్చకులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

త్యాగ నిరతికి సెల్యూట్



ఒంటిపై ఖాకీ యూనిఫాం.. తలపై టోపీ.. ఆ టోపీపై మూడు సింహాలు.. చేతిలో లాఠీ.. ఈ ఆహార్యంతో కళ్లెదుట నడిచొచ్చే న్యాయమే పోలీసు.. 24గంటలూ ప్రజల సంరక్షణే ధ్యేయంగా పని చేసే ఏకైక వ్యవస్థ పోలీస్. ఈ క్రమంలో ఎంతో మంది తమ ప్రాణాలను సైతం లెక్కచేయక పోరాడి అసువులు బాశారు. వారి నిబద్ధతను, త్యాగాన్ని జ్ఞప్తికి తెచ్చుకుంటూ పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని విజయవాడలో ఘనంగా నిర్వహించారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై అమరవీరుల స్థూపం వద్ద నివాళి అర్పించారు. సిబ్బంది గౌరవ వందనం సమర్పించారు. హోంమంత్రి తానేటి వనిత, డీజీపీ రాజేంద్రనాథ్‌రెడ్డి, ఎన్టీఆర్ జిల్లా పోలీస్ కమిషనర్ టి.కె. రాణా తదితరులు పాల్గొన్నారు.

– సాక్షి ఫొటోగ్రాఫర్, విజయవాడ



వీరులారా వందనం.. పోలీసు అమరవీరుల స్థూపం వద్ద నివాళి అర్పిస్తున్న సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి, మంత్రి వనిత, ఇతర అధికారులు





కార్యక్రమానికి హాజరైన జెడ్పీ చైర్ పర్సన్ ఉప్పాల హారిక, విప్ ఉదయభాను, ఎమ్మెల్యేలు, ఇతర ప్రజాప్రతినిధులు



అమర వీరులకు అంజలి ఘటిస్తున్న పోలీసు సిబ్బంది

పేదల ఆరోగ్యానికి పెన్నిధి

విజయవాడ జీజీహెచ్‌లో 24/7 వ్యాధి నిర్ధారణ పరీక్షలు

- అందుబాటులో అధునాతన పరికరాలు
- ఏ కార్పొరేట్ ఆస్పత్రిలోనూ లేని విధంగా సేవలు
- పనిచేస్తున్న మైక్రో బయాలజీ, బయోకెమిస్ట్రీ, పాథాలజీ, రేడియాలజీ విభాగాలు
- మాన్యువల్‌గా నిపుణులైన వైద్యులతో కచ్చితమైన నిర్ధారణ

లబ్బీపేట(విజయవాడ తూర్పు): ఎవరైన రోగికి మెరుగైన వైద్యం చేయాలంటే తొలుత అది ఏ వ్యాధో కచ్చితంగా నిర్ధారణ కావాలి. అందుకోసం పలు రకాల రక్త పరీక్షలు, ఈసీజీ, స్కాన్ తదితర పరీక్షలు వైద్యులు సూచిస్తుంటారు. అయితే కార్పొరేట్ ఆస్పత్రుల్లో ఎనలైజర్స్‌తో పరీక్షలు చేస్తూ ఫలితాలు ఇస్తుండగా, విజయవాడ ప్రభుత్వాస్పత్రిలో నిపుణులైన వైద్యులు మాన్యువల్‌గా చేసి కచ్చితమైన రిపోర్టులు ఇస్తున్నారు. అంతేకాకుండా ఇప్పుడు 24/7 ల్యాబ్ సేవలను అందుబాటులోకి తెచ్చారు. దీంతో ప్రభుత్వాస్పత్రిలో ఇచ్చే రిపోర్టులపై ప్రజలకు నమ్మకం కుదిరింది. కార్పొరేట్‌కు వెళితే డబ్బులు కోసం అనవసరమైన పరీక్షలు చేసి, రిపోర్టులు సైతం సరిగా ఇవ్వకపోవడంతో రోగులు ఇబ్బందులకు గురవుతున్నారు. దీంతో పేద, మధ్యతరగతి ప్రజలతో పాటు ఉన్నత వర్గాలకు చెందిన వారు కూడా ఇటీవల ఎక్కువగా ప్రభుత్వాస్పత్రిని ఆశ్రయిస్తున్నారు.

నిపుణుల పర్యవేక్షణలో...

సిద్ధార్థ వైద్య కళాశాలలో బయోకెమిస్ట్రీ, మైక్రోబయాలజీ, పాథాలజీ, రేడియాలజీ విభాగాలు ప్రభుత్వాస్పత్రికి అనుబంధంగా పనిచేస్తుంటాయి. ఆస్పత్రికి వచ్చే రోగులకు బ్లడ్ శాంపిల్స్ సేకరించి, అవసరమైన విభాగానికి పంపిస్తే, అక్కడ వైద్యుల పర్యవేక్షణలో నిర్ధారణ చేస్తుంటారు. ఆ పరీక్ష ఫలితంపై ఏదైనా సందేహం ఉంటే.. ఇద్దరు ముగ్గురు పరీక్షించి నిర్ధారించిన తర్వాతే ఫలితాన్ని వెల్లడిస్తారు. ఇలా ల్యాబ్ టెక్నీషియన్స్‌తో పాటు, పోస్టు గ్రాడ్యుయేషన్ విద్యార్థులు, అసిస్టెంట్, అసోసియేట్ ప్రొఫెసర్‌లు, ప్రొఫెసర్‌లు సేవలు అందిస్తుంటారు.



24 గంటల ల్యాబ్‌లో పరీక్షలు చేస్తున్న టెక్నీషియన్

సెప్టెంబరులో నిర్ధారణ పరీక్షలు ఇలా..

రక్త పరీక్షలు:	48,536
అల్ట్రాసౌండ్ స్కాన్‌లు:	6,806
ఎక్స్‌రేలు:	10,308
సీటీ స్కానింగ్‌లు:	4,152
ఎంఆర్‌ఐలు:	400

కచ్చితమైన నిర్ధారణ..



ప్రభుత్వాస్పత్రికి వచ్చిన రోగికి అనవసరమైన పరీక్షలు చేయకుండా, వారికి ఉన్న లక్షణాలను గుర్తించి అవసరమైన పరీక్షలు చేస్తూ, వ్యాధి నిర్ధారణ చేస్తున్నాం. కచ్చితమైన వ్యాధి నిర్ధారణతో సత్వర వైద్యం చేసి రోగికి స్వస్థత చేకూరుస్తున్నాం. ప్రజలకు నమ్మకం కలిగేలా సేవలు అందించడంతో ఇక్కడకు వస్తున్న రోగుల సంఖ్య రోజు రోజుకు పెరుగుతోంది. వారి నమ్మకాన్ని నిలబెడుతూ వైద్యం చేస్తున్నాం.

– డాక్టర్ బి. సౌభాగ్యలక్ష్మి, సూపరింటెండెంట్, జీజీహెచ్, విజయవాడ

నిరంతరం రక్త పరీక్షలు..

ప్రభుత్వాస్పత్రిలో 24 గంటల రక్తపరీక్షా కేంద్రం అందుబాటులో ఉంది. ఏ సమయంలో రోగి ఆస్పత్రికి వచ్చినా తక్షణమే రక్తపరీక్షలు చేసి రిపోర్టులు ఇస్తారు. అందుకోసం ప్రత్యేకంగా సిబ్బందిని కేటాయించారు. అన్ని విభాగాల్లో అత్యాధునిక వ్యాధి నిర్ధారణ పరికరాలను సైతం ప్రభుత్వం సమకూర్చింది. పాత, కొత్త ఆస్పత్రుల్లో టెక్నీషియన్ల కొరత లేకుండా ఖాళీలన్నీ భర్తీ చేసింది.

అందుబాటులో రేడియాలజీ విభాగం..

ప్రస్తుతం ప్రభుత్వాస్పత్రిలో సీటీస్కాన్, ఎంఆర్ఐ స్కానింగ్ యంత్రాలు 24 గంటలూ అందుబాటులో ఉంటున్నాయి. పీపీపీ విధానంలో మరో సీటీ స్కానింగ్ యంత్రం అందుబాటులో ఉంది. రోగి ఏ సమయంలో ఆస్పత్రికి వచ్చినా స్కానింగ్ చేసేందుకు 24 గంటలూ టెక్నీషియన్స్ సిద్ధంగా ఉంటారు. ఒకవేళ రిపోర్టు అత్యవసరమైతే, అర్ధ రాత్రి కూడా రేడియాలజిస్టు పరీక్షించి రిపోర్టు ఇస్తారు. ఏ కార్పొరేట్ ఆస్పత్రిలో అర్ధరాత్రి రిపోర్టు ఇచ్చే విధానం లేదు. ఒక ప్రభుత్వాస్పత్రిలోనే అందుబాటులో ఉంది. అంతేకాదు అల్ట్రాసౌండ్ యూనిట్‌లు ఎనిమిది వరకూ అందుబాటులో ఉన్నాయి. పాత ఆస్పత్రిలో రెండు, డయాగ్నోస్టిక్ బ్లాక్‌లో రెండు, సూపర్‌స్పెషాలిటీ బ్లాక్‌లో రెండు, మరో రెండు మొబైల్ యూనిట్స్ ఉన్నాయి.

మంగళగిరి మణిపూస సాదియా

- పవర్ లిఫ్టర్‌ను వరించిన 'సాక్షి' ఎక్సలెన్స్ అవార్డు
- హైదరాబాద్‌లో పురస్కారం ప్రదానం
- బాలికలకు ఆదర్శం అక్కాచెల్లెళ్లు సాదియా, ఆసియా



టర్కీలో జరిగిన పోటీలలో స్వర్ణ పతకం సాధించిన షేక్ సాదియా అల్మాస్ (ఫైల్)

మంగళగిరి: తండ్రి బాటలో పయనిస్తూ పవర్ లిఫ్టింగ్‌లో సత్తా చాటుతూ అంతర్జాతీయ స్థాయిలో మణిపూసలై మెరుస్తున్నారు మంగళగిరి అక్కాచెల్లెళ్లు సాదియా అల్మాస్, ఆసియా. ఎన్నో పతకాలు సాధించి గుంటూరు జిల్లా కీర్తిపతాకను రెపరెపలాడిస్తున్నారు. సాదియా అల్మాస్ తాజాగా శుక్రవారం సాక్షి మీడియా ఎక్సలెన్స్ అవార్డును హైదరాబాద్‌లో అందుకున్నారు. ఈ సందర్భంగా ఆమె తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

చిన్నతనం నుంచే..

సాదియా అల్మాస్ చిన్నతనం నుంచే తండ్రి ఆధ్వర్యంలో శిక్షణ పొంది అనేక పోటీలలో పాల్గొన్నారు. ప్రస్తుతం తాడేపల్లిలో బీఏ చదువుతున్న సాదియా సివిల్స్ కోచింగ్ తీసుకుంటూనే పవర్‌లిఫ్టింగ్‌లో రాణిస్తున్నారు. స్ట్రాంగ్ గర్ల్ ఆఫ్ ఇండియా టైటిల్ విజేతగా నిలిచారు. జాతీయ, అంతర్జాతీయ పోటీలలో రాణించి అనేక పతకాలు సాధించారు. ఈ ఏడాది టర్కీలో జరిగిన ఆసియాస్థాయి పవర్ లిఫ్టింగ్ చాంపియన్ షిప్ పోటీలలో భారత్‌కు ప్రాతినిధ్యం వహించి స్వర్ణపతకం సాధించారు. దీంతో రాష్ట్ర ప్రభుత్వం తరుపున అప్పటి పర్యాటక, క్రీడల శాఖ మంత్రి అవంతి శ్రీనివాస్ రూ.5లక్షల నగదు బహుమతిని సాదియాకు ప్రకటించారు. డెప్యూటీ సీఎం అంజాద్ బాషా, శాప్ చైర్మన్ బైరెడ్డి సిద్దార్థరెడ్డి ఆమెను అభినందించారు. ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డి(ఆర్కే) రూ.లక్ష నగదు బహుతి అందించారు. నగరంలో పవర్‌లిఫ్టింగ్ స్టేడియం నిర్మాణానికి స్థలం కేటాయించేలా చర్యలు చేపడతానని చెప్పారు.

తండ్రే కోచ్

మంగళగిరికి చెందిన షేక్ సంధాని 2004లో ఆసి యా పవర్ లిఫ్టింగ్‌లో సత్తా చాటి రజిత పతకాన్ని సాధించారు. ఆ తర్వాత నగరంలో ఫిట్ జోన్ ఏర్పాటు చేసి యువకులకు వ్యాయామ శిక్షణ ఇస్తున్నారు. ఈయనకు ఇద్దరు కుమార్తెలు ఆసి యా, సాదియా అల్మాస్ ఉన్నారు. వీరినీ ఆయ న పవర్‌లిఫ్టర్లుగా తీర్చిదిద్దారు. ఆసియా ప్రస్తుతం ఎంబీబీఎస్ చదువుతూ ప వర్ లిఫ్టింగ్‌లో రాణిస్తున్నారు.

సాదియా సాధించిన పతకాలు ఇవే..

- ఆసియాస్థాయి పవర్‌లిఫ్టింగ్ పోటీలలో ఒక రజితం, రెండు స్వర్ణాలు.
- జూనియర్ వరల్డ్ పవర్ లిఫ్టింగ్ పోటీలలో సిల్వర్ పతకం.
- సబ్ జూనియర్ పవర్ లిఫ్టింగ్ పోటీలలో 395.7 కిలోల బరువు ఎత్తి ఓవరాల్ చాంపియన్‌గా నిలిచి బంగారు పతకం. వ్యక్తిగత స్క్వాట్ 175 కేజీల విభాగంలో స్వర్ణ పతకం. ఇంకా జాతీయ స్థాయిలో అనేక పతకాలు సాధించారు.

తెలుగు భాషకు నృత్యార్చన

నాట్యనీరాజనం.. కూచిపూడి నృత్య ప్రదర్శన చేస్తున్న చిన్నారి

వీనుల విందు.. భగవద్గీతను ఆలపిస్తున్న చిన్నారులు



నాట్యవేద(అకాడమీ ఆఫ్ డ్యాన్స్ అండ్ మ్యూజిక్) 17వ వార్షికోత్సవం సందర్భంగా తెలుగు భాషకు నృత్యార్చన కార్యక్రమాన్ని నిర్వహించారు. దుర్గాపురంలోని ఘంటసాల వెంకటేశ్వరరావు ప్రభుత్వ నృత్య, సంగీత కళాశాలలో శుక్రవారం జరిగిన ఈ కార్యక్రమంలో యువ నృత్య కళాకారులు జంగం మనీష చక్రవర్తి, జంగం శిరీషా చక్రవర్తి నృత్య పర్యవేక్షణలో ప్రదర్శించిన కూచిపూడి సంప్రదాయంలోని అంశాలు మనోహరంగా సాగాయి. అనంతరం పలువురు చిన్నారులు భగవద్గీత రెండు అధ్యాయాలను మధురంగా వినిపించారు. కార్యక్రమంలో నాట్యవేద వ్యవస్థాపకుడు జంగం శ్రీనివాస చక్రవర్తి తదితరులు పాల్గొన్నారు.

– విజయవాడ కల్చరల్

పోరంకిలో వృద్ధుడు ఆత్మహత్య


మృతుడు వెంకట వరప్రసాదరావు

పెనమలూరు: పోరంకి గ్రామంలో వృద్ధుడు ఆత్మహత్యకు పాల్పడ్డాడు. పెనమలూరు సీఐ ఆర్.గోవిందరాజు తెలిపిన వివరాల ప్రకారం పోరంకి ప్రభునగర్ శ్రీనగర్‌కాలనీకి చెందిన చింత వెంకట వరప్రసాదరావు (75) ఆకాశవాణిలో పని చేసి ఉద్యోగ విరమణ చేశాడు. అతను తన కుమారుడు చింతా రాధాకృష్ణమూర్తితో కలిసి అపార్టుమెంట్‌లో ఉంటున్నాడు. శుక్రవారం ఉదయం తండ్రికి మందు బిళ్లలు ఇవ్వటానికి కుమారుడు బెడ్‌రూమ్‌లోకి వెళ్లాడు.అయితే అప్పటికే వరప్రసాదరావు దుప్పటితో సీలింగ్ ఫ్యాన్‌కు ఉరేసుకుని అపస్మారకస్థితిలో ఉన్నాడు. అతని ప్రాణాలు కాపాడే యత్నం చేయగా అంతలోనే మృతి చెందాడు. ఈ ఘటనపై కుమారుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు.

ఎస్సీ, ఎస్టీ కేసులో జైలు శిక్ష, జరిమానా

చిలకలపూడి(మచిలీపట్నం): ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులో జైలు శిక్ష, జరిమానా విధిస్తూ ఎస్సీ, ఎస్టీ కోర్టు ప్రత్యేక జిల్లా న్యాయమూర్తి ఎ.నరసింహమూర్తి శుక్రవారం తీర్పు చెప్పారు. ముసునూరు మండలం కాట్రేనిపాడు గ్రామానికి చెందిన పల్లపోతు రాంబాబు మామిడితోటలో ఉండగా అదే గ్రామంలోని ఎస్సీ కాలనీకి చెందిన మహిళ గేదెలను మేపుతూ తోటలోకి వచ్చింది. అది చూసిన రాంబాబు ఆమెపై దుర్భాషలాడి అసభ్యకరంగా ప్రవర్తించాడు. బాధితురాలు నూజివీడు రూరల్ పోలీసులకు ఫిర్యాదు చేయటంతో కేసు నమోదు చేశారు. ఈ కేసుకు సంబంధించి ప్రాసిక్యూషన్ తరఫున ఏపీపీ కమ్మగంటి చంద్రశేఖర్ పది మంది సాక్షులను విచారించారు. రాంబాబుపై నేరం రుజువు కావటంతో అసభ్యకరంగా ప్రవర్తించినందుకు మూడేళ్ల జైలు శిక్ష, వెయ్యి రూపాయలు జరిమానా, కులదూషణ కేసులో ఐదేళ్ల జైలుశిక్ష , వెయ్యి రూపాయల జరిమానా విధించారు. ఈ రెండు శిక్షలు ఏకకాలంలో అమలుచేయాలని న్యాయమూర్తి తీర్పులో పేర్కొన్నారు.

ఏటీఎం వద్ద మోసం : వృద్ధుని ఖాతా ఖాళీ

గాంధీనగర్(విజయవాడసెంట్రల్): నగదు డ్రా చేయమని ఏటీఎం కార్డు ఇస్తే కార్డు మార్చి వృద్ధుడిని మోసం చేసిన ఘటన భవానీపురం పోలీసు స్టేషన్ పరిధిలో జరిగింది. గొల్లపూడి గ్రామానికి చెందిన పంచుమర్తి వెంకటేశ్వరరావుకు ఎస్‌బీఐలో సేవింగ్స్ ఖాతా ఉంది. తరచూ వన్ సెంటర్‌లోని ఏటీఎం వద్దకు వెళ్లి సెక్యూరిటీ, ఇతరుల సహాయంతో నగదు డ్రా చేస్తూ ఉంటాడు. ఈనెల 18న ఏటీఎం వద్దకు వెళ్లి అక్కడ ఉన్న ఓ వ్యక్తికి తన కార్డు ఇచ్చి రూ.2వేలు డ్రా చేయమని పిన్ నంబర్ చెప్పాడు. అతను డ్రా చేసి నగదు, ఏటీఎం కార్డు వెంకటేశ్వరరావుకు ఇచ్చాడు. మరుసటి రోజు 19వ తేదీన వెంకటేశ్వరరావు కుమార్తె అతని ఫోన్‌లో మెసేజ్‌లు చూడగా 18వ తేదీన రూ.40వేలు, 19న మరో రూ.40వేలు డ్రా చేసినట్లు ఉంది. తండ్రిని అడగ్గా, తాను రూ.2వేలు మాత్రమే డ్రా చేశానని చెప్పాడు. వెంటనే బ్యాంకుకు వెళ్లి ఆరా తీయగా లావాదేవీలు పరిశీలించి ఖాతా నుంచి రూ.80 వేలు డ్రా చేసినట్లు చెప్పారు. వెంకటేశ్వరరావు ఏటీఎం కార్డు చూసుకోగా అది అతనిది కాదని తేలింది. ఏటీఎం వద్ద ఉన్న వ్యక్తి తనను మోసం చేశాడని గ్రహించిన బాధితుడు భవానీపురం పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

అర్హత కలిగిన ప్రతి ఒక్కరికీ ఉపాధి

- ఎమ్మెల్యే మల్లాది విష్ణు
- మెగా జాబ్‌మేళాకు విశేష స్పందన
- ఉద్యోగాలకు 129 మంది ఎంపిక


మెగా జాబ్ మేళాలో ఇంటర్వ్యూ కోసం రిజిస్ట్రేషన్ చేయించుకుంటున్న అభ్యర్థులు (ఇన్‌సెట్) మెగా జాబ్ మేళాకు చంటిపాపతో వచ్చిన మహిళ



మెగా జాబ్ మేళా ప్రారంభ కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే మల్లాది విష్ణు

మధురానగర్(విజయవాడ సెంట్రల్): అర్హత కలిగిన ప్రతి ఒక్కరికీ ఉపాధి కల్పించేందుకు సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి కృషి చేస్తున్నారని ఎమ్మెల్యే మల్లాది విష్ణు అన్నారు. మాచవరం ఎస్ఆర్ఆర్ అండ్ సీవీఆర్ ప్రభుత్వ కళాశాలలో శుక్రవారం రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో మెగా జాబ్ మేళా జరిగింది. కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని జాబ్‌మేళాను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్య పూర్తిచేసుకున్న వారందరికీ ఉపాధి కల్పించాలనే సదుద్దేశంతో రాష్ట్రవ్యాప్తంగా జాబ్ మేళాలు నిర్వహిస్తున్నామన్నారు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన దగ్గర నుంచి ఉపాధి అవకాశాలు మెరుగు పరిచామన్నారు. అర్హతకు తగిన ఉద్యోగం కల్పించటం ప్రభుత్వ బాధ్యతగా గుర్తించి పనిచేస్తున్నామన్నారు. విద్యార్థులు వారిలోని నైపుణ్యాలను మెరుగుపరుచుకోవటం ద్వారా మరింత మెరుగైన అవకాశాలు లభిస్తాయని అన్నారు. మెగా మేళాలను సద్వినియోగం చేసుకుని జీవితంలో నిర్దేశించుకున్న లక్ష్యాలు చేరుకోవాలని సూచించారు.

మెగా మేళాలో 129 మంది ఎంపిక

మెగా జాబ్‌మేళాలో 15 కంపెనీలు పాల్గొని ఇంటర్వ్యూలు నిర్వహించి వారికి అవసరమైన 129 మందిని ఎంపిక చేసుకున్నారు. మేళాకు మొత్తం 883 మంది హాజరుకాగా వారికి దశల వారీగా ఇంటర్వ్యూలు నిర్వహించి 129 మందిని ఎంపిక చేసి నియామక పత్రాలు అందజేశారు. కార్యక్రమంలో జిల్లా నైపుణ్యాభివృద్ధి సంస్థ అధికారి డాక్టర్ పి.నరేష్‌కుమార్, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె.భాగ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

ట్రయల్ రన్ విజయవంతం

ఎన్టీఆర్ జిల్లాలో 16 మండలాల్లో 'ఫ్యామిలీ డాక్టర్' సేవలు


ఫ్యామిలీ డాక్టర్ సేవలు అందుతున్న తీరును క్షేత్రస్థాయిలో పరిశీలిస్తున్న డీఎంహెచ్‌వో డాక్టర్ సుహాసిని

లబ్బీపేట(విజయవాడ తూర్పు): రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెడుతున్న ఫ్యామిలీ డాక్టర్ విధానంపై ట్రయల్‌రన్ శుక్రవారం ఎన్టీఆర్ జిల్లాలో విజయవంతంగా నిర్వహించారు. జిల్లాలోని 16 మండలాల్లోని వైఎస్సార్ విలేజ్ హెల్త్ క్లినిక్స్‌కు వైద్యులు, వైద్య సిబ్బంది వెళ్లి రోగులకు పరీక్షలు చేశారు. వైద్య శాఖ ఉన్నతాధికారులు తమకు కేటాయించిన మ్యాపింగ్ ప్రకారం పీహెచ్‌సీల నుంచి వైద్యులు ఆయా విలేజ్ హెల్త్ క్లినిక్‌లకు వెళ్లారు. అక్కడ ఆ గ్రామంలోని ఏఎన్ఎంలు, ఆశ కార్యకర్తలు, మల్టీలెవల్ హెల్త్ ప్రొవైడర్‌లు వైద్యులకు సహకారం అందించారు. ఈ సందర్భంగా తలెత్తిన సాంకేతిక సమస్యలను పరిష్కరిస్తూ రోగులకు వైద్య సేవలు అందించారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి డాక్టర్ మాచర్ల సుహాసిని ఇబ్రహీంపట్నం పీహెచ్‌సీ పరిధిలోని జూపూడి, చంద్రాల పీహెచ్‌సీ పరిధిలోని గణపవరం వైఎస్సార్ హెల్త్ క్లినిక్‌లను క్షేత్రస్థాయిలో సందర్శించారు. కార్యక్రమంలో జిల్లా అదనపు వైద్య ఆరోగ్యశాఖాధికారి డాక్టర్ జూపూడి ఉషారాణి, డెప్యూటీ డీఎంహెచ్‌ఓ డాక్టర్ నళినీదేవి, ఇమ్యునైజేషన్ అధికారిణి డాక్టర్ అమృత, బాల స్వస్థ కార్యక్రమ సమన్వయ అధికారి డాక్టర్ మాధవి, జిల్లా మలేరియా అధికారి డాక్టర్ మోతీబాబు పాల్గొన్నారు.

స్త్రీ, పురుష సమానత్వ సాధనకు కృషి చేద్దాం

ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ ఢిల్లీరావు


ఆన్‌లైన్ పోర్టల్‌ను ప్రారంభిస్తున్న కలెక్టర్ ఢిల్లీరావు, చిత్రంలో సీఐడీ ఎస్పీ సరిత తదితరులు

మొగల్రాజపురం(విజయవాడ తూర్పు): సమాజంలో స్త్రీ, పురుషుల సమానత్వాన్ని సాధించేందుకు స్టెప్ ఏ హెడ్ ఫర్ ఈక్వాలిటీ (సేఫ్) సంస్థతో కలిసి పనిచేసేందుకు తామంతా సిద్ధంగా ఉన్నామని ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ ఎస్.ఢిల్లీరావు చెప్పారు. సిద్ధార్థ ఆడిటోరియంలో 'సేఫ్' సంస్థ ఆధ్వర్యంలో శుక్రవారం నగరంలోని వివిధ కళాశాలల్లో ఏర్పాటు చేసిన సేఫ్ కమిటీలకు ఐడీ కార్డుల అందజేయడంతో పాటుగా సేఫ్ సంస్థకు చెందిన వెబ్‌సైట్‌ను ప్రారంభించారు. కార్యక్రమానికి ఢిల్లీరావు ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ ఇప్పటికీ పురుషుల కంటే మహిళలు తక్కువ అనే భావన ఇంకా కొనసాగుతోందన్నారు. మహిళలు, పురుషులు సమానమనే భావాన్ని కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. మహిళలకు రాజ్యాంగం అనేక హక్కులను కల్పించిందని వాటిపై మహిళలకు అవగాహన కల్పించాలన్నారు. మహిళలపై జరుగుతున్న మానసిక వేధింపులు, లైంగిక దాడులకు సంబంధించిన కొన్ని సంఘటనల్లో మహిళల పాత్ర కూడా ఉండటం చూస్తున్నామన్నారు. స్త్రీ, పురుషుల సమానత్వం అనే భావనను విద్యార్థి దశ నుంచే తీసుకువచ్చేందుకు సేఫ్ సంస్థ అడుగులు వేయడం అభినందనీయమన్నారు. స్త్రీ, పురుషుల సమానత్వ భావన ముందుగా కుటుంబం నుంచే ప్రారంభం కావాలన్నారు. సీఐడీ ఎస్పీ సరిత మాట్లాడుతూ ఆడపిల్లల్లో తల్లిదండ్రులు ధైర్యాన్ని నింపాలని చెప్పారు. సేఫ్ సంస్థ అధ్యక్షురాలు జోత్స్న మాట్లాడుతూ కళాశాలల్లో ఏర్పాటు చేసిన ఈ సేఫ్ కమిటీల్లోని సభ్యులు విద్యార్థుల ప్రవర్తనపై నిఘా ఉంచి అసభ్యంగా ప్రవర్తిస్తున్న వారికి కౌన్సెలింగ్ ఇస్తారన్నారు. సిద్ధార్థ మహిళా కళాశాల ప్రిన్సిపాల్ విజయలక్ష్మి, ఎస్‌వీడీఎస్ లా కళాశాల ప్రిన్సిపాల్ సీహెచ్ దివాకర్ బాబు, కేబీఎస్ కళాశాల ప్రిన్సిపాల్ బి.నారాయణ, నలందా కళాశాల ప్రిన్సిపాల్ ఎం.అనురాధ తదితరులు పాల్గొన్నారు.

ప్రియుడి ఆత్మహత్యా యత్నం



కంచికచర్లలో గొంతు కోసుకున్న కోటేశ్వరరావు

కంచికచర్ల: ప్రియురాలు తన ప్రేమను తిరస్కరించటంతో ఓ వ్యక్తి ఆత్మహత్యకు ప్రయత్నించిన సంఘటన కంచికచర్లలో శుక్రవారం జరిగింది. సేకరించిన వివరాల ప్రకారం స్థానిక జంగాల కాలనీకి చెందిన పసుపులేటి కోటేశ్వరరావు(35) అనే వ్యక్తి అదే గ్రామానికి చెందిన మహిళతో కొంతకాలంగా సహజీవనం చేస్తున్నాడు. ఇప్పుడు ఆమె తన వద్దకు రావద్దంటూ, అతని ప్రేమను నిరాకరించటంతో ఆ వ్యక్తి చాకుతో గొంతు కోసుకున్నాడు. గతంలో కూడా రెండుసార్లు ఆత్మహత్యా యత్నానికి పాల్పడ్డాడని స్థానికులు చెబుతున్నారు. గొంతు కోసుకున్న వ్యక్తిని గమనించిన చుట్టుపక్కల వారు వైద్య చికిత్స కోసం ప్రయివేటు వాహనంపై నందిగామ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అనంతరం మెరుగైన వైద్యం కోసం 108 అంబులెన్స్ వాహన సిబ్బంది విజయవాడ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. తమకు ఎటువంటి సమాచారం అందలేదని పోలీసులు తెలిపారు.

విద్యుదాఘాతంతో క్వారీ కార్మికుడి మృతి

వినగడప(గంపలగూడెం): వినగడప శివారు పేరంటాళ్ల గుట్ట వద్ద శ్రీ లక్ష్మీ స్టోన్ క్రషర్స్‌లో పనిచేస్తున్న సునీల్ సింగ్(32) కరెంటు షాక్‌కు గురై మృతి చెందినట్లు ఎస్ఐ వి.సతీష్ శుక్రవారం తెలిపారు. వివరాలు ఇలా ఉన్నాయి. ఉత్తరాఖండ్ రాష్ట్రానికి చెందిన రుద్రప్రయాగ జిల్లా మూస్కండ్ గ్రామానికి చెందిన సునీల్ సింగ్ గత కొంతకాలంగా క్వారీలో పనిచేస్తున్నాడు. వెల్డింగ్ చేస్తున్న సందర్భంలో విద్యుత్‌షాక్‌కు గురై మృతి చెందినట్లు ఎస్ఐ తెలిపారు. సంఘటనపై మృతుని బాబాయి రంజిత్ సింగ్ ఫిర్యాదు మేరకు కేసు నమోదుచేసి విచారణ చేస్తున్నట్లు ఎస్ఐ వివరించారు.

పంచారామాలకు ఆర్టీసీ ప్రత్యేక బస్సులు


పంచారామాల యాత్రకు సంబంధించిన కరపత్రాలను ప్రదర్శిస్తున్న ఆర్ఎం యేసుదానం

బస్టాండ్ (విజయవాడ పశ్చిమ): పవిత్ర కార్తికమాసంలో యాత్రికులు ఒకే రోజులో పంచారామాలను దర్శించుకుని వచ్చే సదుపాయాన్ని రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ కల్పించినట్లు ఎన్టీఆర్ జిల్లా ప్రజా రవాణా అధికారి ఎం.ఏసుదానం తెలిపారు. పండిట్ నెహ్రూ బస్‌స్టేషన్ ఆవరణలోని విజయవాడ రీజనల్ మేనేజర్ కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కార్తిక మాసంలో పంచారామాలైన అమరావతి అమరారామం, భీమవరంలోని సోమారామం, పాలకొల్లు క్షీరారామం, ద్రాక్షారామం, సామర్ల కోటలోని కుమార భీమేశ్వరంలను ఒక్కరోజులో దర్శించుకుని వచ్చే విధంగా ఆర్టీసీ బస్సులను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ బస్సు సర్వీసులు ఈ నెల 29, 30, 31, నవంబర్ 5, 6, 7, 8, 12, 13, 14 ,19, 20, 21 తేదీలలో ఆటోనగర్ టెర్మినల్‌లో తెల్లవారు జామున 3 గంటలకు, పండిట్ నెహ్రూ బస్‌స్టేషన్‌లో ఉదయం 4 గంటలకు బయలుదేరి అదే రోజు రాత్రి తిరిగి విజయవాడ చేరుకుంటాయని తెలిపారు. ఈ బస్సుల్లో చార్జీలను సూపర్ లగ్జరీలో రూ.1100, అల్ట్రా డీలక్స్‌లో రూ.1055 గా నిర్ణయించారు. త్రిలింగ దర్శిని, అరుణాచలేశ్వరుని దర్శనంకు ప్రత్యేక బస్సులు నడుపుతున్నట్లు తెలిపారు. త్రిలింగ దర్శిని యాత్రలో ప్రముఖ శైవక్షేత్రాలైన యాగంటి, మహానంది, శ్రీశైలం పుణ్యక్షేత్రాలు ఒకేసారి దర్శించుకోవచ్చని తెలిపారు. ఈ బస్సులు కార్తిక మాసంలో ప్రతి శనివారం రాత్రి 8 గంటలకు పండిట్ నెహ్రూ బస్‌స్టేషన్ నుంచి బయలు దేరుతాయని తెలిపారు. అరుణాచలేశ్వరుని దర్శించుకునే భక్తుల కోసం వచ్చేనెల 5 వ తేదీ రాత్రి 9 గంటలకు ప్రత్యేక బస్సును నడుపుతున్నట్లు తెలిపారు. ఈ బస్సు శ్రీకాళహస్తి, కాణిపాకం, శ్రీపురం గోల్డెన్ టెంపుల్‌ను దర్శించుకుని 7వ తేదీన అరుణాచలం గిరిప్రదర్శన అనంతరం 8వ తేదీ ఉదయం విజయవాడ చేరుకుంటుంది. ఈ బస్సులలో ప్రయాణించే వారు ఆన్ లైన్ రిజర్వేషన్‌ను గాని లేక దగ్గరలోని బస్సు డిపోలలో రిజర్వేషన్ చేసుకోవచ్చని తెలిపారు. త్రిలింగ దర్శినికి చార్జి రూ.1800, అరుణాచలేశ్వరుని దర్శనానికి రూ.2960 గా నిర్ణయించినట్లు తెలిపారు. ఈ తేదీలలోనే కాకుండా బృందాలుగా 40/36 మంది ప్రయాణించే యాత్రికుల కోసం ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేస్తామన్నారు. ఈ బస్సులు వారి నివాస స్థలంనుంచి యాత్రా స్థలాలకు వెళ్లి తిరిగి నివాస స్థలంకు చేరుకుంటాయన్నారు. యాత్రికులు ఈ బస్సులను సద్వినియోగం చేసుకుని సురక్షితంగా ప్రయాణం చేయాలని ఆయన కోరారు.

మోపిదేవిలో నాగులచవితికి ఏర్పాట్లు పూర్తి


నాగులచవితి కరపత్రాలు విడుదల చేస్తున్న ఆలయ ఏసీ చక్రధరరావు

మోపిదేవి: ప్రసిద్ధ పుణ్యక్షేత్రం మోపిదేవిలో ఉన్న శ్రీవల్లీ దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వరస్వామివారి దేవస్థానంలో నాగులచవితి వేడుకలు ఈ నెల 29వ తేదీ అత్యంత వైభవంగా నిర్వహించనున్నట్లు ఆలయ ఏసీ ఎన్.సూర్యచక్రధరరావు తెలిపారు. ఆలయ ప్రాంగణంలో శుక్రవారం ఉదయం నాగులచవితి ఉత్సవాల కరపత్రాలు విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్తిక మాసం నెల రోజులపాటు అక్టోబర్ 26 నుంచి నవంబర్ 23వ తేదీ వరకు సంప్రదాయబద్ధంగా భక్తిశ్రద్ధలతో స్వామివారికి విశేష పూజలు నిర్వహించనున్నట్లు తెలిపారు. అందులో భాగంగా 29వ తేదీ శనివారం తెల్లవారుజామున 2.30 గంటలకు నాగపుట్ట వద్ద పూజలు నిర్వహించిన అనంతరం భక్తులకు నాగపుట్ట దర్శనం ఉంటుందని తెలిపారు. ఉదయం 3 గంటలకు స్వామివారికి పంచామృత అభిషేకం , ఉదయం 8 గంటలకు స్వామివారికి బాల భోగ నివేదన అనంతరం స్వామివారి దర్శనం, సాయంత్రం 6.30 గంటలకు మహానివేదన, పంచహారతులు, నీరాజన మంత్రపుష్పములు, చతుర్వేద స్వస్తి, తీర్థప్రసాద వినియోగం ఉంటాయని తెలిపారు. ఈనెల 26వ తేదీ బుధవారం నుంచి నవంబర్ 23వ తేదీ వరకు కార్తికమాస దీక్ష అభిషేకములు, గర్భాలయంలో గోత్రనామాలతో పరోక్షంగా భక్తులకు ఉదయం 6 గంటలకు పూజలు నిర్వహించేందుకు రూ.3,116 రుసుము చెల్లించవలసి ఉంటుందని వివరించారు. భక్తులు దేవస్థానం వారితో సహకరించి క్యూలైన్ల ద్వారా ఎటువంటి ఆటంకం లేకుండా స్వామివారిని దర్శించుకోవాలని సూచించారు. భక్తుల వాహనాలు పోలీసు వారు సూచించిన పార్కింగ్ ప్రదేశంలో మాత్రమే నిలుపుదల చేయాలని ఆలయ ఏసీ తెలియచేశారు.

రూ.65.52 లక్షల విలువైన సిగరెట్ ప్యాకెట్లు సీజ్

గాంధీనగర్(విజయవాడసెంట్రల్): రెండు వేర్వేరు కేసుల్లో రూ.65.52 లక్షల విలువైన సిగరెట్ ప్యాకెట్లను భవానీపురం పోలీసులు సీజ్ చేశారు. గోల్డ్ ఫ్లాక్ లోగోను పోలిన లోగోతో గోల్ విమల్ పేరుతో నకిలీ సిగరెట్లు విక్రయిస్తున్నారని, వాటిని ట్రాన్స్‌పోర్టు వాహనాల్లో తరలిస్తున్నారని ఐటీసీ సేల్స్ మేనేజర్ భవానీపురం పోలీసులకు సమాచారం అందించారు. ఈ నేపథ్యంలో గురువారం సాయంత్రం గొల్లపూడి మహాత్మా గాంధీ హోల్‌సేల్ కమర్షియల్ కాంప్లెక్స్‌లోని షాపు నెం.174 వద్ద ఉన్న ఒక వ్యక్తిని అదుపులోకి తీసుకున్నారు. రవాణాకు సిద్ధంగా ఉన్న 44 ప్లాస్టిక్ బ్యాగులు పరిశీలించగా వాటిలో రూ.21.36 లక్షల విలువ గల నకిలీసిగరెట్ పాకెట్లు గుర్తించి, సీజ్ చేసి కేసు నమోదు చేశారు. ఈనెల 14న గొల్లపూడి బైపాస్ రోడ్డులోని నలంద కళాశాల సమీపంలో వాహనంలో తరలిస్తున్న 184 అట్టపెట్టెల్లో ఉన్న రూ.44.16 లక్షల విలువైన సిగరెట్లను స్వాధీనం చేసుకున్నామని, రెండు కేసుల్లో రూ.65.52 లక్షల విలువైన నకిలీ సిగరెట్లు స్వాధీనం చేసుకున్నట్లు సీఐ ఒమర్ తెలిపారు.

పాతబస్తీలో భారీ అగ్నిప్రమాదం

- కర్పూరం కంపెనీ కావటంతో ఉవ్వెత్తున ఎగసిపడిన మంటలు
- నాలుగు ఫైరింజన్లతో మంటలను అదుపు చేసిన సిబ్బంది


ఎగసిపడుతున్న మంటలు


పక్క భవనం నుంచి మంటలార్పుతున్న అగ్నిమాపక సిబ్బంది

వన్‌టౌన్ (విజయవాడ పశ్చిమ): పాతబస్తీలో శుక్రవారం సాయంత్రం భారీ అగ్నిప్రమాదం జరిగింది. కర్పూరం గోడౌన్ కావటం, ఆ సరుకుకు మండే స్వభావం ఉండటంతో పెద్ద ఎత్తున మంటలు ఎగసిపడ్డాయి. నాలుగు ఫైరింజన్లతో అగ్నిమాపక శాఖ సిబ్బంది మంటలను ఆర్పివేసి పరిస్థితిని అదుపులోకి తీసుకొచ్చారు. వివరాల్లోకి వెళితే పాతబస్తీ వన్‌టౌన్ పోలీసుస్టేషన్ సమీపంలోని కాటూరి వారి వీధిలో గొల్లపూడికి చెందిన తరుణ్‌షా కర్పూరం వ్యాపారాన్ని నిర్వహిస్తున్నారు. కర్పూరం సరుకును తీసుకొచ్చి ఇక్కడ ఉన్న రేకులషెడ్డులో చిన్నచిన్న భాగాలుగా ప్యాక్ చేసి వాటిని హోల్‌సేల్‌గా విక్రయిస్తుంటారు. అయితే శుక్రవారం మధ్యాహ్నం ఒక్కసారిగా మంటలు చెలరేగి, అందులో పని చేసే సిబ్బంది అప్రమత్తం అయ్యేలోపు వేగంగా వ్యాపించి సరుకు మొత్తం కాలిపోవటం ప్రారంభమైంది. స్థానికులు పోలీసులకు, అగ్నిమాపకశాఖకు సమాచారమందించారు. దాంతో ఆయా అధికారులు అక్కడకు చేరుకుని పరిస్థితిని పరిశీలించారు. తొలుత ఒక ఫైరింజన్ రాగా, దాంతో మంటలు అదుపులోకి రాకపోవటంతో ఆ ప్రాంతానికి చుట్టు ఉన్న భవనాల మీద నుంచి నీటితో మంటలను అదుపు చేయాలని నిర్ణయించారు. దాంతో మరో మూడు వాహనాలను పిలిపించి మంటలను అదుపులోకి తీసుకొచ్చారు. లోపల ఉన్న సరుకుపై అగ్నిమాపక శాఖ రసాయనాలను వేసి మంటలను ఆర్పివేసే ప్రయత్నం చేశారు. మొత్తం మీద సుమారు రెండు గంటల సేపు కష్టపడి పూర్తిగా మంటలను అదుపులోకి తెచ్చారు. వనటౌన్ సీఐ వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో పోలీసు సిబ్బంది అక్కడకు చేరుకుని వివరాలు సేకరించారు. అగ్నిమాపక శాఖ అధికారులు సైతం అక్కడకు చేరుకుని పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. షార్ట్ సర్క్యూట్ కారణంగా మంటలు ప్రారంభమయ్యాయని యజమాని చెబుతున్నారు. వ్యాపారానికి అనుమతులు ఉన్నప్పటికీ, ఇతర అనుమతులు తదితర సమాచార సేకరణలో పోలీసులు విచారిస్తున్నారు. అయితే చుట్టూ భవనాలు, మధ్యలో రేకుల షెడ్డులో ఈ వ్యాపారాన్ని నిర్వహిస్తుండటంతో స్థానికులు తీవ్ర భయాందోళనలకు గురయ్యారు. సరుకుతో పాటుగా వాటిని ప్యాక్ చేసే యంత్రాలు ఇతర సామగ్రి సుమారు రూ.30 లక్షల వరకూ నష్టం వాటిల్లినట్లు తెలుస్తోంది. అయితే పోలీసుల విచారణలో మరింత సమాచారం రావాల్సి ఉంది.

క్లుప్తంగా

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

గుణదల (విజయవాడ తూర్పు): విద్యుత్ లైన్ల మరమ్మతుల కారణంగా గుణదలలోని పలు ప్రాంతాల్లో శనివారం సరఫరాకు అంతరాయం కలుగుతుందని విద్యుత్ ఈఈ పి.హరిబాబు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. శ్రీరామచంద్ర నగర్‌లో విద్యుత్ మరమ్మతులు చేస్తున్నట్లు పేర్కొన్నారు. కరెన్సీనగర్, కనకదుర్గానగర్, శ్రీరామ చంద్ర నగర్, గణేష్ నగర్ తదితర ప్రాంతాల్లో ఉదయం 8 గంటల నుంచి 11 మధ్య సరఫరా నిలిచిపోతుందని తెలిపారు. వినియోగదారులు సహకరించాలని కోరారు.

ఆన్‌లైన్‌లో భగవద్గీత కోర్సు

పటమట(విజయవాడ తూర్పు): ఇస్కాన్ ఆధ్వర్యంలో ఆన్‌లైన్‌లో 18 రోజుల భగవద్గీత సర్టిఫికెట్ కోర్సును అందిస్తున్నట్లు ఇస్కాన్ విజయవాడ శాఖ అధ్యక్షుడు చక్రధారి ఒక ప్రకటనలో తెలిపారు. కార్తికమాసం సందర్భంగా విజయవాడ, పరిసర ప్రాంతాల వారికి సులువుగా ఆచరించగలిగే విధంగా ఉండే ప్రవచనాలతో అందిస్తున్నామని పేర్కొన్నారు. భగవద్గీతలోని 18 అధ్యాయాలు 18 రోజుల్లో అతి సులువుగా నేర్చుకునే సువర్ణ అవకాశాన్ని అందిస్తున్నామని తెలిపారు. ప్రతిరోజు ప్రతి అధ్యాయం పైన ఒక ప్రత్యేకమైన క్విజ్ నిర్వహిస్తామన్నారు. కోర్సు ఈ నెల 22వ తేదీ నుంచి నవంబర్ 9వ తేదీ వరకు ప్రతిరోజు మధ్యాహ్నం 3–4 గంటల వరకు, రాత్రి 7.30 –8.30 గంటల వరకు జరుగుతుందన్నారు. ఇప్పటి వరకు తాము ఆన్‌లైన్‌లో ఇంగ్లీష్, హిందీ, తెలుగు బాషల్లో బోధన నిర్వహిస్తున్నామని తెలిపారు. ప్రతి ఏడాది జరిగే ఈ పోటీల్లో ఇప్పటి వరు 40 వేల మంది కోర్సును పూర్తిచేశారని తెలిపారు.

27న పట్టుబడిన వాహనాల వేలం

పటమట(విజయవాడ తూర్పు): స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో పటమట స్టేషన్ ఆధ్వర్యంలో వివిధ కేసుల్లో సీజ్ చేసిన వాహనాలకు ఈ నెల 27 న వేలం నిర్వహిస్తున్నట్లు స్టేషన్ హౌస్ అధికారి నిక్సన్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. స్టేషన్ ఆవరణలో ఉన్న ఆయా ద్విచక్ర వాహనాలకు రూ.5 వేలు, ఆటో, కార్లకు రూ.10 వేలు ధరావతు చెల్లించి వేలంలో పాల్గొవచ్చన్నారు. వేలంలో పాడుకున్న వాహనంకు అదనంగా 18 శాతం జీఎస్టీ చెల్లించాలని తెలిపారు. వివరాలకు 9440902456, 8247827255, 0866 2543707 నంబర్లలో సంప్రదించాలని సూచించారు.

ఒకటి నుంచి ప్లాస్టిక్ ఫ్లెక్సీలు నిషేధం

పటమట(విజయవాడ తూర్పు): నగరంలో నవంబర్ ఒకటో తేదీ నుంచి ప్లాస్టిక్ ఫ్లెక్సీలు పూర్తిగా నిషేధిస్తున్నామని కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్లాస్టిక్ ఫ్లెక్సీ మెటీరియల్ తయారు, దిగుమతి చేయకూడదని, ఏ రకమైన ప్లాస్టిక్‌ను ముద్రించకూడదని పేర్కొన్నారు. వీఎంసీ పరిధిలో ప్లాస్టిక్ ఫ్లెక్సీ బ్యానర్లను ప్రింట్ చేయవద్దని యాడ్ ఏజెన్సీలకు, ప్రింటింగ్ షాపుల యజమానులకు, సాధారణ ప్రజలకు సూచించారు. తమ ఆదేశాలను ఉల్లంఘిస్తే ప్లాస్టిక్ ఫ్లెక్సీ బ్యానర్‌లకు చదరపు అడుగుకు రూ.100, నిషేధిత ప్లాస్టిక్ ఫ్లెక్సీ బ్యానర్లను కూడా స్వాధీనం చేసుకుంటామని ఆదేశించారు. ఉల్లంఘించినవారిపై పర్యావరణ (రక్షణ) చట్టం, 1986 ప్రకారం చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

28 నుంచి సైన్స్ సంబరాలు

గన్నవరం రూరల్: జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో ఈ నెల 28 నుంచి చెకుముకి సైన్స్ సంబరాలు ప్రారంభమవుతాయని జేవీవీ చెకుముకి జిల్లా కన్వీనర్ షేక్ ఇమాం తెలిపారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ విద్యార్థుల్లో సృజనాత్మకతను వెలికితీసేందుకు జేవీవీ సంబరాలు నిర్వహిస్తోందని వివరించారు.

పాఠశాల స్థాయిలో అక్టోబరు 28వ తేదీన ఎంపికలు ఉంటాయని చెప్పారు. ప్రతి పాఠశాల నుంచి 8, 9, 10 తరగతుల విద్యార్థులు పాఠశాల స్థాయిలో, అనంతరం మండల స్థాయిలో నవంబరు 18న జరిగే పోటీల్లో పాల్గొనాలని చెప్పారు. మండల స్థాయిలో ప్రథమ స్థానం సాధించిన విద్యార్థులు జిల్లా స్థాయికి వెళతారన్నారు. జిల్లా స్థాయి పోటీలు డిసెంబరు 10, 11 రాష్ట్ర స్థాయి జనవరి 7, 8 తేదీల్లో జరుగుతాయన్నారు.

రగ్బీ పోటీలకు ఎంఎస్ఆర్ విద్యార్థులు ఎంపిక



వన్‌టౌన్ (విజయవాడ పశ్చిమ): ఈ నెల 22 నుంచి జరిగే అంతర్ జిల్లాల రగ్బీ పోటీలలో పాల్గొనేందుకు జిల్లా టీమ్‌కు తమ విద్యార్థులు ఎంపికైనట్లు ఎంఎస్ఆర్ హైస్కూల్ కార్యదర్శి సీహెచ్ అమర్‌సుధీర్ తెలిపారు. ప్రకాశం జిల్లా అర్ధవీడులో ఈ పోటీలు నిర్వహిస్తామని పేర్కొన్నారు. పోటీలకు తమ విద్యా సంస్థల్లో ఎనిమిదో తరగతి చదువుతున్న బి.అరుణ్‌తేజ, టి.లాస్య ఎంపికయ్యారని తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులను తీర్చిదిద్దిన కోచ్ ఎస్.మధును పాఠశాల సహాయ కార్యదర్శి ఎం.వరప్రసాద్, ప్రధానోపాధ్యాయురాలు శ్యామల అభినందించారు.

అన్ని వర్గాల అభ్యున్నతికి సంక్షేమ పథకాలు

గడప గడపకు మన ప్రభుత్వంలో అవినాష్



మహిళకు సంక్షేమ పథకాల గురించి వివరిస్తున్న దేవినేని అవినాష్

గుణదల (విజయవాడ తూర్పు):సమాజంలోని అన్ని వర్గాల అభ్యున్నతికి అనేక సంక్షేమ పథకాలు అమలు చేసిన ఘనత సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందని వైఎస్సార్ సీపీ తూర్పు నియోజకవర్గ ఇన్‌చార్జి దేవినేని అవినాష్ తెలిపారు. మూడో డివిజన్ గాంధీ బొమ్మ సెంటర్‌లో శుక్రవారం గడప గడపకు మన ప్రభుత్వం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత టీడీపీ ప్రభుత్వ హయాంలో సంక్షేమ ఫలాలు అందక, కనీస వసతులు కరువై ప్రజలు నానా అవస్థలు పడ్డారని తెలిపారు. జన జీవితం అస్తవ్యస్తంగా మారినా టీడీపీ నాయకులు నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరించారని విమర్శించారు. రాష్ట్రాన్ని దోపిడీ రాజ్యంగా మార్చి ప్రజలను అంధకారంలోకి నెట్టారని ఆందోళన వ్యక్తం చేశారు.

వైఎస్సార్ సీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత సంక్షేమం, అభివృద్ధి సాగుతుందని పేర్కొన్నారు. ప్రజలందరి సంక్షేమం కోసం జగనన్న కృషి చేస్తున్నారని చెప్పారు. ప్రజా సంకల్పయాత్రలో వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఇచ్చిన హామీలు పూర్తిగా అమలుచేస్తున్నారని పేర్కొన్నారు. అర్హులైన పేదలందరికీ సంక్షేమ ఫలాలు అందిస్తూ ప్రజాదరణ పొందుతున్నారన్నారు. పింఛన్లు, అమ్మ ఒడి, విద్యా దీవెన, రైతు భరోసా, వంటి ఎన్నో పథకాల ద్వారా ప్రజలు లబ్ధి పొందుతున్నారని వివరించారు. సంక్షేమ పథకాలను ఇతర రాష్ట్రాలు సైతం ఆచరించేందుకు సిద్ధమయ్యాయని తెలిపారు.

ఎంత మంది ఏకమైనా సిద్ధమే...

ప్రజల్లో నానాటికీ జగనన్నకు పెరుగుతున్న ఆదరణ చూసి ఓర్వలేక ప్రతిపక్ష పార్టీల నేతలు మల్లగుల్లాలు పడుతున్నారన్నారు. ఆయనను ఎదుర్కొనే దమ్ములేక తెరవెనుక చిల్లర రాజకీయాలు చేస్తున్నారని మండిపడ్డారు. ఎంత మంది కలిసి వచ్చినా ప్రజలు జగనన్నకు అండగా ఉన్నారని వివరించారు. అనంతరం గాంధీ బొమ్మ సెంటర్, ఆంజనేయ స్వామి గుడి ప్రాంతాల్లో పర్యటించారు. డెప్యూటీ మేయర్ బెల్లం దుర్గ, 3వ డివిజన్ కార్పొరేటర్ భీమిశెట్టి ప్రవల్లిక, వైఎస్సార్ సీపీ నాయకులు ముసునూరి సుబ్బారావు, బాబురావు, డేవిడ్ రాజు, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

వైద్య రంగానికి అత్యంత ప్రాధాన్యం

ఎమ్మెల్యే వెలంపల్లి శ్రీనివాసరావు



ఆస్పత్రి శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే వెలంపల్లి శ్రీనివాసరావు, మేయర్ భాగ్యలక్ష్మి, ఏపీ ఫైబర్ నెట్ కార్పొరేషన్ చైర్మన్ డాక్టర్ గౌతంరెడ్డి

భవానీపురం(విజయవాడ పశ్చిమ):జగనన్న ప్రభుత్వం వైద్య రంగానికి అత్యంత ప్రాధాన్యం ఇస్తుందని వైఎస్సార్ సీపీ ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షుడు, ఎమ్మెల్యే వెలంపల్లి శ్రీనివాసరావు అన్నారు. విద్యాధరపురం 38వ డివిజన్ పరిధిలో హెడ్ వాటర్ వర్క్సు ఎదురుగా రూ.1.20 కోట్ల వ్యయంతో నిర్మించిన అర్బన్ హెల్త్ సెంటర్‌ను ఆయన నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మి, కార్పొరేటర్ షేక్ రెహమతున్నీసాతో కలిసి శుక్రవారం సాయంత్రం ప్రారంభించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ పశ్చిమ నియోజకవర్గంలో నాలుగు అర్బన్ హెల్త్ సెంటర్లు మంజూరయ్యాయయని, ఇప్పటికి రెండు పూర్తయ్యాయని చెప్పారు. ఆధునిక సౌకర్యాలతో ఏర్పాటు చేసిన ఈ హెల్త్ సెంటర్లకు ఏ సమయంలో వచ్చినా వైద్యులు, సిబ్బంది అందుబాటులో ఉంటారని తెలిపారు. ఇక్కడ 175 రకాల చికిత్సలకు సంబంధించి మందులు ఉంటాయని పేర్కొన్నారు. వారానికి రెండు రోజులు స్పెషాలిటీ హాస్పటల్స్ వైద్యులు ఇక్కడ అందుబాటులో ఉంటారని తెలిపారు. సిద్ధార్థ మెడికల్ కాలేజిలోని వైద్య నిపుణులతో వీడియో కాల్ ద్వారా చికిత్సలు కూడా అందిస్తారన్నారు.

చంద్రబాబు హయాంలో ఆరోగ్యశ్రీ నిర్వీర్యం..

పేదల కోసం మహానేత డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి ప్రవేశపెట్టిన ఆరోగ్యశ్రీ పథకాన్నే కాకుండా వైద్యరంగాన్ని నిర్వీర్యం చేసి కార్పొరేట్ హాస్పటల్స్‌కు కొమ్ము కాసిన నీఛుడు చంద్రబాబు అని ధ్వజమెత్తారు.

సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో ఆరోగ్యశ్రీని మరింత బలోపేతం చేసి మరిన్ని రోగాలను అందులో చేర్చి పేదలకు ఉచిత వైద్యం అందుబాటులోకి తీసుకొచ్చారని చెప్పారు. గత ప్రభుత్వంలో మాదిరిగా శంకుస్థాపనలు, శిలాఫలకాల ఆవిష్కరణతో పరిమితం కాకుండా జగనన్న ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత శంకుస్థానలు చేసేదీ మేమే వాటిని ప్రారంభించేదీ మేమే కావడం గర్వకారణంగా ఉందన్నారు. డీఎంహెచ్‌వో డాక్టర్ సుహాసిని, డాక్టర్ భవిత, ఏపీ ఫైబర్ నెట్ కార్పొరేషన్ చైర్మన్ పి.గౌతంరెడ్డి, ఏపీఐఐసీ చైర్మన్ బండి పుణ్యశీల, పలువురు కార్పొరేటర్లు, వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మార్కెట్‌లోకి క్వాంటమ్ విద్యుత్ వాహనం విడుదల



విద్యుత్ టూవీలర్‌ను విడుదల చేస్తున్న రంగరాజన్, చుక్కపల్లి ప్రసాద్, నరసింహారావు

భవానీపురం(విజయవాడ పశ్చిమ):కుశలవ గ్రూప్‌కు చెందిన క్వాంటమ్ ఎనర్జీ లిమిటెడ్ నుంచి కొత్త విద్యుత్ వాహనాన్ని బహిరంగ మార్కెట్‌లోకి విడుదల చేశారు. విద్యాధరపురం ఆర్టీసీ డిపో ఎదురుగా (గొల్లపూడి బైపాస్ రోడ్‌లో) నూతనంగా ఏర్పాటు చేసిన క్వాంటమ్ షోరూమ్‌ను స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియ డీజీఎమ్ రంగరాజన్, క్వాంటమ్ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ చుక్కపల్లి ప్రసాద్ శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా క్వాంటమ్ షోరూమ్ అధినేత చుంచు నరసింహారావు మాట్లాడుతూ కుశలవ గ్రూప్ కంపెనీ స్వయంగా ఉత్పత్తి చేసి ఇప్పటికే మార్కెట్‌లోకి విడుదల చేసిన క్వాంటమ్ విద్యుత్ ద్విచక్రవాహనాలకు మంచి ఆదరణ లభిస్తుందని తెలిపారు. క్వాంటమ్ పేరుతో ఉత్పత్తి చేసిన ఈ విద్యుత్ వాహనం ఒకసారి చార్జింగ్‌తో 90 కిలోమీటర్ల వరకు ప్రయాణించవచ్చన్నారు. ఐదు సంవత్సరాల వారంటీగల క్వాంటమ్ విద్యుత్ వాహనాన్ని అందరికీ అందుబాటులో ఉండేలా ధర నిర్ణయించారని తెలిపారు. టెస్ట్ రైడింగ్ చేసిన వినియోగదారులు సంతృప్తి వ్యక్తం చేశారని తెలిపారు.

దుర్గమ్మ సన్నిధిలో భక్తుల రద్దీ



అమ్మవారి ఆలయంలో భక్తులు

ఇంద్రకీలాద్రి(విజయవాడ పశ్చిమ): ఇంద్రకీలాద్రిపై కొలువై ఉన్న దుర్గమ్మను శుక్రవారం పెద్ద ఎత్తున భక్తులు దర్శించుకున్నారు. తెల్లవారుజాము నుంచి ప్రారంభమైన భక్తుల రద్దీ సాయంత్రం నాలుగు గంటల వరకు కొనసాగింది. ఉభయ తెలుగు రాష్ట్రాల నుంచి పెద్ద ఎత్తున తరలివచ్చిన భక్తులు ఆది దంపతులను దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. అమ్మవారికి నిర్వహించిన ఖడ్గ మాలార్చన, లక్ష కుంకుమార్చన, శ్రీచక్రనవార్చనలతో పాటు శాంతి కళ్యాణం, చండీహోమాల్లో పెద్ద ఎత్తున ఉభయదాతలు పాల్గొన్నారు. ఆర్జిత సేవల్లో పాల్గొన్న ఉభయదాతలకు ప్రత్యేక క్యూలైన్ మార్గం ద్వారా అమ్మవారి దర్శనానికి అనుమతించారు. మహా మండపం మెట్లు, లిఫ్ట మార్గంతో పాటు ఘాట్‌రోడ్డు మీదగా కొండపైకి చేరుకున్న భక్తులతో క్యూలైన్లు కిటకిటలాడాయి. మధ్యాహ్నం అమ్మవారికి మహా నివేదన సమర్పించేందుకు అర్ధ గంట పాటు అన్ని దర్శనాలు నిలిపివేశారు. దీంతో భక్తుల రద్దీ మరింత పెరిగింది. భక్తులకు అమ్మవారి దర్శనం త్వరతిగతిన పూర్తయ్యేలా ఆలయ అధికారులు చర్యలు తీసుకున్నారు. సర్వ దర్శనంతో పాటు రూ. 100, రూ.300 టికెటు, వీఐపీ అంతరాలయ దర్శనం రూ. 500 టికెట్లు కొనుగోలు చేసిన భక్తులు అమ్మవారిని దర్శించుకున్నారు. దర్శనానంతరం దేవస్థానం అందచేసే ఉచిత అన్న ప్రసాదాలను స్వీకరించారు. సాయంత్రం పంచహారతులు, పల్లకీసేవల్లో భక్తులు పాల్గొన్నారు.

ఆయుర్వేద వైద్యంపై విస్తృతంగా అవగాహన



ఆయుర్వేద కరపత్రాలను ప్రదర్శిస్తున్న రీసెర్చ్ సెంటర్ అధికారి డాక్టర్ సి.మురళీకృష్ణ, పరిశోధన అధికారులు

పాయకాపురం(విజయవాడరూరల్): ఆయుర్వేద వైద్యంపై ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పిస్తున్నామని ప్రాంతీయ ఆయుర్వేద పరిశోధన సంస్థ అధికారి డాక్టర్ సి.మురళీకృష్ణ తెలిపారు. విజయవాడ ప్రాంతీయ ఆయుర్వేద పరిశోధన కేంద్రంలో శుక్రవారం ఆయన విలేకర్లతో మాట్లాడారు. రోగ నిరోధక శక్తి పెంపొందించేందుకు ఆయుర్వేదం ఎంతో ఉపయోగపడుతుందని చెప్పారు. ఏడవ ఆయుర్వేద దినోత్సవం సందర్భంగా ఆయూష్ మంత్రిత్వశాఖ ఆదేశాల మేరకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సమన్వయంతో సెప్టెంబర్ 12వ తేదీ నుంచి ఈ నెల 22 వరకు ఉమ్మడి కృష్ణా, గుంటూరు జిల్లాల్లోని పలు గ్రామాల్లో వైద్యుల బృందంతో ప్రజలకు ఆయుర్వేద వైద్యంపై అవగాహన కల్పించామని చెప్పారు. ప్రతి రోజూ ఆయుర్వేదం – ప్రతి చోటా ఆయుర్వేదం నినాదంతో స్కూళ్లు, ఆస్పత్రుల్లో అవగాహన సదస్సులు నిర్వహించి చైతన్యపర్చామని వెల్లడించారు.

23వ తేదీ ధన్వంతరి జయంతి సందర్భంగా పూజలు నిర్వహించడంతో కార్యక్రమాలు ముగుస్తాయన్నారు. పరిశోధన అధికారి డాక్టర్ డి. సుజాత మాట్లాడుతూ ఆయుర్వేద దినోత్సవాన్ని పురస్కరించుకొని గ్రామాల్లో ఆయుర్వేద వైద్యంపై ప్రజలకు అవగాహన కల్పించడంతో పాటు విద్యార్థులకు రాత పరీక్షలు నిర్వహించి బహుమతులు అందించామని చెప్పారు.

పరిశోధన అధికారి డాక్టర్ సాయిప్రసాద్, మాట్లాడుతూ నెల రోజులపాటు ప్రతి ఇంటికీ ఆయుర్వేదం పేరుతో వైద్యుల ద్వారా అవగాహన కల్పించామని పేర్కొన్నారు. పౌష్టికాహారం, మొక్కలు పెంపకం వంటి కార్యక్రమాలు చేశామన్నారు. సమావేశంలో డాక్టర్లు సవితా, మిధున, నిశాంతి పాల్గొన్నారు.


సిద్ధార్థ కళాశాలలో విద్యార్థినులకు పోటీలు



పుష్పాలంకరణను పరిశీలిస్తున్న న్యాయ నిర్ణేతలు

లబ్బీపేట(విజయవాడతూర్పు): దీపావళి పండుగను పురస్కరించుకుని మహాత్మాగాంధీరోడ్డులోని శ్రీ దుర్గామల్లేశ్వర సిద్ధార్థ మహిళా కళాశాలలో శుక్రవారం వేడుకలు నిర్వహించారు. ఆ కళాశాల వాణిజ్య విభాగం ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకల్లో భాగంగా విద్యార్థినులకు దీపాలంకరణ, పుష్పాలంకరణ, కార్టూన్ డిజైనింగ్, సాంప్రదాయ వంటకాల పోటీలను నిర్వహించారు. ఆయా పోటీల్లో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. విజేతలకు బహుమతులు అందచేశారు. కళాశాల డైరెక్టర్ టి.వి జయలక్ష్మి, ప్రిన్సిపాల్ ఎస్.కల్పన, వాణిజ్య విభాగాధిపతి టి.రమాదేవి పాల్గొన్నారు. పోటీలకు న్యాయ నిర్ణేతలుగా హిస్టరీ విభాగాధిపతి ఎస్.ఝాన్సీ, ఫుడ్ అండ్ న్యూట్రీషన్ విభాగాధిపతి కెవీఎస్ వరలక్ష్మి, బోటనీ విభాగ అధ్యాపకురాలు యు సుశీల వ్యవహరించారు.

గృహ రుణాలను వినియోగించుకోవాలి



వన్‌టౌన్ (విజయవాడ పశ్చిమ): యూనియన్ బ్యాంక్ అందిస్తున్న గృహ రుణాలను అర్హులైన వారందరూ సద్వినియోగం చేసుకోవాలని రాష్ట్ర ఎస్ఎల్‌బీసీ కన్వీనర్ నవనీత్‌కుమార్ అన్నారు. యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియాలో దీపావళి పండుగ సందర్భంగా గృహ రుణ మేళాను పురస్కరించుకొని ప్రముఖ విలు విద్య క్రీడాకారిణి, అర్జున అవార్డు గ్రహీత వెన్నం జ్యోతి సురేఖకు గృహ రుణం మంజూరు చేశారు. బెంజ్ సర్కిల్ శాఖ ద్వారా మంజూరైన ఈ రుణానికి సంబంధించిన పత్రాలను ఆ బ్యాంక్ జోనల్ కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన కార్యక్రమంలో ఆమెకు అందజేశారు. ఈ సందర్భంగా నవనీత్‌కుమార్, బ్యాంక్ డీజీఎం పీవీజేఎస్ మూర్తి, విజయవాడ రీజియన్ హెడ్ యువీ రజనీకాంతరావు జ్యోతిసురేఖను సత్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఎంతో కాలంగా తమ బ్యాంకు ఖాతాదారురాలైన సురేఖకు రుణం మంజూరు చేయటం ఎంతో ఆనందదాయకమని తెలిపారు. ఆమె ఎన్నో పతకాలు సాధించి దేశానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. జ్యోతిసురేఖ చేతుల మీదగా బ్యాంక్ నిర్వహించిన పోటీల్లో గెలుపొందిన ఉద్యోగులకు బహుమతులు అందజేశారు. ఏజీఎంలు రమేష్, రామలింగేశ్వరరావు, బెంజ్‌సర్కిల్ చీఫ్ మేనేజర్ సోనీ ప్రశాంత్ పాల్గొన్నారు.

నియోజకవర్గ అభివృద్ధికి ప్రత్యేక చర్యలు



సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితో దేవినేని అవినాష్

గుణదల (విజయవాడ తూర్పు): తూర్పు నియోజకవర్గ అభివృద్ధికి ప్రత్యేక చర్యలు తీసుకుంటానని సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి హామీ ఇచ్చినట్లు వైఎస్సార్ సీపీ తూర్పు ఇన్‌చార్జి దేవినేని అవినాష్ తెలిపారు. తాడేపల్లి క్యాంప్ కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన కార్యక్రమంలో దేవినేని అవినాష్ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నియోజవర్గం పరిధిలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు, జరగాల్సిన పనుల గురించి సీఎం జగన్‌కు వివరించినట్లు తెలిపారు. పార్టీ పటిష్టతకు తీసుకుంటున్న చర్యల గురించి వివరించామని పేర్కొన్నారు. గడప గడపకు మన ప్రభుత్వంలో వస్తున్న ప్రజల స్పందన గురించి చెప్పామన్నారు. సమస్యలు గుర్తించి త్వరితగతిన పరిష్కరించాలని జగనన్న సూచించినట్లు తెలిపారు. నియోజకవర్గం పరిధిలోని పలు అంశాలను చర్చించామన్నారు.

సబ్ ప్లాన్ చట్టానికి కాల పరిమితి తొలగించాలి

కృష్ణలంక(విజయవాడ తూర్పు): ఎస్సీ, ఎస్టీ ఉప ప్రణాళిక చట్టానికి 10 సంవత్సరాల కాలపరిమితి తొలగించి చట్టం పేరును ఎస్సీ, ఎస్టీ ప్రత్యేక అభివృద్ధి చట్టంగా మార్చాలని అజీం ప్రేమ్‌జీ విశవిద్యాలయం ప్రొఫెసర్ గుండిమెడ సాంబయ్య డిమాండ్ చేశారు. గవర్నర్‌పేటలోని ఎం.బి.విజ్ఞాన కేంద్రంలో దళిత, గిరిజన బడ్జెట్ వాచ్ రాష్ట్ర కన్వీనర్ అల్లడి దేవకుమార్ ఆధ్వర్యంలో ఎస్సీ, ఎస్టీ ఉపప్రణాళిక చట్టం-2013, బడ్జెట్ వినియోగంపై శుక్రవారం రాష్ట్ర సదస్సు నిర్వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న సాంబయ్య మాట్లాడతూ ఎస్సీ, ఎస్టీ ఉపప్రణాళిక చట్టానికి విధించిన కాలపరిమితి 2023తో ముగుస్తోందని, అయితే చట్టం ఆశించిన వేగవంతమైన అభివృద్ధి దళిత గిరిజనుల్లో ఈ 10 సంవత్సరాల్లో రానందున చట్టాన్ని కొనసాగించాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు. దళిత మానవ హక్కుల ప్రచారోద్యమ జాతీయ కన్వీనర్ పాల్ దివాకర్, కేవీపీఎస్ రాష్ట్ర కార్యదర్శి ఆంధ్ర మాల్యాద్రి, దళిత బహుజన శ్రామిక యూనియన్ రాష్ట్ర కన్వీనర్ చిట్టిబాబు, ఉమమహేశ్వరరావు, రమణమూర్తి, శామ్యూల అనిల్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఓపెన్‌ఫోరం, ఎల్ఆర్ఎస్ మేళాలో 9 దరఖాస్తులు



సర్కిల్-2 పరిధిలోని ఓపెన్‌ఫోరంలో అసిస్టెంట్ సిటీ ప్లానర్ బాలాజీ

పటమట(విజయవాడతూర్పు): విజయవాడ నగర పాలక సంస్థ పట్టణ ప్రణాళిక విభాగం ఆధ్వర్యంలో శుక్రవారం ఉదయం 10.30 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు నిర్వహించిన ఓపెన్‌ఫోరం, ఎల్ఎఆర్ఎస్(ల్యాండ్ రెగ్యులరైజేషన్ స్కీం) మేళాలో మొత్తం 9 అర్జీలు వచ్చాయి. చిట్టినగర్‌లోని సర్కిల్-1 పరిధిలో మొత్తం ఎల్ఆర్ఎస్‌పై 5 దరఖాస్తులు, సత్యనారాయణపురంలోని సర్కిల్-2 కార్యాలయంలో ఎల్ఆర్ఎస్‌పై నాలుగు, పటమటలోని సర్కిల్-3లో ఎలాంటి దరఖాస్తులు రాలేదు. భవన నిర్మాణ అనుమతలు, మార్టిగేజ్ విడుదల, ఆక్యుపెన్సీ తదితర అంశాలపై తమ సందేహాలను నివృత్తి చేసుకున్నారు. ఎల్ఆర్ఎస్‌కు ఈ నెల 31వతేదీ వరకు మాత్రమే గడువు ఉందని, ఈ అవకాశాన్ని నగరవాసులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. డెప్యూటీ సిటీ ప్లానర్ జుబెన్‌రాయ్, అసిస్టెంట్ సిటీప్లానర్ బాలాజీ, డీపీబీవోలు, టీపీఎస్‌లు, టీపీవోలు పాల్గొన్నారు.

డివైడర్‌పైకి దూసుకెళ్లిన ఆర్టీసీ బస్సు



డివైడర్‌పైకి ఎక్కిన సిటీ బస్

భవానీపురం(విజయవాడ పశ్చిమ): ఆర్టీసీ బస్సు అదుపు తప్పి సెంట్రల్ డివైడర్‌పైకి దూసుకెళ్లిన ఘటన గొల్లపూడిలో జరిగింది. సేకరించిన వివరాల ప్రకారం... శుక్రవారం సాయంత్రం సుమారు 5.30 గంటల సమయంలో సిటీ సర్వీస్ (నిడమానూరు నుంచి కొండపల్లి) ఏలూరు రోడ్ మీదుగా కొండపల్లి వెళుతుంది. గొల్లపూడి గ్రామ పరిధిలోకి వచ్చేసరికి ద్విచక్రవాహనం అడ్డు రావడంతో డ్రైవర్ దానిని తప్పించబోయే క్రమంలో బస్ అదుపు తప్పి డివైడర్‌పైకి ఎక్కేసినట్లు తెలిసింది. డివైడర్ మధ్యలో ఉన్న రెండు విద్యుత్ స్తంభాలు విరిగి పడిపోయాయి.

ఈ ఘటనలో ఎవరికీ ఏమీ కాకపోవడంతో స్థానికులు ఊపిరి పీల్చుకున్నారు. బస్ డివైడర్ మధ్యలో ఉండటంతో ట్రాఫిక్‌కు ఎటువంటి ఇబ్బంది కలుగలేదు. అయినా పోలీసులు క్రేన్ తీసుకువచ్చి బస్‌ను పక్కకు తీశారు.

యనమలకుదురులో టపాసులు స్వాధీనం



యనమలకుదురులో సీజ్ చేసిన మందుగుండు సామాగ్రి

పెనమలూరు: యనమలకుదురు గ్రామంలో అక్రమంగా నిల్వ ఉంచిన రూ 1.60 లక్షల విలువ చేసే మందుగుండు సామగ్రిని పోలీసులు శుక్రవారం స్వాధీనం చేసుకున్నారు. పెనమలూరు సీఐ ఆర్. గోవిందరాజు తెలిపిన వివరాల ప్రకారం దీపావళి పండుగ సందర్భంగా యనమలకుదురులో వివిధ ప్రాంతాల్లో అక్రమంగా నిల్వ ఉంచి అమ్మటానికి సిద్ధంగా ఉన్న మందుగుండు సామగ్రి ఉందన్న సమాచారంతో పోలీసులు దాడులు చేశారు. ఈ దాడిలో యనమలకుదురుకు చెందిన పొల్లూరు మహేష్ కరకట్ట ప్రాంతంలో టపాసులు ఉంచి అమ్మడానికి యత్నిస్తుండగా ఎస్ఐ లు శ్రీనివాస్, వెంకటేశ్వరరావు దాడి చేసి రూ 60 వేల విలువ చేసే మందుగుండు సామగ్రి సీజ్ చేశారు. గ్రామంలో సజీవయ్యనగర్‌కు చెందిన ఎం.పుట్లయ్య, షేక్.నాగమ్మ, దేవరబోయిన కోటయ్యలు వారివారి ఇళ్లల్లో అక్రమంగా నిల్వ ఉంచిన రూ లక్ష విలువ చేసే మందుగుండు సామాగ్రిని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. వీరు చిలకలూరుపేట, గన్నవరం నుంచి మందుగుండు సామగ్రి తీసుకు వచ్చి అక్రమంగా అమ్మకాలు చేయటానికి యత్నిస్తుండగా పోలీసులు వారిని అదుపులోకి తీసుకున్నారు. నిందితుల పై కేసు నమోదు చేసి అరెస్టు చేశారు.

ఉపధ్యాన్‌తప్ దీక్ష బ్రోచర్ ఆవిష్కరణ



బ్రోచర్‌ను ఆవిష్కరిస్తున్న జైన మత గురువు

వన్‌టౌన్ (విజయవాడ పశ్చిమ): సృష్టిలోని సర్వజీవ ప్రాణి హితాన్ని కోరుకునేది జైనం అని ప్రముఖ జైన మత గురువు వైభవ్‌రత్న విజయజీ మహారాజ్ అన్నారు. పాతబస్తీలోని సంభవనాథ్ రాజేంద్ర సూరిజైన్ శ్వేతాంబర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉపధ్యాన్‌తప్ దీక్ష బ్రోచర్, దరఖాస్తు ఆవిష్కరణ కార్యక్రమం ఆ సంస్థ ప్రాంగణంలో శుక్రవారం నిర్వహించారు. జైన మత గురువు వైభవ్‌రత్న విజయజీ మహారాజ్ బ్రోచర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జైన మత ఆచారానికి సంబంధించి ఉపధ్యాన్‌తప్ చాలా విశేషమైనదన్నారు. గురువుతో పాటుగా 45 రోజుల దీక్షను స్వీకరించే ఈ కార్యక్రమంలో జైనులు పెద్ద సంఖ్యలో పాల్గొంటారన్నారు. ముఖ్యంగా మానవ జన్మను సార్థకం చేసుకోవటానికి ఈ దీక్ష అండగా ఉంటుందన్నారు. ప్రధానంగా జైన మతం చూపే సిద్ధాంతాలు, ఆచారాలు మానవ జాతి వికాసానికి ఉపకరిస్తాయని వివరించారు. కమిటీ పాలకవర్గంతో పాటుగా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నగర అధికార ప్రతినిధి మనోజ్‌కొఠారి తదితరులు పాల్గొన్నారు.

ట్రేడ్ అడ్వైజరీ కమిటీ సభ్యుడిగా మల్లేశ్వరరెడ్డి



గుంటూరు వెస్ట్: గుంటూరు డివిజనల్ లెవెల్ ట్రేడ్ అడ్వైజరీ కమిటీ సభ్యునిగా బూసిరెడ్డి మల్లేశ్వరరెడ్డిని నియమిస్తూ కమర్షియల్ టాక్స్ కమీషనర్ ఎం.గిరిజా శంకర్ శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు. రెండేళ్లపాటు ఈ బాధ్యతల్లో కొనసాగనున్నారు. ఏపీ టెక్స్‌టైల్స్ ఫెడరేషన్ అధ్యక్షుడిగా మల్లేశ్వరరెడ్డి పనిచేస్తున్నారు. తనకు అప్పగించిన పనిని చిత్తశుద్ధితో నిర్వహిస్తానన్నారు. గుంటూరు డివిజనల్ లెవెల్ ట్రేడ్ అడ్వైజరీ కమిటీ సభ్యులుగా ఏపీ కాటన్ అసోసియేషన్ అధ్యక్షులు పెరవలి రాఘవరావు, ది ఫర్టిలైజర్స్ అండ్ ఇన్సెక్టిసైడ్స్ అసోసియేషన్ అధ్యక్షులు కాకుమాను శ్రీనివాసరావు, ది గుంటూరు చిల్లీస్ మర్చంట్స్ అసోసియేషన్ అధ్యక్షులు కుర్రి సాంబిరెడ్డిలను కూడా నియమించారు.

నార్త్ ప్యారిస్ చర్చిలో వివాదం



బిషప్ శ్యామ్ సంపత్‌తో చర్చిస్తున్న డీఎస్పీ

పాత గుంటూరు: బ్రాడీపేట మెయిన్ రోడ్డులోని నార్త్ ప్యారిస్ చర్చిలో పాస్టర్ల మధ్య వివాదం చోటు చేసుకుంది. అదనపు పాస్టర్ శ్యామ్‌సన్ క్రిస్టిన్, చర్చిలో ప్రార్థనలు నిర్వహించేందుకు శుక్రవారం విచ్చేశారు. అయితే చర్చిలో ముందస్తుగా పాస్టర్‌గా కొనసాగుతున్న మరో వర్గం ఆయన రాకను వ్యతిరేకించింది. ఈక్రమంలో ఇరువర్గాల మధ్య వాగ్వాదం చోటు చేసుకుంది. సమాచారం తెలుసుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని ఇరువర్గాలను సముదాయించారు. కోర్టు ద్వారా సమస్యను పరిష్కరించుకోవాలని డీఎస్పీ సీతారామయ్య సూచించారు. మోడరేటర్ బిషప్ శ్యామ్‌సంపత్ విలేకరులతో మాట్లాడుతూ అదనపు పాస్టర్‌గా ఎంపికైన శ్యామ్‌సన్ క్రిస్టిన్ చర్చిలో ప్రార్థనలు నిర్వహించేందుకు వెళ్లగా మరో వర్గం వ్యతిరేకించారని తెలిపారు.

రేపు జిల్లా వాలీబాల్ జట్ల ఎంపిక

తెనాలి: గుంటూరు జిల్లా వాలీబాల్ జూనియర్ జట్ల ఎంపిక ఆదివారం తెనాలిలో నిర్వహించనున్నారు. బాలుర, బాలికల జట్ల ఎంపిక స్థానిక చెంచుపేటలోని అన్నాబత్తుని సత్యనారాయణ స్టేడియంలో నిర్వహించనున్నట్లు జిల్లా వాలీబాల్ అసోసియేషన్ కార్యదర్శి ఎస్.నిరంజన్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. 2004 జనవరి ఒకటో తేదీ లేదా ఆ తర్వాత జన్మించినవారై ఉండాలని తెలిపారు.

అంధుల టీ20 కెప్టెన్‌గా అజయ్‌కుమార్ రెడ్డి

- వైస్ కెప్టెన్‌గా వెంకటేశ్వరరావు
- జట్టులో ఏపీ నుంచి నలుగురికి అవకాశం



అజయ్‌కుమార్‌రెడ్డి



వెంకటేశ్వరరావు

తెనాలి: అంధుల టీ20 వరల్డ్ క్రికెట్ కప్‌కు ఆడనున్న భారత జట్టు కెప్టెన్‌గా గుంటూరు జిల్లాకు చెందిన అజయ్‌కుమార్‌రెడ్డి నియమితులయ్యారు. క్రికెట్ అసోసియేషన్ ఫర్ బ్లైండ్ ఇన్ ఇండియా (సీఏబీఐ) బెంగళూరులో శుక్రవారం భారత్ అంధుల క్రికెట్ జట్టు తుది జాబితాను ప్రకటించింది. అజయ్‌కుమార్ రెడ్డి కెప్టెన్‌గా మొత్తం 17 మంది క్రికెటర్లతో కూడిన జట్టును ఎంపిక చేశారు. 2018లో జరిగిన అంధుల టీ20 వరల్డ్ కప్ క్రికెట్ కప్ ఫర్ ది బ్లైండ్ పోటీల్లో విజేతగా నిలిచిన నాటి భారత జట్టు సారథి అజయ్‌కుమార్ రెడ్డి. అతడి నేతృత్వంలోనే వచ్చే డిసెంబరు 6వ తేదీ నుంచి 17వ తేదీ వరకు జరగనున్న 3వ అంధుల టీ20 వరల్డ్ కప్ వరల్డ్ క్రికెట్ కప్‌లో భారత జట్టు ఆడనుంది. వివరాలను శుక్రవారం సాయంత్రం అజయ్‌కుమార్ రెడ్డి ఫోనులో 'సాక్షి'కి తెలిపారు. మొత్తం జట్టులో నలుగురు ఆంధ్రప్రదేశ్ క్రీడాకారులున్నట్లు చెప్పారు. కెప్టెన్‌గా తాను, వైస్ కెప్టెన్‌గా శ్రీకాకుళం జిల్లాకు చెందిన వెంకటేశ్వరరావు దున్నా ఎంపిక కాగా, 17 మంది సభ్యుల జట్టులో మన రాష్ట్రం నుంచి టి.దుర్గారావు, ఎ.రవి కూడా ఉన్నారని తెలిపారు. ఇండియాతో పాటు నేపాల్, బంగ్లాదేశ్, ఆస్ట్రేలియా, దక్షిణాఫ్రికా, పాకిస్తాన్, శ్రీలంక జట్లు పాల్గొనే వరల్డ్ కప్ తొలి మ్యాచ్ డిసెంబరు 6న భారత్– నేపాల్ జట్ల మధ్య ఫరీదాబాద్‌లో జరుగుతుందని చెప్పారు. దేశంలోని వివిధ ప్రాంతాల్లో మొత్తం 24 మ్యాచ్‌లు ఉంటాయని వివరించారు. అంధుల టీ20 వరల్డ్ క్రికెట్ కప్ పోటీలకు బ్రాండ్ అంబాసిడర్‌గా లెజెండరీ క్రికెటర్ యువరాజ్ వ్యవహరిస్తుండటం చాలా సంతోషంగా ఉందని చెప్పారు.

నిజమైన శ్రీమంతుడు నడికట్టు రామిరెడ్డి

నరసరావుపేట ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి



మాట్లాడుతున్న ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి

నాదెండ్ల: తాను పుట్టి పెరిగిన చిరుమామిళ్ల గ్రామాన్ని దేశంలోనే ఉత్తమ గ్రామంగా నిలిపిన నిత్య జీవిత శ్రీమంతుడు నడికట్టు రామిరెడ్డి అని నరసరావుపేట ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి చెప్పారు. చిరుమామిళ్ల శ్రీ నడికట్టు రామిరెడ్డి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వార్షికోత్సవం, విద్యాదాత నడికట్టు రామిరెడ్డి జన్మదిన వేడుకలను శుక్రవారం రాత్రి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ, భారతదేశంలోని ఓ గ్రామంలో అండర్‌గ్రౌండ్ డ్రెయినేజీ, సీసీ రోడ్లు, మంచి భవనాలతో పాఠశాలలు, సెంట్రల్ లైటింగ్ వంటి అధునాతన సౌకర్యాలు చిరుమామిళ్లలో ఉన్నాయంటే నడికట్టు రామిరెడ్డి కృషి అని పేర్కొన్నారు. నగరాలకు దీటుగా మౌలిక వసతులు, ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యకు తోడ్పాటు, మధ్యాహ్న భోజనంతో తన చొరవ చూపుతూ రామిరెడ్డి ఆదర్శంగా నిలిచారన్నారు. ఎమ్మెల్సీ లక్ష్మణరావు మాట్లాడుతూ సంపద ఎంతోమందికి ఉన్నా దాతృత్వ గుణం కొందరికే ఉంటుందని పేర్కొన్నారు. జన్మభూమికి రుణపడి ఉంటారన్నారు. మద్యపాన విమోచన కమిటీ చైర్మన్ వి.లక్ష్మణరెడ్డి మాట్లాడుతూ, గొప్ప విలువలు, దాతృత్వం ఉన్న వ్యక్తి రామిరెడ్డి అని కొనియాడారు. విద్యాదాత నడికట్టు రామిరెడ్డి మాట్లాడుతూ తాను పుట్టిన గ్రామానికి తాను జీవించి ఉన్నంత వరకు రుణపడి ఉంటానని పేర్కొన్నారు. గ్రామస్తుల సహకారంతో అభివృద్ధి కార్యక్రమాలు చేయగలిగానని చెప్పారు. కార్యక్రమంలో ముస్లిం కార్పొరేషన్ డైరెక్టర్ ఖాజావలి, మోదుగుల పాపిరెడ్డి, న్యాయవాది బాలహనుమంతరెడ్డి పాల్గొన్నారు.

అన్ని పాఠశాలల్లో...

గ్రామంలోని ఏపీ మోడల్ పాఠశాల, కాసు రాఘవమ్మ, బ్రహ్మానందరెడ్డి ప్రాథమిక పాఠశాల, గ్రామ సచివాలయాల్లో రామిరెడ్డి 83వ జన్మదిన వేడుకలను ఉపాధ్యాయులు ఘనంగా నిర్వహించారు. ఏపీ మోడల్ పాఠశాల ప్రిన్సిపాల్ ఝాన్సీవాణి, జెడ్పీ స్కూల్ హెచ్ఎం సుందరరావు, ప్రాథమిక పాఠశాల హెచ్ఎం పఠాన్ కాలేషావలి అధ్యక్షతన కార్యక్రమాలు నిర్వహించారు.

విద్యుత్ రంగంలో సాంకేతిక మార్పులు

- ఏపీసీపీడీసీఎల్ టెక్నికల్ డైరెక్టర్ జయభారత్‌రావు
- విజ్ఞాన్‌లో జాతీయస్థాయి సదస్సు ప్రారంభం



విజ్ఞాన్ యూనివర్సిటీలో పుస్తకాన్ని విడుదల చేస్తున్న అతిథులు

చేబ్రోలు: విద్యుత్ రంగంలో రోజు రోజుకూ వినూత్న పద్ధతులు, సాంకేతిక అంశాలు చొచ్చుకువస్తున్నాయని ఏపీసీపీడీసీఎల్ టెక్నికల్ డైరెక్టర్ బీ జయ భారత్‌రావు అన్నారు. చేబ్రోలు మండలం వడ్లమూడి విజ్ఞాన్ యూనివర్సిటీలో ఎమర్జింగ్ ట్రెండ్స్ ఇన్ పవర్, ఎనర్జీ అండ్ కంట్రోల్(ఈటీపీఈసీ–22) అనే అంశంపై రెండు రోజుల పాటు నిర్వహించనున్న జాతీయస్థాయి సదస్సు శుక్రవారం ప్రారంభించారు.మైంది. ఈ సందర్భంగా జయభారత్‌రావు మాట్లాడుతూ విద్యార్థులు వినూత్నంగా ఆలోచిస్తే.. విజయం తథ్యమని చెప్పారు. విద్యార్థులకు అవగాహనతో కూడిన విద్య అవసరమని, ధైర్యం ఉంటే ఏదైనా సాధించవచ్చని, విద్యార్థులు ఎట్టి పరిస్థితుల్లోనూ ఆత్మ విశ్వాసాన్ని సడలనించ వద్దని తెలిపారు. సాంకేతిక అంశాలపై విద్యార్థులు నైపుణ్యాలు పెంపొందించుకోవాలని కోరారు. గోవాలోని నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అసోసియేట్ ప్రొఫెసర్ సురేష్ మిక్కిలి మాట్లాడుతూ వివిధ రకాల పద్ధతులలో ఉత్పత్తి చేసిన కరెంటును మైక్రోగ్రిడ్ టెక్నాలజీ ద్వారా కంట్రోల్ చేయవచ్చునని వెల్లడించారు. విద్యార్థులు తమ పరిశోధనల ద్వారా విద్యుత్ రంగంలో సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు. పవర్ సిస్టమ్ ప్రొటెక్షన్, పవర్ క్వాలిటీ, ఇమేజ్ సిగ్నల్ ప్రాసెసింగ్, రిమోట్ సెన్సింగ్, ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్, రెనీవబుల్ ఎనర్జీ సిస్టమ్స్ ఆపరేషన్ వంటి తదితర అంశాలపై ప్రముఖ సంస్థల ఆచార్యులు అవగాహన కల్పించారు. కాన్ఫరెన్స్‌కు సంబంధించిన పుస్తకాన్ని విడుదల చేశారు. రిజిస్ట్రార్ ఎంఎస్ రఘునాథన్, డీన్ జీ.శ్రీనివాసరావు పాల్గొన్నారు.

అర్చక సంఘం రాష్ట్ర అధ్యక్షుడిగా శేషాచార్యులు



నూతనంగా ఎన్నికైన కార్యవర్గం

గుంటూరు మెడికల్: ఏపీ అర్చక సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షుడిగా రొంపిచర్ల శేషాచార్యులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అరండల్‌పేటలో అసోసియేషన్ కార్యవర్గ సమావేశం శుక్రవారం నిర్వహించారు. సమావేశంలో నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా జంధ్యాల వెంకటరామలింగేశ్వర శాస్త్రి, గౌరవ అధ్యక్షుడిగా నారాయణం వేణుగోపాల్, ఉపాధ్యక్షుడిగా ఆమంచి రవి కుమార్, యనమదల ఆంజనేయులు, పోగుల శివ ప్రసాద్, మారేపల్లి వెంకటరమణాచార్యులు, కోశాధికారిగా గొట్టిపాళ్ల కృష్ణమాచార్యులు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్ష, కార్యదర్శులు మాట్లాడుతూ ఆలయాల్లో పనిచేస్తున్న అర్చకుల దీర్ఘకాలిక సమస్యలను పరిష్కరించాలని కోరారు. తమ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి త్వరితగతిన పరిష్కారమయ్యేలా కృషి చేస్తామన్నారు. వంశపారంపర్య అర్చకుల హక్కుల పునరుద్ధరణలో భాగంగా జీఓ 439 అమలులో అర్చకులు తమ పేర్లు నమోదు చేసే ప్రక్రియను వేగవంతం చేయాలన్నారు. కార్యక్రమంలో అసోసియేషన్ నేతలు బృందావనం రామకృష్ణమూర్తి, బీవీ వెంకటశేషబాబు, బృందావనం శ్రీనివాసాచార్యులు, చిట్టెల మల్లికార్జున శర్మ, స్వర్ణ రాఘవేంద్రరావు, బృందావనం గోపీచంద్ పాల్గొన్నారు.

మెప్మా సిబ్బందికి జీతాలు విడుదలపై హర్షం



పురపాలక శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శ్రీలక్ష్మికి పుష్పగుచ్ఛం అందజేస్తున్న దృశ్యం

తాడేపల్లి రూరల్: రాష్ట్ర వ్యాప్తంగా ఉన్నటువంటి మెప్మా సిబ్బందికి ప్రత్యేక నిధులు కేటాయించినందుకు మెప్మా రాష్ట్ర నాయకులు శుక్రవారం తాడేపల్లిలోని పురపాలక శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శ్రీలక్ష్మి, మెప్మా ఎండీ విజయలక్ష్మిలకు పుష్పగుచ్ఛాలు ఇచ్చి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా మెప్మా సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎల్.గంగులయ్య మాట్లాడుతూ మెప్మాలో పనిచేస్తున్న వెయ్యి మంది సిబ్బందికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జీతభత్యాలు చెల్లించేందుకు రూ.38 కోట్ల 38 లక్షలు కేటాయించడం ఎంతో సంతోషించదగ్గ విషయమని చెప్పారు. ఎంతో కాలంగా కేంద్ర ప్రభుత్వం ఇవ్వాల్సిన నిధులను ఇవ్వకుండా ఆపడంతో రాష్ట్ర వ్యాప్తంగా మెప్మా సిబ్బంది తీవ్ర ఇబ్బందులకు గురయ్యారని, ఈ విషయాన్ని అధికారులు సీఎం దృష్టికి తీసుకెళ్లడంతో దీపావళి పండుగ సందర్భంగా నిధులు కేటాయించారని ఆయన అన్నారు. అనంతరం పురపాలక శాఖ మంత్రి ఆదిమూలపు సురేష్‌ను కలసి పుష్పగుచ్ఛం ఇచ్చి ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో మెప్మా జనరల్ సెక్రటరీ పెంచలయ్య, కోశాధికారి అప్పలనాయుడు, కన్వీనర్ అహమ్మద్ పాల్గొన్నారు.

హత్య కేసులో నిందితుడికి జీవిత ఖైదు

గుంటూరు లీగల్: హత్య కేసులో నేరస్తుడికి జీవిత ఖైదు విధిస్తూ ఆరో అదనపు జిల్లా సెషన్స్ కోర్టు జడ్జి వీఏఎల్ సత్యవతి శుక్రవారం తీర్పు చెప్పారు. ప్రాసిక్యూషన్ తెలిపిన వివరాలు.. కారంపూడి మండలంలోని వెంకటరెడ్డిపాలేనికి చెందిన బచ్చలపూరి ఏసుబాబుకు ఇద్దరు పిల్లలు. కుటుంబ కలహాల నేపథ్యంలో ఫ్యామిలీని తాడేపల్లికి మార్చాడు. భార్య మల్లీశ్వరి స్వీపర్ ఉద్యోగం చేసుకుంటుండగా, ఏసుబాబు ముఠా పనికి వెళ్తూ జీవనం సాగిస్తున్నారు. భార్యపై అనుమానంతో ఏసుబాబు ఆమెను తరచూ వేధిస్తూ ఉండేవాడు. ఈ క్రమంలో 2015లో ఆమె భర్తను వదిలి తన తల్లి నివాసం ఉంటున్న డోలాస్‌నగర్‌కు వచ్చింది. భార్య కోసం 2015 జనవరి 28న డోలాస్‌నగర్‌కు వచ్చిన ఏసుబాబు ఆమెను స్టీల్‌గ్లాస్‌తో కొట్టి చీరతో ఉరి వేశాడు. మృతురాలి తల్లి ఇచ్చిన ఫిర్యాదు మేరకు తాడేపల్లి పోలీసులు కేసు నమోదు చేశారు. అప్పటి సీఐ చిట్టెం కోటేశ్వరరావు కేసు దర్యాప్తు అనంతరం ఛార్జిషీటు దాఖలు చేశారు. కోర్టు విచారణలో నేరం రుజువు కావడంతో నేరస్తుడికి జీవిత ఖైదు, రూ.2 వేలు జరిమానా విధిస్తూ ఆరో అదనపు జిల్లా సెషన్స్ కోర్టు జడ్జి తీర్పు చెప్పారు. ప్రాసిక్యూషన్ తరఫున ప్రాసిక్యూటర్ మాతంగి శ్రీకాంత్ కేసును వాదించారు.

యార్డులో 28,089 బస్తాల మిర్చి విక్రయం

కొరిటిపాడు(గుంటూరు): గుంటూరు మార్కెట్ యార్డుకు శుక్రవారం 27,347 మిర్చి బస్తాలు రాగా, గత నిల్వలతో కలిపి ఈ–నామ్ విధానం ద్వారా 28,089 బస్తాలు అమ్మకాలు జరిగాయి. నాన్ ఏసీ కామన్ రకం 334, నెంబర్–5, 273, 341, 4884, సూపర్–10 రకాల మిర్చి సగటు ధర రూ.10,000 నుంచి రూ.26,000 వరకు పలికింది. నాన్ ఏసీ ప్రత్యేక రకం తేజ, బాడిగ, దేవనూరు డీలక్స్ రకాల మిర్చి సగటు ధర రూ.7,000 నుంచి రూ.27,000 వరకు పలికింది. ఏసీ కామన్ రకం మిర్చికి రూ.11,200 నుంచి రూ.27,000 వరకు ధర లభించింది. ఏసీ ప్రత్యేక రకాలకు రూ.7,000 నుంచి రూ.27,500 వరకు ధర పలికింది. తాలు రకం మిర్చికి రూ.4,500 నుంచి రూ.13,500 వరకు ధర లభించింది.

యూత్ ఫెస్టివల్‌కు దరఖాస్తుల ఆహ్వానం

విజయవాడ స్పోర్ట్స్: ఎన్టీఆర్ జిల్లా విజయవాడలోని ఘంటసాల వెంకటేశ్వరరావు ప్రభుత్వ సంగీత, నృత్య కళాశాలలో ఈ నెల 29న నిర్వహించే జిల్లా స్థాయి యూత్ ఫెస్టివల్ పోటీలలో పాల్గొనేందుకు ఆసక్తి ఉన్న కళాకారులు దరఖాస్తు చేసుకోవాలని జిల్లా యువజన సర్వీసుల శాఖ ముఖ్య కార్యనిర్వాహణ అధికారి యు.శ్రీనివాసరావు కోరారు. 2022 అక్టోబర్ ఒకటో తేదీ నాటికి 15 నుంచి 29 సంవత్సరాల మధ్య వయసున్న యువతీయువకులు ఈ పోటీల్లో పాల్గొనేందుకు అర్హులన్నారు. క్లాసికల్ ఓకల్(కర్ణాటక, హిందూస్తానీ), క్లాసికల్ డాన్స్ (కూచిపూడి, భరతనాట్యం, కథక్, మణిపూరి, ఒడిస్సీ), క్లాసికల్ ఇన్‌స్ట్రుమెంట్స్ (వీణ, సితార, తబలా, మృదంగం, గిటార్, ఫ్లూట్, హార్మోణియం), వన్ యాక్ట్ ప్లే, ఎలక్యూషన్, ఫోక్ సాంగ్ (గ్రూప్), ఫోక్ డాన్స్ (గ్రూప్), క్విజ్, మోడరన్ సాంగ్ (సోలో), మోడరన్ డాన్స్ (సోలో), మేజిక్, మిమిక్రీ, మోనో యాక్షన్, వెంట్రిలాక్విజమ్, వయోలిన్, పెయింటింగ్, ఫ్యాన్సీ డ్రస్, గ్రూప్ డిస్కషన్, సాహస కృత్యాలలో పోటీలు నిర్వహిస్తామన్నారు. ప్రదర్శనకు సంబంధించిన సామగ్రిని కళాకారులే సమకూర్చుకోవాలన్నారు. ఈ పోటీలలో ప్రథమ స్థానం సాధించిన కళాకారులను రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక చేస్తామన్నారు. ఆసక్తి ఉన్న వారు ఈ నెల 26వ తేదీ లోపుగా పేర్లు రిజిస్టర్ చేసుకోవాలన్నారు. మరిన్ని వివరాలకు 8886611786, 0866-38500681ను సంప్రదించాలని సూచించారు.

24న చదరంగం పోటీలు

విజయవాడ స్పోర్ట్స్: ది విజయవాడ చెస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అండర్–15 బాలబాలికల ఉమ్మడి కృష్ణాజిల్లా స్థాయి చెస్ పోటీలను ఈ నెల 24వ తేదీన విజయవాడలోని అమ్మన ఎస్టేట్స్‌లో నిర్వహిస్తున్నట్లు అసోసియేషన్ కార్యదర్శి ఎం.రాజీవ్ తెలిపారు. 2007 జనవరి ఒకటో తేదీ తరువాత జన్మించిన వారు ఈ పోటీల్లో పాల్గొనేందుకు అర్హులన్నారు. ఆసక్తి, అర్హత ఉన్న క్రీడాకారులు ముందస్తుగా పేర్లు రిజిస్టర్ చేసుకోవాలన్నారు. మరిన్ని వివరాలకు 9030308811ను సంప్రదించాలని సూచించారు.

రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

- పంటలకు మార్కెటింగ్ సౌకర్యం, మద్దతు ధర కల్పన
- వ్యవసాయ మిషన్ వైస్ చైర్మన్ ఎంవీఎస్ నాగిరెడ్డి



సమావేశంలో మాట్లాడుతున్న ఎం.వి.ఎస్ నాగిరెడ్డి, పక్కన కలెక్టర్ ఢిల్లీరావు, జేసీ శ్రీవాస్ నుపూర్ అజయ్, డీసీసీబీ చైర్మన్ తన్నీరు నాగేశ్వరరావు

గాంధీనగర్(విజయవాడసెంట్రల్): రైతులు పండించిన పంటలకు మార్కెట్ సౌకర్యం కల్పించి కనీస మద్దతు ధరకు కొనుగోలు చేయడం ద్వారా రైతులకు ప్రభుత్వం పెద్ద పీట వేస్తోందని వ్యవసాయ మిషన్ వైస్ చైర్మన్ ఎంవీఎస్ నాగిరెడ్డి అన్నారు. రైతుల సంక్షేమమే తమ ప్రభుత్వ ధ్యేయమని ఆయన పేర్కొన్నారు. శుక్రవారం విజయవాడలోని ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ కార్యాలయం పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో రాష్ట్ర వ్యవసాయ మిషన్ ఆధ్వర్యంలో వ్యవసాయ అనుబంధ భాగస్వామ్య పక్షాల ముఖాముఖి కార్యక్రమం జరిగింది. ముఖ్య అతిథి నాగిరెడ్డి మాట్లాడుతూ సీఎం వైఎస్ జగన్ పాదయాత్రలో రైతుల కష్టాలను క్షుణ్ణంగా పరిశీలించారు కాబట్టి రైతు సంక్షేమానికి పెద్ద పీట వేశారన్నారు. ప్రకృతి వైపరీత్యాల వల్ల దురదృష్టవశాత్తు రైతులు నష్టపోతున్నారన్నారు. రైతుల సమస్యలను తెలుసుకునేందుకు అధికారులు తరచూ క్షేత్రస్థాయి పర్యటనలు చేయాలని సూచించారు. సీఎం ఎల్లప్పుడూ రైతుల అభివృద్ధి, సంక్షేమం గురించే ఆలోచిస్తారని, నవరత్నాల పథకాల్లో అందిస్తున్న ఆర్థిక సహాయం ఎక్కువగా సన్నకారు రైతులు, రైతు కూలీలకే లాభం కలుగుతుందన్నారు. సీఎం వైఎస్ ఆదేశాల ప్రకారం రైతుల సమస్యలు తెలుసుకునేందుకు ముఖాముఖి కార్యక్రమాలు ప్రతి జిల్లాలో ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. రైతు కుటుంబాలకు పథకాల ద్వారా అందించే సొమ్మును వారి ఆర్థిక అవసరాలకు ఉపయోగించుకోవాలన్నారు.

లాభసాటి పంటలు సాగు చేయాలి..

వ్యవసాయం ఎక్కువగా ప్రకృతి పైనే ఆధారపడి ఉంటుందని, అందుకనే వాతావరణ పరిస్థితులు భూసారం అనుసరించి లాభదాయకమైన పంటలనే వేయాలని నాగిరెడ్డి రైతులకు సూచించారు. శాస్త్రజ్ఞుల సలహాలను పాటిస్తూ విత్తనాలు, ఎరువులు వాడాలన్నారు. వరి, మిర్చి, చెరకు, పసుపు, పత్తి వంటి పంటలనే కాకుండా అనుబంధ రంగాలైన పశుపోషణ, కోళ్ళ పెంపకం, తృణధాన్యాలు, కూరగాయలు, పూల తోటల పెంపకం, ద్వారా స్వయం సమృద్ధి సాధించాలన్నారు. రైతులకు ప్రభుత్వం కల్పిస్తున్న రుణాలు, సబ్సిడీలు, యంత్ర పరికరాలు సరఫరా మొదలైన వాటిపై పూర్తి అవగాహన పెంచుకోవాలన్నారు.

రైతుల సమస్యలను అధిగమించాం..

కోవిడ్ కష్టకాలంలో రాష్ట్ర ముఖ్యమంత్రి తీసుకున్న నిర్ణయాల వల్ల రైతుల సమస్యలను అధిగమించామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ సంక్షేమ పథకాలు, రైతు అభివృద్ధి పథకాలు, సచివాలయాలు, రైతు భరోసా కేంద్రాలు మొదలైన సంక్షేమ పథకాల ఏర్పాటు పట్ల దేశం మొత్తం మన రాష్ట్రం వైపు ఆసక్తిగా చూస్తోందన్నారు. మన రాష్ట్రంలో నెలకొల్పిన రైతు భరోసా కేంద్రాల నిర్వహణను తమిళనాడు, కేరళ రాష్ట్రాల మంత్రుల సైతం స్వయంగా వచ్చి పరిశీలిస్తున్నారన్నారు. ఈ క్రాప్, ఈ కేవైసీ విధానాన్ని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ దేశవ్యాప్తంగా అమలు చేసేందుకు ఆసక్తి చూపుతున్న విషయాన్ని ఆయన ప్రస్తావించారు.

రైతులకు అవగాహన కల్పించాలి...

జిల్లా కలెక్టర్ ఎస్.ఢిల్లీరావు మాట్లాడుతూ వ్యవసాయ రంగంలో ఎంతో అనుభవం ఉన్న వ్యవసాయం మిషన్ వైస్ చైర్మన్ అన్ని జిల్లాలలోనూ పర్యటిస్తూ రైతుల సమస్యలను తెలుసుకొని వాటికి పరిష్కార మార్గం చూపేందుకు సమావేశ ఏర్పాటు చేయడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. ధాన్యం కొనుగోలు సమయంలో రైతుకు కనీస మద్దతు ధర లభించేలా తేమ శాతంపై అవగాహన కల్పించాలన్నారు. ధాన్యం కొనుగోలు సమయంలో తూకంలో తప్పులు లేకుండా చూడాలని, సకాలంలో రైతుకు చెల్లింపులు జరపాలన్నారు. గన్నీ బ్యాగులు హమాలీ, రవాణాపై రైతులకు అవగాహన కల్పించాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న రైతు భరోసా, పీఎం కిసాన్, పంటల బీమాపై అధికారులు అవగాహన కల్పించి వాటిని సద్వినియోగం చేసుకునేలా చూడాలని కలెక్టర్ అన్నారు. సమావేశంలో జాయింట్ కలెక్టర్ శ్రీవాస్ నుపూర్ అజయ్, జిల్లా వ్యవసాయ మండలి చైర్‌పర్సన్ డి.దామోదర్‌రెడ్డి, డీసీసీబీ చైర్మన్ తన్నీరు నాగేశ్వరరావు, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ఎం.విజయభారతి పాల్గొన్నారు.

అధికారులూ అప్రమత్తంగా ఉండండి

- తుపాను హెచ్చరికల నేపథ్యంలో ముందు జాగ్రత్తలు పాటించండి
- 22 నుంచి 26వ తేదీ వరకు అధిక వర్షాలు కురిసే అవకాశం
- మత్స్యకారులను వేటకు వెళ్లనివ్వొద్దు
- కలెక్టరేట్, బందరు ఆర్డీవో కార్యాలయాల్లో కంట్రోల్ రూమ్‌లు ఏర్పాటు
- కృష్ణాజిల్లా జాయింట్ కలెక్టర్ మహేష్‌కుమార్



జేసీ మహేష్‌కుమార్

చిలకలపూడి(మచిలీపట్నం): వాతావరణశాఖ తుపాను హెచ్చరికలు చేసిన నేపథ్యంలో ఈ నెల 22 నుంచి 26వ తేదీ వరకు తీరప్రాంత మండలాల్లో అధికారులు అప్రమత్తంగా ఉండాలని కృష్ణాజిల్లా జాయింట్ కలెక్టర్ డాక్టర్ మహేష్‌కుమార్ రావిరాల అన్నారు. శుక్రవారం సాయంత్రం ఆయన మచిలీపట్నం నుంచి ఆయా మండలాల అధికారులతో టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు. జేసీ మాట్లాడుతూ తీర ప్రాంత మండలాల్లో ఉన్న తుపాను షెల్టర్లను పరిశుభ్రంగా ఉంచి ప్రజలను తరలించేందుకు సిద్ధం చేసుకోవాలన్నారు. ఆయా గ్రామాల్లోని సచివాలయ సిబ్బందిని అప్రమత్తం చేయాలన్నారు. గ్రామాల్లో తాగునీటి పథకాలు పని చేసేందుకు జనరేటర్లను ఏర్పాటు చేసుకోవాలని, అవసరమైతే ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరాను చేసేందుకు ముందస్తు చర్యలు చేపట్టాలని సూచించారు. గ్రామాల్లో పారిశుధ్యంపై చర్యలు తీసుకోవడానికి ఈవోపీఆర్డీలు పంచాయతీ సిబ్బందిని అప్రమత్తం చేయాలన్నారు. తుపాను ప్రభావిత ప్రాంతాల్లో తీవ్రమైన గాలులకు చెట్లు కూలే అవకాశం ఉంటుందని వాటిని వెంటనే తొలగించేందుకు సిబ్బందిని సిద్ధం చేసుకోవాలన్నారు. మత్స్య కారులు సముద్రంలోనికి వేటకు వెళ్లకుండా బోటు యజమానులకు సమాచారం అందించాలని మత్స్యశాఖ అధికారులను ఆదేశించారు. తీర ప్రాంత మండలాల్లోని ఎంఎల్ఎస్ పాయింట్లలో నిత్యావసర వస్తువులు సిద్ధంగా ఉంచుకోవాలన్నారు. వైద్యారోగ్యశాఖ ద్వారా పీహెచ్‌సీల్లో వైద్యాధికారులను అప్రమత్తం చేసి అవసరమైన మందులను, సిబ్బందిని అందుబాటులో ఉంచుకోవాలన్నారు. పునరావాస కేంద్రాలవద్ద మెడికల్ క్యాంపులు ఏర్పా టు చేసుకోవాలన్నారు. తహసీల్దార్లు పోలీస్ అధికారులతో సమన్వయం చేసుకుని అత్యవసర పరిస్థితులను ఎదుర్కొనేలా సంసిద్ధంగా ఉండాలన్నారు. కలెక్టరేట్ (08672–252572), బందరు ఆర్డీవో కార్యాలయం (9849903982) నంబర్లతో కంట్రోల్ రూమ్‌లు ఏర్పాటు చేయటం జరిగిందన్నారు.

గుంటూరు ట్రీట్‌మెంట్ ఎనర్జీ ప్లాంట్‌కు చెత్త

- చెత్త తరలింపు శ్రీకారం చుట్టిన మచిలీపట్నం నగరపాలక సంస్థ
- టన్ను చెత్తకు రూ. 1500 ఆదాయం




ఆటోలో సేకరించిన చెత్తను లారీకి లోడ్ చేస్తున్న దృశ్యం

మచిలీపట్నంటౌన్: చెత్త నుంచి సంపద సృష్టి వైపుగా కృష్ణాజిల్లా మచిలీపట్నం నగరపాలక సంస్థ అడుగులు వేస్తోంది. నగరం నుంచి సేకరిస్తున్న చెత్తను గుంటూరులోని ట్రీట్‌మెంట్ ఎనర్జీ ప్లాంట్‌కు తరలించే ప్రక్రియకు శ్రీకారం చుట్టారు. నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ సూచనలో భాగంగా నవంబరు 11వ తేదీలోగా ఈ ప్రక్రియ నిర్వహించాల్సి ఉంది. దీనిలో భాగంగా నగరపాలక సంస్థ అధికారులు ఆ దిశగా ప్రయత్నాలు ప్రారంభించారు. నగరంలో 80 ట్రక్కు ఆటోల ద్వారా చెత్తను సేకరిస్తున్నారు. ఈ చెత్తను చెత్తలారీకి లోడ్ చేసి గుంటూరుకు పంపుతున్నారు. 80 ఆటోల ద్వారా సేకరించిన చెత్త ఎనిమిది టన్నుల మేర వస్తోంది. ఈ ఎనిమిది టన్నులను లారీ గుంటూరుకు తీసుకువెళుతోంది. టన్ను చెత్తకు రూ. 1500 ఆదాయం వస్తున్నట్లు అధికారులు చెబుతున్నారు. నగరం నుంచి సేకరిస్తున్న చెత్తను పూర్తిస్థాయిలో తరలిస్తే చెత్త నుంచి నగరపాలక సంస్థకు మరింత ఆదాయం వచ్చే అవకాశం ఉంది. శుక్రవారం నాటికి మూడు లారీల చెత్తను పంపారు. ప్రారంభం కాబట్టి రోజుకు ఒక లోడు గుంటూరుకు తరలిస్తున్నామని రానున్న రోజుల్లో నగరం నుంచి సేకరిస్తున్న పొడి, తడి చెత్తను పూర్తిస్థాయిలో తరలించటం జరుగుతుందని చెబుతున్నారు. చెత్త నుంచి సంపద సేకరిస్తామని నగరపాలక సంస్థ అధికారుల మాటలు ప్రస్తుతం ఆచరణలోకి రావటంతో నగరపాలకసంస్థకు చెత్త నుంచి కాసుల వర్షం కురవనుంది. రానున్న రోజుల్లో మచిలీపట్నంలోనే ట్రీట్‌మెంట్ ఎనర్జీ ప్లాంట్‌ను ఏర్పాటు చేస్తే మరింత ఆదాయం సమకూరే అవకాశం ఉంది.

నవంబర్ రెండో వారం నుంచి ధాన్యం సేకరణ

- దళారుల ప్రమేయం లేకుండా ఆర్బీకేల ద్వారానే కొనుగోలు
- అధికారుల సన్నాహక సమావేశంలో కృష్ణా జేసీ మహేష్‌కుమార్



మాట్లాడుతున్న కృష్ణాజిల్లా జాయింట్ కలెక్టర్ మహేష్‌కుమార్

మచిలీపట్నం టౌన్: వచ్చే ఖరీఫ్ ధాన్యం సేకరణలో సిబ్బంది నిబద్ధతతో పనిచేసి, రైతులకు సహకరించాలని కృష్ణా జిల్లా జాయింట్ కలెక్టర్ మహేష్‌కుమార్ రావిరాల సూచించారు. స్థానిక రెవెన్యూ కల్యాణ మండపంలో 2022–23 ఖరీఫ్ ధాన్యం కొనుగోలుకు సంబంధించి సిబ్బందిని సమాయత్తం చేసేందుకు జిల్లాలోని ఎంపీడీవోలు, తహసీల్దార్లు, ఏవోలు, ప్రజాపంపిణీ, వ్యవసాయశాఖ, పౌరసరఫరాలశాఖ సిబ్బందితో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ధాన్యం సేకరణలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, సూచనలు, సలహాలు వివరించారు. ఈ ఏడాది రైతులకు దళారుల ప్రమేయం లేకుండా రైతులు పండించిన ధాన్యానికి మద్దతు ధర కల్పించే ఉద్దేశంతో ప్రభుత్వం రైతుభరోసా కేంద్రాల ద్వారా ధాన్యం సేకరణ విధానాన్ని అమలు చేస్తోందన్నారు. నాణ్యత ప్రమాణాల పరీక్ష పరికరాలను అందుబాటులో ఉంచామన్నారు. క్షేత్రస్థాయి అధికారులు, సిబ్బంది, సపోర్టింగ్ ఏజెన్సీల సమన్వయంతో పనిచేస్తూ పొరపాట్లకు తావులేకుండా ధాన్యం సేకరించాలన్నారు. టెక్నికల్ అసిస్టెంట్లు, కస్టోడియన్ ఆఫీసర్లు, వలంటీర్లు శిక్షణను సద్వినియోగం చేసుకుని క్షేత్రస్థాయిలో విధులు నిర్వర్తించాలని సూచించారు. నవంబరు రెండో వారంలో కంకిపాడు, పెనమలూరు మండలాల్లో తొలుత ధాన్యం సేకరణ ప్రారంభమవుతుందన్నారు.

అంచనా ఇలా..

ఈ ఖరీఫ్ సీజనలో 5.50లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరించే అంచనా ఉందన్నారు. సచివాలయాల ద్వారా రైతు సహాయకునిగా నియమితులైన వలంటీర్లు ఫారం గేట్ నుంచి వరి నమూనా సేకరించిన అనంతరం ఆర్బీకేలో ఐదు రకాల పరీక్షలను నిర్వహించి వరి నమూనా విశ్లేషణ చేయాలన్నారు. విలేజ్ అసిస్టెంట్ సమన్వయంతో సకాలంలో కూపన్ జనరేషన్ షెడ్యూల్ నిర్వహించాలన్నారు. సమావేశంలో జిల్లా వ్యవసాయ సలహామండలి అధ్యక్షుడు జన్ను రాఘవరావు, ట్రైనీ డెప్యూటీ కలెక్టర్ చైతన్య, సివిల్ సప్లయీస్ డీఎం శ్రీధర్, డీఎస్‌వో పార్వతి, డీసీవో ఫణికుమార్, వ్యవసాయాధికారి మనోహరరావు, మార్కెటింగ్ ఏడీ సత్యానంద్ తదితరులు పాల్గొన్నారు.

స్టాక్ మార్కెట్లు

దేశీ సూచీలు		విదేశీ సూచీలు (తొలి సూచీలు రాత్రి 8.30 గంటలకు)			
సెన్సెక్స్ ▲ 104	నిఫ్టీ ▲ 12	నాస్‌డాక్	10,642	▲	27
59,307	17,576	డోజోన్స్	30,572	▲	239
		ఎఫ్‌టీఎస్‌ఈ 100	6,966	▲	22
		డాక్స్	12,762	▽	6
		షాంఘై	3,039	▲	4
		నికాయ్	26,891	▽	116

మరిన్ని బిజినెస్ వార్తల కోసం 'సాక్షి ప్లస్' చూడండి

అమెరికా • బ్రిటన్ • జర్మనీ • చైనా • జపాన్

బులియన్ (రూపాయల్లో) — ముంబై

బంగారం (99.9 స్వచ్ఛత)	50,062	▽	166
బంగారం (99.5 స్వచ్ఛత)	49,862	▽	165
వెండి (కేజీ)	55,555	▽	712

ఆర్‌ఐఎల్ లాభం రూ. 13,656 కోట్లు

- క్యూ2లో తగ్గిన లాభాలు, విండ్‌ఫాల్ ట్యాక్స్ ప్రభావం
- రూ. 2.3 లక్షల కోట్లకు ఆదాయం



ముంబై: ప్రయివేట్ రంగ డైవర్సిఫైడ్ దిగ్గజం రిలయన్స్ ఇండస్ట్రీస్(ఆర్‌ఐఎల్) ప్రస్తుత ఆర్థిక సంవత్సరం(2022–23) రెండో త్రైమాసిక ఫలితాలు విడుదల చేసింది. కన్సాలిడేటెడ్ ప్రాతిపదికన జులై–సెప్టెంబర్(క్యూ2)లో రూ. 13,656 కోట్ల నికర లాభం ఆర్జించింది. గతేడాది(2021–22) ఇదే కాలంలో ఆర్జించిన రూ. 13,680 కోట్లతో పోలిస్తే నామమాత్రంగా తగ్గింది. అయితే ఈ ఏడాది ఏప్రిల్–జూన్(క్యూ1)లో ఆర్జించిన రూ. 17,955 కోట్లతో పోలిస్తే నికర లాభం భారీగా క్షీణించింది. ప్రభుత్వం కొత్తగా ప్రవేశపెట్టిన విండ్‌ఫాల్ ట్యాక్స్ చమురు విభాగంపై ప్రతికూల ప్రభావం చూపడంతో లాభాలు నీరసించాయి. ఇక ప్రస్తుత క్యూ2లో రూ. 31,224 కోట్ల నిర్వహణ లాభం(ఇబిటా) సాధించగా.. గతేడాది క్యూ2లో రూ. 26,020 కోట్లు మాత్రమే ఆర్జించింది. క్యూ1లో ఇబిటా రూ. 37,997 కోట్లుగా నమోదైంది. తాజా సమీక్షా కాలంలో మొత్తం ఆదాయం రూ. 2.30 లక్షల కోట్లకు బలపడింది. గతేడాది క్యూ2లో రూ. 1.68 లక్షల కోట్ల టర్నోవర్ మాత్రమే సాధించింది. ఈ ఏడాది క్యూ1లో రూ. 2.19 లక్షల కోట్ల టర్నోవర్ సాధించింది. కంపెనీ ఇబిటా మార్జిన్లు 13.6%కి చేరాయి. క్యూ1లో ఇవి 17.3 శాతంగా నమోదయ్యాయి.

క్యూ2లో ఇతర హైలైట్స్

- సెప్టెంబర్‌కల్లా ఆర్‌ఐఎల్ రుణ భారం రూ. 2.94 లక్షల కోట్లకు చేరగా.. నగదు, తత్సమాన నిల్వల విలువ రూ. 2.01 లక్షల కోట్లను తాకినట్లు కంపెనీ వెల్లడించింది.
- చమురు, గ్యాస్ విభాగం రూ. 3,853 కోట్ల ఆదాయం సాధించింది. ఇబిటా 2510 కోట్లు కాగా, ఇబిటా మార్జిన్లు 65% నమోదయ్యాయి.
- రిటైల్ విభాగం ఆదాయం రూ.64,936 కోట్లను తాకగా.. రూ. 4,414 కోట్ల ఇబిటా సాధించింది. ఇబిటా మార్జిన్లు 6.8 %గా ఉన్నాయి.
- ఆయిల్ టు కెమికల్ ఆదాయం రూ. 1.6 లక్షల కోట్లకు చేరింది. ఇబిటా రూ. 11,968 కోట్లు.

మార్కెట్లు ముగిశాక ఆర్‌ఐఎల్ ఫలితాలు ప్రకటించింది. ఈ నేపథ్యంలో షేరు ఎన్‌ఎస్‌ఈలో 1.2 శాతం క్షీణించి రూ. 2,470 వద్ద ముగిసింది.

జియో లాభం 28% జూమ్

క్యూ2లో రిలయన్స్ జియో ఇన్ఫోకామ్ నికర లాభం 28 శాతం వృద్ధితో రూ. 4,518 కోట్లను తాకింది. మొత్తం ఆదాయం 20 శాతం పుంజుకుని రూ. 22,521 కోట్లకు చేరింది. 5 శాతం అధికంగా రూ. 11,489 కోట్ల ఇబిటా సాధించింది. ఇబిటా మార్జిన్లు 0.9 శాతం బలపడి 51 శాతానికి చేరాయి. ఈ కాలంలో ఒక్కో వినియోగదారునిపై సగటు ఆదాయం(ఏఆర్‌పీయూ) రూ. 177.20ను తాకింది. ఈ ఏడాది క్యూ1లో రూ. 175 మాత్రమే. సెప్టెంబర్ కల్లా మొత్తం సబ్‌స్క్రయిబర్ల సంఖ్య 427.6 మిలియన్లకు చేరింది. క్యూ1లో ఈ సంఖ్య 419.9 మిలియన్లు.



హెచ్‌యూఎల్ ఫలితాలు బాగు..

- 22 శాతం అధికంగా నికర లాభం
- ఒక్కో షేరుకు రూ.17 డివిడెండ్



న్యూఢిల్లీ: దిగ్గజ ఎఫ్‌ఎంసీజీ కంపెనీ హిందుస్తాన్ యూనిలీవర్ లిమిటెడ్, ప్రస్తుత ఆర్థిక సంవత్సరం సెప్టెంబర్‌తో ముగిసిన రెండో త్రైమాసికంలో బలమైన ఫలితాలను నమోదు చేసింది. కన్సాలిడేటెడ్ నికర లాభం ఏకంగా 22 శాతం వృద్ధితో రూ.2,670 కోట్లుగా నమోదైంది. ఆదాయం సైతం 16 శాతానికి పైగా పెరిగి రూ.15,253 కోట్లకు చేరింది. క్రితం ఆర్థిక సంవత్సరం ఇదే త్రైమాసికానికి లాభం రూ.2,185 కోట్లు, ఆదాయం రూ.13,099 కోట్ల చొప్పున ఉన్నాయి. విక్రయాల సంఖ్యా పరంగా 4 శాతం వృద్ధిని చూసినట్టు కంపెనీ తెలిపింది. తమ ఉత్పత్తుల్లో 75 శాతం విలువ పరంగా, పరిమాణం పరంగా మార్కెట్ వాటాను పెంచుకున్నట్టు పేర్కొంది. కంపెనీ వ్యయాలు 18 శాతం పెరిగి రూ.11,965 కోట్లుగా ఉన్నాయి. ''అన్ని రకాలుగా బలమైన ప్రదర్శన చూపించాం. 2022–23లో మొదటి ఆరు నెలల్లో రూ.4,000 కోట్ల అధిక టర్నోవర్ నమోదు చేయగలిగాం. మా ఉత్పత్తులకు ఉన్న బలం, నిర్వహణ సామర్థ్యాలు, వివేకవంతమైన ఆర్థిక వ్యవహారాల నిర్వహణ అనుకూలించాయి''అని హెచ్‌యూఎల్ సీఈవో, ఎండీ సంజీవ్ మెహతా పేర్కొన్నారు. ఒక్కో షేరుకు రూ.17 చొప్పున మధ్యంతర డివిడెండ్ చెల్లించాలని కంపెనీ బోర్డు నిర్ణయించింది.

హిందుస్తాన్ జింక్ లాభం అప్

క్యూ2లో రూ. 2,680 కోట్లు



న్యూఢిల్లీ: వేదాంతా గ్రూప్ మెటల్ దిగ్గజం హిందుస్తాన్ జింక్ ఈ ఆర్థిక సంవత్సరం(2022–23) రెండో త్రైమాసికంలో ప్రోత్సాహకర ఫలితాలు సాధించింది. కన్సాలిడేటెడ్ ప్రాతిపదికన జులై–సెప్టెంబర్(క్యూ2)లో నికర లాభం 33 శాతం ఎగసి రూ. 2,680 కోట్లను తాకింది. గతేడాది(2021–22) ఇదే కాలంలో కేవలం రూ. 2,017 కోట్లు ఆర్జించింది. అధిక అమ్మకాల పరిమాణం, ధరలు ఇందుకు దోహదపడినట్లు కంపెనీ పేర్కొంది. కమోడిటీ ధరలు బలపడటంతో ముడివ్యయాలు పెరిగినప్పటికీ వ్యూహాత్మక హెడ్జింగ్, విదేశీ మారక లాభాలు ఆదుకున్నట్లు తెలియజేసింది. కాగా.. క్యూ2లో మొత్తం ఆదాయం రూ. 5,958 కోట్ల నుంచి రూ. 8,127 కోట్లకు జంప్‌చేసింది. ఈ కాలంలో మైన్డ్ మెటల్ ఉత్పత్తి దాదాపు 3 శాతం వృద్ధితో 2,55,000 టన్నులను తాకింది. దీంతో సమీకృత మెటల్ ఉత్పత్తి మరింత అధికంగా 17.5 శాతం మెరుగుపడి 2,460,000 టన్నులకు చేరింది. కంపెనీ దేశంలోనే జింక్, లెడ్, సిల్వర్‌ను ఉత్పత్తి చేస్తున్న ఏకైక సంస్థగా నిలుస్తున్న విషయం విదితమే.

ఫలితాల నేపథ్యంలో హిందుస్తాన్ జింక్ షేరు 0.7% లాభపడి రూ. 280 వద్ద ముగిసింది.

డీసీఎక్స్ సిస్టమ్స్ ఐపీవో @ రూ. 500 కోట్లు

షేరు ధర శ్రేణి రూ. 197-207



న్యూఢిల్లీ: కేబుళ్లు, వైర్ హార్నెస్ అసెంబ్లీల తయారీ సంస్థ డీసీఎక్స్ సిస్టమ్స్ తాజాగా పబ్లిక్ ఇష్యూ (ఐపీవో) ద్వారా రూ. 500 కోట్లు సమీకరించనుంది. ఇందుకోసం షేరు ధర శ్రేణిని రూ. 197–207గా నిర్ణయించింది. ఐపీవో అక్టోబర్ 31న ప్రారంభమై నవంబర్ 2న ముగుస్తుంది. ఐపీవో కింద కొత్తగా జారీ చేసే ఈక్విటీ షేర్ల పరిమాణాన్ని రూ. 500 కోట్ల నుంచి రూ. 400 కోట్లకు సంస్థ తగ్గించింది. ప్రమోటర్లు (ఎన్‌సీబీజీ హోల్డింగ్స్, వీఎన్‌జీ టెక్నాలజీ) ఆఫర్ ఫర్ సేల్ (ఓఎఫ్‌ఎస్) మార్గంలో రూ. 100 కోట్ల విలువ చేసే షేర్లను విక్రయించనున్నారు. ఇన్వెస్టర్లు కనీసం 72 షేర్లకు బిడ్ చేయాల్సి ఉంటుంది. ఇష్యూలో 75 శాతాన్ని క్వాలిఫైడ్ ఇనిస్టిట్యూషనల్ ఇన్వెస్టర్లకు (క్యూఐబి), 15 శాతాన్ని సంస్థాగతయేతర ఇన్వెస్టర్లకు, 10 శాతాన్ని రిటైల్ ఇన్వెస్టర్లకు కేటాయించారు. గత ఆర్థిక సంవత్సరంలో కంపెనీ ఆదాయం రూ. 1,102 కోట్లుగా నమోదైంది. ఆర్డరు బుక్ 2020 మార్చి నాటికి రూ. 1,941 కోట్లుగా ఉండగా 2022 మార్చి నాటికి రూ. 2,369 కోట్లకు పెరిగింది.

ఆరో రోజూ లాభాలే

బ్యాంకింగ్, ఫైనాన్స్ షేర్ల అండ

ముంబై: సంవత్ 2078కు స్టాక్ మార్కెట్ లాభాలతో వీడ్కోలు పలికాయి. బ్యాంకింగ్, ఫైనాన్స్ షేర్లు రాణించడంతో శుక్రవారం సూచీలు స్వల్ప లాభాలతో ముగిశాయి. ఇంట్రాడేలో 458 పాయింట్ల పరిధిలో కదలాడిన సెన్సెక్స్ చివరికి 104 పాయింట్ల స్వల్ప లాభంతో 59,307 వద్ద స్థిరపడింది. నిఫ్టీ 149 పాయింట్ల శ్రేణిలో ట్రేడైంది. చివరికి 12 పాయింట్లు పెరిగి 17,576 వద్ద నిలిచింది. సూచీలకిది వరుసగా ఆరోరోజూ లాభాల ముగింపు కావడం విశేషం.

ట్రేడింగ్ తొలి భాగంలో సూచీలు సానుకూలంగా కదలాడాయి. యూరప్ మార్కెట్ల నష్టాల ప్రారంభంతో మిడ్‌సెషన్‌లో ఒక్కసారిగా అమ్మకాలు తలెత్తి ఆరంభ లాభాలన్నీ ఆవిరయ్యాయి. అయితే చివర్లో బ్యాంకింగ్, ఫైనాన్స్ షేర్లకు కొనుగోళ్ల మద్దతు లభించడంతో సూచీలు స్వల్ప లాభంతో గట్టెక్కాయి. విదేశీ ఇన్వెస్టర్లు రూ.438 కోట్ల షేర్లను కొన్నారు. దేశీయ ఇన్వెస్టర్లు రూ.119.08 కోట్ల పెట్టుబడులను ఉపసంహరించుకున్నారు. కఠిన ద్రవ్య విధాన అమలు భయాలతో ప్రపంచ మార్కెట్లు నష్టాల్లో ట్రేడవుతున్నాయి.



కలిసిరాని సంవత్ 2078

దలాల్ స్ట్రీట్‌కు సంవత్ 2078 ఏడాది కలిసిరాలేదు. ఏడాది మొత్తంగా(గత దీపావళి నుంచి ఈ నెల 21 వరకు) చూస్తే..., సెన్సెక్స్ 465 పాయింట్లు, నిఫ్టీ 253 పాయింట్లు నష్టపోయాయి. వెరసి గడిచిన ఏడేళ్లలో తొలిసారి నష్టాలను చవిచూశాయి. ఇన్వెస్టర్లకు రూ.11.3 లక్షల కోట్ల నష్టం వాటిల్లింది. ఆర్థిక వృద్ధి సంబంధిత మౌలిక, వినిమయ, ఇంధన, విద్యుత్, యూటిలిటీ రంగాల షేర్లు రాణించాయి. ఐటీ షేర్లతో పాటు కొత్తతరం టెక్నాలజీ షేర్లు భారీ నష్టాలను చవిచూశాయి. ఒమిక్రాన్ వేరియంట్, రష్యా – ఉక్రెయిన్ యుద్ధం, యూఎస్ ఫెడరల్ రిజర్వ్ (యూఎస్ ఫెడ్) సహా వివిధ దేశాల సెంట్రల్ బ్యాంక్‌లు దూకుడుగా వడ్డీరేట్ల పెంపు తదితర అంతర్జాతీయ అంశాలతో పాటు విదేశీ ఇన్వెస్టర్లు పెద్ద ఎత్తున దేశీ ఈక్విటీలను అమ్మేయడం ప్రతికూలాంశాలుగా మారాయని స్టాక్ నిపుణులు తెలిపారు.

బిగ్'సి' దీపావళి డబుల్ ధమాకా ఆఫర్



హైదరాబాద్: ప్రముఖ మొబైల్ రిటైలర్ బిగ్ 'సి' దీపావళి పండుగ సందర్భంగా కస్టమర్లకు ''డబుల్ ధమాకా ఆఫర్'' ఆఫర్లను ప్రకటించింది. ప్రతి స్మార్ట్‌ఫోన్ కొనుగోలుపై రూ.1,999 విలువైన ఇయర్ బడ్స్‌ను కేవలం రూ.199లకే లేదా రూ.3,999 విలువైన గిగ్‌మోర్ కాలింగ్ స్మార్ట్ వాచ్‌ను కేవలం రూ.999లకే అందించనుంది. ప్రతిస్మార్ట్ ఫోన్‌పై రూ.7900 వరకు తక్షణ డిస్కౌంట్ కూడా ఇస్తుంది. ప్రతి ల్యాప్‌ట్యాప్ కొనుగోలుపై రూ.3వేల తక్షణ డిస్కౌంట్‌తో పాటు ల్యాప్‌టాప్ బ్యాగ్ ఉచితంగా ఇస్తుంది. ఏటీఎం కార్డుపై ఎలాంటి డౌన్ పేమెంట్ లేకుండానే మొబైల్, ల్యాప్‌టాప్, స్మార్ట్ టీవీ కొనుగోలు చేసే ఆకర్షణీయమైన సదుపాయాన్ని కూడా కల్పిస్తుంది. బిగ్‌సి అందిస్తున్న ఈ దీపావళి పండుగ ఆఫర్లను కస్టమర్లు అందరూ వినియోగించుకోవాలని కంపెనీ సీఎండీ బాలు చౌదరి తెలిపారు.

యూపీఎల్‌లో నాలుగు దిగ్గజాల పెట్టుబడులు

- రూ. 4,040 కోట్లు ఇన్వెస్ట్ చేస్తున్న ఏడీఐఏ, బ్రూక్‌ఫీల్డ్, టీపీజీ



న్యూఢిల్లీ: ఆగ్రోకెమికల్ దిగ్గజం యూపీఎల్‌లో నాలుగు అంతర్జాతీయ సంస్థలు మైనారిటీ వాటాలు కొనుగోలు చేస్తున్నాయి. యూపీఎల్ ప్రకటన ప్రకారం ఇందుకోసం అబు దాబి ఇన్వెస్ట్‌మెంట్ అథారిటీ (ఏడీఐఏ), బ్రూక్‌ఫీల్డ్, కేకేఆర్, టీపీజీ వేర్వేరుగా రూ. 4,040 కోట్లు ఇన్వెస్ట్ చేస్తున్నాయి. అగ్రి–టెక్ ప్లాట్‌ఫాం యూపీఎల్ ఎస్‌ఏఎస్‌లో ఏడీఐఏ, బ్రూక్‌ఫీల్డ్, టీపీజీ 9.09 శాతం వాటాల కోసం 200 మిలియన్ డాలర్లు (సుమారు రూ. 1,580 కోట్లు) ఇన్వెస్ట్ చేస్తున్నాయి. దీనికోసం యూపీఎల్ ఎస్‌ఏఎస్ ఈక్విటీ వేల్యుయేషన్‌ను 2.2 బిలియన్ డాలర్లు (దాదాపు రూ. 17,380 కోట్లు)గా లెక్కకట్టారు. ఇక, 2.25 బిలియన్ డాలర్లు (దాదాపు రూ. రూ. 18,450 కోట్లు) వేల్యుయేషన్‌తో 'అడ్వాంటా ఎంటర్‌ప్రైజెస్ – గ్లోబల్ సీడ్స్ ప్లాట్‌ఫాం'లో కేకేఆర్ రూ. 2,460 కోట్లు (300 మిలియన్ డాలర్లు) ఇన్వెస్ట్ చేస్తోంది. మరోవైపు, గ్లోబల్ క్రాప్ ప్రొటెక్షన్ ప్లాట్‌ఫాంగా వ్యవహరించే యూపీఎల్ కేమ్యాన్‌లో ఏడీఐఏ, టీపీజీ 22.2 శాతం కొనుగోలు చేస్తున్నాయి. అయితే, ఈ డీల్‌కు సంబంధించిన ఆర్థిక వివరాలు వెల్లడి కాలేదు.

సాక్షి స్పోర్ట్స్

భారత జట్టు కెప్టెన్‌గా అజయ్

స్వదేశంలో ఈ ఏడాది డిసెంబర్ 6 నుంచి 17 వరకు జరిగే అంధుల టి20 ప్రపంచకప్ క్రికెట్ టోర్నమెంట్‌లో పాల్గొనే భారత జట్టును శుక్రవారం ప్రకటించారు. 17 మంది సభ్యులుగల టీమిండియాకు ఆంధ్రప్రదేశ్‌కు చెందిన అజయ్ కుమార్ రెడ్డి కెప్టెన్‌గా వ్యవహరిస్తాడు. ఆంధ్రప్రదేశ్‌కే చెందిన వెంకటేశ్వర రావును వైస్ కెప్టెన్‌గా ఎంపిక చేశారు. ఈ మెగా ఈవెంట్‌కు భారత మాజీ క్రికెటర్ యువరాజ్ సింగ్ బ్రాండ్ అంబాసిడర్‌గా ఉన్నాడు. గతంలో భారత జట్టు రెండుసార్లు (2012, 2017) ప్రపంచకప్ టైటిల్‌ను సాధించింది.

భారత జట్టు: అజయ్ కుమార్ రెడ్డి (కెప్టెన్), వెంకటేశ్వర రావు (వైస్ కెప్టెన్), దుర్గా రావు, ఎ.రవి (ఆంధ్రప్రదేశ్), లలిత్ మీనా (రాజస్తాన్), ప్రవీణ్, దీపక్ (హరియాణా), సుజీత్ (జార్ఖండ్), నీలేశ్ యాదవ్, , ఇర్ఫాన్ (ఢిల్లీ), సోనూ (మధ్యప్రదేశ్), సావేందు (బెంగాల్), నకులా (ఒడిశా), లోకేశ, సునీల్, ప్రకాశ్ (కర్ణాటక), దినగర్ (పాండిచ్చేరి).



'సూపర్ 12'కు జింబాబ్వే

- స్కాట్లాండ్‌పై 5 వికెట్లతో విజయం
- సికందర్ రజా ఆల్‌రౌండ్ ప్రదర్శన


సికందర్ రజా

హోబర్ట్: ఆరేళ్లుగా ఒక్క ఐసీసీ టోర్నీలో కూడా ఆడలేకపోయిన జింబాబ్వే ఎట్టకేలకు టి20 ప్రపంచ కప్‌లో తమ ముద్ర చూపించింది. క్వాలిఫయింగ్ మ్యాచ్‌లలో చెలరేగి ఈసారి 'సూపర్ 12' దశకు అర్హత సాధించింది. ముందంజ వేయాలంటే తప్పనిసరిగా గెలవాల్సిన గ్రూప్ 'బి' మ్యాచ్‌లో శుక్రవారం జింబాబ్వే ఐదు వికెట్ల తేడాతో స్కాట్లాండ్‌పై విజయం సాధించింది. టాస్ గెలిచి ముందుగా బ్యాటింగ్‌కు దిగిన స్కాట్లాండ్ 20 ఓవర్లలో 6 వికెట్ల నష్టానికి 132 పరుగులు చేయగా... జింబాబ్వే 18.3 ఓవర్లలో 5 వికెట్లకు 133 పరుగులు సాధించి గెలిచింది. లీగ్ దశలో ఐర్లాండ్‌పై నెగ్గి, ఆ తర్వాత విండీస్ చేతిలో ఓడిన జింబాబ్వే కీలక పోరులో చెలరేగగా, విండీస్‌పై సంచలన విజయంతో టోర్నీని మొదలు పెట్టిన స్కాట్లాండ్ ఆ తర్వాత సాధారణ ప్రదర్శనతో నిష్క్రమించింది.

ఆరంభంలోనే జోన్స్ (4), క్రాస్ (1) వికెట్లు కోల్పోయిన స్కాట్లాండ్‌ను జార్జ్ మున్సే (51 బంతుల్లో 54; 7 ఫోర్లు) అర్ధసెంచరీతో ఆదుకున్నాడు. అయితే ఇతర బ్యాటర్లెవరూ కనీస ప్రదర్శన చేయలేకపోయారు. పేసర్ చటారా తన 4 ఓవర్లలో 14 పరుగులే ఇచ్చి 2 వికెట్లు పడగొట్టగా, ముగ్గురు జింబాబ్వే స్పిన్నర్లు 8 ఓవర్లలో 46 పరుగులే ఇచ్చి ప్రత్యర్థిని కట్టిపడేశారు. అనంతరం ఛేదనలో 7 పరుగులకే 2 వికెట్లు కోల్పోయి తడబడినా... చివరకు జింబాబ్వే సునాయాసంగానే లక్ష్యం చేరుకుంది. 42 పరుగులకు 3 వికెట్లు కోల్పోయిన దశలో క్రెయిగ్ ఇర్విన్ (54 బంతుల్లో 58; 6 ఫోర్లు), 'ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్' సికందర్ రజా (23 బంతుల్లో 40; 3 ఫోర్లు, 2 సిక్స్‌లు) భాగస్వామ్యం జట్టును గెలిపించింది. వీరిద్దరు నాలుగో వికెట్‌కు 43 బంతుల్లో 64 పరుగులు జోడించారు. టి20 వరల్డ్‌కప్‌లో ఆ జట్టు తొలి దశను దాటి ప్రధాన గ్రూప్‌లోకి అడుగు పెట్టడం కూడా ఇదే తొలిసారి కావడం విశేషం.

భారత్‌కు 13వ స్థానం

సాంటెండర్ (స్పెయిన్): ప్రపంచ జూనియర్ బ్యాడ్మింటన్ టీమ్ చాంపియన్‌షిప్‌లో భారత జట్టు 13వ స్థానంలో నిలిచింది. 13–16 స్థానాల కోసం జరిగిన వర్గీకరణ మ్యాచ్‌లో భారత్ 4–1తో జర్మనీపై గెలిచింది. మిక్స్‌డ్ డబుల్స్‌లో సమర్‌వీర్–రాధిక జోడీ... పురుషుల సింగిల్స్‌లో భరత్ రాఘవ్... మహిళల సింగిల్స్‌లో ఉన్నతి హుడా... మహిళల డబుల్స్ మ్యాచ్‌లో శ్రేయా బాలాజీ–శ్రీనిధి నారాయణన్ జోడీ విజయం సాధించగా... పురుషుల డబుల్స్ మ్యాచ్‌లో అర్ష్ మొహమ్మద్–అభినవ్ ద్వయం ఓడిపోయింది.

ఫైనల్లో లక్ష్మీ సిరి

న్యూఢిల్లీ: ఫెనెస్టా ఓపెన్ జాతీయ టెన్నిస్ చాంపియన్‌షిప్‌లో అండర్–16 బాలికల సింగిల్స్ విభాగంలో తెలంగాణ అమ్మాయి దండు లక్ష్మీ సిరి ఫైనల్లోకి దూసుకెళ్లింది. సెమీఫైనల్లో లక్ష్మీ సిరి 6–3, 6–3తో తెలంగాణకే చెందిన సౌమ్య రూండేను ఓడించింది. శనివారం జరిగే ఫైనల్లో మాయా రేవతి (తమిళనాడు)తో లక్ష్మీ సిరి తలపడుతుంది.

హాలెప్‌పై నిషేధం



న్యూయార్క్: డోపింగ్ టెస్టులో దొరికిపోయిన ప్రపంచ మాజీ నంబర్‌వన్ టెన్నిస్ క్రీడాకారిణి సిమోనా హాలెప్ (రొమేనియా)పై తాత్కాలిక నిషేధం విధించారు. గత నెల యూఎస్ ఓపెన్ సందర్భంగా ఆమె నమూనాలను సేకరించి పరీక్షించగా నిషేధిత ఉత్ప్రేరకాలు తీసుకున్నట్లు తేలింది. దీంతో అంతర్జాతీయ టెన్నిస్ ఇంటిగ్రిటీ ఏజెన్సీ (ఐటీఐఏ) శుక్రవారం రెండు గ్రాండ్‌స్లామ్‌ల చాంపియన్ హాలెప్‌పై సస్పెన్షన్ వేటు వేసింది. తాజా డబ్ల్యూటీఏ ర్యాంకింగ్స్‌లో ఈ రొమేనియన్ ప్లేయర్ తొమ్మిదో ర్యాంకులో కొనసాగుతోంది. 31 ఏళ్ల హాలెప్ శ్వాస మెరుగుపడేందుకు తన ముక్కుకు శస్త్రచికిత్స చేయించుకొని విశ్రాంతి తీసుకుంటుంది. ఆమె ఖాతాలో రెండు గ్రాండ్‌స్లామ్ సింగిల్స్ టైటిళ్లున్నాయి. 2018లో ఫ్రెంచ్ ఓపెన్, 2019లో వింబుల్డన్ చాంపియన్‌షిప్‌లను సాధించింది.

విండీస్ విలాపం

- టి20 ప్రపంచకప్ నుంచి అవుట్
- క్వాలిఫయింగ్‌లోనే నిష్క్రమించిన మాజీ చాంపియన్
- విజయంతో 'సూపర్ 12'కు ఐర్లాండ్

హోబర్ట్: టి20 ప్రపంచకప్‌లో రెండుసార్లు (2012, 2016) చాంపియన్‌గా నిలిచిన వెస్టిండీస్ ఈసారి క్వాలిఫయింగ్ దశలోనే వెనుదిరిగింది. 'సూపర్ 12' దశకు అర్హత సాధించాలంటే తప్పనిసరిగా గెలవాల్సిన మ్యాచ్‌లో విండీస్ ఓటమి పాలైంది. శుక్రవారం జరిగిన గ్రూప్ 'బి' పోరులో ఐర్లాండ్ 9 వికెట్ల తేడాతో విండీస్‌ను చిత్తు చేసింది. టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న వెస్టిండీస్ 20 ఓవర్లలో 5 వికెట్ల నష్టానికి 146 పరుగులకే పరిమితం కాగా... ఐర్లాండ్ 17.3 ఓవర్లలో వికెట్ నష్టానికి 150 పరుగులు చేసి విజయాన్నందుకుంది. ఆడిన మూడు లీగ్ మ్యాచ్‌లలో రెండు గెలిచిన ఐర్లాండ్ ముందంజ వేయగా, ఒక విజయం సాధించిన వెస్టిండీస్ టోర్నీ నుంచి నిష్క్రమించింది.

కింగ్ మినహా...

విండీస్ ఇన్నింగ్స్ పేలవంగా ప్రారంభమైంది. పవర్‌ప్లేలో మేయర్స్ (1), చార్లెస్ (18 బంతుల్లో 24; 3 ఫోర్లు, 1 సిక్స్) వికెట్లు కోల్పోయిన జట్టు 41 పరుగులు చేయగలిగింది. ఈ దశలో బ్రెండన్ కింగ్ (48 బంతుల్లో 62 నాటౌట్; 6 ఫోర్లు, 1 సిక్స్) జట్టును ఆదుకున్నాడు. అతను ఇచ్చిన రిటర్న్ క్యాచ్‌ను సిమీ సింగ్ వదిలేయడం కూడా కొంత కలిసొచ్చింది. అయితే లెగ్ స్పిన్నర్, 'ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్' గారెత్ డెలానీ (3/16) విండీస్‌ను దెబ్బ తీశాడు. తక్కువ వ్యవధిలో అతను లూయిస్ (13), పూరన్ (13), పావెల్ (6)లను అవుట్ చేయడంతో జట్టు కోలుకోలేకపోయింది. ఆరో వికెట్‌కు కింగ్, ఒడెన్ స్మిత్ (12 బంతుల్లో 19 నాటౌట్; 1 ఫోర్, 2 సిక్స్‌లు) కలిసి 21 బంతుల్లో 34 పరుగులు జోడించి పరిస్థితిని చక్కదిద్దినా భారీ స్కోరు మాత్రం సాధ్యం కాలేదు.

స్టిర్లింగ్ జోరు...

ఛేదనలో ఐర్లాండ్ ఎక్కడా తడబడలేదు. ఓపెనర్లు పాల్ స్టిర్లింగ్ (48 బంతుల్లో 66 నాటౌట్; 6 ఫోర్లు, 2 సిక్స్‌లు), ఆండీ బల్బర్నీ (23 బంతుల్లో 37; 3 ఫోర్లు, 3 సిక్స్‌లు) దూకుడుగా ఆడుతూ శుభారంభం అందించారు. పవర్‌ప్లేలో 64 పరుగులు రాబట్టిన వీరిద్దరు తొలి వికెట్‌కు 45 బంతుల్లో 73 పరుగులు జత చేశారు. వీరిద్దరిని నిలువరించడంలో విండీస్ బౌలర్లు విఫలమయ్యారు. 32 బంతుల్లో స్టిర్లింగ్ అర్ధ సెంచరీ పూర్తయింది. స్టిర్లింగ్, లార్కన్ టకర్ (35 బంతుల్లో 45 నాటౌట్; 2 ఫోర్లు, 2 సిక్స్‌లు) కలిసి జట్టును విజయం దిశగా నడిపించారు. వీరిద్దరు రెండో వికెట్‌కు 61 బంతుల్లో అభేద్యంగా 77 పరుగులు జత చేశారు. విజయానికి ఐర్లాండ్ మరో 40 పరుగుల దూరంలో ఉన్న దశలో టకర్‌ను స్మిత్ అవుట్ చేసినా అది నోబాల్‌గా తేలింది. మెకాయ్ బౌలింగ్‌లో కవర్స్ దిశగా టకర్ ఫోర్ కొట్టడంతో ఐర్లాండ్ సంబరాల్లో, వెస్టిండీస్ విషాదంలో మునిగిపోయాయి. 2009 వరల్డ్‌కప్ తర్వాత ప్రధాన గ్రూప్‌కు ఐర్లాండ్ అర్హత సాధించడం ఇదే తొలిసారి.

రెండుసార్లు ప్రపంచ చాంపియన్, విధ్వంసక ఆటగాళ్లకు పెట్టింది పేరు, టి20 ఫార్మాట్‌కే కొత్త వినోదాన్ని అందించిన జట్టు చివరకు ఇలా మారిపోయింది! ప్రపంచకప్‌కు నేరుగా అర్హత సాధించకపోవడమే ఒక వైఫల్యం కాగా, ఇప్పటి ప్రదర్శన వెస్టిండీస్ క్రికెట్‌కు మరో విషాదం! అర్హత పోరులో తమ కంటే కూనలైన జట్లపై రెండు మ్యాచ్‌లలో కూడా నెగ్గలేని కరీబియన్ బృందం వేదనతో నిష్క్రమించింది. స్కాట్లాండ్ చేతిలో తొలి రోజే ఓడినా... 2016లో అఫ్గానిస్తాన్ చేతిలో ఎదురైన పరాజయం నుంచి కోలుకొని విశ్వవిజేతగా నిలిచినట్లుగా మళ్లీ చెలరేగి తమ స్థాయిని ప్రదర్శిస్తుందని అంతా అనుకున్నారు. కానీ ఎలాంటి అద్భుతాలు జరగలేదు. ఐర్లాండ్ స్ఫూర్తిదాయక ఆట ముందు తలవంచిన మాజీ చాంపియన్ ఆట క్వాలిఫయింగ్ దశలోనే ముగిసింది. 90ల్లో టెస్టు క్రికెట్ చచ్చిపోయి ...2000ల్లో వన్డే క్రికెట్‌లో పూర్తి ఓవర్లు కూడా ఆడలేని స్థాయికి దిగజారి... ఈ రెండూ లేకపోయినా, 2010 తర్వాత టి20 దూకుడుకు చిరునామాగా మారి అద్భుతాలు చూపించిన వెస్టిండీస్ ఇప్పుడు ఈ ఫార్మాట్‌లో కూడా దిగజారడం క్రికెట్ అభిమానులను తీవ్రంగా నిరాశపరిచే విషయం.


స్టిర్లింగ్, టకర్

భారత్, పాకిస్తాన్ మ్యాచ్‌కు వాన గండం!

మెల్‌బోర్న్: టి20 ప్రపంచకప్‌లో భారత్, పాకిస్తాన్ మధ్య జరిగే మ్యాచ్ కోసం పెద్ద సంఖ్యలో అభిమానులు అత్యంత ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. ఆదివారం జరిగే ఈ పోరులో ఎప్పుడో టికెట్లు పూర్తిగా అమ్ముడుపోగా, 90 వేల సామర్థ్యం గల మెల్‌బోర్న్ క్రికెట్ గ్రౌండ్ దద్దరిల్లడం ఖాయమని అనిపించింది. అయితే ఇప్పుడు ఈ చిరకాల పోరుకు వాన అంతరాయం కలిగించే అవకాశం కనిపిస్తోంది. స్థానిక వాతావరణ శాఖ వెల్లడించిన సమాచారం ప్రకారం 80 నుంచి 90 శాతం వర్షం పడే అవకాశాలు కనిపిస్తున్నాయి. గరిష్టంగా 5 మిల్లీ మీటర్ల వరకు కూడా వాన కురవవచ్చని చెబుతున్నారు. శుక్రవారం కూడా మెల్‌బోర్న్‌లో వాన పడింది.

నేటి నుంచి అసలు సమరం

టి20 ప్రపంచకప్‌లో 12 జట్ల మధ్య ఆసక్తికర పోరుకు రంగం సిద్ధమైంది. ముందే అర్హత సాధించిన 8 జట్లతో పాటు క్వాలిఫయింగ్ దశ నుంచి 4 జట్లు కలిసి వరల్డ్‌కప్ టైటిల్ కోసం తలపడతాయి. నేటినుంచి జరిగే ప్రధాన దశ పోటీల్లో మరో 33 మ్యాచ్‌లు అభిమానులకు వినోదం పంచనున్నాయి. సిడ్నీలో జరిగే మొదటి మ్యాచ్‌లో ఆస్ట్రేలియా, న్యూజిలాండ్ తలపడతాయి. ఈ మ్యాచ్ భారత కాలమానం ప్రకారం మధ్యాహ్నం గం. 12:30 నుంచి జరుగుతుంది. ఇంగ్లండ్, అఫ్గానిస్తాన్ మ్యాచ్ సాయంత్రం గం. 4:30 నుంచి ప్రారంభమవుతుంది. మ్యాచ్‌లన్నీ స్టార్ స్పోర్ట్స్ నెట్‌వర్క్‌లో ప్రసారం చేస్తారు.

టి20 ప్రపంచకప్ 'సూపర్12' షెడ్యూల్

ఎప్పుడు	ఎవరితో ఎవరు	ఎక్కడ
అక్టోబర్ 22	ఆస్ట్రేలియా X న్యూజిలాండ్	సిడ్నీ
	ఇంగ్లండ్ X అఫ్గానిస్తాన్	పెర్త్
అక్టోబర్ 23	భారత్ X పాకిస్తాన్	మెల్‌బోర్న్
	శ్రీలంక X ఐర్లాండ్	హోబర్ట్
అక్టోబర్ 24	బంగ్లాదేశ్ X నెదర్లాండ్స్	హోబర్ట్
	దక్షిణాఫ్రికా X జింబాబ్వే	హోబర్ట్
అక్టోబర్ 25	ఆస్ట్రేలియా X శ్రీలంక	పెర్త్
అక్టోబర్ 26	ఇంగ్లండ్ X ఐర్లాండ్	మెల్‌బోర్న్
	న్యూజిలాండ్ X అఫ్గానిస్తాన్	మెల్‌బోర్న్
అక్టోబర్ 27	భారత్ X నెదర్లాండ్స్	సిడ్నీ
	దక్షిణాఫ్రికా X బంగ్లాదేశ్	సిడ్నీ
	పాకిస్తాన్ X జింబాబ్వే	పెర్త్
అక్టోబర్ 28	అఫ్గానిస్తాన్ X ఐర్లాండ్	మెల్‌బోర్న్
	ఇంగ్లండ్ X ఆస్ట్రేలియా	మెల్‌బోర్న్
అక్టోబర్ 29	న్యూజిలాండ్ X శ్రీలంక	సిడ్నీ
అక్టోబర్ 30	భారత్ X దక్షిణాఫ్రికా	పెర్త్
	బంగ్లాదేశ్ X జింబాబ్వే	బ్రిస్బేన్
	పాకిస్తాన్ X నెదర్లాండ్స్	పెర్త్
అక్టోబర్ 31	ఆస్ట్రేలియా X ఐర్లాండ్	బ్రిస్బేన్
నవంబర్ 1	అఫ్గానిస్తాన్ X శ్రీలంక	బ్రిస్బేన్
	ఇంగ్లండ్ X న్యూజిలాండ్	బ్రిస్బేన్
నవంబర్ 2	భారత్ X బంగ్లాదేశ్	అడిలైడ్
	జింబాబ్వే X నెదర్లాండ్స్	అడిలైడ్
నవంబర్ 3	పాకిస్తాన్ X దక్షిణాఫ్రికా	సిడ్నీ
నవంబర్ 4	న్యూజిలాండ్ X ఐర్లాండ్	అడిలైడ్
	ఆస్ట్రేలియా X అఫ్గానిస్తాన్	అడిలైడ్
నవంబర్ 5	ఇంగ్లండ్ X శ్రీలంక	సిడ్నీ
నవంబర్ 6	భారత్ X జింబాబ్వే	మెల్‌బోర్న్
	దక్షిణాఫ్రికా X నెదర్లాండ్స్	అడిలైడ్
	పాకిస్తాన్ X బంగ్లాదేశ్	అడిలైడ్
నవంబర్ 9	తొలి సెమీఫైనల్	సిడ్నీ
నవంబర్ 10	రెండో సెమీఫైనల్	అడిలైడ్
నవంబర్ 13	ఫైనల్	మెల్‌బోర్న్

గ్రూప్–1: ఆస్ట్రేలియా, న్యూజిలాండ్, ఇంగ్లండ్, అఫ్గానిస్తాన్, శ్రీలంక, ఐర్లాండ్
గ్రూప్–2: భారత్, పాకిస్తాన్, బంగ్లాదేశ్, దక్షిణాఫ్రికా, నెదర్లాండ్స్, జింబాబ్వే

టీచర్ల సమస్యలను పరిష్కరించాలి

ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డికి సంఘాల వినతి

సాక్షి, అమరావతి: ఉపాధ్యాయుల సర్వీస్ రూల్స్, బదిలీలు, డీఏలు, డీఏ బకాయిలు, ఎయిడెడ్ టీచర్ల సమస్యలు తదితర అంశాలను పరిష్కరించాలని వివిధ సంఘాల నేతలు రాష్ట్ర ప్రభుత్వ గౌరవ సలహాదారుడు సజ్జల రామకృష్ణారెడ్డిని కలిసి విన్నవించారు. కృష్ణా గుంటూరు ఉపాధ్యాయుల ఎమ్మెల్సీ కల్పలతారెడ్డి, దాదాపు 20 సంఘాల రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు సజ్జలను కలిసి పలు సమస్యలపై చర్చించారు. పీఆర్టీయూ రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు గిరిప్రసాద్‌రెడ్డి, శ్రీధర్‌రెడ్డి, ఆంధ్రప్రదేశ్ టీచర్స్ రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు చిట్టిబాబు ఎల్కే చిన్నప్ప, ప్రభాకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు. పండుగల వేళ ఉపాధ్యాయులకు పెండింగ్ డీఏలు ఇవ్వాలని ఉపాధ్యాయ సంఘాల సమన్వయ వేదిక రాష్ట్ర గౌరవాధ్యక్షుడు ఒంటేరు శ్రీనివాసులరెడ్డి, చైర్మన్ కరణం హరికృష్ణ, సెక్రెటరీ జనరల్ సామల సింహాచలం, మీడియా కన్వీనర్ గరికపాటి సురేష్ ప్రకటనలో డిమాండ్ చేశారు.

ఇసుకపై అవాస్తవాలు, అభూత కల్పనలు

- ఈనాడు పదే పదే అవాస్తవాలు ప్రచారం చేస్తోంది
- అధికార పార్టీ నేతలకు ఇసుక తవ్వకాలతో సంబంధం లేదు
- ఇసుక ఆపరేషన్స్ బాధ్యత జేపీవీఎల్‌దే
- సబ్ కాంట్రాక్టు ఎవరికి ఇచ్చుకోవాలో ఆ సంస్థ నిర్ణయం
- సబ్ కాంట్రాక్టులతో ప్రభుత్వానికి ఎటువంటి సంబంధం లేదు
- గనుల శాఖ డైరెక్టర్ వీజీ వెంకటరెడ్డి



సాక్షి, అమరావతి: రాష్ట్రంలో ఇసుక తవ్వకాలపై ఈనాడు పత్రిక పదేపదే అవాస్తవాలు ప్రచారం చేస్తోందని గనుల శాఖ డైరెక్టర్ వీజీ వెంకటరెడ్డి తెలిపారు. 'ఇసుక తవ్వకాల్లో ముసుగు దోపిడీ' పేరుతో ఆ పత్రికలో ప్రచురితమైన కథనం పూర్తిగా అసత్యమని, అభూత కల్పన అని శుక్రవారం విడుదల చేసిన ఒక ప్రకటనలో ఖండించారు. పూర్తి దురుద్దేశంతో ఈ కథనాన్ని ప్రచురించారని తెలిపారు. ఇసుక టెండర్ల ప్రక్రియను కేంద్ర ప్రభుత్వ సంస్థ ఎంఎస్‌టీసీ ద్వారా పూర్తి పారదర్శకంగా నిర్వహించామన్నారు. ఇసుక తవ్వకాలు, అమ్మకాలపై మైనింగ్ శాఖ జయప్రకాష్ వెంచర్స్ లిమిటెడ్ (జేపీవీఎల్)తోనే ఒప్పందం చేసుకుందని తెలిపారు. జేపీవీఎల్‌దే ఇసుక ఆపరేషన్స్ బాధ్యతని స్పష్టం చేశారు. సబ్ కాంట్రాక్టుల వ్యవహారంతో తమకు ఎలాంటి సంబంధం లేదన్నారు. సబ్ కాంట్రాక్టులు ఎవరికి ఇచ్చుకుంటారనేది ఆ సంస్థ చూసుకోవాల్సిన విషయమని చెప్పారు. సబ్ కాంట్రాక్టులు ఇచ్చుకోవచ్చని అగ్రిమెంట్‌లోనే స్పష్టంగా ఉందన్నారు.

జేపీ సంస్థ నుంచి ఎలాంటి ఫిర్యాదులు అందలేదు

కేకేఆర్ అనే సంస్థ పేరుతో బిల్లులు జారీ అవుతున్నట్లు జేపీ సంస్థ నుంచి తమకు ఎలాంటి ఫిర్యాదులు అందలేదని తెలిపారు. టెండర్‌లో పేర్కొన్న నిబంధనల ప్రకారమే ఇసుక తవ్వకాలు జరుగుతున్నాయన్నారు. అధికార పార్టీకి చెందిన నేతల చేతుల్లో తవ్వకాలు జరుగుతున్నాయన్నది పూర్తిగా అవాస్తవమని వివరించారు. జేపీవీఎల్‌కు రాష్ట్రంలోని ఇసుక క్వారీలు అప్పగించాక, సబ్ కాంట్రాక్టర్‌ను ఇసుక ఆపరేషన్స్ చేయకుండా అడ్డుకోమని ఆ సంస్థ తమను ఎలా కోరుతుందని ప్రశ్నించారు. సబ్ కాంట్రాక్టులు ఎవరికి ఇవ్వాలి? వారి నుంచి బకాయిలు ఎలా వసూలు చేసుకోవాలి వంటి విషయాలు జేపీవీఎల్‌కు సంబంధించిన వ్యవహారాలని తెలిపారు.

ఇసుక తవ్వకాలు అత్యంత పారదర్శకం

రాష్ట్రంలో ఇసుక తవ్వకాలు, అమ్మకాలు అత్యంత పారదర్శకంగా జరుగుతున్నాయన్నారు. పర్యావరణ నిబంధనలు పాటిస్తూ, ఎన్జీటీ మార్గదర్శకాల ప్రకారం తవ్వకాలు జరుగుతున్నాయని స్పష్టం చేశారు. ఎప్పుడూ లేని విధంగా ప్రభుత్వానికి ఇసుకపై ఎక్కువ ఆదాయం వస్తోందన్నారు. ప్రతి సంవత్సరం రూ.765 కోట్ల ఆదాయం లభిస్తోందని, ఐదేళ్లలో దాదాపు రూ.4 వేల కోట్లు ఇసుక ద్వారానే వస్తోందని తెలిపారు. ఎక్కడ ఏ ధరకు ఇసుక లభిస్తుందనే వివరాలతో ప్రముఖ దినపత్రికల్లో ప్రకటనలు ఇస్తూ ఆ ధరలకే విక్రయాలు జరిగేలా చూస్తున్నామని వివరించారు. ఇసుక ఆపరేషన్స్ సక్రమంగా జరిగేలా చూసేందుకు ప్రభుత్వం స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరోను (ఎస్ఈబీ) కూడా ఏర్పాటు చేసిందని తెలిపారు. ఎక్కడ తప్పులు జరిగినా, ఎలాంటి ఫిర్యాదులు వచ్చినా ఎస్ఈబీ ద్వారా వెంటనే చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఇంత పారదర్శకంగా ఇసుక విక్రయాలు, తవ్వకాలు జరుగుతున్నప్పటికీ, ఉద్దేశపూర్వకంగా ప్రభుత్వంపై దుష్ప్రచారం చేస్తున్నారని తెలిపారు. అవాస్తవాలను ప్రచురించి ప్రభుత్వ విభాగాల ప్రతిష్టను దెబ్బతీయడానికి చేస్తున్న ప్రయత్నాలను ఖండిస్తున్నామని, చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని తెలిపారు.

కేంద్రంలో బీసీ మంత్రిత్వశాఖ ఏర్పాటు చేయాలి

- ఉపరాష్ట్రపతికి వైఎస్సార్‌సీపీ ఎంపీ కృష్ణయ్య తదితరుల వినతి

సాక్షి, న్యూఢిల్లీ: బీసీల సంక్షేమం, అభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వంలో ప్రత్యేక శాఖ ఏర్పాటు చేయాలని వైఎస్సార్‌సీపీ ఎంపీ, జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఆర్.కృష్ణయ్య ఉపరాష్ట్రపతి ధన్‌ఖడ్‌ను కోరారు. కృష్ణయ్య నేతృత్వంలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం కన్వీనర్ గుజ్జ కృష్ణ, దక్షిణ భారత సంఘం అధ్యక్షుడు జబ్బాల శ్రీనివాస్, జాతీయ ఓబీసీ సంఘం అధ్యక్షుడు ఎ.వరప్రసాద్ తదితరులు శుక్రవారం ఢిల్లీలో ఉప రాష్ట్రపతిని కలిశారు. బీసీ అభివృద్ధికి కేంద్ర బడ్జెట్‌లో ఏటా రూ.2లక్షల కోట్లు కేటాయించాలని, జాతీయ ఓవర్సీస్ స్కాలర్‌షిప్ పథకాన్ని దేశవ్యాప్తంగా ఓబీసీ విద్యార్థులకు వర్తింపజేయాలని, రాబోయే పార్లమెంట్ సమావేశాల్లో బీసీ బిల్లును ప్రవేశపెట్టాలని తదితర 18 డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని ఉపరాష్ట్రపతికి ఇచ్చారు. ఈ సందర్భంగా కృష్ణయ్య మాట్లాడుతూ కేంద్రంలో ఉన్న 74 శాఖల్లో ఎస్సీలు, ఎస్టీలు, మైనారిటీలు, మహిళలకు ప్రత్యేక శాఖలు ఉన్నప్పటికీ, దేశంలో 56శాతం జనాభా ఉన్న బీసీలకు మాత్రం ప్రత్యేక మంత్రిత్వ శాఖ లేని కారణంగా బీసీ కులాల అభివృద్ధి కుంటుపడుతోందని చెప్పారు.

వైఎస్సార్‌సీపీలో భారీగా చేరికలు

తణుకు అర్బన్: పశ్చిమగోదావరి జిల్లా తణుకు నియోజకవర్గంలో వివిధ పార్టీల నాయకులు, కార్యకర్తలు శుక్రవారం భారీ సంఖ్యలో వైఎస్సార్‌సీపీలో చేరారు. టీడీపీ, జనసేన పార్టీల నుంచి వెయ్యి కుటుంబాలకు పైగా రాష్ట్ర పౌరసరఫరాలు, వినియోగదారుల వ్యవహారాల శాఖ మంత్రి కారుమూరి వెంకట నాగేశ్వరరావు ఆధ్వర్యంలో వైఎస్సార్ సీపీలో చేరారు. తణుకు, వేల్పూరు, అత్తిలి, ఇరగవరం పార్టీ కార్యాలయాల్లో వారు వైఎస్సార్ సీపీలో చేరారు. మంత్రి కారుమూరి మాట్లాడుతూ పెద్ద ఎత్తున టీడీపీ, జనసేన నాయకులు, కార్యకర్తలు పార్టీలో చేరడం సంతోషంగా ఉందన్నారు. సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆశయాలు, ఆలోచనలను ప్రజల్లోకి తీసుకువెళ్లడమే లక్ష్యంగా పనిచేయాలని కోరారు.



తణుకులో పార్టీలో చేరిన వారితో మంత్రి కారుమూరి

వికేంద్రీకరణకు మద్దతుగా తిరుమలకు పాదయాత్ర



మూడు రాజధానులకు మద్దతు తెలుపుతున్న జెడ్పీ చైర్మన్, ఏపీఎస్ ఆర్టీసీ వైస్ చైర్మన్

గుడిపాల(చిత్తూరు జిల్లా): మూడు రాజధానులకు మద్దతుగా చిత్తూరు నియోజకవర్గం, గుడిపాల మండలం, చిత్తపార గ్రామం నుంచి తిరుమలకు గ్రామస్తులు వైఎస్ జగన్ సేవాదళ్ ఆధ్వర్యంలో పాదయాత్ర శుక్రవారం చేపట్టారు. వీరికి ఉమ్మడి చిత్తూరు జిల్లా జెడ్పీ చైర్మన్ శ్రీనివాసులు, ఏపీఎస్ ఆర్టీసీ వైస్ చైర్మన్ విజయానందరెడ్డి, జెడ్పీ వైస్ చైర్మన్ రమ్య సంఘీభావం తెలిపారు. ప్రజలందరూ మూడు రాజధానులకు మద్దతుగా నిలవాలని కోరారు. రాష్ట్రంలో అన్ని ప్రాంతాలను అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉందన్నారు. కార్యక్రమంలో వైఎస్ జగన్ సేవాదళ్ రాష్ట్ర యూత్ నేత కృష్ణమూర్తిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

1 నుంచి పత్తి కొనుగోళ్లు

- పత్తి ఎమ్మెస్పీ క్వింటాల్ రూ.6,380
- ప్రస్తుతం మార్కెట్ ధర రూ.9,371
- 85 కేంద్రాల్లో రాష్ట్ర ప్రభుత్వ పర్యవేక్షణలో సీసీఐ కొనుగోలు



సాక్షి, అమరావతి: రాష్ట్రంలో కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (సీసీఐ) పత్తి కొనుగోళ్లకు దళారుల ప్రమేయం లేకుండా రాష్ట్ర ప్రభుత్వం ముందస్తు ఏర్పాట్లు చేస్తోంది. ప్రస్తుతం ధరలు నిలకడగా ఉన్నప్పటికీ పూర్తిస్థాయిలో పంట చేతికొచ్చే సమయానికి మార్కెట్‌ను బూచిగా చూపి వ్యాపారులు ధరలు తగ్గించే అవకాశం ఉండడంతో నవంబర్ 1 నుంచి కొనుగోళ్లు ప్రారంభించాలని ప్రభుత్వం ఆదేశించింది. రాష్ట్రంలో పత్తి సాధారణ సాగువిస్తీర్ణం 14.73 లక్షల ఎకరాలు కాగా ప్రస్తుత ఖరీఫ్‌లో రికార్డుస్థాయిలో 16.50 లక్షల ఎకరాల్లో సాగైంది. 17.85 లక్షల నుంచి 20 లక్షల టన్నులకుపైగా దిగుబడి వస్తుందని అంచనా. 2019–20లో 13 లక్షల క్వింటాళ్లు, 2020–21లో 18 లక్షల క్వింటాళ్లను సీసీఐ కొనుగోలు చేసింది. ప్రస్తుత సీజన్‌కు సంబంధించి కనీస మద్దతు ధర క్వింటాల్‌కు పొడుగు పింజ పత్తి (బన్ని/బ్రహ్మ)కి రూ.6,380, మధ్యస్థ పత్తి (ఎంఈసీహెచ్)కి రూ.6,280గా నిర్ణయించింది. గతేడాది గరిష్టంగా క్వింటాల్ రూ.13 వేలకు పైగా పలికింది. ప్రస్తుతం క్వింటాల్ నాణ్యమైన పత్తి రూ.9,371, మధ్యరకం రూ.8,269, తక్కువ నాణ్యతగల పత్తికి రూ.5,396 పలుకుతున్నాయి.

51 జిన్నింగ్ మిల్లులు, 34 ఏఎంసీల్లో కొనుగోలు కేంద్రాలు

ప్రస్తుతానికి ధరలు నిలకడగా ఉన్నప్పటికీ పంట పూర్తిస్థాయిలో చేతికొచ్చే సమయానికి ధరలు మరింత తగ్గుతాయేమోనని ఆందోళన రైతుల్లో నెలకొంది. దీంతో ముందు జాగ్రత్త చర్యగా సీసీఐ ద్వారా కొనుగోలు కేంద్రాలు తెరిచేందుకు ప్రభుత్వం సన్నాహాలు చేస్తోంది. గతేడాది రికార్డు స్థాయి ధర పలకడంతో ఏ ఒక్క రైతు కొనుగోలు కేంద్రాల వైపు కన్నెత్తి చూడలేదు. ఈసారి కూడా ఎవరూ కేంద్రాలకు రారని భావిస్తున్నప్పటికీ ముందు జాగ్రత్తగా 34 ఏఎంసీలు, 51 జిన్నింగ్ మిల్లుల వద్ద (మొత్తం 85) కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నారు. అవసరమైతే పత్తిని సేకరించే జిన్నింగ్ మిల్లుల సంఖ్యను మరింత పెంచేందుకు కూడా కసరత్తు చేస్తున్నారు.

తేమశాతాన్ని బట్టి పింజరకం ధర (క్వింటాల్‌కు రూపాయల్లో) వివరాలు					
తేమ శాతం	8	9	10	11	12
పింజరకం బన్నీ/బ్రహ్మ	6,380	6,316.20	6,252.40	6,188.60	6,124.80
ఎంఈసీహెచ్	6,280	6,217.20	6,154.40	6,091.60	6,028.80

సీసీఐ నిబంధనలు ఇవే..

సీసీఐ నిర్దేశించిన నిబంధనల మేరకు కనీస మద్దతు ధరలకు నవంబర్ మొదటి వారం నుంచి కొనుగోలు చేసేందుకు సన్నాహాలు చేస్తున్నారు. కేంద్రాల వద్ద దళారుల ప్రమేయం లేకుండా ఈ–పంట ఆధారంగా సీఎం యాప్ ద్వారా వాస్తవ సాగుదారుల నుంచి నేరుగా పత్తి కొనుగోలు చేయనున్నారు. తేమ 8 శాతం, అంతకంటే తక్కువ ఉండాలి. పెరిగిన ప్రతి ఒక్కశాతం తేమకు ఒక శాతం చొప్పున మద్దతు ధరలో తగ్గిస్తారు. మైక్రోనైర్ విలువ (బన్నీ/బ్రహ్మ 3.5–4.3, ఎంఈసీహెచ్ 3.5–4.7) నిర్ణీత పరిధి కంటే తక్కువ లేదా ఎక్కువ ఉంటే ప్రతి 0.2 విలువకు క్వింటాల్‌కు రూ.25 తగ్గిస్తారు. ఆధార్ అనుసంధాన బ్యాంకు ఖాతాలకే నగదు చెల్లిస్తారు. మార్కెట్‌కి తెచ్చే వేళ పత్తిపై నీళ్లు చల్లితే అధిక తేమశాతం (12 శాతం) కలిగిన పత్తిగా, నాణ్యతలేని, రంగుమారిన, వర్షానికి తడిసిన పత్తిగా పరిగణించి కనిష్ట ధరకు కొనుగోలు చేస్తారు. రైతులు తమ సమీపంలోని ఆర్బీకే కేంద్రంలో ఆధార్‌కార్డు, పట్టాదారు పాస్‌పుస్తకాల నకలుతో పేరు నమోదు చేసుకోవాలి. వాస్తవ సాగుదారులు కాకుండా పత్తిని ఎవరు తీసుకొచ్చినా వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేస్తారు.

పత్తి కొనుగోలుకు ఏర్పాట్లు

ప్రస్తుతం ధరలు నిలకడగా ఉన్నప్పటికీ కొద్దిరోజులుగా ధరల్లో తగ్గుదల నమోదవుతోంది. ప్రభుత్వాదేశాలతో ముందుజాగ్రత్తగా నవంబర్ 1వ తేదీ నుంచి కొనుగోలు చేసేందుకు ఏర్పాట్లు చేస్తున్నాం. సీసీఐ ద్వారా 34 ఏఎంసీల్లో కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నాం. 51 జిన్నింగ్ మిల్లుల్లో కూడా పత్తి సేకరిస్తారు. కొనుగోలు కేంద్రాల నుంచి ఫ్యాక్టరీలకు అయ్యే రవాణా ఖర్చును 2020 సంవత్సరం నుంచి రాష్ట్ర ప్రభుత్వమే భరిస్తోంది.

– జి.సాయి ఆదిత్య, ఏజీఎం, సీసీఐ

Published and Printed by V. Murali on behalf of Jagati Publications Limited, Published at Survey no 481 phase-2, Jawahar Auto Nagar, Vijaywada, District Krishna - 520 007 (AP) and Printed at Jagati Publications Limited, Survey no 481 phase-2, Jawahar Auto Nagar, Vijaywada, District Krishna - 520 007 (AP)., Editor: V. Murali, (Responsible for selection of News under the PRB Act) Phone No. 0863-2512581 Fax: No. 0863-2512584. RNI Reg No. APTEL/2008/23794. Reproduction in whole or in part without written permission of the publisher is prohibited.